




# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 129 శనివారం 27 డిసెంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


## సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు

### అవార్డులను అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ :** న్యూఢిల్లీ వేదికగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఢిల్లీలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిన్నారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావరణం, ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు అనే ఆరు విభాగాల్లో సృజనాత్మకత చూపించిన వారికి అందించారు. అవార్డు గెలుచుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు రాష్ట్రపతి

మిగతా 3 లో




# భారత్‌లో మేధకు కొదవ లేదు

## మన పురాణ పురుషులు గొప్పలు తెలుసుకోవాలి

### బ్యాట్ మ్యాన్, ఐరన్ మ్యాన్ కంటే అర్జునుడు యోధుడు

### ఇవన్నీ మన పిల్లలకు తెలియ చేయాలి

### భారత్ శక్తివంతమైన దేశంగా ఎదుగుతోంది

### తిరుపతి విజ్ఞాన్ సమ్మేళన్‌లో సీఎం చంద్రబాబు



**తిరుపతి :** భారత్‌లో మేధకు కొదవ లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శుక్రవారం తిరుపతిలోని సంస్కృతి యూనివర్సిటీలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్‌ను ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. హాలీవుడ్‌లో హీరోల కంటే మన పురాణాల్లోని

మిగతా 2 లో



## అంతర్ జ్ఞానమే అందరికీ శ్రీరామరక్ష

క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితికి చేరుస్తుంది

ప్రతి ఒక్కరూ కర్తవ్య నిర్దేశంతో ముందుకు సాగాలి

భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్‌లో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

2

## రాజకీయ ముసుగులో రౌడీయిజం సహించం

రప్పారప్పా అంటూ జంతుబలులు.. రక్తాభిషేకాలా

ఇలాంటి దుర్మార్గాలను సహించబోం

జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభంలో చంద్రబాబు

2

## ఢిల్లీ కాలుష్యంపై సుప్రీం చీఫ్ జస్టిస్ ఆందోళన

పర్యావరణవేత్తలే పరిష్కారం కనుగొనాలి




3

## విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేయాలి

### బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

### నిమ్మకూరు పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భువనేశ్వరి



**విజయవాడ :** విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి అన్నారు. బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ రోజు మీరు చేసే పనే రేపటి జీవితానికి దారి చూపుతుందని వెల్లడించారు. పెద్దపెద్ద నాయకులు

మిగతా 2 లో



## హెచ్-1 వీసాల్లో జాప్యంతో తీవ్ర ఆందోళన

సమస్యను అమెరికా దృష్టికి తీసుకుని వెళ్లాం

విదేశాంగాశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడి

.. వివరాలు 3లో

## ఆర్టీసీ మెడికల్ అన్‌ఫిట్ ఉద్యోగులకు శుభవార్త

### ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం

**అమరావతి :** మెడికల్ అన్ ఫిట్ అయిన ఆర్టీసీ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలివ్వాలని నిర్ణయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వంలో విలీనం అనంతరం మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలివ్వాలని సర్కార్ నిర్ణయించింది. 2020 జనవరి 1 తర్వాత మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇవ్వనున్నారు. విలీనానికి ముందు మెడికల్ అన్ ఫిట్ అయిన డ్రైవర్లకు మాత్రమే

మిగతా 2 లో

## వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై మంత్రి ఆరా

రిటైనింగ్ వాల్ వెంటనే పూర్తి చేయాలని ఆదేశం



2



## పరకామణి చోరీ కేసులో కీలక పరిణామం

నిందితుడు రవికుమార్

ఆస్తులపై హైకోర్టుకు ఏసీబీ నివేదిక

.. వివరాలు 2లో

## రాష్ట్రంలో పలువురు మున్సిపల్ కమిషనర్ల బదిలీ

2

11మందికి కొత్తగా పోస్టింగ్‌లు ఇచ్చిన ప్రభుత్వం

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# భారత్‌లో మేధకు కొదవ లేదు

మొదటి పేజీ తరువాయి

పురుషులు గొప్ప వారని మన పిల్లలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. సూపర్ మ్యాన్, స్పైడర్ మ్యాన్ కంటే మన హనుమంతుడు బలవంతుడని వారికి చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని నొక్కి చెప్పారు. బ్యాట్ మ్యాన్, ఐరన్ మ్యాన్ కంటే మహాభారతంలో అర్జునుడు మహాయోధుడని వారికి చెప్పాలన్నారు. కృష్ణుడు, మహాశివుడి మహత్యాల గురించి పిల్లలకు వివరించాలని తెలిపారు చంద్రబాబు. శ్రీరాముడిని మించిన మర్యాద పురుషోత్తముడు లేడని వారికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. అవతార్ సినిమా కంటే మన మహాభారతం గొప్పదని మన పిల్లలకు చెప్పాల్సి ఉందని సూచించారు. కంసుడు లాంటి రాక్షసుల గురించి కూడా వారికి తెలియాల్సి ఉందన్నారు. అప్పుడే మన పిల్లలు మంచికి, చెడుకి మధ్య ఉన్న వ్యత్యాసం తెలుసుకోగలరని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మైథాలజీ గురించి అందరూ మరిచిపోయే సమయంలో ఎన్టీఆర్ పోషించిన పాత్రలో మళ్లీ విలువల గురించి సమాజానికి తెలియజేసిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాజకీయాల్లోనూ అదే స్థాయిలో విలువలు పాటించారన్నారు. దేశాభివృద్ధికి మాజీ ప్రధాని వాజ్‌పేయి గతంలో పునాదులు వేశారని.. ఇప్పుడు ప్రధాని మోదీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో మనదేశం సూపర్ పవర్ కాబోతోందని చెప్పారు. మన దేశం, భారతీయత గురించి చర్చించేందుకు భారతీయ విజ్ఞాన సమ్మేళనం మంచి వేదికన్నారు. సంస్కృతి సంప్రదాయాలను నిలబెడుతూ.. దేశాభివృద్ధి కోసం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కృషి చేస్తున్నారని చంద్రబాబు కొనియాడారు. మానసిక ఒత్తిడిని అధిగమించడంలో యోగాది కీలకపాత్ర అని చెప్పారు. యోగా ద్వారా భారతదేశం యూనివర్సల్ హెల్త్‌ను అందించిందన్నారు. జీరోను భారతీయులే కనిపెట్టారని గుర్తు చేశారు. చెస్ ఆట సైతం మనదేనని వివరించారు.



భారతీయ కుటుంబ జీవితం మన దేశంలో మాత్రమే ఉందన్నారు. ఇది భద్రతతో పాటు జీవితాల్లో వెలుగునిస్తోందని పేర్కొన్నారు. ప్రతి జంట ముగ్గురు పిల్లలను కనేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. సౌర, పవన విద్యుత్తుపై అధికంగా దృష్టి పెడుతున్నామని వివరించారు. ఆరు నెలల్లో క్వాంటమ్ కంప్యూటర్ అమరావతి నుంచి ఆపరేట్ చేయబోతున్నామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. క్వాంటమ్ కంప్యూటర్‌ను తయారు చేయడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఏపీకి ఇప్పటికే గూగుల్ వచ్చిందని.. మైక్రోసాఫ్ట్ కూడా రావాలని చూస్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇలా అనేక అంతర్జాతీయ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌కు రాబోతున్నాయని వివరించారు. ఇది దేశ అభ్యున్నతికి కూడా కారణమవుతోందన్నారు. టెక్నాలజీలో మనం ప్రపంచంలో ఎవరికి తక్కువ కాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 1991లో ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. మన దేశంలో ప్రధాని మోదీ నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వం ఉంది. 2038 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుంది. 2047 నాటికి ప్రపంచశక్తిగా ఆవిర్భవిస్తుంది. మన దేశం పేరు మార్మోగిపోతుంది. ఇప్పటికే ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులే ఉన్నారు. దశాబ్దకాలంగా చాలా దేశాల్లో జనాభా తగ్గుతుండగా.. భారత్‌లో మాత్రమే పెరుగుతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఏరోస్పేస్ సిటీ, విశాఖలో మెడ్‌టెక్ పార్కు తీసుకొస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక వేతనాలను భారతీయులు పొందుతున్నారు. గతంలో హైదరాబాద్ లో ఐటీని ప్రోత్సహించా. దీనితో ప్రపంచంలో తెలుగువారు ఎక్కువ వేతనాలు పొందుతున్నారు. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రోత్సహిస్తున్నా. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ వచ్చిందని సీఎం పేర్కొన్నారు.

## అంతర్ జ్ఞానమే అందరికీ శ్రీరామరక్ష

**తిరుపతి :** మనిషిలోని క్షమాగుణమే అతడిని ఉన్నత స్థితిలో నిలుపుతుందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. భౌతిక అంశాల జ్ఞానాన్ని విజ్ఞానమని.. అంతర్ జ్ఞానాన్ని జ్ఞానమని అంటారని వివరించారు. విజ్ఞానంతో మాత్రమే కొట్టుకుపోకూడదని చెప్పారు. భారతీయ విజ్ఞాన సమ్మేళనం లక్ష్యం జ్ఞానమని.. దీనిని ప్రపంచంలోని అందరికీ దగ్గర చేయాల్సి ఉందన్నారు. శుక్రవారం తిరుపతిలోని సంస్కృతి యూనివర్సిటీలో నాలుగు రోజుల పాటు జరగనున్న భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్‌ను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, సీఎం చంద్రబాబు నాయుడితో కలిసి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రారంభించారు. అనంతరం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ మాట్లాడుతూ.. మనమంతా ఈ ప్రపంచానికి ఎంతో కొంత రుణపడి ఉన్నామన్నారు. మానసిక సంతృప్తి లేకపోతే ఎంత పొందినా సుఖం కలగదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ స్వయంగా కర్తవ్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని మోహన్ భాగవత్ అన్నారు. విజ్ఞానశాస్త్రం, ధర్మశాస్త్రాల మధ్య వైరుధ్యమేమీ లేదని చెప్పారు. అనుభవంతో ఎంతో విజ్ఞానాన్ని సంపాదిస్తామన్నారు. 'సరైన మార్గంలో పయనిస్తే ఏదైనా సాధ్యమని స్వామి వివేకానంద వంటివారు బోధించారు. మార్గం సరైనదైతే లక్ష్యాన్ని కచ్చితంగా చేరగలం. ప్రపంచం వేగంగా ముందు కెళ్తోంది.. పోటీపడాలంటే సాధన అవసరం. విద్యతో పాటు క్రమశిక్షణ కూడా అలవడాలి. క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితిలో నిలుపుతుంది. మానసికంగా సంతృప్తి లేకపోతే ఎంతపొందినా సుఖం కలగదు. మనమంతా ఈ విశ్వానికి ఎంతోకొంత రుణపడి ఉంటాం' అని మోహన్ భాగవత్ అన్నారు. కొందరిలో ఎంత ఎదిగితే అంత అహంకారం పెరుగుతుందని చెప్పారు. ప్రపంచానికి భారత్ ఎంతో కొంత ఇవ్వాలన్నారు. మనుషులందరికీ సౌఖ్యం, సదు-పాయాలు కావాలని చెప్పారు. సుఖమనేది కేవలం భౌతికపరమైనదని ఆయన అభివర్ణించారు. సుఖ దు:ఖాలు తాత్కాలికమైనవన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో అభివృద్ధితోపాటే వినాశనం సైతం వచ్చేసిందంటూ ఆర్ఎస్ఎస్ చీఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. శాస్త్ర విజ్ఞానంతోనే మానవాళికి సదుపాయాలు కలుగుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మనం పొందుతున్న వాటిలో రెండో కోణం కూడా ఉంటుందన్నారు. ఖచ్చితంగా ప్రపంచంలోనే భారత్ గొప్ప దేశం అవుతుందన్నారు. ప్రపంచంలో భారతదేశం ఉన్నత స్థితిలోకి రావడంతోపాటు.. ప్రపంచానికి మన దేశం ఏమి ఇవ్వగలమే అంశంపై దృష్టి పెట్టాలని ప్రజలకు ఆయన సూచించారు. సృష్టిలో ప్రతి ఒక్కరికీ సుఖం కావాలన్నారు. మనిషి సాధించే జ్ఞానంతో సుఖాన్ని సాధించాల్సి ఉందని ఆర్ఎస్ఎస్ చీఫ్ అభిప్రాయ పడ్డారు. ఆహారం, నిద్ర, మైథునం జంతువులకు ఆనందాన్ని ఇస్తాయని.. జంతువు కంటే మనిషి భిన్నమైన వాడని తెలిపారు. ఏ జంతువు ఆత్మహత్య చేసుకోదన్నారు. శరీరము, మనసు, బుద్ధి, ఆత్మ ఉన్నదని తెలిసిన వాడు మనిషని ఆయన తెలిపారు. భౌతిక అవసరాలు తీర్చుకోవడం మాత్రమే వికాసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో సుఖంగా ఉన్నవాళ్లు దుఃఖంతో ఉన్నవారంటూ రెండు వర్గాలుగా తయారు కాకూడదని హితవు పలికారు. మనుషులంతా సుఖంగా ఉండాలని కోరుకోవాలని.. అహంకారంతో ఉండకూడదని ఆయన సూచించారు. ఎవరికి ఏ భాష వచ్చొ ఆ భాషను ప్రజలకు అందుబాటులోకి తీసుకుపోవాల్సి ఉందని తెలిపారు. అప్పుడే అందరిలో బుద్ధి వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భారతీయుల డీఎన్ఏలో మాత్రమే ధర్మ దృష్టి ఉందని ఆయన స్పష్టం చేశారు. భారత్ విశ్వ గురువు కావాలని ఆకాంక్షించారు. ఆర్థిక, సామాజిక, ధర్మ జ్ఞానాల్లో సంపూర్ణంగా మనం ప్రపంచానికి శక్తిని..దృష్టిని.. ఇవ్వాల్సి ఉందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తెలిపారు.

## రాజకీయ ముసుగులో రౌడీయిజం సహించం

**రప్పారప్పా అంటూ జంతుబలులు..రక్తాభిషేకాలా**

**ఇలాంటి దుర్మార్గాలను సహించబోం**

**జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభంలో చంద్రబాబు**



**తిరుపతి :** హత్య చేసే వారికి పోస్ట్‌మార్టం తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గట్టిగా హెచ్చరిక ఇచ్చారు. శుక్రవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ ముసుగులో చేసే నేరాలు అంగీ కరించేది లేదన్నా రు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైసీపీ హయాంలో మళ్ళీ రౌడీయిజం పెరిగిందని... అదే సరైనదని ఇంకా వాళ్ళు నమ్ముతున్నారని మండిపడ్డారు. రప్పా రప్పా... అని పోస్టర్‌లు వేసి బెదిరిస్తున్నారని ఫైర్ అయ్యారు. జంతువులను బలి ఇచ్చి, ఆ రక్తంతో పోస్టర్‌పై రక్తాభిషేకం చేయడం చూశానని.. ఇష్టారాజ్యంగా చేస్తే, ఎవరినీ వదిలి పెట్టను అంటూ హెచ్చరించారు. సోషల్ మీడియాలో కొందరు చెలరేగిపోతున్నారని.. దీన్ని అంగీ కరించమని స్పష్టం చేశారు. అది ఆమోదయోగ్యం కాదన్నారు. కూటమి వాళ్ళు చేయరని.. తప్పు చేసిన వారు తప్పించుకోలేరని అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంతా అప్రమత్తంగా ఉండాలని.. టీటీడీ, పోలీసులు సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. తిరుపతిని నేరాలు లేని సిటీగా చూడాలని... తిరుపతి ఒక ఫ్యూచర్ సిటీ అంటూ వెల్లడించారు. ఇక్కడ నోరు పారేసుకున్న, ఇష్టారాజ్యంగా చేసినా వదిలిపెట్టనని వార్న్ చేశారు. ఇక్కడే పుట్టిన తనకు, ఇక్కడి అన్ని విషయాలు తెలుసన్నారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి ఉండే ప్రాంతమని... ఈ ప్రాంత పవిత్రత కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఇక్కడ కుప్పిగంతులు వేయాలనుకున్నా వారి ఆటలు సాగవని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఆర్టీసీ మెడికల్ అన్‌ఫిట్ ఉద్యోగులకు శుభవార్త

మొదటి పేజీ తరువాయి

ప్రత్యామ్నాయ ఉద్యోగాలిచ్చే విధానం ఉండదే. ఇకపై ఆర్టీసీలో డ్రైవర్లు, కండక్టర్లు, సహా మిగిలిన ఉద్యోగులందరికీ ప్రత్నామ్నాయ ఉద్యోగాలివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్పొరేషన్‌లో ఉండగా 21 కేటగిరీలో మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి ప్రత్నామ్నాయ ఉద్యోగాలు ఇవ్వనున్నారు. విలీనం తర్వాత కూడా 21 కేటగిరీల్లో మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇవ్వాలివ్వాలని సర్కార్ నిర్ణయించింది. మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి కండక్టర్, రికార్డు ట్రేసర్, అసిస్టెంట్ మెకానిక్ /శ్రామిక్ ఉద్యోగాలివ్వాలని నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీలో ఇచ్చే ఉద్యోగానికి అర్హత లేకపోతే ప్రభుత్వ విభాగాల్లో అర్హత బట్టి ఉద్యోగాలివ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయి. కలెక్టర్ల ద్వారా ప్రభుత్వ విభాగాల్లో అర్హత మేరకు ఉద్యోగాలివ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఏ ఉద్యోగానికీ అర్హత లేని వారికి అదనపు మానిటరీ ప్రయోజనాలు ఇవ్వాలని స్పష్టం చేసింది. మెడికల్ అన్ ఫిట్ వల్ల వాలంటరీ రిటైర్డ్ అవ్వాలనుకునే వారికి అదనపు మానిటరీ ప్రయోజనాలు చేకూరేలా తదుపరి చర్యలు తీసుకోవాలని ఎపీపీటీడీ కమిషనర్‌కు ప్రభుత్వం కీలక ఆదేశాలు ఇచ్చింది. అలాగే తదుపరి చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లకు సర్కార్ ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి .కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు ఆర్టీసీలో ఉద్యోగులందరికీ ప్రయోజనాలివ్వడంపై ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులందరికీ ప్రత్నామ్నాయ ఉద్యోగాలివ్వడంపై ఆనందం తెలుపుతున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ఆర్టీసీ ఎన్ఎంయూఎ నేతలతో పాటు ఆర్టీసీ ఈయూ, కార్మిక పరిషత్ నేతలు ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేయాలి

మొదటి పేజీ తరువాయి



చాలా కష్టపడి చదువుకున్నారని.. అన్ని ఉండి చదువుకునే వారిని కాకుండా పేదరికంలో ఉండి చదువుకునే వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. శుక్రవారం నిమ్మకూరులో పర్యటించిన భువనమ్మ.. గురుకుల పాఠశాల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించి.. వారితో తన బాల్య స్మృతులను పంచుకున్నారు. స్కూల్ చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చే సమయంలో జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆంగ్లంలో ప్రతిభ కనబర్చేలా అధ్యాపకులు చూడాలన్నారు. తాను నిమ్మకూరు రావడం స్వీట్ మెమోరీ అని.. ఇది తన తాత లక్ష్మయ్య ఊరు అని తెలిపారు. చిన్నపుడు సెలవులు వస్తే అమ్మ తమను నిమ్మకూరుకు పంపేదని... వేసవి సెలవలకు ఇక్కడికే వచ్చే వాళ్ళమని చెప్పుకొచ్చారు. ఇక్కడ తన సోదరి శారద ఉండేదని.. ఆర్టీసీ బస్‌లో పామర్రు సినిమా వెళ్ళేవాళ్ళమంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కాలం మారుతుందని.. ఇప్పుడు ఫోన్, కార్లు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. నాన్న ఇంటింటికీ తిరిగి పాలు అమ్మి కష్టపడి పైకి వచ్చారని.. తాము ఈ స్థాయిలో ఉన్నాము అంటే తమ తల్లిదండ్రుల కష్టమని గర్వంగా చెప్పుకున్నారు. సీఎం చంద్రబాబు కూడా చాలా కష్టపడి చదువుకున్నారని తెలిపారు. చంద్రబాబుపై నమ్మకంతో ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత సీఎంగా ఎన్నుకున్నారన్నారు. ఇంటింటికి రూ.15 వేలు ఇస్తామన్నారని.. 54 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం ఇస్తున్నారని.. ఇందుకోసం రూ.10 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంత సేవ చేయాలో అంత చేస్తున్నామన్నారు. తమను నమ్మి ఎంతోమంది దాతలు ముందుకు వస్తున్నారని అన్నారు. ఈరోజు ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. స్కూల్స్‌లో ఉన్న సమస్యలను సీఎం, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని భువనేశ్వరి పేర్కొన్నారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.6కోట్ల నాబార్డు నిధులతో నిర్మించనున్న 30 పడకల ఆస్పత్రికి ఆమె శంకుస్థాపన చేశారు. రూ.3.5 కోట్లతో నిర్మించిన బాలుర వసతి గృహాన్ని భువనేశ్వరి ప్రారంభించారు.

## వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై మంత్రి ఆరా

**అమరావతి :** వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ప్రాజెక్ట్ సీఈ, ఎస్ఈ, ఈఈలు, ఏజెన్సీ ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. '7 కి.మీ టన్నెల్-2 లైనింగ్ పనుల్లో నేటికి 3.2 కి.మీ పూర్తయ్యింది. డిసెంబర్‌లో 456 మీటర్ల లక్ష్యానికి గానూ,432 మీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేశాం. మిగిలిన 3.6 కి.మీ లైనింగ్ 2026 జూన్ కల్లా పూర్తి చేసేలా లక్ష్యం నిర్దేశిరచాం. టన్నెల్-2లో చిక్కుకొని ఉన్న టన్నెల్ బోరింగ్ మెషిన్ తొలగించడానికి నియమించిన కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందించింది. నివేదిక ప్రకారం టన్నెల్-2లో ఉన్న టీబీఎంను తొలగించడానికి చర్యలు తీసుకుంటాం. ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వెంటనే మొదలుపెట్టి, సీజన్ ముగిసేలోగా పూర్తి చేయాలని అధికారులకు, ఏజెన్సీకి ఆదేశాలు ఇచ్చాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 2026 నాటికి వెలిగొండ పూర్తిచేయడమే లక్ష్యంగా పర్యవేక్షణ జరుగుతోంది' అని ఆయన అన్నారు.

## పరకామణి చోరీ కేసులో కీలక పరిణామం

**అమరావతి :** తిరుమల తిరుపతి దేవస్థానం పరకామణిలో జరిగిన చోరీ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించిన నిందితుడు రవికుమార్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులపై ఏసీబీ ఒక మధ్యంతర నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికను ఏసీబీ డీజీ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సమర్పించారు. ఈ నివేదికను స్వీకరించిన ఏపీ హైకోర్టు, దానిని సవివరంగా పరిశీలించిన అనంతరం తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేసింది. అలాగే ఈ వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవసరం ఉందా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని సీఐడీకి న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. పరకామణిలో జరిగిన చోరీ వ్యవహారంపై హైకోర్టులో ఈరోజు విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు చాలా వరకు పూర్తి అయ్యిందని, అయితే కొన్ని అంశాలపై ఇంకా విచారణ మిగిలి ఉందని పేర్కొన్నారు. అలాగే సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం, ఈ కేసులో పరిస్థితుల ఆధారంగా మరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవకాశం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ అంశాన్ని కూడా సీఐడీ పరిశీలించాలని సూచించింది. కేసుకు సంబంధించిన తదుపరి విచారణను జనవరి 5వ తేదీకి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. అప్పటికి ఏసీబీ నివేదికపై పూర్తి స్థాయిలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ఈ పరిణామాలతో టీటీడీ పరకామణి చోరీ కేసు మరింత కీలక మలుపు తిరగనుంది. రాబోయే రోజుల్లో చట్టపరంగా మరిన్ని నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది.

## రాష్ట్రంలో పలువురు మున్సిపల్ కమిషనర్ల బదిలీ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపల్ పరిపాలన విభాగంలో కీలక బదిలీలు చోటుచేసుకున్నాయి. ఏపీ సర్కార్ మొత్తం 11 మంది మున్సిపల్ కమిషనర్లకు సంబంధించిన బదిలీలు, కొత్త పోస్టింగ్స్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కూటమి సర్కార్ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీలతో పలు పట్టణాల్లో పరిపాలనా మార్పులు అమల్లోకి వచ్చాయి. ఈ బదిలీలతో మున్సిపల్ పరిపాలనలో సమర్థత పెంచడం, పట్టణ అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. వివిధ పట్టణాల్లో కొత్త అధికారుల నియామకంతో పరిపాలనా వ్యవస్థలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. కొత్త బదిలీల్లో భాగంగా పార్వతీపురం మున్సిపల్ కమిషనర్‌గా డి. పావనిని నియమించింది.. అనంతపురం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌గా ఎం. అంజయ్యకు పోస్టింగ్ ఇచ్చింది. తిరుపతి అదనపు మున్సిపల్ కమిషనర్‌గా యు. శారదాదేవిని నియమించింది. పెడన మున్సిపల్ కమిషనర్‌గా డి. కొండయ్య బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రొద్దుటూరు మున్సిపల్ సహాయ కమిషనర్‌గా ఎం. మంజునాథ్ గౌడ్‌ను నియమించింది. చీరాల మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న అబ్దుల్ రషీద్‌ను బదిలీ చేసింది. ఆయన స్థానంలో డేనియల్ జోషెఫ్‌ను చీరాల మున్సిపల్ కమిషనర్‌గా నియమించింది. నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ ఎస్. బేబీని మత్స్యశాఖ రెవెన్యూ విభాగానికి కేటాయించింది. నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్‌గా జి. వెంకటరామిరెడ్డిని నియమించింది. కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా పి. శ్రీధర్‌ను నియమించింది. ప్రస్తుతం కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న పి. కృష్ణమోహన్ రెడ్డిని జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ లో రిపోర్ట్ చేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు



మొదటి పేజీ తరువాయి

అభినందనలు తెలిపారు. వారి సాహసాలు, విజ్ఞానం దేశానికి గర్వకారణం ఆమె ప్రశంసించారు. వయసుకు మించి ధైర్యసాహసాలు, ప్రతిభను ప్రదర్శించే చిన్నారులకు 'వీర్ బాల్ దివస్' సందర్భంగా ఏటా పురస్కారాలు అందిస్తారు. ఈ ఏడాది రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ చేతుల మీదుగా బిహార్ చిన్నోడు వైభవ్ సూర్యవంశీ సహా పలువురు చిన్నారులు 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్'ను అందుకున్నారు. పురస్కార గ్రహీతల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. వీరిలో వ్యోమప్రియ ప్రదర్శించిన సాహసం, శ్వాన్ సింగ్ ఉదారత పలువురి హృదయాలను కదిలించింది.కరెంట్ షాక్ నుంచి ఓ బాలుడిని కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన 8 ఏళ్ల చిన్నారి వ్యోమ ప్రియ తరఫున ఆమె తల్లి అర్చనా శివరామకృష్ణన్ రాష్ట్రపతి నుంచి పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా కుమార్తెను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. 'నా కుమార్తె తరఫున ఈ అవార్డు తీసుకుంటున్నా. అప్పుడు మా అమ్మాయికి ఎనిమిదేళ్లు. మా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉన్న పిల్లల పార్క్‌లో మిగతా చిన్నారులతో కలిసి ఆడుకుంటోంది. అక్కడ అండర్‌గ్రౌండ్ కేబుల్‌పై ఏర్పాటు చేసిన స్లైడ్‌పై ఆడుకుంటున్న ఆరేళ్ల పిల్లాడు అకస్మాత్తుగా పడిపోయాడు. ఆ చిన్నారిని కాపాడదామని వెళ్లిన నా కూతురుకు కరెంట్ షాక్ తగిలింది. ఆ ఘటనలో మా ప్రియతో పాటు ఆ బాలుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. కేబుల్ దెబ్బతిని ఉండటంతో స్లైడ్‌కు షాక్ రావడమే అందుకు కారణమైంది. అంత చిన్న వయసులోనే ధైర్యం ప్రదర్శించిన నా బిడ్డ ఇప్పుడు నేరుగా వచ్చి ఈ అవార్డు తీసుకొని ఉంటే ఎంతో సంతోషించేవాళ్లం అంటూ అర్చనా ఉద్వేగభరితంగా చెప్పారు. 2024 మేలో తమిళనాడులోని కొయంబత్తూరులో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఓ పదేళ్ల బాలుడు మన సైనికులకు బాసటగా నిలిచాడు. అడగకముందే వారికి మంచినీరు, పాలు, టీ, లస్సీ.. వంటివి అందిస్తూ తనవంతు సాయం చేశాడు. అతడే శ్వాన్ సింగ్. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ జిల్లాకు చెందిన ఆ బాలుడి ధైర్యసాహసాలు, ఉత్సాహానికి ప్రశంసించిన సైన్యం అతడి చదువుకయ్యే గీర్చులు పూర్తిగా భరించేందుకు ముందుకొచ్చింది. ఈ క్రమంలో తాజాగా శ్వాన్ సింగ్‌ను ఇప్పుడు బాలల పురస్కారం వరించింది. ఈ అవార్డును తాను కలలో కూడా ఊహించలేదని చిన్నారి సంతోషం వ్యక్తంచేశాడు. ఏటా డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్ నిర్వహిస్తారు.

# ఢిల్లీ కాలుష్యంపై సుప్రీం చీఫ్ జస్టిస్ ఆందోళన

## పర్యావరణవేత్తలే పరిష్కారం కనుగొనాలి

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ పెరుగుతోంది. శుక్రవారం ఉదయం కూడా గాలి నాణ్యత సూచిక ప్రమాదకర స్థాయిలో నమోదైంది. అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైగా నమోదయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రాజధాని నగరంలో తీవ్ర కాలుష్యంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కాలుష్య సంక్షోభానికి పర్యావరణ నిపుణులు సమ–ర్థవంతమైన పరిష్కారాన్ని కొనుగొంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఓ న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. 'ఢిల్లీని పీడిస్తున్న వాయు కాలుష్య సమస్యను నివారించడానికి స్వల్పకాలిక ఉపశమనం కలిగించే విధానాల కంటే.. దీర్ఘకాలిక పరిష్కారం కోసం చర్యలు అవసరం. ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారుతున్న ఈ వాయు కాలుష్య సమస్యకు నిపుణులు పరిష్కారం కనుగొంటారని నాకు నమ్మకం ఉందని అన్నారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. శుక్రవారం ఉదయం రాజధాని నగరంలో గాలి నాణ్యత గణనీయంగా క్షీణించింది. ఉదయం 8 గంటల ప్రాంతంలో నగరంలో ఓవరాల్ ఏక్యూఐ లెవెల్స్ 305గా నమోదైంది. అత్యధికంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత సూచిక 390గా నమోదైంది. బవానాలో 379, నరేలా ప్రాంతంలో 356, ఆర్కే పురంలో 320గా ఏక్యూఐ నమోదైంది. నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత మెరుగ్గా నమోదైంది. ఔ÷ూఎ÷ు ద్వారకలో 253, అరబిందో మార్గ్ (258), మందిర్ మార్గ్ (234), ఎఉఎ విమానాశ్రయం ÷ు3 (239)గా గాలి నాణ్యత నమోదైంది.

# బ్రహ్మోస్ క్షిపణులకు ఎంతో డిమాండ్: కేంద్రమంత్రి జితేంద్రసింగ్

**తిరుపతి :** దశాబ్ద కాలంగా స్టార్టప్‌లలో భారత్ దూసుకెళ్తోందని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ అన్నారు. స్పేస్ ఎకానమీలో 8వ స్థానానికి చేరుకున్నామని చెప్పారు. ఐటీ, టెలికాం రంగాల్లో పెట్టుబడులను సరళతరం చేసినట్లు వివరించారు. తిరుపతి భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. 'గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 81వ ర్యాంక్ నుంచి 38వ ర్యాంక్‌కు చేరుకున్నాం. చంద్రుడిపై ప్రయోగాల్లో భారత్ ఘన విజయాలు సాధించింది. రక్షణరంగ ఎగుమతుల్లో గణనీయ వృద్ధి సాధించాం. మన బ్రహ్మోస్ క్షిపణులకు ఇప్పుడు ప్రపంచంలో ఎంతో డిమాండ్ ఉంది. ప్రపంచానికి కొవిడ్ వ్యాక్సిన్లు అత్యధికంగా ఎగుమతి చేసిన దేశం భారత్. శాస్త్ర, సాంకేతిక రంగాలకు మోదీ హయాంలో బ్జడెట్ పెరిగింది. అంతరిక్ష రంగంలో ప్రైవేటు పెట్టుబడులను కూడా ప్రోత్సహిస్తున్నాం. కీలక గనిజాల విషయంలో ప్రైవేటు సంస్థలకూ అనుమతి ఇస్తున్నాం'అని జితేంద్రసింగ్ తెలిపారు.

# గుజరాత్ కచ్‌లో స్వల్ప భూ ప్రకంపనలు

**గాంధీనగర్ :** గుజరాత్‌లోని కచ్ జిల్లాలో భూ ప్రకంపనలు సంభవించాయి. శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఈ ప్రకంపనలు వచ్చాయి. ఈ భూ ప్రకంపనల తీవ్రత రిక్టర స్కేలుపై 4.4 గా నమోదు అయింది. ఈ మేరకు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. ఈ భూ ప్రకంపల కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. 23.65 డిగ్రీల నార్త్ లాటిట్యూడ్, 70.23 ఈస్ట్ లాంగిట్యూడ్ మధ్య 10 కిలోమీటర్ల లోతులో ఈ భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలు సంభవించిన వెంటనే ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ప్రకపంనల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించినట్లు ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం అందలేదని ఉన్నతాధికారులు వివరించారు. మరోవైపు ఈ కచ్ జిల్లాలో తరచూ భూ ప్రకంపనలు సంభవిస్తున్న సంగతి తెలిసిందే. కానీ స్వల్ప భూ ప్రకంపనలతో ఇక్కడ భూకంపాలు సంభవిస్తున్నాయి. 2001లో గుజరాత్‌లో భారీ భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వేలాది మంది ప్రాణాలు కోల్పోగా.. లక్షలాది మంది గాయపడ్డారు. ఈ వరుస భూప్రకంపనల కారణంగా.. స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# హెచ్-1 వీసాల్లో జాప్యంతో తీవ్ర ఆందోళన

## సమస్యను అమెరికా దృష్టికి తీసుకుని వెళ్లాం

## విదేశాంగాశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడి






**న్యూఢిల్లీ :** అమెరికా హెచ్–1బీ వీసా అపాయింట్‌మెంట్ల షెడ్యూలింగ్‌లో జరుగుతున్న విపరీతమైన జాప్యం, ఆకస్మిక రద్దులపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. వేలాది మంది భారతీయ నిపుణులు, విద్యార్థులు ఈ సమస్య వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత విదేశాంగ మంత్రిత్వ శాగీ అమెరికా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లింది. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో విదేశాంగ శాగీ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. ఢిల్లీ, వాషింగ్టన్‌లోని అమెరికా అధికారులతో ఈ విషయంపై చర్చించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా వీసా పక్రియలో నెలకొన్న అనిశ్చితి వల్ల భారతీయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా డిసెంబర్ 15 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనల ప్రకారం.. వీసా దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్ చేయాల్సి రావడం, క్షుణ్ణమైన తనిఖీల వల్ల పక్రియ నెమ్మదించింది. దీనివల్ల గతంలో కొన్ని వారాల్లో పూర్తయ్యే స్టాంపింగ్ పక్రియ ఇప్పుడు ఏకంగా 2026 వరకు రీషెడ్యూల్ అవుతున్నాయి. ఈ జాప్యం వల్ల వందలాది మంది టెక్కీలు సెలవులపై భారత్‌కు వచ్చి, తిరిగి వెళ్లలేక ఇక్కడే చిక్కుకుపోయారు. కేవలం సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే కాకుండా వారి కుటుంబ సభ్యులు ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థులు కూడా ఈ జాప్యం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. అనేక మందికి ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉండగా, విద్యార్థుల విద్యా సంవత్సరం వృథా అయ్యే పరిస్థితి నెలకొంది. గూగుల్, ఆపిల్ వంటి దిగ్గజ సంస్థలు కూడా తమ భారతీయ ఉద్యోగులకు వీసా స్టాంపింగ్ లేనిదే ప్రయాణాలు చేయవద్దని ఇప్పటికే అంతర్గత హెచ్చరికలు జారీ చేశాయి. అమెరికా వీసా అపాయింట్‌మెంట్‌ల షెడ్యూలింగ్ లేదా రీషెడ్యూలింగ్‌లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తమకు అనేక ఫిర్యాదులు వచ్చినట్లు భారత విదేశాంగశాగీ పేర్కొంది. ఈ అంశం అమెరికా సార్వభౌమాధికార పరిధిలోనిదే అయినప్పటికీ.. తమ ఆందోళనలను అమెరికా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు విదేశాంగశాగీ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. కెనడాలో గుండెపోటు కారణంగా భారత సంతతి వ్యక్తి ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఘటనపైనా భారత్ స్పందించింది. ఆయన భారత సంతతి వ్యక్తే అయినప్పటికీ.. అతడికి కెనడా పౌరసత్వం ఉందని స్పష్టం చేసింది. ఆ విషయంలో కెనడా ప్రభుత్వానిదే బాధ్యత అని పేర్కొంది. తీవ్ర ఛాతీనొప్పితో తన భర్తను ఆసుపత్రిలో చేర్పించినప్పటికీ చికిత్స కోసం దాదాపు ఎనిమిది గంటలు వేచిచూడాల్సి వచ్చిందని, చివరకు ప్రాణాలు కోల్పోయారని బాధితుడి భార్య నిహారికా శ్రీకుమార్ ఆరోపించిన విషయం తెలిసిందే.

# కంపెనీలో మేనేజర్‌పై గ్యాంగ్‌రేప్

## కంపెనీ సీఈవోతో పాటు మరో ఇద్దరు అరెస్టు



**జైపూర్ :** రాజస్థాన్‌లోని ఓ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్న మహిళ గ్యాంగ్ రేప్‌కు గురైంది. ఈ ఘటన ఉదయ్‌పూర్‌లో జరిగింది. ఆ కేసుతో లింకున్న ప్రైవేటు కంపెనీ సీఈవోతో పాటు మరో ఇద్దర్ని అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఓ ప్రైవేటు కంపెనీలో సీఈవోగా చేస్తున్న జితేశ్ సిసోడియా.. వారం క్రితం బర్త్‌డే పార్టీ ఇచ్చాడు. ఆ పార్టీకి మహిళా మేనేజర్ కూడా హాజరైంది. ఈ కేసులో మరో మహిళా ఎగ్జిక్యూటివ్, ఆమె భర్త గౌరవ్ సిరోహి నిందితులుగా ఉన్నారు. గురువారం ముగ్గుర్ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. నాలుగు రోజుల కస్టడీలోకి తీసుకున్నారు. బీఎన్ఎస్ చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద సుఖేర్ పోలీసు స్టేషన్‌లో కేసు బుక్ చేశారు. నిందితుల్ని రిమాండ్‌కు పంపినట్లు ఉదయ్‌పూర్ ఎస్పీ యోగేశ్ గోయల్ తెలిపారు. బర్త్‌డే పార్టీ ముగిసిన తర్వాత అతిథులు అందరూ వెళ్లిపోయారని, అయితే మహిళా ఎగ్జిక్యూటివ్ .. లేడీ మేనేజర్‌ను ఇంటి వద్ద డ్రాప్ చేస్తానని చెప్పింది. కారులో బాధిత మేనేజర్‌తో పాటు సిసోడియా,సిరోహి ఉన్నారు. దారిలో ఓ చోట ఆగి సిగరెట్లు కొన్నారని, ఆ సిగరెట్ తాగిన తర్వాత స్పృహ కోల్పోయినట్లు మేనేజర్ చెప్పింది. మరుసటి రోజు మళ్లీ నిద్ర లేచినట్లు పేర్కొన్నది. అయితే తనపై లైంగిక దాడి జరిగినట్లు అప్పుడు గుర్తించినట్లు ఆమె తెలిపింది.

# ఆళ్లగడ్డ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

## కారును ఢీకొన్న ట్రావెల్ బస్సు.. ప్రమాదంలో నలుగురు హైదరాబాదీల మృతి

## ప్రమాదంపై మంత్రి జనార్ధన్ రెడ్డి ఆరా



**నంద్యాల :** ఆళ్లగడ్డ మండలం నల్లగట్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు, ట్రావెల్స్ బస్సు ఢీకొని నలుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో వేగంగా దూసుకెళ్లిన కారు.. డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న సీజీఆర్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టింది. దీంతో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మృతులంతా హైదరాబాద్ వాసులుగా తెలుస్తోంది. మృతిచెందిన వారిని గుండురావు(60), శ్రావణ్ (22), నరసింహ, బన్నీగా గుర్తించారు. తోటి ప్రయాణికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బాధితులను రక్షించి స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలిస్తున్నారు. మరోవైపు ఘటనా స్థలాన్ని డీఎస్పీ ప్రమోద్ కుమార్ సైతం పరిశీలించారు. ఈ ప్రమాదంపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నలుగురు మృతిచెందడం అత్యంత దురదృష్టకరం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంపై జిల్లా అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు తక్షణమే వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లి అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తరచూ రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్న క్రమంలో ప్రయాణికులు, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి జనార్ధన్ రెడ్డి సూచించారు.

# సైబర్ నేరాల్లో కీలక నిందితుడి అరెస్ట్

## వేల సంఖ్యలో సిమ్ కార్డులు, కంప్యూటర్‌లు స్వాధీనం



**అమరావతి :** సైబర్ నేరాలకు పాల్పడే కీలక నిందితుడిని ఏపీ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి వేల సంఖ్యలో సిమ్ కార్డులతో పాటు, పలు కంప్యూటర్‌లు, ఇతర సాంకేతిక పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై సీఐడీ డీజీ ఆసిఫ్ ఖాన్ మీడియాతో మాట్లాడుతూ.. సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఇంటర్నేషనల్ మోసగాడిని అరెస్టు చేశామన్నారు. ఈ మోసాలకు పాల్పడేందుకు అనేక రకాల అధునాతన సాంకేతిక పరికరకాలు వాడుతున్నారని తెలిపారు. వారి నుంచి అనేక పరికరాల ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇంటర్నేషనల్ కాల్స్‌ను లోకల్ కాల్‌గా మార్చి చూపుతున్నారని.. దీంతో చాలా మంది కాల్స్ మాట్లాడటం ద్వారా మోసపోతున్నారని చెప్పారు. దేశ వ్యాప్తంగా పది వేల కోట్ల వరకు మోసం చేశారని.. ఒక్క ఏపీలో ఇరవై కోట్లు వరకు మోసం చేశారన్నారు. ఈ విధంగా అనేక దేశాల వారిని మోసం చేశారని... ఒకేసారి 64 సిమ్‌లతో వీరు కాల్స్ చేస్తున్నారని సీఐడీ డీజీ చెప్పారు. వేలకోట్ల రూపాయలు మోసాల ద్వారా దోచుకున్నారని తెలిపారు. సిమ్ బాక్స్ ద్వారా, మాడ్యూల్స్ ద్వారా వీరు ఆపరేషన్ చేస్తున్నారన్నారు. ఎక్కడ నుంచి కాల్ చేసేది తెలియకుండా మోసాలకు పాల్పడుతున్నారన్నారు. టెలిగ్రామ్ యాప్ ద్వారా వీరు మోసపూరిత లింక్‌లు పంపిస్తున్నారని అన్నారు. ఫేక్ కేవైసీ చేసి ఈ ముఠా సిమ్ కార్డులు సంపాదిస్తున్నారని చెప్పారు. ఏ సిమ్ ఎప్పుడు ఎలా ఆపరేట్ చేయాలో టెలిగ్రామ్ యాప్ ద్వారా వారికి సంకేతాలు పంపుతారని.. ఇదంతా పెద్ద ఆర్గనైజ్ క్రైంగా జరుగుతుందని వివరించారు. ఇందులో చాలా మందికి భాగస్వామ్యం ఉందన్నారు. కొంతమంది తెలిసి, మరికొందరు తెలియక ఈ ముఠాతో భాగస్వామ్యం అవుతున్నారని.. ప్రజలు కూడా వీటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అజ్ఞాత వ్యక్తులు నుంచి వచ్చే కాల్స్ పట్ల అలెర్టుగా ఉండాలన్నారు. ఒక్క చోటే కూర్చుని అనేక దేశాల ప్రజలను వీరు మోసం చేస్తున్నారని సీఐడీ డీజీ ఆసిఫ్ ఖాన్ వెల్లడించారు.



సంపాదకీయం

# ఆరావళికి విజయోస్తు !

ఆరావళిపై సాగుతున్న అరాచకంపై ప్రజలు మేల్కొని ఉద్యమబాట పట్టడంతో కథ అడ్డం తిరిగింది. అంటే ప్రజా ఉద్యమాలకు బలం ఉందని తేలింది. ప్రజా ఉద్యమాలను న్యాయస్థానాలు సైతం అంగీకరిస్తున్నాయి. అందువల్ల సమస్యలపై ముఖ్యంగా పర్యావరణ సమస్యలపై పోరాటం చేయాల్సిందేనని ఆరావాళి మనకు హెచ్చరించింది. ఇది ఆరంభంగా తీసుకోవాలి. దేశంలో ఎక్కడిక్కడ ప్రజలు దేశ పర్యావరణ విధ్వంసంపై ఉద్యమించాలి. నదుల అనుసంధనం ద్వారా నీటి వృధాను అరికట్టేందుకు నడుం బిగించాలి. క్యాన్సర్ కారక పరిశ్రమలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి. అన్నింటికి మించి ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా పెద్ద ఉద్యమం అవసరం. ఇదంతా ఎందుకు చర్చించుకోవాలంటే ఆరావళిని కార్పోరేట్లకు ధారాదత్తం చేయాలన్న ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యమించడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. సుప్రీం ఆదేశాలతో అక్కడ తవ్వకాలకు స్వస్తి పలికింది. సహజసిద్దంగా, భారత్‌కు రక్షణ గోడలా ఉన్న ఆరావళి పర్వతాల్లో తవ్వకాలకు వ్యతిరేకంగా పర్యావరణవేత్తలు, ప్రజలు, మేధావులు పెద్ద ఎత్తున ఉద్యమించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వ అనుకూల మీడియా సైతం వ్యతిరేకించడం విశేషం. ప్రజాందోళనలు అంతకంతకూ మృగ్యమైపోతున్న ప్రస్తుత కాలంలో ఉదయ్‌పూర్ నుంచి ఢిల్లీ దాకా ఉద్యమం రాజుకోవడం, పర్యావరణవేత్తలు, సామాన్య ప్రజలు అనే తేడా లేకుండా తమను కంటికి రెప్పలా కాపాడుతున్న ఆరావళిని కాపాడేందుకు నడుం బిగించారు. కార్పొరేట్ లాభాలు తాత్కాలికమైనవి. పర్యావరణ నష్టాలు శాశ్వతమైనవని గుర్తించారు. అందుకే ఆరావళి జోలికి రాకుండా ఉద్యమించారు. ఢిల్లీ కాలుష్యంలో ఊపిరిసలుపక అవస్థలు పడుతున్న కేంద్ర పెద్దలు అరావళిని తమ తాబేదార్లకు తెగనమ్మే దిశగా అడుగులు వేయడం విస్మయం కలిగించక మానదు. ఎందుకంటే ఇప్పటికీ ఢిల్లీ కాలుష్య నివారణపై కదలిక కానరావడం లేదు. కాలుష్యం మూలాలను కనిపెట్టడం లేదు. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేస్తున్నా, ప్రజలు ఆందోళన చెందుతున్నా కార్యాచరణ శూన్యం ఈ దశలో ఆరావళిపై జరిగిన పోరాటం గుర్తుకు తెచ్చుకోవాల్సిందే. ఆలస్యంగానైనా లెంపలు వేసుకుని అరావళి రక్షణపై, ముఖ్యంగా గనుల తవ్వకంపై ఆంక్షలు విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఉత్తర్వులు జారీచేయడం ప్రజాభీష్టానికి లభించిన ఘనవిజయంగా చూడాలి. ప్రజల నిరంతర అప్రమత్తతే ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటిదని నిరూపితం అయ్యింది. ర్యావరణ పరిరక్షణకూ అప్రమత్తతే రక్షణ కవచమని ఇప్పుడు ఆరావళి సాక్షిగా తేలిపోయింది. ఆరావళి పర్వతాలకు ప్రస్తుతానికైతే ముప్పు తప్పింది. కార్పొరేట్ గద్దలకు ప్రకృతి సంపదను దోచిపెట్టాలన్న దురాలోచన వెనుకపట్టు పట్టింది. ఎత్తు పేరుతో పర్యావరణాన్ని చిత్తు చేయాలన్న ఎత్తుగడ ప్రజాగ్రహం ముందు వీగిపోయింది. ఎడతెగని రైతుల పోరాటం ఫలితంగా కార్పొరేట్లకు సాగును కట్టుబానిసను చేయాలన్న పన్నాగం విఫలమై నల్లచట్టాలను వెనక్కి తీసుకున్నట్టే, దేశవ్యాప్తంగా రగులుతున్న ఆరావళి నిరసనలకు తలొగ్గి కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ వెనక్కి తగ్గింది. ఎక్కడో పర్వతాలు, అడవులు.. ఎవరు తవ్వుకుంటే మనకేమీ అనుకునే రోజులు కావివి. భూమి మీద ఉండే ప్రతి పుట్టా, చెరువూ దేనికవే పర్యావరణ వ్యవస్థలకు ఆయువుగా నిలిచి ప్రాణాధారాలుగా పనిచేస్తాయి. భూమి మీదున్న అతిపురాతన పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళికి ఉన్న ప్రాముఖ్యం తెలియంది కాదు. మన పురాణాలు, ఉపనిషత్తులు, వేదాల్లో దీని ప్రస్తావన ఉంది. మన దేశానికి ఉత్తరాన పెట్టని కోటగోడలా నిలుస్తున్న హిమాలయాల కంటే ఆరావళి పర్వతాలే పురాతనమైనవి. దాదాపు 700 కిలోమీటర్ల పొడవున్న ఈ పర్వతశ్రేణి మరో రకంగా రక్షణ దుర్గంలా నిలుస్తున్నది. పడమర నుంచి తూర్పు ప్రాంతాలకు వీచే వేడిగాలుల ప్రభావాన్ని తగ్గించి, థార్ ఎడారి విస్తరణకు లక్ష్మణరేఖలా నిలువడం దీని ప్రత్యేకత. రాజస్థాన్, హర్యానా, గుజరాత్, ఢిల్లీ రాష్ట్రాలను చల్లగా చూసే కొండదేవరగా ఆరావళిని చెప్పుకోవచ్చు. ఇక కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న దేశ రాజధాని ఢిల్లీకి ఊపిరితిత్తుల్లాంటివని చెప్పకతప్పదు. అలాంటి ఆరావళిని కార్పొరేట్, రియల్ ఎస్టేట్ శక్తులు ఇప్పటికే మైనింగ్‌తో, చెట్ల నరికివేతతో చెరపట్టి చేయాల్సిన నష్టం చేస్తూనే ఉన్నాయి. మరోవైపు ప్రాజెక్టుల పేరిట ప్రభుత్వాలు వేల ఎకరాల అడవులను ధ్వంసం చేస్తున్నాయి. దీనిని అడ్డుకోవాల్సిన కేంద్రం మరింతగా దూకుడు పెంచి తవ్వకాలకు అనుమతులు ఇవ్వాలని చూసింది. దీనివల్ల మనకు తీరని నష్టం అని తెలిసినా పట్టించుకోలేదు. ఆరావళిని అంగడి సరుకుగా మార్చేందుకు, గనుల తవ్వకానికి రాచబాట పరిచేందుకు మోదీ సర్కార్ చేసని ప్రయత్నాలపై దెబ్బపడింది. వంద మీటర్ల ఎత్తువరకు మాత్రమే తవ్వకాలు జరపొచ్చని, అంతకన్నా ఎత్తున్నవి మాత్రమే పర్వతాలుగా పరిగణించాలని వితండవాదం చేసింది. శాస్త్రీయ విధానంలో ఏది అడవి, ఏది కాదనేది తేల్చిచెప్పాల్సిన కేంద్రమే ఎత్తును బట్టి అనుమతులను నిర్ధారించడం ద్వారా పర్యావరణ విధ్వంసానికి తోవ వేసింది. ఎత్తును బట్టి ఆరావళి పర్వతాలకు నిర్వచనమిచ్చే విధానాన్ని సర్వోన్నత న్యాయస్థానం స్వయంగా నియమించిన కమిటీ కూడా తిరస్కరించింది. దాన్ని తోసిరాజని కోర్టు ముందు సలహాదారుగా ఆ ప్రతిపాదనే ఉంచి పక్కదారి పట్టించింది. అయితే ప్రజా ఉద్యమాన్ని కోర్టు కూడా పరిగణించింది. ఆరావాళి జోలికి వెళ్లవద్దని తేల్చింది. ఆయా రాష్ట్రాలకు సూచనలు చేసింది. ఇప్పుడు ఇదే స్ఫూర్తితో ఢిల్లీ కాలుష్యంపై ప్రజలు పోరాడాలి. అప్పుడే దేశానికి విముక్తి కలుగుతుంది. కాలుష్యంతో ఢిల్లీలో ఉండలేక పోతున్నానని కేంద్రమంత్రి నితిని గడ్కరీ స్వయంగా చెప్పడం చూస్తుంటే ఢిల్లీలో ఎంతటి దారుణ పరిస్థితులు ఉన్నాయో గమనించవచ్చు. అందువల్ల కేంద్రమే స్వయంగా రంగంలోకి దిగి రాజధానిని కాలుష్యం నుంచి బయటపడేసే మార్గాలను వెతకాలి.



కంచర్ల అచ్యుత్ రావు
ఎడిటర్

# మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి ఆహ్వానం

**నర్సీపట్నం:** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో 2026లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న '3వ ప్రపంచ తెలుగు మహాసభల'కు ముఖ్య అతిథిగా హాజరుకావలసిందిగా కోరుతూ, పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును ఆహ్వానించారు. ఈమేరకు శుక్రవారం స్పీకర్ నివాసంలో డాక్టర్ గజల్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. మహాసభల విశేషాలను స్పీకర్ కి వివరించారు. 'తెలుగు వారి అనురాగ సంగమం' అనే నినాదంతో 2026 జనవరి 3, 4 , 5 తేదీలలో గుంటూరు, అమరావతిలోని శ్రీ సత్యసాయి స్పిరిచ్యువల్ సిటీ (సాయి బొమ్మిడాల నగర్) వేదికగా ఈ మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభలలో ప్రధాన వేదికకు 'దివ్యశ్రీ నందమూరి తారక రామారావు వేదిక'గా నామకరణం చేశామని, అలాగే శ్రీనాథ కవి, జాషువా, ఘంటసాల వంటి మహనీయుల పేర్లతో ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో అవధానాలు, సంగీత విభావరి, సాహిత్య సదస్సులు, జానపద కళలు, నాటక ప్రదర్శనలతో తెలుగు భాషా వైభవాన్ని చాటి చెప్పేలా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు గజల్ శ్రీనివాస్ స్పీకర్ కు వివరించారు. ఈ ఆహ్వానంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు హర్షం వ్యక్తం చేశారు. దివంగత ఎన్టీ రామారావు పేరుతో ఈ మహా వేదికను నిర్వహిస్తుండడం తెలుగుజాతికే గర్వకారణమని కొనియాడారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో తాను తప్పకుండా పాల్గొంటానని నిర్వాహకులకు హామీ ఇచ్చారు. స్పీకర్ ను కలిసిన వారిలో ఆంధ్ర సారస్వత పరిషత్ వైస్ ప్రెసిడెంట్ మేడికొండ శ్రీనివాస్ చౌదరి, పరిషత్ సలహాదారు అడ్డాల వాసు ఉన్నారు. అలాగే నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ రాజాన వీర సూర్యచంద్ర, ఇతర టీడీపీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వంగవీటి ఆశా కిరణ్ ను కలిసిన పాయకరావుపేట కాపునాడు నాయకులు



**పాయకరావుపేట:** దివంగత మహా నేత వంగవీటి మోహన రంగా కుమార్తె వంగవీటి ఆశా కిరణ్ ను శుక్రవారం మర్యాద పూర్వకంగా పాయకరావుపేట కాపునాడు నాయకులు కలిశారు. విశాఖపట్నంలో జరిగే చలో వైజాగ్ రంగా నాడు కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతున్న వంగవీటి ఆశా కిరణ్ పాయకరావుపేటలో స్థానిక వై జంక్షన్ లోని జగతా అప్పారావు కళ్యాణ మండపంలో కాపునాడు నాయకులు, కార్యకర్తలు, రంగా అభిమానులతో సమావేశమయ్యారు. నాయకులందరినీ ఆప్యాయంగా పలకరించారు. నాయకులు, కార్యకర్తలతో కలసి ఫొటోలు దిగారు. అనంతరం పాయకరావుపేటలో అభిమానుల కోరిక మేరకు భోజనం చేసి విశాఖపట్నంలో జరుగుతున్న రంగా నాడు సమావేసానికి బయలు దేరారు. కాపునాడు రాష్ట్ర నాయకులు జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాపునాడు నాయకులు అక్కిరెడ్డి వెంకట నాగేశ్వరరావు, సుంకర చిట్టిబాబు, పెద్ద సంఖ్యలో కాపునాడు నాయకులు, వంగవీటి మోహన్ రంగా అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర్ బాల దివస్



**పాయకరావుపేట:** మండలంలోని మంగవరం జెడ్పీ హైస్కూల్లో శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన "వీర్ బాలా దివస్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్కూల్లోని డిజిటల్ క్లాస్ రూమ్ లో లైవ్ టెలికాస్ట్ వేసి విద్యార్ధులు అందరికీ వివరించారు. ఈ కార్యక్రమం భారతదేశ భవిష్యత్తుకు పునాదులైన పిల్లలను గౌరవించేందుకు చేస్తున్న జాతీయ స్థాయి ప్రోగ్రామ్ అని నిర్వాహకులు తెలిపారు. అనంతరం విద్యార్ధులు ర్యాలీ నిర్వహించారు. ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు లలిత, రంజాన్ బీబీ, అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి రంగా 37వ వర్ధంతి

**పాయకరావుపేట:** పట్టణంలోని మెయిన్ రోడ్డులో జివిఆర్ నగర్ దగ్గర ఉన్న దివంగత మహా నేత వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద శుక్రవారం రంగా 37 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కాపునాడు రాష్ట్ర నాయకులు జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, డాక్టర్ గురు ప్రసాద్, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ జగతా శ్రీను, దగ్గుపల్లి సాయి బాబా, గూటూరు శ్రీనివాసరావు, మజ్జూరి నారాయణరావు, గొల్లపల్లి నాగు, నారపురెడ్డి పద్మావతి పెద్ద సంఖ్యలో కాపు నాయకులు పాల్గొన్నారు.



# గంజాయి స్మగ్లింగ్ ముఠా గుట్టు రట్టు

**లేడీ డాన్ రేణుక సహా 8 మంది స్మగ్లర్లు అరెస్ట్**

**రూ.33.10 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం**

**డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు వెల్లడి**



**నర్సీపట్నం:** ఏజెన్సీ ముఖద్వారం నర్సీపట్నం కేంద్రంగా అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ఎనిమిది మంది సభ్యుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ. 18.50 లక్షల విలువైన 74 కిలోల గంజాయి, రూ. 10 లక్షల విలువైన షిఫ్ట్ కారు, రూ. 3 లక్షల విలువైన టీవీఎస్ జూపిటర్ స్కూటీ, రూ. 1.60 లక్షల విలువైన ఎనిమిది సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు నర్సీపట్నం డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాశరావు వెల్లడించారు. మొత్తం స్వాధీనం చేసిన వస్తువుల విలువ రూ. 33.10 లక్షలు ఉంటుందని తెలిపారు. శుక్రవారం సాయంత్రం నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు జిల్లాకు ముఖద్వారంగా ఉన్న నర్సీపట్నాన్ని షెల్టర్ జోన్‌గా మార్చుకుని, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి నివాసం ఉంటూ గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నారని చెప్పారు. నిందితులంతా గతంలోనూ గంజాయి కేసుల్లో నిందితులేనని తెలిపారు. ఈ ముఠాలో గాదె రేణుక అనే లేడీ డాన్ కూడా ఉండడం గమనార్హమని తెలిపారు. విజయనగరం జిల్లా సంతకవిటి మండలం మోదుగులపేట గ్రామానికి చెందిన గాదె రేణుక బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నప్పటికీ, గంజాయి స్మగ్లింగ్‌కు ప్రధాన సూత్రధారిగా వ్యవహరిస్తోందని వెల్లడించారు. ఈమెపై సాలూరు రూరల్, పాయకరావుపేట, నర్సీపట్నం టౌన్, బెంగళూరు పరిధిలో పలు గంజాయి కేసులు నమోదయ్యాయని తెలిపారు. గత ఏడాది కాలంగా నర్సీపట్నంలోని శారదానగర్‌లో అద్దెకు ఉంటూ గంజాయి అక్రమ రవాణాను కొనసాగిస్తోందని ఆయన చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లా బలిమెల, చిత్రకొండ, దారకొండ, రంపులుగాటీ, బూదరాళ్ల, కాకరపాడు మొదలైన ఏజెన్సీ ప్రాంతాల నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, చిన్న ప్యాకెట్లుగా మార్చి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారని విచారణలో వెల్లడైందన్నారు. హైవే చెక్‌పోస్టులను తప్పించుకునేందుకు అడవి మార్గాల ద్వారా గంజాయిని తరలిస్తూ, అనంతరం కారులో తమిళనాడుకు తీసుకెళుతున్నారని తెలిపారు. ఇతర నిందితుల్లో తమిళనాడు, అల్లూరి సీతారామరాజు జిల్లా, విశాఖపట్నం జిల్లాలకు చెందినవారు ఉండగా, వీరిపై కూడా పలు పోలీస్ స్టేషన్లలో గంజాయి కేసులు నమోదై ఉన్నాయని పేర్కొన్నారు.

ముగ్గురు మహిళలు సహా మొత్తం ఎనిమిది మందిని, లేడీ గంజాయి డాన్ గాదె రేణుక సహా నితిన్ సూర్య కాళిదాసు, రవికాంత్, అద్దూరి ప్రసాద్, మదన్ కుమార్ ఆంటోనీ స్వామి, అడంగుల రవికుమార్, దండం లలితకుమారి, పొన్నగంటి మణికుమార్ లను, నాతవరం మండలం శృంగవరం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో మాటువేసి పట్టుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ ఆపరేషన్‌లో రూరల్ సీఐ రేవతమ్మ, నాతవరం ఎస్ఐ తారకేశ్వరావు సహా పోలీస్ సిబ్బంది కీలక పాత్ర పోషించారని డీఎస్పీ ప్రశంసించారు. లేడీ డాన్ అరెస్టుతో గంజాయి గమ్యస్థానాలు, సరఫరా మార్గాలు వెలుగులోకి వచ్చాయని, మరింత సమాచారం కోసం దృష్టి సారించామని డిఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
శనివారం 27 డిసెంబర్ 2025
పేజీ : 5

# రోడ్లు నిర్మాణానికి రూ. 3.60 కోట్ల నిధులు మంజూరు

### - ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



**దేవరాపల్లి, డిసెంబర్ 26, (మనసులో మాట) :** మాడుగుల నియోజకవర్గంలోని మూడు మండలాలలో రోడ్లు నిర్మాణానికి రూ. 3 కోట్ల 60 లక్షలు నిధులు మంజూరయ్యాయని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్జీఆర్ఈఎస్ డిపార్ట్మెంట్ నుంచి ఈ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో మాడుగుల నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో 8 పనులు చేపట్టనున్నామని ఎమ్మెల్యే బండారు తెలిపారు. మాడుగుల మండలంలోని
శంకరం పంచాయితీ, శంకరం సచివాలయం నుండి మామిడిపాలెం గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి 50 లక్షలు, డి. గొటివాడ -రాజంపేట బిటి రోడ్డు నుండి రాయిపాలెం రోడ్డు నిర్మాణానికి 50 లక్షలు, జాలంపల్లి పంచాయతీ పెదకుల్తిమాంబ తల్లి ఆలయం నుండి పాతూరు రోడ్డు నిర్మాణానికి 50 లక్షలు, ఆర్ అండ్ బి రోడ్డు మడవీడు జంక్షన్ నుండి చినపిట్టగెడ్డ వరకు రోడ్డు నిర్మాణానికి 50 లక్షలు, చీడికాడ మండలంలోని కొనాం పంచాయతీ గుడివాడ బి టి రోడ్ నుండి గొడుగుమ్మడి వరకు రోడ్డు నిర్మాణానికి 30 లక్షలు, గుడివాడ బి టి రోడ్ నుండి మల్లిపాడు వరకు 50 లక్షలు, వీరభద్రిపేట పంచాయితీ కొండేపూడి బి టి రోడ్ నుండి ముడిచేరి రోడ్డు నిర్మాణానికి 50 లక్షలు, దేవరాపల్లి మండలంలోని వాలాబు పంచాయతీ డబ్ల్యూ.బి.ఎం రోడ్, వాలాబు-బొడ్డగుమ్మి నుండి నగరపాలెం గ్రామం వరకు 30 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ ఎనిమిది పనులకు త్వరలో టెండర్లు పిలిచి పనులను ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



శరవేగంగా ఆంజనేయస్వామి

## భారీ విగ్రహ నిర్మాణ పనులు

- అందరూ భాగస్వాములు కావాలని ఆలయ అభివృద్ధి కమిటీ విజ్ఞప్తి
- వచ్చే హనుమాన్ జయంతికి విగ్రహావిష్కరణకు చురుగ్గా పనులు

**దేవరాపల్లి, డిసెంబర్ 26 (మనసులో మాట) :** మండల కేంద్రం దేవరాపల్లిలోని నాలుగు రోడ్ల కూడలిలో నూతనంగా శ్రీ అభయాంజనేయ స్వామి 36 అడుగుల భారీ విగ్రహ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇక్కడ శ్రీ అభయాంజనేయ స్వామి నిలువెత్తు విగ్రహం చేపట్టడం వలన దేవరాపల్లి గ్రామానికి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంటుందని ఆలయ అభివృద్ధి కమిటీ, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు, భక్తులు విరివిగా తమ వంతు ఆర్థిక సహాయం అందించి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. వచ్చే హనుమాన్ జయంతికి విగ్రహ నిర్మాణం పనులు పూర్తిచేసే విధంగా పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. విరాళాలు ఇచ్చే దాతలు 9885869880, 9703256113 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు.

## నేడు అనకాపల్లి కుంచావారి గౌరీపరమేశ్వరుల మహొత్సవం



**అనకాపల్లి, డిసెంబర్ 26 (మనసు లో మాట):** రెండు శతాబ్దలకు పైగా చరిత్ర కలిగిన అనకాపల్లి కుంచావారి శ్రీ గౌరీపరమేశ్వరుల మహొత్సవం ఈనెల 27 న ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఎం వీరభద్రరావు (అబ్బులు) తెలియజేశారు. మహొత్సవాన్ని పురష్కరించుకొని గవరపాలెం శ్రీ గౌరీపరమేశ్వరి కమిటీ, వేల్పులవీధి శ్రీ గౌరీపరమేశ్వరి కమిటీ సభ్యులు అమ్మవారి కి సార్ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం గౌరీ పరమేశ్వర జాతర సందర్బంగా అమ్మవారి కి ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజలు ఉంటాయని ఆయన తెలియజేశారు. అమ్మవారిని ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, అధికారులు దర్శించుకుంటారని ఆయన తెలియజేశారు. అమ్మవారి ఆలయ పరిసరాలు ప్రాంతాలు, భారీ విద్యుత్ అలంకరణ, పలు సాంస్కృతి కార్యక్రమాలు, డాన్స్ బేబీ డాన్స్ ప్రోగ్రాలు, బుర్రకథ, నేల వేషాలు, కోలాటాలు, బాణాసంచా జాతరలో చోటుచేసుకుంటాయి. ఈ కార్యక్రమం లో
కుంచావారి కుటుంబ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### ముగ్గురు మహిళలు సహా

# ఎనిమిది మంది గంజాయి స్మగ్లర్ల అరెస్ట్

- 74 కిలోల గంజాయి, ఒక కారు, 2 స్కూటీలు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం
- సిబ్బందిని అభినందించిన డిఎస్ పి శ్రీనివాసరావు



**నర్సీపట్నం రూరల్, డిసెంబర్ 26, ( మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా నర్సీపట్నంను అడ్డాగా మార్చుకొని, ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి నివాసం ఉంటూ, పెద్ద ఎత్తున గంజాయి. స్మగ్లింగ్ చేస్తున్న ఎనిమిది మంది సభ్యుల ముఠాను నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ ఆధ్వర్యంలో నాతవరం పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి 18 లక్షల 50వేల రూపాయల విలువైన 74 కిలోల గంజాయి, 10 లక్షల విలువైన షిఫ్ట్ కారు, 3 లక్షల విలువైన 2 స్కూటీలు, 1, 60 వేల విలువైన 8 సెల్ ఫోన్లు, మొత్తం 33 లక్షల 10వేల రూపాయల విలువైన వస్తువులను స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్నట్టు నర్సీపట్నం డిఎస్పి పి శ్రీనివాసరావు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ సీఐ రేవతమ్మ, నాతవరం ఎస్ఐ తారకేశ్వరావుతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. పోలీసులకు పట్టుబడిన వీరంతా గతంలో గంజాయి కేసుల్లో నిందితులేనని డిఎస్పీ తెలిపారు . వీరిలో ఒక లేడీ డాన్ కూడా ఉంది. గాదే రేణుక అనే లేడీ డాన్ బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగి. ఈమెది విజయనగరం జిల్లా సంతకవిటి మండలం మోడుగుల పేట గ్రామం. సాలూరు రూరల్, పాయకరావుపేట, నర్సీపట్నం టౌన్, బెంగళూరు టిసి నగర్ పోలీస్ స్టేషన్లలో గతంలో గంజాయి కేసులు నమోదయి ఉన్నాయి. ఈమెను లేడీ డాన్ గా పోలీసులు పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా బలిమెల ప్రాంతం నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి వాటిని చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి ఒక కేజీ 25 వేల రూపాయలు చొప్పున తమిళనాడుకు సరఫరా చేస్తున్నారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా ఈమె నివాసం ఉంటుంది. గత ఏడాదికాలంగా నర్సీపట్నం షెల్టర్ జోన్ గా వాడుకుంటూ శారదానగర్లో ఒక ఇంట్లో అద్దెకు ఉంటుంది. ఈమె అరెస్టు ద్వారా గంజాయి గమ్యస్థానం వెల్లడైందని డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. మరో నిందితుడు సూర్య కాళిదాసు పై కూడా పాత కేసులు ఉన్నాయి. తమిళనాడులోని తంజావూరు జిల్లా పట్టుకొట్టాయి గ్రామానికి చెందిన ఇతనిపై చెన్నై పోలీస్ స్టేషన్లో గంజాయి కేసు నమోదయి ఉంది. రావికమతం మండలం కొత్తకోట గ్రామానికి చెందిన అడ్డూరి ప్రసాద్ పై కూడా నక్కపల్లి పోలీస్ స్టేషన్లో రెండు కేసులు ఉన్నాయి. మదన్ కుమార్ ఆంటోనీ స్వామి అనే నిందితుడు కూడా తమిళనాడు రాష్ట్రంలోని రామనాథపురం జిల్లా తిరువడనై మండలం ఆరుముతి గ్రామానికి చెందినవాడు. ఇతనిపై కూడా అడ్డూరు, సైదాబాద్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు నమోదయి ఉన్నాయి. నాది ముత్తు అనే నిందితుడు పై కూడా తమిళనాడులోని మంగడి పోలీస్ స్టేషన్లో గంజాయి కేసులో నిందితులు. ఇతను కూడా తమిళనాడు రాష్ట్రానికి చెందిన వాడే. అడంగుల రవికుమార్ అల్లూరి సీతారామరాజు జిల్లా దబ్బపుట్టు గ్రామానికి చెందినవాడు. ఇతనిపై విశాఖపట్నం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. ఒకదండం లలిత కుమారి అల్లూరి జిల్లా లోతుగడ్డ జంక్షన్ చేరపల్లి గ్రామం. ఎలమంచిలి పోలీస్ స్టేషన్లో పాత కేసు ఉంది. అల్లూరు జిల్లా పెదవలస గ్రామానికి చెందిన పొన్నగంటి మణికుమారి కూడా పాత నేరస్థురాలు. ముగ్గురు మహిళలతో సహా 8 మంది గంజాయి స్మగ్లర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను డిఎస్పి శ్రీనివాస్ వెల్లడించారు. వీరందరినీ నాతవరం మండలం శృంగవరం గ్రామ శివారులో గల అటవీ ప్రాంతంలో మాటువేసి పట్టుకోవడం జరిగిందని తెలిపారు. వీరు గంజాయిని బలిమెల, చిత్రకొండ, దారకొండ, రంపులుఘాటి, బూదరాళ్ల, కాకరపాడు నుంచి రాజానగరం హైవేకి చేరుస్తారు. గంజాయిని తమిళనాడుకు కారు ద్వారా తరలిస్తుంటారని డి.ఎస్.పి తెలిపారు.

# సిఐటియు అఖిలభారత మహాసభల జయప్రదం చేయండి

### - మాడుగులలో మహాసభల ప్రచారం - సిఐటియు జిల్లా అధ్యక్షులు వి వి శ్రీనివాసరావు పిలుపు




**వి మాడుగుల ( మనసులో మాట)..** సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు డిసెంబర్ 31 నుంచి విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా మాడుగులలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం విశాఖపట్నంలో సిఐటియు ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి చారిత్రాత్మక అఖిలభారత మహాసభలను యావన్మంది కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో కార్మికుల సమస్యలపై అకుంఠిత దీక్షతో పోరాడుతున్న సిఐటియు మహాసభలు ఈ ప్రాంతంలో జరగటం ఈ ప్రాంత పోరాటాలకే వెన్నుదన్నుగా నిలుస్తాయని అన్నారు. అనకాపల్లి జిల్లాలో కార్మిక హక్కులకై , ఉద్యోగ భద్రతకై సిఐటియు పోరాడుతుందన్నారు. స్కీం వర్కర్ల సమస్యలపై కనీస వేతనాల అమలకై అసంఘటితరంగ కార్మికులకు సిఐటియు ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. 2026 జనవరి 4న విశాఖపట్నంలో లక్షలాది మందితోజరుగు కార్మిక ప్రదర్శన, బహిరంగ సభలో కార్మికుల%శీ%తా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు సిఐటియు అఖిలభారత నాయకులు పాల్గొన్నారన్నారు. నాలుగో తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నుండి టౌన్ కొత్త రోడ్డు వద్ద గల మున్సిపల్ స్టేడియం వరకు భారీ కార్మిక ప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్లి భవాని, ఇ. నరసింహమూర్తి, బత్తుల గంగాభవాని, గొల్లారి జగదీశ్వరీ, సుంకరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజ్ పేయి బహుముఖ ప్రజ్ఞాశాలి

### అనకాపల్లిలో ఘనంగా వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలు ఉత్సాహంగా పలు కార్యక్రమాలు చేపట్టిన బిజెపి శ్రేణులు



**అనకాపల్లి రూరల్, డిసెంబర్ 26 (మనసులో మాట):** అనకాపల్లి జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు బిజెపి శ్రేణులు నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో కాంస్య విగ్రహం అటహాసింగా, భారీ ఎత్తున నిర్వహించిన సంగతి తెలిసిందే. బిజెపి సీనియర్ నాయకులు పొన్నగంటి అప్పారావు, పొలమరశెట్టి నాగేశ్వరరావు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాజ్ పేయి బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. దేశం కోసం, ధర్మం కోసం బ్రహ్మచారిగా ఉంటూ తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు. బిజెపి అంటే గిట్టని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సమస్యలు పరిష్కరించగలడు అని ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సమావేశాలకు ట్రబుల్ షూటర్ గా పంపించేవారని వారు తెలిపారు. దేశం కోసం, సంస్కృతి సంప్రదాయాలు కోసం నిరంతరం పరితపించే వారన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం, ఎమర్జెన్సీ లో పాల్గొన్నారని, 12 పర్యాయాలు ఎంపీగాను మూడుసార్లు ప్రధానిగాను పనిచేశారని, అనేక అత్యుత్తమ పురస్కారాలు అందుకున్నారని వివరించారు. స్వయంగా కవి కావడంతో అనేక పుస్తకాలు రాశారని, కవితలు, ప్రాసెసం, చలోక్తులతో పార్లమెంట్లో ప్రసంగం వినాలంటే అది అటల్జి కే సాధ్య మన్నారు. దేశ ప్రధానిగా అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని ప్రపంచాన్ని ఉలిక్కి పడేలా చేసిన దార్శనికుడు అన్నారు. నాడు అటల్జి నిర్మించిన అభివృద్ధి బాటలోనే నేడు మోడీజీ అనుసరించి దేశాన్ని 14వ స్థానం నుంచి నాలుగవ స్థానానికి చేరుకునేలా అభివృద్ధి పరచడం చరిత్రలో లిఖించదగ్గ విషయమన్నారు. అటల్ జి జీవిత చరిత్ర దేశ ప్రజలకే కాక ప్రపంచానికే ఆదర్శం అన్నారు. మారిశెట్టి భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఓరుగంటి నాగమణి, వుడా రమేష్, ఎం ఎం నాయుడు, రాజారావు, గరికి వెంకట్రావు, జి స్వరూప్, వి నర్సింగ్ యాదవ్, ఆఫీస్ ఇంచార్జ్ నాగేశ్వరి, భారీ ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# వైసిపి నుంచి జమ్ము శ్రీను జనసేనలోకి

**విజయనగరం (మనసులో మాట) డిసెంబర్ 26:** మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్, వైసిపిలతో కలిసి పనిచేసి అనేక నామినేటెడ్ పదవులను పొంది ప్రజలకు చేరువైయిన నడిపేన శ్రీనివాసరావు(జమ్ము శ్రీను) ఈనెల 28వ తేదీన సుమారు 2వేల కుటుంబాలతో జనసేనలోకి మారనున్నారు. ఈ మేరకు స్థానిక ఒక ప్రేవేటు హెూటల్లో శుక్రవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేసి స్పష్టం చేశారు. స్థానిక మొసానిక్ టెంపుల్లో జరిగే ఈ కార్యక్రమానికి గజపతినగరం, విజయనగరంలో ఉన్న తన అభిమానులు కూడా పార్టీ తీర్థం బుచ్చుకుంటారు. తాను గతంలో ప్రజలకు రాత్రిపగలు తేడాలేకుండా అందుబాటులో ఉండి వారి కష్టనష్టాల్లో పాలుపంచుకున్నానని, వారి ఆదరణ, అభిమానంతోనే నేను ఎదిగానని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిజాయితీ, నిబద్ధత, పట్టుదల వారు చేస్తున్న సేవలు నాకు ఎంతో ప్రేరణ ఇచ్చాయని, మొదట్నించి వారి అభిమానినేనని చెప్పారు. అయితే నాకు నామినేటెడ్ పదవి ఇచ్చాక నేను మధ్యలో ఆ పార్టీని వీడకూడదని, దానికి న్యాయం చేయాలన్న తలంపుతోనే ఇంతకాలం నిరీక్షించానని తెలియజేశారు. ఏడాదిపాటు నా వ్యక్తిగత పనుల దృష్ట్యా కాస్త దూరంగా ఉన్నానని, నాతోపాటె కొందరు ఎంపిటిసిలు, సర్పంచులు కూడా జనసేనలోకి వస్తున్నారని తెలియజేశారు. ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉండి వారి కష్టాల్లో ముందుంటానని, నా నిర్ణయం జనసేన పార్టీ అధిష్టానానికి కూడా తెలిపానని వివరించారు. పవన్ కళ్యాణ్ తాను అధికారయుతంగానే కాకుండా తన స్వంత నిధులతో కూడా పనిచేస్తూ రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తున్నారని.."ఆశించటం మానేస్తే..అన్ని మన దగ్గరకే" వస్తాయని పద్ధతి నాదని తెలిపారు. పార్టీ అరకు ఇన్ఛార్జి మరియు ఆదాడ మోహనరావు, జిల్లా పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రరాజు, పి.వెంకటేష్ నాయుడు పాల్గొన్నారు.

# గాజువాకలో వీర్ బాల్ దివస్

### విధ్యార్ధులకు పుస్తకాలు పంపిణీ చేసిన కేఎన్ఆర్



**గాజువాక (మనసులోమాట)డిసెంబర్ 26..** దేశ భక్తిని చాటుతూ,దేశ రక్షణ కోసం అతి చిన్న వయసులోనే మరణాన్ని ఎదుర్కొన్న వీర్ బాల్ సాహిబ్ జాదేల అమర త్యాగానికి ప్రతీకగా వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బీజేపీ ఏపీ మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు తెలిపారు.గాజువాక కణితి రోడ్డులోని భారతీయ విద్యా కేంద్రం ఆధ్వర్యంలో నడుస్తోన్న పాఠశాలలో వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారులకు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ సిక్కుల పదవ గురువు అయిన బాబా గురుగోవింద్ సింగ్ చిన్న కుమారులు జోరావర్ సింగ్ , ఫతే సింగ్ ఇద్దరిని అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు మతం మారకపోతే చంపేస్తానని హెచ్చరించారని అన్నారు. ఔరంగజేబు మాట వినలేదని ఇద్దరు బాలలను సజీవ సమాధి చేసారని అన్నారు. మత విశ్వాసాలకు కట్టుబడి ఉండి, ప్రాణాలను పణంగా పెట్టిన వారి ఇద్దరి అసమాన ధైర్యానికి మరియు ప్రాణ త్యాగానికి గుర్తింపుగా ఈ రోజును దేశవ్యాప్తంగా వీర బాల దినోత్సవంగా జరుపుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ 2022 లో జాతీయ దినోత్సవంగా ప్రకటించారని తెలిపారు.నేటితరం పిల్లలకు వారి ధైర్యం, తెగువ మరియు నైతికత గురించి స్ఫూర్తిని అందించడం ద్వారా దేశ నిర్మాణంలో పిల్లల పాత్రను గుర్తించడం జరుగుతుందని అన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహాలక్ష్మి,జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి సిరసపల్లి నూకరాజు,జిల్లా మీడియా పేనలిస్ట్ గూటూరు శంకరరావు మండల అధ్యక్షులు ఒమ్మి రంగనాయకులు,సూరిబాబు, నాగరాజు, గోపిరవిశంకర్, నాయుడు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పనకు కృషి



**చీడికాడ డిసెంబర్ 26, (మనసులో మాట)..** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని విఎం ఆర్ డి ఏ ఖరక్ పూర్ అధికారి గౌరవ దాస్ అన్నారు చీడికాడ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు సచివాలయం ఇంజనీర్లు వివిధ శాఖల అధికారులతో సమావేశం జరిగింది ఈ సందర్భంగా గౌరవ దాసు మాట్లాడుతూ గ్రామాల్లో ముఖ్యంగా డ్రైనేజీ సిసి రోడ్లు పాఠశాల భవనాలు పంచాయతీ భవనాలు లేకపోతే తాము ఇచ్చిన పత్రాలపై రాసి ఇవ్వాలని కోరారు వచ్చే ఏడాదికి మీరిచ్చిన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కురచా జయమ్మ ఎంపిడిఓ హేమ సుందర్ వైస్ ఎంపిపి ధర్మి శెట్టి స్వాతి డిప్యూటీ ఎంపీడీవో నాగేశ్వరరావు హౌసింగ్ ఏఈ సూరిబాబు పాల్గొన్నారు



## ఘనంగా వంగవీటి మోహన రంగా వర్ధంతి

**దేవరాపల్లి, డిసెంబర్ 26, (మనసులో మాట) :** స్వర్గీయ మంగవీటి మోహన రంగా వర్ధంతి కార్యక్రమం రైవాడలో శుక్రవారం జరిగింది. రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవల్ని వారంతా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వాండ్రాసి సింహాచలంనాయుడు, హరి, రాము, కిష్టం ఈశ్వర్రావు, గొర్రె అప్పారావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

అనకాపల్లి రూరల్, డిసెంబర్ 26 (మనసులో మాట): ఈనెల 27, శనివారం అనకాపల్లి మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్ట్రీ రియల్ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ కి ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికల అధికారి జిల్లా జాయింట్ సెక్రెటరీ డివిఎస్ గౌరీపతిరావు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. అనకాపల్లి యూనిట్ ఎన్నికలు తేది మద్యాహ్నం 3.00 గంటల నుంచి అనకాపల్లి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఎన్నికలు జరుగుతాయన్నారు. అనకాపల్లి, కసింకోట, మునగపాక మండలాలకు చెందిన మండల పరిషత్, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, జడ్పీ ఉన్నత పాఠశాల మినిస్ట్రీల సిబ్బంది అందరూ ఎన్నికలలో పాల్గొనాలని ఆయన కోరారు.

### సిపిఐ శతాబ్ది వార్షికోత్సవాల సందర్భంగా

## నాగులపల్లిలో జెండావిష్కరణ

**- సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ కార్యదర్శి మల్ల మాధవరావు**



**మునగపాక, డిసెంబర్ 26, మనసులో మాట..** మునగపాక మండలం నాగులాపల్లి లో సిపిఐ శతాబ్ది వార్షికోత్సవాలు 100 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సిపిఐఆధ్వర్యంలోపార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది. కామ్రేడ్ ఎంఆర్ఎఫ్ ప్రకాశరావు పతాకాన్ని ఆవిష్కరించగా, మండలకార్యదర్శి మళ్ల మాధవరావు మాట్లాడుతూ దున్నేవాడిదే భూమి అనే ప్రధాన నినాదంతో భారత కమ్యూనిష్టు పార్టీ 1925 డిసెంబర్ 26 న కాన్పూర్ లో స్థాపించబడిందనన్నారు. స్వాతంత్ర్యోద్యమం లో పాల్గొని, భూసంస్కరణల అమలు కోసం, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ కోసం పోరాడింది. రైతుకూలీలు, పారిశ్రామిక కార్మికుల సంక్షేమం కోసం, మహిళలు,విద్యార్థులు, బడుగు బలహీనవర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్న నిస్వార్ధ, నిష్కళంక చరిత్ర భారత కమ్యూనిష్టు పార్టీ సొంతం అన్నారు. ఈ పోరాటాల సందర్భంగా వేలాది మంది కమ్యూనిష్టులను జైళ్లలో నిర్బంధించి చిత్రహింసలకు గురి చేసినా, అనేకమంది అమరులైనా వారు తమ పోరాటాలను వీడలేదు. ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదించిన భగత్ సింగ్ వంటి అనేకమంది తమ ప్రాణాలను కోల్పోయారు. సామ్రాజ్యవాదులకు, పెట్టుబడిదార్లు, భూస్వాముల కు వ్యతిరేకముగా రాజీలేని పోరాటాన్ని కొన సాగిస్తున్నారన్నారు. విశాలాంధ్ర ఏర్పాటు లోను, నైజాం నవాబుకు వ్యతిరేకంగా, తెలంగాణ రైతాంగ పోరాటంలో ను, విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ను, విశాఖ ఉక్కు ఉద్యమంలో ను వేలాది మంది అశువులు బాసిన ఉద్యమాల చరిత్ర సిపిఐ సొంతం. ప్రభుత్వరంగ పరిశ్రమలు, బహుళార్ధసాధక ప్రాజెక్టు ల సాధనకు, వాటి పరిరక్షణ కు క్రుషి చేస్తున్నది. కుల మత తత్వాలకు వ్యతిరేకముగా, బలహీన వర్గాలకు అండగా నిలబడుతున్నది భారత కమ్యూనిష్టు పార్టీ. ఈ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా దేశంలో అమలులో వున్న రాజ్యాంగాన్ని కాపాడుకుందామని, కులం మతం పేరుతో ప్రజలను విడదీసి భారత దేశాన్ని సెక్యులర్ దేశంగా కాక హిందూ మత రాజ్యంగా మార్చడానికి కుట్రలు పన్నుతున్న కాషాయదళాన్ని అధికారం నుండి తొలగించేందుకు లౌకిక ప్రజాస్వామ్య శక్తులతో కలిసి ఐక్యపోరాటాలు సాగిస్తామని ప్రతిజ్ఞ చేసారు. మహాత్మా గాంధీ పేరుతో వున్న ఎం జి ఎం ఆర్ ఈ జి ఏపేరులో గాంధీజీ పేరును తొలగించిన దుర్మార్గులు అధికారంలో వున్నారన్నారు. ఈకార్యక్రమానికి . సిపిఐ నాయకులు కామ్రేడ్స్ ఆదారి రామారావు, జగదీశ్వరరావు, మల్లికార్జునరావు, దాడి శివరాం, ఆదిలక్ష్మి, పాల్గొన్నారు.

# ఇకపై ప్రతిరోజూ జనవాణి కార్యక్రమం

**- జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర**



**నర్సీపట్నం రూరల్, డిసెంబర్ 26, ( మనసులో మాట) :** నర్సీపట్నం నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార దిశగా ముందుకెళ్లేందుకు జనసేన పార్టీ మరింత ప్రజాస్వామ్యబద్ధమైన విధానాన్ని అమలు చేస్తోందని, ఇందులో భాగంగా ఇకపై ప్రతిరోజూ జనావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర వెల్లడించారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని రామారావు పేటలో ఉన్న నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జనవాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు వంటి అంశాలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. జనసేన పార్టీ ప్రజల నుంచి పుట్టిన పార్టీ, ప్రజలే మా బలమని, వారి సమస్యలు వినడమే కాకుండా, వాటిని పరిష్కరించేందుకు నిరంతరం పోరాటం చేయడమే మా ధ్యేయమని పేర్కొన్నారు. జనవాణి కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా అనుసంధానం పెంచుకుంటామని అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చూపిస్తున్న మార్గదర్శకత్వంలో పార్టీ అన్ని స్థాయిల్లో ప్రజలకు చేరువ అవుతుందని సూర్యచంద్ర తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయ ఆశయ సాధనకు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మేమంతా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రధాన సమస్యలపై వినతులు జనావాణి కార్యక్రమంలో ప్రజలు తాగునీటి సమస్యలు, రోడ్ల దుస్థితి, పారిశుధ్యం, విద్యుత్ సమస్యలు, పింఛన్లు, ఇళ్ల పట్టాలు, ఉపాధి హామీ పనులు, మున్సిపల్ సేవల లోపాలు వంటి అనేక అంశాలపై వినతులు అందజేయవచ్చని తెలిపారు. వచ్చిన ప్రతి వినతిని పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు పంచాడ హరినాథ్, అల్లాడ సురేష్, గొలుగొండ మండల పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, నాయకులు మాకిరెడ్డి చంటిబాబు, మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాపోరాటం చేసేవారిని జైల్లో పెడితే

## ఉద్యమం మరింత ఉధృతం అవుతుంది-సిపిఎం



**ఎస్. రాయవరం, డిశంబర్ 26, (మనసులో మాట):** ప్రజాసమస్యలుపై పోరాటంచేసి ఉద్యమం చేసేవారిని జైలుకు పంపితే ఆఉద్యమం మరింత తీవ్రం అవుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు నువ్యతిరేకిస్తూ ఉద్యమం చేసినవారికి అండగా నిలిచిన సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యుడు ఎం. అప్పలరాజును పిడియాక్ట్ క్రింద అరెస్టు చేసిన సందర్భంగా ఆయన కుటుంబసభ్యులుకు అండగా నిలిచిన ఎస్. రాయవరం మండలం పి. ధర్మవరం గ్రామపెద్దలు, సిపిఎం నేతలుతోకలిసి అప్పలరాజు స్వగృహంవద్ద శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పలరాజు అక్రమ అరెస్టునుపలువురు ఖండించారు. అప్పలరాజునుజైలునుండి విడుదల చేసేందుకు చేపట్టవలిసిన చర్యలుపై చర్చించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ అప్పలరాజును న్యాయపరంగా విడుదల చేయించేందుకు తమపార్టీ లీగల్ టీం చర్యలు చేపట్టిందన్నారు. అప్పలరాజుపై 19 కేసులు ఉండగా వాటిలో 12 కేసీలును కోర్టుకొట్టి వేసిందన్నారు. అప్పలరాజు పై పెట్టిన పిడియాక్ట్ లోని ఆరోపణలులో ఒకదానినైన నిరూపించగలరాఅని ప్రశ్నించారు. ఈ జిల్లాలో కలెక్టరు ఆదేశాలుతో ఒక వ్యక్తిపై కేసునమోదుచేసిన దఖలాలు లేవు అన్నారు. ప్రజలుతరుపున పోరాటంచేసేఅప్పలరాజు ప్రజలుమనుసులో నిలిచారని, ఆయనపై తప్పుడుకేసులు బనాయించి ఆయన ను హీరోనుచేసారని అన్నారు. హీరోగా ఉండే అప్పలరాజు అసెంబ్లీలో ఉండేందుకుఅర్హుడని, నేడు అసెంబ్లీలో మెజార్టీ సభ్యులు పలు కేసులో ఉన్నవారేనని శ్రీనివాసరావు అన్నారు. అప్పలరాజుకు మద్దతుగా గ్రామాల్లో గ్రామసభలు పెట్టి ఆయన పైపెట్టిన పిడియాక్ట్ రద్దు చేయాలంటూ తీర్మానం చేయాలని గ్రామపెద్దలనుకోరారు. పార్టీలు కు అతీతంగా అప్పలరాజు ను అభిమానిస్తున్నారన్నారు. ఒక తల్లి ప్రేమ తెలిసి ఉంటే హెూంమంత్రిఅనిత వెంటనే అప్పలరాజును విడుదల చేసేందుకు ఆయన పెట్టిన కేసులనుతొలగించాలంటూ ప్రభుత్వానికి సూచించాలని ఆయన అన్నారు. ప్రజలునుండి బలవంతంగా భూములులాక్కుని ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారంచేస్తుందన్నారు. అప్పలరాజు పై పెట్టిన కేసులును న్యాయపరంగా ఎదుర్కోంటామని, ఆయన విడుదలకోరుతూ ఉద్యమం చేస్తామని, ఆయన కుటంబసభ్యులుకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు కె. లోకనాథం, ఎంరాజేష్ తోపాటు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## భూ సమస్యపై ఎమ్మెల్యేను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**దేవరాపల్లి, డిసెంబర్ 26, (మనసులో మాట) :** మండలంలో ముసిడిపల్లి రెవిన్యూ కె.ఎం పాలెం గ్రామానికి చెందిన భూ బాధితుడు కణితి అర్జునరావు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తిని కలిసి తమ సమస్యను వివరించారు. భూ సమస్యపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ సూచన మేరకు అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ బృందం శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తిని తన స్వగ్రామం వెన్నలపాలెంలో కలిశారు. ముషిడిపల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న భూమి సమస్యపై కూలంకుశంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఈ భూ సమస్యపై సానుకూలంగా స్పందించి తహశీల్దార్ తో మాట్లాడానని త్వరలో ముషిడిపల్లి భూమి సమస్య పరిష్కరించాలని తహశీల్దార్ లక్ష్మీదేవి కు ఆదేశాలు జారీ చేశానని ఆయన ఎమ్మార్పీఎస్ ప్రతినిధులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భూ బాధితుడు కణితి అర్జునరావు కుటుంబంతో పాటు అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎలకా మల్లిబాబు, జిల్లా నాయకులు కొల్లి చిన అప్పారావు, మాడుగుల నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు ఎలుచూరి గాటిలు, చోడవరం నియోజకవర్గం ఎంఎస్ పిఎస్ నాయకులు మంజేటి రాజాబాబు, పరవాడ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఈతపాకల అప్పలరాజు, కాకినాడ పరమేశ్వరరావు, కె.కోటపాడు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మారడబూడి త్రినాథ్ రావు, దేవరాపల్లి మండల యువజన నాయకులు కె.ఎర్రికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ల కల్పనకు 28న తెలగకులస్థుల ఆత్మీయ కలయిక



**విజయనగరం: డిసెంబర్ 26:** రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల జాబితాలో తెలగ కులాల కుటుంబాలు దాదాపుగా దారిద్ర్యంలో మగ్గుతున్నారని, కుల వృత్తులకు తగిన ప్రోత్సాహంలేక, ఆర్థికంగా కుంటుపడి..పిల్లల విద్యాభివృద్ధికి కూడా అవకాఆశం లేక ఉన్నారని ఈ దశలో తెలగ కులస్థులను బిసి రిజర్వేషన్ కల్పించి ప్రభుత్వం వారికి ఆర్థిక పరిపుష్టి కల్పించాలని ఉత్తరాంధ్ర తెలగ సంఘం అధ్యక్షులు ఎజ్జు మురశి కోరారు. ఈమేరకు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రాలో ఉన్న తెలగకులస్థులందరూ ఏకధాటిపై నిలబడి ఈనెల 28వతేదీన విజయనగరం ధర్మపురి రోడ్‌లో ఉన్నవసంతవిహార్ వద్ద జరిగే ఆత్మీయ సదస్సుకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు అకిరి ప్రసాద్ మాట్లాడుతూ విద్యలో వెనకడితే ఆర్థికంగా ప్రతీ వ్యక్తి కుదేలు అవుతాడని ప్రాథిమికంగా సరైన అవకాశాలు లేక ఎందరో వెనకబడ్డారని, బిసి రిజర్వేషన్ల కల్పనకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఇదిలావుండగా 1966వరకూ బిసిజాబితాలో ఉన్న తెలగలను ఓసి జాబితాలో చేర్చడం వల్ల అనేకమంది ఆర్థిక. సామాజిక అంశాల్లో వెనుకపడ్డారని..వారికి సరిఅయిన న్యాయం అందించడం ప్రభుత్వ కర్తవ్యమని, బిసిల కోటాతో అదిపూర్తికాగలదని ఆయన అన్నారు. బిసిలతో ఉన్న సస్సంబంధాలు మరింత బలపడి అందరూ ఐక్యతగా ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు పిడుగు సతీష్, కాసా రంగనాయకులు, కార్యదర్శి సిద్దాబత్తుల జగదీష్ తదితరులు పాల్గొన్నారు. 28వ తేదీన జరిగే ఆత్మీయ కలియికలో ఉత్తరాంధ్ర మరియు తెలగ సమన్వయ సంఘ అధ్యక్షులు ఎజ్జు.మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి ద్వారపు అజిత్‌కుమార్, ఉపాధ్యక్షులు అకిరి ప్రసాద్, కోశాధికారి కుదిరెల్ల అప్పారావు, ఆర్గన్కెయిజింగ్ కార్యదర్శి పువ్వల శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి పుంద్రోతు రవీంద్ర కుమారర్, గౌరవ సలహాదారు మొంగం నారాయణరావు, పులపా రవ్షీంనాద్ ఠాగూర్ తదితరులు పాల్గొంటారు.

# నాగులపల్లి లో జిల్లాస్థాయి భజన పోటీలు

**కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**



**మునగపాక, డిసెంబర్ 26, మనసులో మాట..** మండలంలో గల నాగులపల్లి గ్రామంలో జిల్లాస్థాయి భజన పోటీలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. దీనిలో భాగంగా కరపత్రాన్ని ఎలమంచిలి శాసనసభ్యులు సుందర్పు విజయకుమార్ ఆవిష్కరించారు. నాగులాపల్లి స్వయంబుగా వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామీ వారి 30 12 2025 న వైకుంఠ ఏకాదశి శుభసందర్భముగా జరుగు కార్యక్రమాలకు ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ హాజరయ్యారు. ఈ భజన పోటీలకు వివిధ గ్రామాలనుండి పెద్ద సంఖ్యలో భజన బృందాలు, భక్తులు విచేయుచున్నారు. ఈ కరపత్రఆవిష్కరణ కార్యక్రమం లో నాగులపల్లి పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జ్ యల్లపు వెంకటభాస్కర్ , పెట్టకంశెట్టి రాజునాయుడు, శరగడం సత్యన్నారాయణ , కర్రి వాసు గారు, గుళ్లిపల్లి హరి పాల్గున్నారు.



## దేవరాపల్లిలో సిమెంట్ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన

దేవరాపల్లి, డిసెంబర్ 26, (మనసులో మాట) : మండల కేంద్రంలోని పలు వీధుల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలోని గొంప వారి కల్లాలు, మొండి వీధి (సులబ్ కాంప్లెక్స్ దారి) కాపు వీధిలో సిమెంట్ రోడ్డు నిర్మాణాలకు సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సహకారంతో రూ.6 లక్షలతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు దీవి శంకర్, కొల్లి ఈశ్వరరావు, గుల్లిపల్లి మురళి, అల్లు అబద్ధం, గుల్లిపల్లి అర్జునరావు, దారపు రెడ్డి దేవుళ్ళు, వంజంగి సూర్యనారాయణ, సబ్బవరపు మాలిబాబు తదితరులు పాల్గొన్నారు.

### అన్ని రాజకీయ పార్టీలు, మతాలు వారు

## అటల్ జీ నే అభిమానిస్తారు

**- బిజెపి సీనియర్ నాయకులు కొణతాల రాజాబాబు**



అనకాపల్లి రూరల్, డిసెంబర్ 26 (మనసులో మాట): దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు అన్ని మతాలు వారు అన్ని వర్గాలవారు అభిమానించే ఏకైక నాయకుడు అటల్ బిహారి వాజ్పేయి మాత్రమే అని బిజెపి సీనియర్ నాయకులు కొణతాల రాజాబాబు అన్నారు. రింగ్ రోడ్, బెల్లం మార్కెట్ వద్ద ఉన్న అటల్ బిహారి వాజ్ పేయి గ్రహం వద్ద బిజెపి సీనియర్ నాయకులు కొణతాల అప్పలరాజు ఆధ్వర్యంలో శతజయంతి ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కొణతాల రాజాబాబు పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి గటించి మాట్లాడారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

## ఈ నెల చివరనాటికి పన్నువసూలు లక్ష్యాన్ని పూర్తిచేయాలి



**ఎస్. రాయవరం, డిశంబర్ 26,(మనసులో మాట):** మండలంలోని గ్రామ పంచాయితీలలో ఇంటిపన్నులు కునిర్దేశించిన లక్ష్యాన్ని ఈనెల చివరనాటికి పూర్తి చేయాలని డిప్యూటీ ఎంపిడిఓ సత్యనారాయణ పంచాయితీ కార్యదర్శులు కు సూచించారు. శుక్రవారం మండలంలో తిమ్మాపురం, దార్లపూడి,గెడ్డపాలెం, చిన్నగుమ్ములూరు గ్రామాల్లో ఇంటిపన్నుల వసూలును ఆయన పరిశీలించారు. ప్రతి పంచాయితీ కార్యదర్శి అన్లైన్ లోనే పన్నులు వసూలు చేయాలని ఆయన సూచించారు. పన్నులు వసూలులో నిర్లక్ష్యం వహించే సిబ్బంది పై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## పారా యూత్ ఏషియన్ గోల్డ్ మెడలిస్టుకు సత్కారం



విజయనగరం: (మనసులో మాట):డిసెంబర్ 26: దుబాయ్ వేదికగా ఇటీవల జరిగిన యూత్ ఏషియన్ పారా గేమ్స్ -2025 పోటీల్లో బాడ్మింటన్ లో గోల్డ్ మెడల్ సాధించిన జిల్లాకు చెందిన పారా (దివ్యాంగ ) క్రీడాకారుడు పొట్నూరు ప్రేమ్ చంద్ ను జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ గురువారం తన కార్యాలయంలో అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాకు చెందిన పారా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించి మెడల్స్ సాధించడం జిల్లా కు గర్వకారణమని అన్నారు. పారా క్రీడలు ద్వారా దివ్యాంగులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక అవకాశాలను కల్పిస్తుందని దివ్యాంగులంతా వీటిని అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా క్రీడాభివ ృద్ధి అధికారి ఎస్. వెంకటేశ్వరరావు, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి వి. రామస్వామి, జిల్లా గౌరవ అధ్యక్షులు కె. దయానంద్, జాయింట్ సెక్రటరీ కర్రోతు లక్ష్మి, అంతర్జాతీయ బాడ్మింటన్ క్రీడాకారుడు యాల్ల సత్తిబాబు, కోచ్ లు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాకలో స్వర్గీయ పేదలకు దుస్తులు పంపిణీ



**గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 26..** వంగవీటి మోహన రంగ 37వ వర్ధంతి వేడుకలు భాగంగా వైస్సార్సీపీ నాయకులు కోసిరెడ్డి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు ,చీరలు, పంపిణి చేశారు ఈ కార్యక్రమాంలో వైస్సార్సీపీ గాజువాక నియోజకవర్గ ఇంచార్జి తిప్పలదేవన్ రెడ్డి , గాజువాక మాజీశాసనసభ్యుల చింతలపూడి వెంకట్రామయ్య ,వైస్సార్సీపీ ఆంధ్రరాష్ట్ర స్పోక్ పర్సన్ కొండా రాజీవ్ గాంధీ , వైస్సార్సీపీ ఉత్తరాంధ్ర జోనల్ యూత్ వింగ్ ప్రెసిడెంట్ అంబటి శైలేష్ ,తదితర నాయకులు పాల్గొన్నారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## అనకాపల్లి జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ కార్యదర్శిగా ఉండూరి

**వి మాడుగుల డిసెంబర్ 25 (మనసులో మాట)..** మాడుగుల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఉండూరు మేము అనకాపల్లి పార్లమెంటు టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు, రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఆదేశాలు జారీ చేసింది, గుంటూరు దేవుడు గతంలో మాడుగుల మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా పంకలపాక సర్పంచ్గా ఎంపీటీసీగా ప్రస్తుతం కింతలే సహకార సంఘం అధ్యక్షులుగా సేవలు అందిస్తున్నారు, ఈ సందర్భంగా దేవుడు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీలు

### - వ్యవసాయ శాఖ అధికారిని అనసూయ



వి మాడుగుల డిసెంబర్ 25 (మనసులో మాట) మాడుగుల స్థానిక గ్రోమోర్ ఎరువులు షాపులు తనిఖీ చేసిన వ్యవసాయ శాఖ అధికారిని అనసూయ క్షుణ్ణంగా తనిఖీ చేశారు, ఎరువులు మందులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు, అలాగే గ్రోమోర్ లో ఉన్న స్టాకు ఎంత ఉందని వివరాలు, ఇక్కడ ధరలు పట్టికలను పరిశీలించారు, ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువగా ఎరువులు విత్తనాలు అమ్మకాలు సాగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, మండలంలో ఎక్కడైనా ఎరువులు విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తేవారిపై కఠిన చర్యలు ఉంటాయని రైతులు మా దృష్టికి తీసుకురావాలని కోరారు.

### గంజాయి, డ్రగ్స్ వల్ల కలిగే

## దుష్పరిణామాలపై అవగాహన



నర్సీపట్నం, డిసెంబర్ 26 (మనసులో మాట) నర్సీపట్నం టౌన్ సీఐ షేక్ గపూర్ ఆధ్వర్యంలో అవేర్నెస్ ఆన్ వీల్స్ వాహనం ద్వారా నర్సీపట్నంలోని భూషణ్ ప్రైవేటు ఐటీఐ, శ్రీమేధస్వి పాఠశాలలో శుక్రారం మత్తుపదార్థాల నియంత్రణ, నేర నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవగాహన వాహనం ద్వారా గంజాయి మరియు డ్రగ్ దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, యువత భవిష్యత్తుపై వాటి ప్రభావం, చట్టపరమైన చర్యలు తదితర అంశాలపై వీడియోలను ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయి, మత్తుపదార్థాల నివారణ, మహిళలపై జరిగే నేరాలు, సైబర్ నేరాలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా వీడియోలు, వివరణల ద్వారా జాగ్రత్తలు తెలియజేశారు. ప్రజలు, విద్యాసంస్థల యాజమాన్యాలు పోలీసు శాఖకు సహకరించి సమాజాన్ని మత్తుపదార్థాల రహితంగా నేరరహితంగా మార్చడంలో భాగస్వాములు కావాలని సీఐ కోరారు.

# పేదల పక్షాన పోరాడిన సిపిఐ పార్టీ కి వందేళ్లు

### - సిపిఐ నాయకులు వైయన్ భద్రం శ్రీరాందాస్ అబ్బులు



**అనకాపల్లి టౌన్, డిసెంబర్ 26 (మనసులో మాట):** ఎంతో ఘన చరిత్ర గల సిపిఐ పార్టీకి వంద సంవత్సరాలు సందర్భంగా సత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ నాయకులు వైన్ భద్రం పేర్కొన్నారు. శుక్రవారం అనకాపల్లి పట్టణం గుండాల కూడలి లో వేడుకల్లో భాగంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, కార్మికుల, సన్న, చిన్న కారు రైతులు, బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతి కోసం పోరాడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) కు వందేళ్ల చరిత్ర ఉందని వివరించారు. ఆ పార్టీ నాయకులు తాకాసి వెంకటేశ్వరరావు, వై.ఎన్. భద్రం, శ్రీరామదాసు అబ్బులు మాట్లాడుతూ నాడు నేడు పేదల పక్షన నిలబడి పోరాటాలు చేసేది సిపిఐ మాత్రమే నన్నారు. 1925లో ఏర్పాటైన కమ్యూనిస్టు పార్టీ కార్మిక,కర్షక,బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడి నందునే భూసంస్కరణ చట్టం, బ్యాంకులు జాతీకరణ, రాజభర్ణాల రద్దు, కార్మిక హక్కులు కోసం కనీస వేతనాలు, వారాంతపు సెలవులు వంటి చట్టాలు, మహిళా రక్షణ కోసం అనేక చట్టాలు చేయబడ్డాయని అన్నారు. ప్రజలు తరపున పోరాడి ప్రాణత్యాగాలు చేసి సాధించిన చట్టాలను నేడు అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడిచి వాటిని రద్దు చేయాలని చూస్తున్నాయని విమర్శించారు.
వీటికి వ్యతిరేకంగా ప్రజలతో కలిసి సిపిఐ పార్టీ తుది శ్వాస విడిచే వరకు పోరాడుతూనే ఉంటుందని వారు పేర్కొన్నారు. వేల్పుల వీధిలో, గవరపాలెం, విజయరామరాజుపేట తదితర ప్రాంతాలలో ఉత్సవాల్లో భాగంగా సిపిఐ జండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో, కోరుబిల్లి శంకర్రావు, రావాడ వెంకటరమణ, మల్లిబాబు, ముక్కామల చిన్ని, కె.వి రమణ, బండి అప్పారావు, గండేపల్లి చిరంజీవి, కార్యకర్తలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన... గొంతెన శ్రీనివాసరావు



**కశింకోట, డిసెంబర్ 26 మనసులో మాట..** రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫోస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ శాసనసభ్యులు అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ ఆదేశాల మేరకు రెండు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గొంతెన శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు అండగా నిలుస్తుందని అనారోగ్యంతో ఉన్నవారికి వైద్య ఖర్చులకు ఉపయోగపడుతుంధని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతెన శ్రీనివాసరావు తెలియజేశారు. ఏనుగుతుని గ్రామానికి చెందిన ఉప్పులూరి సూర్యనారాయణ కు 37,100 వేల రూపాయిలు, సోమవరం గ్రామానికి చెందిన గొంతిని శాంతికుమారి కు 24000 వేల రూపాయలు శ్రీనివాసరావు చేతుల మీదగా అందజేశారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గొంతిని చిరంజీవి, నీటి సంఘం చైర్మన్ ఉప్పులూరి అప్పలనాయుడు, మండల ఐ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల నూకునాయుడు, జనసేన నాయకులు కలిగట్ల వీరబాబు, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు మజ్జి ప్రసాద్, తెరపల్లి శ్రీను, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ మదపరెడ్డి గిరిబాబు, నిమ్మదల నూకరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### అనకాపల్లి లో రైతుబజారు ఏర్పాటు కు

## జిల్లా వ్యవసాయవాణిజ్యాధికారి ఆశోక్ కుమార్ హామీ

### - ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు దీక్ష విరమణ



**అనకాపల్లి, డిసెంబర్ 26 (మనసు లో మాట):** అనకాపల్లి లో రైతు బజారు ఏర్పాటు చేయాలని 28 రోజులుగా ఆమ్ ఆద్మీ పార్టీ చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం విరమించారు. జనవరి నెలఖరికి రైతుబజారు ఏర్పాటు చేసేందుకు జిల్లా వ్యవసాయ వాణిజ్యాధికారి ఎల్. ఆశోక్ కుమార్ హామీ ఇవ్వడం తో రిలేనిరహర దీక్ష విరమించడం జరిగింది. ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కొణతాల హరినాథ్ కు అనకాపల్లి వ్యవసాయదారుల సంఘ ఉపాధ్యక్షులు విల్లూరి పైడారావు నిమ్మరసం ఇవ్వడం తో దీక్ష విరమించారు. కాగా వ్యవసాయ దారుల సంఘం ఉపాధ్యక్షులు విల్లూరి పైడారావు, ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బొట్టా చిన్ని యాదవ్ సమక్షంలో జనవరి 30 నాటికి రైతుబజారు ప్రారంభిస్తామని జిల్లా వ్యవసాయ వాణిజ్య అధికారి ఎల్. ఆశోక్ కుమార్ ఇచ్చిన హామీ ని గౌరవిస్తూ అనకాపల్లి ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కొణతాల హరినాథ్ బాబు దీక్షను విరమించినట్లుగా ప్రకటించారు. ఈ కార్యక్రమం లో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు అట్లా బోయిన నారాయణరావు, గొర్లి వెంకటేశ్వరరావు, ఎల్లపు రామశేషు, ఎస్ ప్రకాష్, సూరిశెట్టి వరాహ విజయ రామచంద్రరావు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ సింహాలు స్వైర విహారం




**మునగపాక, డిసెంబర్ 26, మనసులో మాట..** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గ్రామ సింహాలు పెరిగిపోయి స్వైర విహారం చేస్తున్నాయి. ఉదయం అంతా గ్రామంలోని తిరుగుతూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి. రాత్రిపూట పంట పొలాల్లో ఉన్న గేదెలపై, ఆవులపై దాడి చేసి చంపేస్తున్నాయి. చిన్నపిల్లలను స్కూలుకు పంపడానికి తల్లిదండ్రులు భయపడే పరిస్థితి ఏర్పడుతుంది. రోడ్డుమీద వాహనాలకు అడ్డంగా రావడంతో ప్రమాదం సంభవిస్తుంది. ఇటీవల నాగులపల్లి లో ఆవులను, గేదెలను, కోళ్లను చంపేస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రామాల్లో గ్రామ సింహాలను నిర్మూలించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి పశువుల ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేయాలని పలువురు కోరుతున్నారు.

# ఉచిత సిద్దా ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన




**అనకాపల్లి, డిసెంబర్ 26 (మనసు లో మాట):** అనకాపల్లి గవరపాలెం మళ్ళ జగన్నాథం కళ్యాణ మండపంలో రోటరీ క్లబ్ అద్వర్యం లో నిర్వహించిన సిద్ధ ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భం గా రోటరీ క్లబ్ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా ఈ ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ముఖ్యంగా వెన్నుపూస నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు , గ్యాస్ట్రిక్ వంటి సమస్యలున్న వారికి ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. సుమారు 200 మందికి ఉచిత ఆయుర్వేద వైద్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ ట్రైనర్ బుద్ధ సత్యనారాయణ, కాంద్రేగుల జగన్నాధరావు, బుద్ధ రమణాజీ, రాపేటి నారాయణరావు, శరగడం శంకర్రావు, అధిక సంఖ్యలో రొటీరియన్స్

## జిల్లా పదవులు వచ్చిన సబ్బవరం మండల నాయకులు ను సత్కరించిన గండి బాబ్జి



**సబ్బవరం, డిసెంబర్ 26, మనసులో మాట :** తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షులు గవర సత్తిబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి అంగటి లక్ష్మినానాజీ, గండి దేముడు,అధికార ప్రతినిధి రేసపూడి రమణ, కార్యదర్శి ఈపు అప్పలరాజు శుక్రవారం ఏపీ ఆయిల్ ఫెడ్ చైర్మన్, విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు గండి బాబ్జి ఆయన స్వగృహంలో కలిసి ధన్యవాదాలు తెలియజేయడమైనది. బాబ్జి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన వారిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో భర్ణికాన బాబురావు ,మండల పార్టీ అధ్యక్షులు గండి ముత్యాల నాయుడు , మండల మహిళా అధ్యక్షురాలు రవణమ్మ ,కార్పొరేటర్ మొల్లి ముత్యాలు ,బొండా సత్య రావు , కోరాడ శ్రీను ,కరణం రామనాయుడు ,బంగారు నాయుడు , పి.కృష్ణంరాజు , గొర్లి చైతన్య ,దాసరి రమణ ,ఆకుల గణేష్ , పల్ల తాతారావు, బొబ్బరి కన్నారావు, సాలాపు సూరిబాబు,రెడ్డి దేవుడు, బర్ల రమణ,బొండా రాజు, ఎస్ నాగేంద్ర కుమార్ నర్సింగ్ మొదలగువారు పాల్గొన్నారు.



## అంబరాన్నంటిన క్రిస్మస్ సంబరాలు

దేవరాపల్లి, డిసెంబర్ 26, (మనసులో మాట) : మండలంలోని కాశీపురం సీయోను ప్రార్థన మందిరంలో నిస్సి మినిస్ట్రీస్ డైరెక్టర్ రెవ. బిషప్ టైటస్ గొర్లె, గ్రేస్ దంపతుల ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ సత్యనారాయణ కేక్ కట్ చేసి క్రీస్తు సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. దేవరాపల్లి సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాలి బాబు దంపతులు సభ్యులకు వస్త్ర దానం చేశారు. అంతకుముందు జరిగిన క్రిస్మస్ ఆరాధనలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆరాధనకు వచ్చిన అతిథులను సంఘ సభ్యులు సత్కరించారు. అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు. దీంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగ దినం సందర్భంగా ఊరు, వాడల సందడి వాతావరణం నెలకొంది. ఏ కొత్తపల్లిలో పాస్టర్ సాల్మన్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మీ, సర్పంచ్ వెంకటరమణ పాల్గొని కేక్ కట్ చేశారు. వడ్రపాలెం చర్చిలో దైవజనులు బంగారి సాల్మన్ రాజ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పలు చర్చిల్లో ఆట, పాటలతో చిన్నారులు ప్రత్యేక వేషధారణలతో అందరిని అలరించారు.

### బత్తుల తాతయ్య బాబును, లాలం కాసినాయుడును సత్కరిస్తున్న బిలా స్రవంతి దంపతులు




**మునగపాక, డిసెంబర్ 26, మనసులో మాట..** అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా బత్తుల తాతయ్య బాబు, ప్రధాన కార్యదర్శిగా లాలం కాసినాయుడు రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టడం ఎంతో అభినందనీయమని, ఇది తెలుగుదేశం పార్టీకి శుభపరిణామం అని శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు డైరెక్టర్ బిలా స్రవంతి కొనియాడారు. సమర్థవంతమైన నాయకులను తెలుగుదేశం పార్టీ కార్యవర్గంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారా లోకేష్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు స్రవంతి అభినందనలు తెలియజేశారు. రాబోవు రోజుల్లో జరిగే స్థానిక ఎన్నికల్లో వీరి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతమై నూటికి నూరు శాతం స్థానిక ఎన్నికల్లో విజయ డంకా మోగించడం ఖాయమని స్రవంతి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ నాయకులు బిలా లక్ష్మణరావు పాల్గొన్నారు.

## ఘనంగా వీర్ బాల్ దివస్

### పిల్లల్లో విలువలను ప్రోత్సాహించాలి




**కోటవురట్ల(మనసులోమాట) డిసెంబర్26:** పిల్లల్లో ధైర్యం, నిబద్ధత వంటి విలువలను ప్రోత్సాహించాలని కోటవురట్ల ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిక్కుల 10వ గురువు గురు గోవింద్ సింగ్ కుమారుల ధైర్యానికి ప్రతీకగా ఈ కార్యక్రమాన్ని జనవరి 26వ తేదీన జరుపుకుంటారని అన్నారు. పిల్లల అభిప్రాయాలకు విలువ ఇవ్వాలన్నారు. పిల్లల్లో దేశభక్తిని కలిగించి ప్రేరణ ఇవ్వాలన్నారు. అలాగే వారి ఉన్నతికి అందరూ కృషి చేయాలన్నారు. పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నారు. ఎందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని టెలికాస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి రఘురాం, ఐసీడీఎస్ సూపర్వైజర్స్ హైమావతి, సుజాత పాల్గొన్నారు.

## సెంట్ భూమి లబ్ది దారులకు పత్రాలు పంపిణీ



**గాజువాక (మనసులో మాట ) డిసెంబర్ 26..** గాజువాక పార్టీ కార్యాలయంలో ఎన్.టి.ఆర్ నగర్లో సెంటు భూమి పొందిన లబ్ధిదారులకు స్వాధీన పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గాజువాక శాసన సభ్యులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాల్గొని లబ్ధిదారులకు స్వాధీన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెంటు భూమిలో ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం తరపున అదనంగారూ 50,000 ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



పలు గంజాయి కేసులు ఉన్న నిందితుడు పఠాన్ బాషా అలీ పై

# పిట్ ఎన్డిపిఎస్ చట్టం ప్రయోగం

**విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్.**

**- నాలుగు సంవత్సరాల్లో 4 గంజాయి కేసుల్లో నిందితుడిగా అరెస్టు అయినందున**

విజయనగరం (మనసులోమాట ):డిసంబర్ 26::చట్టాన్ని తరుచూ ఉల్లంఘిస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగిస్తూ, సమాజానికి ప్రమాదకరంగా మారుతూ విజయనగరం జిల్లాలో గంజాయి రవాణాలో 'కింగ్‌పిన్'గా వ్యవహరిస్తూ నిందితుడిగా అరెస్టయిన శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస మండలం, కొత్తవీధికి చెందిన ప్రస్తుతం విజయనగరం పట్టణంలోని ఫూల్ బాగ్ లో నివాసం ఉంటున్న పఠాన్ బాషా అలీ (31 సం.లు) పై అత్యంత కఠినమైన 'పిట్ ఎన్‌డిపిఎస్' చట్టాన్ని ప్రయోగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

వివరాల్లోకి వెళితే %-% శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస మండలం, కొత్తవీధికి చెందిన ప్రస్తుతం విజయనగరం పట్టణంలోని ఫూల్ బాగ్ లో నివాసం ఉంటున్న పఠాన్ బాషా అలీ (31 సం.లు) చట్టం పట్ల ఏమాత్రం గౌరవం లేకుండా, చెడు వ్యసనాలకు అలవాటు పడి, సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతూ వ్యవస్థీకృత నేరగాడిగా మారాడని పోలీసులు గుర్తించారు. గత నాలుగు సంవత్సరాల్లో విజయనగరం జిల్లా గంట్యాడ పోలీసు స్టేషనులో (1596.36 కిలోల) 1 గంజాయి కేసు, విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషనులో (13.10 కిలోల) 2 గంజాయి కేసులు, బాపట్ల జిల్లా నిజాంపట్నం పోలీసు స్టేషనులో (1.5 కిలోల) 1 గంజాయి కేసులో (మొత్తం 4కేసులు) నిందితుడిగా అరెస్టు అయ్యాడన్నారు. పఠాన్ బాషా అలీ ప్రవర్తన సమాజానికి హానికరంగా మారుతున్న కారణంగా నేరాల నియంత్రణకు జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న ముందస్తు చర్యల్లో భాగంగా పఠాన్ బాషా అలీ (31 సం.లు)పై 'పిట్ ఎన్‌డిపిఎస్' (%ాxు చీణూూ ాూ%, 1988) చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ విజయనగరం 2వ పట్టణ పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంకు ప్రతిపాదనలు పంపగా, వాటిని పరిశీలించి నిందితుడి ప్రవర్తన సమాజానికి ప్రమాదకరంగా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తిగా మారుతున్నాడని భావించి జిల్లా ఎస్పీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వచ్చాయన్నారు. నిందితుడు పఠాన్ బాషా అలీ పై ఇప్పటికే విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషనులో సస్పెక్ట్ షీటు ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈనెల 25న నిందితుడు పఠాన్ బాషా అలీని నిర్బందించి, విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ తెలిపారు. శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగించినా, గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణకు పాల్పడినా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, సమాజానికి ప్రమాదకరంగా మారితే ఉపేక్షించేది లేదన్నారు. అటువంటి నిందితులను గుర్తించి, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపట్టడానికి వెనుకాడబోమన్నారు. నిందితుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు పరిశీలించి, అటువంటి వ్యక్తులపై షీట్లు ప్రారంభించడం, పి.డి. యాక్టు ప్రయోగించడం, నేరాల నియంత్రణకు ముందస్తుగా నిర్బందిస్తామన్నారు. కావున, నిందితులు సత్ప్రవర్తనతో, చట్టాన్ని గౌరవిస్తూ జీవించాలని, నేర ప్రవృత్తిని విడనాడాలన్నారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులపైనా, వివిధ క్రిమినల్ కేసుల్లో అరెస్టుకాబడిన నిందితులపై నిరంతర నిఘా ఉంటుందని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ హెచ్చరించారు.

# ఈ నెల 31నే పించన్ల పంపిణీ

**జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**

**విజయనగరం, (మనసులోమాట) డిసెంబరు 26..** సామాజిక పింఛన్ దారులకు రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుకను ప్రకటించింది. జనవరి 1కి బదులుగా ఒకరోజు ముందుగా ఈ నెల 31నే ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం 7 గంటలు నుంచి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది లబ్దిదారుల ఇళ్లకు వచ్చి పింఛన్లను అందజేస్తారని తెలిపారు. డిసెంబరు నెలకు గాను జిల్లాలో 2,71,697 మంది పింఛన్ దారులకు మొత్తం రూ.116.25 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. ఈ నగదును 30వ తేదీన బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని, సంబంధిత సచివాలయాల సిబ్బంది నగదు విత్‌డ్రా చేసుకొని, పింఛన్ల పంపిణీకి సిద్దంగా ఉండాలని ఆదేశించారు.

**జీసస్ కష్టకాలంలో ప్రజల తరపున ధైర్యంగా నిలబడి జీవితాన్ని**

# త్యాగం చేసి ప్రేమ, దయ, జాలి, కరుణ చూపిన మహనీయులు



**నాతవరం, డిసెంబర్ 26 ( మనసులో మాట)..** జీసస్ కష్టకాలంలో ప్రజల తరపున ధైర్యంగా నిలబడి జీవితాన్ని త్యాగంచేసిప్రేమ,దయ, జాలి, కరుణ చూపిన మహనీయులు. ఇంచుమించు గా అదే స్పూర్తిని పవన్ కళ్యాణ్ కూడా జనసేన పార్టీ తరపున ముందుకు నడిపిస్తున్నారు.విలాసాల జోలికి పోకుండా ఉన్నది లేనిది పదిమందికి పంచి పెడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కొరకే ముందుండి నడిపిస్తున్నటువంటి పవన్ కళ్యాణ్ కి క్రిస్మస్ సందర్భంగా నర్సీపట్నం నియోజవర్గం నాతవరం మండలం మాధవనగరం చర్చ్ నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ తో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా నర్సీపట్నం జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ రాజన్న వీర సూరి చంద్ర కుప్రత్యేక ప్రార్ధన లో పాల్గొని అభినందనలు తెలిపి, దీవెనలు తీసుకున్న అనంతరం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజన్న వీర సూరి చంద్ర చేతుల మీదుగా సందర్భంగా చర్చిలో పేదలకు చీరలు దుప్పట్లు పిల్లలకు బట్టలు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. కష్టాలలో ఉన్న వాళ్ళని పాపం చేసినోళ్లు గా చూసే వాళ్ళున్న రోజుల్లో వాళ్ల పాపాలను పరిహారం చేసేందుకు వారి జీవితాన్ని కొందరు సాక్రిఫైజ్ చేస్తారు వారిలో ఒకరు ప్రవీణ్ కుమార్ .. ఊహ తెలియని రోజుల నుంచి ఆయన సేవ, క్షమాగుణాలు అంతకంతా పెంచుకుంటూనే పదిమందికి స్ఫూర్తిగా నింపుతున్నారు.మరింత మందికి సేవ చేసే విదంగా భగవంతుడు ఆయనకి ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్పూర్తిగా కోరుకుంటూ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు జనసేన నాయకులు గుడివాడ కృష్ణ జనసేన కార్యకర్తలు అధిక పాల్గొన్నారు.

# పట్టణ సీఐ ఆధ్వర్యంలో 'అవేర్నెస్ ఆన్ వీల్స్'

**- గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యువతకు పిలుపు**



**నర్సీపట్నం రూరల్ , డిసెంబర్ 26, (మనసులో మాట) :** గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, వాటికి వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో భాగస్వాములు కావాలని నర్సీపట్నం పట్టణ సీఐ షేక్ గఫూర్ పిలుపునిచ్చారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపాలిటీలోని పెద్ద బొడ్డేపల్లి భూషణ్ ఐటిఐ కళాశాలలో విద్యార్థులతో "అవేర్నెస్ ఆన్ వీల్స్ " కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహనానికి అమర్చిన ప్రత్యేక స్క్రీన్ ద్వారా గంజాయి తదితర మత్తు పదార్థాల వాడకంలో కలిగే ప్రమాదాలు దృశ్య రూపంలో విద్యార్థులకు చూపించి వాటి వల్ల కలిగే అనర్థాలు, దుష్ప్రభావాలను వివరించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ మాట్లాడుతూ, గంజాయి తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. వాటి గురించి సమాచారం తెలిసినా 112, 1972 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం శ్రీ మేధా శ్రీ స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో గంజాయి మరియు మత్తు పదార్థాల నివారణ, మహిళలపై జరిగే నేరాలు, సైబర్ నేరాలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన గుడ్ టచ్- బ్యాడ్ టచ్ వంటి ముఖ్యమైన అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చదువుకునే వయసులో ఏదైనా తప్పు చేస్తే జీవితాంతం బాధపడాల్సి వస్తుందని, కాబట్టి తల్లిదండ్రులు, టీచర్ల మాట విని చక్కగా చదువుకొని, ఉన్నత స్థాయికి చేరాలన్నారు. గ్రామ గ్రామాన ప్రజలకు, విద్యార్థులకు సైబర్ నేరాలు, గంజాయి తదితర మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా జాగృతం చేయడానికి పోలీసు శాఖ అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు. దానిలో భాగంగానే అవేర్నెస్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రజలు మరియు విద్యా సంస్థల యాజమాన్యాలు పోలీసు శాఖకు సహకరించి సమాజాన్ని మత్తుపదార్థాల రహితంగా నేరరహితంగా మార్చడంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీసు అధికారులు, సిబ్బంది , పాల్గొన్నారు.

# లగిశెట్టిపాలెంలో ఇంటింటి కోలాయిలను ప్రారంభించిన సర్పంచ్ పాలిశెట్టి పార్వతి



సబ్బవరం, డిసెంబర్ 26, మనసులో మాట : మండలంలోని ఆరిపాక శివారు లగిశెట్టిపాలెం గ్రామంలో తాగునీటి సమస్యను తీర్చేందుకు ఇంటింటికి తాగునీటి కొళాయిలను ఏర్పాటు చేశారు. సుమారు రూ. 4 లక్షల పంచాయతీ నిధులతో ఏర్పాటుచేసిన ఈ కుళాయిలను గ్రామ సర్పంచ్ పాలిశెట్టి పార్వతి చేతుల మీదగా శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పాలిశెట్టి సురేష్ రాజ్, మాజీ సర్పంచ్ పైడిరాజు, ఉప సర్పంచ్ శరగడం శ్రీనివాస్, పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు బి మహాలక్ష్మి నాయుడు, బత్తిన అచ్చంనాయుడు, రావాడ పైడితల్లి, రావాడ అప్పారావు, బత్తిన సోమనాయుడు కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

# 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి ఆహ్వానం

**- ఆహ్వాన పత్రికను అందజేసిన ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు డా. గజల్ శ్రీనివాస్**



**నర్సీపట్నం, డిసెంబర్ 26 (మనసులో మాట)..** ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 2026లో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరుకావలసిందిగా కోరుతూ, పరిషత్తు అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. శుక్రవారం స్పీకర్ నివాసంలో జరిగిన ఈ భేటీలో, డాక్టర్ గజల్ శ్రీనివాస్ మహాసభల విశేషాలను స్పీకర్ కి వివరించారు. తెలుగు వారి అనురాగ సంగమం అనే నినాదంతో, 2026 జనవరి 3, 4, 5 తేదీలలో గుంటూరు, అమరావతిలోని శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీ (సాయి బొమ్మిడాల నగర్) వేదికగా ఈ మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభలలో ప్రధాన వేదికకు దివ్యశ్రీ నందమూరి తారక రామారావు వేదిక" గా నామకరణం చేశామని, అలాగే శ్రీనాథ కవి, జాషువా, ఘంటసాల వంటి మహనీయుల పేర్లతో ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మూడు రోజుల పాటు అవధానాలు, సంగీత విభావరి, సాహిత్య సదస్సులు, జానపద కళలు, నాటక ప్రదర్శనలతో తెలుగు భాషా వైభవాన్ని చాటేలా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు గజల్ శ్రీనివాస్ స్పీకర్ కి వివరించారు. ఈ ఆహ్వానంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు హర్షం వ్యక్తం చేశారు. ఎన్టీ రామారావు గారి పేరుతో ఈ మహా వేదికను నిర్వహిస్తుండడం తెలుగుజాతికే గర్వకారణమని కొనియాడారు. ఈ మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో తాను తప్పకుండా పాల్గొంటానని నిర్వాహకులకు హామీ ఇచ్చారు. స్పీకర్ ను కలిసిన వారిలో వైస్ ప్రెసిడెంట్ మేడికొండ శ్రీనివాస్ చౌదరి, సలహాదారు అడ్డాల వాసు ఉన్నారు. అలాగే నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, ఇతర టీడీపీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో వంగవీటి మోహనరంగా వర్ధంతి



**నర్సీపట్నం ,డిసెంబర్ 26 26 (మనసులో మాట)** నర్సీపట్నం మున్సిపాలిటీ రామారావుపేటలో శుక్రవారం రంగా రాధా మిత్ర మండలి ముత్యాల రమేష్ ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. రంగా ఆదర్శాలు ఆచరణీయమని, ప్రజలలో ఆయన చిరస్మరణీయుడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీసాల సుబ్బన్న, అప్పన్న దొరబాబు, అద్దేపల్లి గణేష్, మారిశెట్టి రాజాతో పాటు రంగా రాధా మిత్ర మండలి నుంచి ముత్యాల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బూడి

**దేవరాపల్లి, డిసెంబర్ 26, (మనసులో మాట) :** మండలంలోని ములకలాపల్లిలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు శుక్రవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన షేక్ ఈశ్వరమ్మ ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు, ఇంటిలో సుమారు రూ. 5 లక్షల నగదు, 8 తులాల మేర బంగారు అభరణాలు ఇతర సామాగ్రి అగ్నికి ఆహుతికావడంతో బాధిత కుటుంబం కట్టుబట్టలతో రోడ్డున పడిన సంగతి తెలిసింది. ఇంటిలో జరిగిన అగ్ని ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం జరిగిన విషయాన్ని తెలుసుకున్న మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, స్థానిక జెడ్పీటీసీ కర్రి సత్యంతో కలిసి ములకలాపల్లిలోని సదరు ఇంటిని పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి సత్యం, సర్పంచ్ అన్నపూర్ణ, రామ కొండలరావు, మజ్జి దేవి రాజు, మైచర్ల నారాయణరావు తదితర గ్రామ పెద్దలు ఉన్నారు.





**కశింకోట లో ఏపీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ ఛానల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు..**

# ఆళ్ల జన్మదిన వేడుకలు

**- ప్రతి ఏడాదిలాగే. క్రైస్తవ చర్చిల్లో పలు సేవా కార్యక్రమాలు..**

**కశింకోట, డిసెంబర్ 26 మనసులో మాట..** అందరివాడు , సీనియర్ పాత్రికేయులు, ఏపీయుడబ్ల్యుజే ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆళ్ల వెంకట అప్పారావు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రతి ఏడాది లాగే పలు చర్చిల్లో దుప్పట్లు పంపిణీ చేశారు. కశింకోట సత్తెమ్మ కాలనీలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం కశింకోట లో పాత్రికేయులు, వెంకట అప్పారావు మిత్రులు పలువురు కేక్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవుల పర్వదినమైన క్రిస్మస్ నాడు జన్మించి క్రిస్మస్ వేడుకలతో పాటు జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ఆ కారణం చేతే తాను ప్రతి పుట్టినరోజు నాడు పలు చర్చిల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా తన ఆరాధ్య దైవం శిరిడి సాయినాధునికి ఎంతో ఇష్టమైన గురువారం నాడు ఈ ఏడాది పుట్టినరోజు రావడం చాలా అదృష్టమన్నారు. వెంకట అప్పారావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. ఈ సందర్భంగా వెంకట అప్పారావు మాట్లాడుతూ తన పుట్టినరోజును ఇంత ఘనంగా జరిపించిన మిత్రులందరికీ కృతజ్ఞతలు అన్నారు. పాత్రికేయుల సంక్షేమానికి మన ఏపీయూడబ్ల్యూజే సంస్థ తరఫున తన వంతుగా, తన శక్తి మేరకు కృషి చేస్తానని అన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు భాను, పెనుమత్స కృష్ణంరాజు, మద్దాల రాంబాబు , శిలపరశెట్టి, ప్రసాద్ భీమరశెట్టి గణేష్, మురుగుతి శ్రీను,నంబారు సత్యారావు, మున్నా,రామచంద్రరావు, రేఖా శ్రీనివాసరావు, మూర్తి, పావాడ సన్యాసిరావు, మణికుమార్, శ్రీను, గంగరాజు, ఏఐవైఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# సబ్బవరం మండలంలో పంచాయతీలన్నీ జివిఎంసి లో విలీనానికి తీర్మానం





**సబ్బవరం , డిసెంబర్ 26, మనసులో మాట :** సబ్బవరం మండల పరిధిలోగల 24 గ్రామపంచాయతీలు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ( జీవీఎంసీ) లో విలీనం చేయటానికి ఆయా పాలకవర్గాలు తీర్మానం ఆమోదించి ఇచ్చాయని, ఆ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల. రమేష్ బాబు ప్రకటించారు.

మన పల్లెబి మన ఎమ్మెల్యే" కార్యక్రమంలో భాగంగా సబ్బవరం మండలం బాట జంగాల పాలెం, అస క పల్లి , గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన గ్రామసభల్లో శుక్రవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసకపల్లి గ్రామ సర్పంచ్ కర్రీ .నరసింగరావు తమ పంచాయతీలు పలు సమస్యలపై వినతి పత్రాలు సమర్పించగా దానికి స్పందించిన ఎమ్మెల్యే 1.50 కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు సభలో ప్రకటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన సబ్బవరం మండలంలో గ్రామపంచాయతీల పునర్విభజనకు సంబంధించి పలు గ్రామాల్లో ఉద్రిక్తతలు నెలకొంటున్న విషయాన్ని పంచకర్ల దృష్టికి తీసుకురాగా, ఎంతవరకు ఆ ప్రతిపాదనలేమీ రాలేదని, పంచాయతీల పునర్విభజన నిబంధనలు కూడా ఎవరు అడగలేదని తెలిపారు. ఈ గ్రామసభలో అత్యధిక శాతం ప్రజలు హాజరై తమ సమస్యలను సర్పంచ్ కర్రీ నరసింగరావు ద్వారా వినతి పత్రాల రూపంలో అందించడంతో ఆయన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేటాయించిన నిధులనుంచి నియోజకవర్గానికి 16 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చేందుకు ప్రతిపాదించానని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే చేతుల మీదుగా అసకపల్లిలో రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాన్నీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కర్రీ అప్పారావు, ఎంపీడీవో , భరణికాన సాయినాథరావు, జనసేన పార్టీ నేతలు కర్రీ కనకరాజు, కరణం రామనాయుడు, కర్రి బంగారు నాయుడు, ఇందల వెంకటరమణ, సాలాపు వెంకటేశ్వరరావు, బలిరెడ్డి అప్పారావు,బంతి కోళ్ల పద్మ, గవర అప్పారావు, సీరం అప్పలరాజు,అక్కిరెడ్డి దుర్గి నాయుడు, రేసుపూడి రమణ, లు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్గనైజరింగ్ సెక్రెటరీ ఉండూరి





వి మాడుగుల డిసెంబర్ 26 (మనసులో మాట) నూతనంగాఅనకాపల్లి జిల్లాకి ఆర్గ నైజరింగ్ ఉండూరు దేముడు శుక్రవారంగౌరవ శాసనసభ్యులు శ్రీ బండారు సత్యనారాయణమూర్తి గారిని మరియు అనకాపల్లి పార్లమెంటు అధ్యక్షులు శ్రీ బత్తుల తాతయ్య బాబు గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. నాకు అనకాపల్లి పార్లమెంటు కమిటీలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా అవకాశం కల్పించినందుకుగాను వీరికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. నాకు అప్పగించిన ఈ పదవి ద్వారా పార్లమెంటు పరిధిలో కూటమి పార్టీ అభివృద్ధి కోసం పార్టీ ఆదేశానుసారం పనిచేసే నా వంతు కృషి చేస్తానని చెప్పడం నేను ఇప్పటివరకు పనిచేసిన సర్పంచ్ గా,, ఎంపీటీసీగా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా, కోపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడిగా, ప్రస్తుతం పని చేస్తున్న కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడిగా ఉన్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని పార్టీ పర్చిష్టత కోసం బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే గారు మరియు పార్టీ అధ్యక్షులు తెలియజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో పొంగలిపాక సర్పంచ్ నాయన సత్యనారాయణ, గ్రామ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు చిట్టి సత్తిబాబు, కర్ణం పోతురాజు, నీటి సంఘం అధ్యక్షుడు బంటు మల్లు నాయుడు, పాల సంఘం అధ్యక్షుడు నాయనా జోగినాయుడు, ఉప సర్పంచ్ కోరుకొండ శ్రీనివాసరావు, పి శివరాంపురం గ్రామ పెద్ద ఎర్ర సత్యం, స్కూల్ కమిటీ అధ్యక్షుడు దంట్ల రవి,,విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మునాసల నాగేశ్వరరావు,, అలవల అప్పారావు,, వెలుగు వివోఏ పచ్చికొర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
శనివారం 27 డిసెంబర్ 2025


# కోడి రెఢీ



- ▸▸ పల్లెల్లో సంక్రాంతి బరులకు సన్నాహాలు
- ▸▸ పొలిటికల్ బరులపై రెగ్యులర్ పంచాయతీ లు
- ▸▸ మొక్కుబడి కేసులకే పోలీస్ శాఖ
- ▸▸ ముందస్తు బైండోవర్ల కేసులపై దృష్టి సారించని వైనం
- ▸▸ కోడి కత్తుల తయారీ దారులపై తీసుకోని చర్యలు

**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 26:** ముమ్మిడివరం నియోజకవర్గం లో సంక్రాంతి కోడిపందేల సన్నాహాలకు తెరలేచింది. గ్రామాలవారీగా నిర్వహించుకునే చిన్నపాటి పందెం బరులు మొదలు నేతలు ఏర్పాటు చేసే భారీ బరులు, అలాగే కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులే తెరచాటు నిర్వాహకులుగా ఏర్పాటు చేసే పందెంబరులపై పోలీసులు దృష్టి సారించడం లేదు.ఇప్పటికే పల్లెల్లో సంక్రాంతి సందడి ప్రారంభమై వచ్చే వారం నుంచి అక్కడక్కడా కోడిపందేల నిర్వహణకు సన్నద్ధమవుతున్నా పోలీసులు మాత్రం కట్టడి దిశగా కనీస కార్యాచరణ ప్రారంభించలేదు.రాష్ట్రంలోనే ఖ్యాతి : కోనసీమ లో కోడిపందేల నిర్వహణకు రాష్ట్రంలో ఖ్యాతిగాంచింది. తీవ్రస్థాయి అడ్డంకులు, కోర్టు ఉత్తర్వులు ఇలా ఎన్ని ఉన్నా చట్ట పరిధిలోబడి అంటూ ముసుగులో భారీ ఎత్తున కోడిపందేలు, పేకాట, గుండాట జూద క్రీడలు నిర్వహిస్తుంటారు. సాధారణంగా సంక్రాంతి మూడు రోజులు అంత సీరియస్‌గా తీసుకోకపోయినా మిగిలిన రోజుల్లోనైనా కట్టడి చేయాల్సిన పరిస్థితి. అయితే పోలీసులు మాత్రం స్టేషన్ల వారీ వ్యవహారాలకు బైండోవర్లై యథేచ్ఛగా పందేల నిర్వహణకు రాజకీయ నాయకులు కారణం గా పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ప్రధానంగా సంక్రాంతి సీజన్ ప్రారంభంలో పందెంకోళ్ల పెంపకందారులపై కేసులు, గతంలో పందెం బరులు నిర్వహించినవారిపై, బెట్టింగ్‌రాయుళ్లు, కోడికత్తులు తయారీదారులపై బైండోవర్ కేసులు నమోదు చేసేవారు. పోలీసులు తమ బాధ్యతలు సీరియస్ గా దృష్టి సారించడం కారణం గా డిసెంబర్ నెలలోనే విచ్చలవిడి జూద క్రీడలు జరగకుండా కొంత మేర కట్టడి చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రాజకీయ నాయకులు అండదండలు కారణం గా కొన్ని చోట్ల అలాంటి చర్యలేవీ తీసుకోని పరిస్థితి. దీంతో అన్ని నియోజకవర్గాల్లో భారీ బరులకు మంతనాలు తీవ్రస్థాయిలో జరుగుతున్నా యి. పేకాటకు, గుండాటకు కోడిపందేల బరులకు ఇలా ఒక్కోదానికి ఆటస్థాయి బట్టి రేట్లు ఖరారు చేసి స్థానిక స్టేషన్ మొదలు ప్రజాప్రతినిధి వరకూ ఒక మొత్తాన్ని ఇచ్చేలా చర్యలు జోరుగా సాగుతున్నా యి. ఇక అధికార పార్టీ నాయకులే పూర్తిగా కోడిపందేల బరులు నిర్వహించేలా సన్నాహాలు జరుగుతున్నాయి. ఇప్పటికే నియోజకవర్గం లో కొన్ని గ్రామాలు ఖరారు చేసుకుని ముందుకు సాగుతున్నారు. ప్ర ధానంగా మురముళ్ల లో ఒక బరి కేవలం రా యలసీమ నుంచి వచ్చే అతిథుల కోసం సన్నద్ధం చేస్తున్నారని సమాచారం. ముమ్మిడివరం,ఐ. పోలవరం కాట్రేనికోన,, తాళ్లరేవు నాలుగు మండలాల్లో భారీ బరులను ఏర్పాటు చేసేలా హడావుడి చేస్తున్నారు.



# పిఠాపురంలో సంక్రాంతి సంబరాలు

- కాకినాడలో బోట్ ర్యాలీ
- ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశాలు

**కాకినాడ (మనసులో మాట), డిసెంబరు 26:** జనవరి నెలలో పిఠాపురంలో సంక్రాంతి సంబరాలు, కాకినాడలో బోట్ ర్యాలీ కార్యక్రమాలను పండుగ శోభ వెల్లివిరిసేలా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను కోరారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ టూరిజం, మత్స్యశాఖల ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో జనవరి నెలలో పిఠాపురం పట్టణంలో సంక్రాంతి సంబరాలను, కాకినాడ జగన్నాథపురం వద్ద బోట్ ర్యాలీ కార్యక్రమాల నిర్వహణ ప్రణాళికపై సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ తెలుగు ప్రజల సాంప్రదాయాలను, కాకినాడ జిల్లా విశిష్టతలను చాటుతూ పిఠాపురం పట్టణంలో మూడు రోజుల పాటు సంక్రాంతి సంబరాలను నిర్వహించేందుకు నిర్ణయించామని తెలిపారు. ఈ సంబరాల తేదీల నిర్వహణకు అనువైన తేదీలను నిర్ణయించి ప్రకటిస్తామని, సోమవారం పిఠాపురం పట్టణంలో పర్యటించి ఈ వేడుకల నిర్వహణకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. సంక్రాంతి సంబరాల్లో హరిదాసు, గంగిరెద్దులు, కోలాటం, దింసా, వీరనాట్యం, గరగలు, తప్పెటగుళ్ళు, డప్పులు, లంబాడీ, కొమ్ముకోయ, కొమ్మదాసరి తదితర సాంప్రదాయ, జానపద కళారూపాలతో పాటు భరతనాట్యం, కూచిపూడి శాస్త్రీయ కళా ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే మహిళలకు రంగోళి ముగ్గుల పోటీలు, పిల్లలకు కల్చరల్, క్రీడాపోటీలు, పతంగుల పండుగ, మ్యూజికల్ నైట్ కార్యక్రమాలను కూడా సంబారాల్లో నిర్వహించాలన్నారు. ఈ సంబరాల్లో పాల్గొనే సుమారు 250 నుండి 300 మంది కళాకారులకు వసతి, భోజన సదుపాయాలు, వేడుకల నిర్వహణకు ముచ్చటైన వేదికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వ్యవసాయ, మత్స్య శాఖల ఆధ్వర్యంలో గ్రామీణ శోభ ఉట్టిపడేలా స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే జనవరి నెలాఖరిలో కాకినాడ జగన్నాథపురం వద్ద ఉప్పుటేరులో రెండు రోజుల పాటు బోట్ రేసింగ్ ర్యాలీని నిర్వహించనున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ ర్యాలీలో సాంప్రదాయ మత్స్యకారులకు, ప్రొఫెషనల్ క్రీడాకారులకు వేరువేరు బోటింగ్ పోటీలు నిర్వహించేందుకు సన్నాహక ఏర్పాట్లు చేపట్టాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, డీఆర్ఓ జే వెంకటరావు, టూరిజం అధికారి, జడ్పీ సీఈఓ వీవీవీఎస్ లక్ష్మణ్, మత్స్య శాఖ జేడీ కృష్ణారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# చిన్నతనం నుండే దృఢమైన మనస్తత్వం కలిగి ఉండాలి

**పెదపాడు /ఏలూరు, డిసెంబర్, 26(మనసులో మాట)** చిన్నతనం నుండి ప్రతీ ఒక్కరూ ధృడమైన మనస్తత్వం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. వట్లూరులోని సిద్దార్థ క్వెస్ట్ స్కూల్ లో శుక్రవారం జరిగిన 'వీర్ బాల దివస్' కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సత్యం, ధర్మం, ధైర్యం, దేశప్రేమ వంటి నైతిక విలువలను చిన్నతనం నుండి కలిగి ఉండాలన్నారు. సిక్కుల పదవ గురువు గురు గోవింద్ సింగ్ జీ నలుగురు కుమారుల (సాహిబ్జాదేస్) సాహసం, త్యాగాలను స్మరించుకుంటూ 'వీర్ బాల దివస్' కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 26న జరుపుకుంటున్నామన్నారు. వారి స్ఫురితోతో ప్రతీ ఒక్కరూ దేశ సమైక్యత, సమగ్రతలు, తాము నమ్మిన సిద్ధాంతాలు, విశ్వాసానికి కట్టుబడి ఉండాలన్నారు. బాహ్య ప్రలోభాలకు లొంగకూడదని, చిన్నతనం నుండే అలవరచుకోవాలని, ఎటువంటి విషమ పరిస్థితులు ఎదురైనా తాము నమ్మిన సిద్ధాంతాలకు ప్రతీ ఒక్కరు కట్టుబడి ఉండాలన్నారు. ప్రజల రక్షణకు ప్రత్యేక వ్యవస్థ ఉందని,ప్రతీ విద్యార్థినీ, విద్యార్థులు చిన్నతనం నుండి ధైర్యసాహసాలు కలిగి ఉండాలని,తమ పరిసరాలలో జరిగే అన్యాయాలు, అకృత్యాలను తెలియజేయాలన్నారు. తమ పరిసరాలలో రాగ్గింగ్, మహిళలపై అఘాయిత్యాలు వంటివి గుర్తిస్తే వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. అదేవిధంగా గృహ హింస వంటి సంఘటనలను 181 కి ఫోన్ చేసి తెలియజేస్తే, బాధితులను రక్షించవచ్చన్నారు. ఇటీవల జంగారెడ్డిగూడెంలో తమ తల్లిని, తమను శారీరకంగా దాడులు చేసి హింసిస్తుంటే ఆ పిల్లలు ధైర్యం చేసి పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ చేసారని, అధికారులు అటువంటి కీచకుడినుండి ఆ పిల్లలను రక్షించారన్నారు. మనమే కాకుండా సమాజంలో అందరూ బాగుండాలనే భావనతో ఉండాలన్నారు. ప్రస్తుత రోజులలో స్వీయరక్షణకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగిఉండాలన్నారు.



# అమ్మో.. చలి

- గజ గజ వణుకుతున్న ప్రజానీకం
- వృద్ధులు, చిన్నారుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం
- పదేళ్లలో లేనంత గా కనిష్ఠ టెంపరేచర్



**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 26:** ఈ ఏడాది మున్నెన్నడూ లేని విధంగా చలి వణికిస్తోంది.ఈనెల ఆరంభం నుంచే తీవ్ర ప్రభావం చూపుతోంది. పదేళ్లల్లో ఈ స్థాయిలో రాత్రి ఉష్ణోగ్రతలు ఎప్పుడూ పడిపోలేదని అధికారులు చెబుతున్నారు. సాధారణంగా ఈనెలాఖరున, జనవరి ఆరంభంలో కొద్ది రోజులు పాటు 10–15 డిగ్రీల మేర కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతుంటాయి. ఇందుకు భిన్నంగా గత 20 రోజులు నుంచి చీకటిపడగానే మంచు కురుస్తోంది. ఉదయం 7 గంటలు దాటుతున్నా సూర్యుడు కనిపించడంలేదు. సాయంత్ర 4 గంటల నుంచే చలి మొదలుకావడంతో ప్రజలు ఇళ్లకు పరిమితమవుతున్నారు. ఉద్యోగులు, విద్యార్థులు ఉన్ని దుస్తులు ధరించి బయటకు వస్తున్నారు.చిన్నారులపై చలి పంజా:చలి తీవ్రత పెరగడంతోపాటు చిన్నారులు జలుబు, దగ్గు, ఆయాసం, జ్వరం, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు బిడ్డలతో తల్లిదండ్రులు క్యూ కడుతున్నారు. 2–3 ఏళ్లలోపు వారిలో బ్రాంకో నిమోనియా వ్యాపిస్తోందని వైద్యనిపుణులు చెబుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో సాదారణంగా రోజూ సగటున 100కు పైగా ఓపీలు దాటుతున్నాయి. తగ్గిన విద్యుత్ వినియోగం:చలి తీవ్రతతొ జ విద్యుత్ వినియోగం పడిపోయింది. ఉదయం గీజర్లు వాడుతున్నా, మిగతా సమయాల్లో తక్కువ వాడకం నమోదువుతోందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. తీసుకోవలసిన జాగ్రత్తలు: ఏడాదిలోపు చిన్నారులను పట్టుకునే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. తల్లిపాలే అందించాలి. సాయంత్రం ఆరు నుంచి ఉదయం ఏడు గంటల వరకు బయటకు తీసుకెళ్లకూడదు.రాత్రి సమయాల్లో ఏసీల వినియోగం పూర్తిగా మానేయాలి. గదుల్లో ఫ్యాన్ల వేగం తగ్గించాలి. చల్లని పదార్థాలను పెట్టకూడదు. గోరువెచ్చని నీళ్లు తాగించాలి.ఆస్తమా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఇన్‌హేలర్లు వినియోగించాలి చిన్నారులకు వ్యాధి నిరోధకశక్తిని పెంచేలా పోషకాహారం అందించాలి.మూడు రోజులకు మించి జలుబు, దగ్గు ఉంటే కచ్చితంగా వైద్యుడిని సంప్రదించి చికిత్స చేయించాలి. ఆలస్యం చేస్తే ఊపిరితిత్తుల్లో రంధ్రాల వాచిపోయి కృత్రిమంగా ఆక్సిజన్ అందించాల్సి ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.



31న ఎన్టీఆర్ భరోసా

# పింఛన్ల పంపిణీ

- నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని..
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 26:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1, 2026న పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను ఈ నెల 31న బుధవారం ఒక రోజు ముందుగానే పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు (ఎంపీడీఓలు), మున్సిపల్ కమిషనర్లు డిసెంబరు 30న అవసరమైన నగదు ఉపసంహారణకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పింఛన్ లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమయానికి పంపిణీ జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఈ విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేసేందుకు తగిన ప్రచారం కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ కోరారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియ సజావుగా పారదర్శకంగా నిర్వహించే బాధ్యతను సంబంధిత అధికారులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కోనసీమ జిల్లాలో కొబ్బరి ముడి సరుకు ఉత్పత్తులలో

# ఇంక్యుబేషన్ సెంటర్ దిక్సూచిగా నిలుస్తోంది

- జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 26:** కోనసీమ జిల్లాలో కొబ్బరి ముడి సరకు ఆధారంగా విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీలో రైతులకు, మహిళా సంఘాలకు, యువ పారిశ్రామిక వేత్తలకు దిక్సూచిగా ఇంక్యు బేషన్ సెంటర్ నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా లోని కొబ్బరి, క్వాయర్ పారిశ్రా మికవేత్తలు జిల్లా పరిశ్రమల కేంద్రం ఎమ్ ఎస్ ఎం ఇ ప్రతి నిధులు ఉద్యాన అధికారులతో సమావేశం నిర్వహించి మామిడికుదురు ఉప్పలగుప్తం మండలాలలో కొబ్బరి పరిశ్రమలు స్థాపన అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కొబ్బరి ముడి సరుకుకు స్థిరమైన మార్కెట్, అధిక ఆదాయం, శిక్షణ ఉపాధి అవకాశాలు కల్పన ద్వారా సుస్థిర జీవనోపాదులు ఆర్థిక లాభాలు మెండుగా ఉన్నా యన్నారు. కొబ్బరిని నేరుగా అమ్మడం కంటే, వర్జిన్ కొబ్బరి నూనె, కొబ్బరి చిప్స్,, కొబ్బరి పాలు వంటి విలువ ఆధారిత ఉత్పత్తులుగా మారుస్తే, యూనిట్‌కు ఎక్కువ ధర లభించి కొబ్బరి రైతాంగానికి అధిక లాభాలను చేకూరతాయ న్నా రు. మామిడి కుదురు నందు రూ .10 కోట్లతో ఎం ఎస్ ఎం ఈ ద్వారా నిధులు కేటాయింపు జరిగిందని దీని విస్తరణ కు సవరించిన ప్రతిపాదన లు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా నూతనంగా ఉప్పలగుప్తశీ నందు కొబ్బరి ఉత్పత్తుల ఇంక్యుబేషన్ సెంటర్ నెలకొల్పి ఔత్సాహిక పారిశ్రా మికవేత్తలను కొబ్బరి రైతులను అన్ని విధాల ప్రోత్సహించడానికి ప్రతి పాదనలను సిద్ధం చేసినట్లుఆయన తెలిపారు .ఈ సెంటర్ ద్వారా పెట్టుబడి రాయితీలు ఏ విధమైన ఉత్పత్తులు ద్వారా అధిక లాభాలను ఆర్జించవ చ్చునో నిశితంగా వివరించి ఆ దిశగా మార్గ నిర్దేశం దిశా నిర్దేశం యూనిట్ ఏర్పాటు దిశగా ప్రోత్సహించడం జరుగు తుందన్నారు.ముడి కొబ్బరి ధరలు మారినా, ప్రాసెస్డ్ ఉత్పత్తులకు డి మాండ్ స్థిరంగా ఉండటం వల్ల రైతులకు ఆదా య స్థిరీకరణ సాధ్యమ వుతుం దన్నారు.ఒకే ప్రాంతంలో ప్రాసెసింగ్ సౌకర్యం ఉండటంతో రవాణా ఖర్చులు తగ్గి, రైతులకు లాభం చేకూరుతుందన్నారు. ఇంక్యుబేషన్ సెంటర్లు వర్జిన్ కొబ్బరి నూనె, కొబ్బరి చిప్స్, కొబ్బరి పాలు, కొబ్బరి చక్కెర వంటి ఉత్పత్తుల తయారీ టెక్నాలజీపై ప్రాక్టికల్ శిక్షణ ఇస్తాయన్నారు. పారిశ్రామిక వేత్తల అభివృద్ధి, ఉపాధి కల్పనకు మార్గ నిర్దేశం చేస్తాయని, ఈ కేంద్రాలు అగ్రిబిజినెస్ ఇంక్యుబేషన్' మోడల్‌లో పనిచేస్తూ, కొత్త స్టార్టప్‌లకు మార్కెట్ టెస్టింగ్ కోసం సౌకర్యాలు కల్పిస్తాయ న్నారు.మహిళా సంఘాలు, యువత గ్రూపులు చిన్న యూనిట్లు ప్రారంభించడం ద్వారా.ప్రాసెసింగ్, ప్యాకింగ్, మార్కెటింగ్ వంటి ఉద్యోగాలు ఏర్పడి గ్రామీణ ఉపాధి పెరుగు తుందన్నారు.జిల్లాకు ప్రత్యే కమైన కొబ్బరి క్వాయర్ ఉత్పత్తులను బ్రాండ్‌గా అభి వృద్ధి చేసి, ఒక జిల్లా ఒక ఉత్పత్తి, ప్రధానమంత్రి ఫుడ్ ప్రాసెసింగ్ వంటి కొబ్బరి ప్రధాన పంటగా ఉన్న జిల్లాల్లో విలువ ఆధారిత ప్రాసెసింగ్ వల్ల మొత్తం జిల్లాలో ఆర్థిక కార్యకలాపాలు పెరిగి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం ,కొబ్బరి చెట్టు ప్రతి భాగం పూర్తిగా వినియోగించ డంతో వ్యర్థాలు తగ్గి, పర్యావర ణానికి అనుకూలమైన సుస్థిరత చేకూరుతుంద న్నారు. కొబ్బరి ఉత్పత్తి పరిశ్రమలకు చెందిన నిపుణులను తమిళనాడు ఇతర రాష్ట్రాల నుండి పిలిపించి ప్రాజెక్టులు సంబంధించి స్థల పరిశీలన సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేయనున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఈ ప్రతినిధి అభినయ్ పరిశ్రమల కేంద్రం జిఎం అరుణ డిహెచ్ఓ బి. వి రమణ తదిత రులు పాల్గొ న్నారు.

## పార్లమెంట్ కమిటీలో

# సమర్థులకు పదవులు

- సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 26:సమర్థులకు రాజమహేంద్రవరం పార్లమెంట్ కమిటీలో పదవులు దక్కాయని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా నియమితుడైన కాశీ నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శులు కొయ్యల రమణ, బుడ్డిగ వెంకట రమణి, అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, కార్యదర్శులుగా నియమితులైన జవ్వాది విజయలక్ష్మి, బంగారు నాగేశ్వరరావులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం నుంచి పార్లమెంట్ కమిటీలో ఏడుగురికి స్థానం కల్పించడం శుభపరిణామం అన్నారు. పార్టీకి మంచి సేవ చేసే అవకాశం ఈ కమిటీ సభ్యులకు వచ్చిందని, వారిపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. నియోజకవర్గం పరిధిలో బూత్ లెవెల్ నుంచి అన్ని కమిటీలను వేశామన్నారు. సీనియర్, యువత, మహిళలకు స్థానం కల్పించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగతంగా చాలా బలమైన పార్టీ అని అన్నారు. అధి నాయకత్వం సమర్థులను గుర్తించి పదవులు ఇస్తోందన్నారు. ఈ పదవుల్లో తప్పనిసరిగా సామాజిక న్యాయం పాటించడం జరుగుతోందని అన్నారు. పార్లమెంట్ కమిటీలో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలోని సభ్యులకు స్థానం కల్పించినందుకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ లకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 27, 28 తేదీలలో ఆర్ఎంసీ గ్రాండ్ కార్నివాల్

### - కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 26:** నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీలలో గ్రాండ్ కార్నివాల్ ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ రాహుల్ మీనా ఓ ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు కుటుంబ సమేతంగా విచ్చేసి ఆనందించేలా “ఫుడ్ – మ్యూజిక్ – ఫన్” థీమ్ తో సుబ్రహ్మణ్యం మైదానంలో ఈ వేడుకలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ కార్నివాల్ లో ప్రజల ఆటవిడుపు కోసం మ్యూజికల్ ఈవెంట్స్, ఫుడ్ స్టాల్స్, గేమ్స్, సెల్ఫీ బూత్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వేడుకలకు ఎటువంటి ఎంట్రీ ఫీజు చెల్లించనవసరం లేదని.. కావున నగర ప్రజలు తప్పక పాల్గొనవలసినదిగా కోరారు.

## వీరేశ్వర స్వామి సన్నిధిలో మాజీ సియస్





**ఐ. పోలవరం, ( మనసులో మాట), డిసెంబర్ 26..** నిత్య కల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ తొలి సి.యస్ (మాజీ)ఐ.వై. ఆర్. కృష్ణారావు దంపతులు శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. తొలుత వీరికి ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక దర్శనం అందించారు. క్షేత్ర పాలకులు శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం దుశ్శాలువతో సత్కరించి స్వామి వారి చిత్ర పటం, ప్రసాదం అందించి వేద ఆశీర్వచనం చేశారు. ఆలయం విశిష్టత అడిగి తెలుసుకున్నారు. ఆలయ వాతావరణం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

## ప్రజాదర్బార్ లో స్వయంగా వినతులు స్వీకరించిన

### - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట టమనసులో మాట) డిసెంబర్ 26..** క్షేత్రస్థాయిలో నెలకొని ఉన్న ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం రావులపాడు లో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పిర్యాదులు, వినతులు అందజేశారు. పలు సమస్యలను అక్కడికక్కడే ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులకు సదరు సమస్యల పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజల నుంచి అందిన సమస్యలను వెంటనే అధికారులు పరిష్కరించాలని, సమస్యలు పరిష్కారం కాకుంటే అధికారులపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 445 వినతులు అందినట్లు తెలిపారు.

# ప్రేమను పంచిన ఆత్మీయ కలయిక

### - క్రొత్తపల్లి, గాడేపల్లి వంశస్థుల అపూర్వ సమ్మేళనం





**కాకినాడ (మనసులో మాట), డిసెంబరు 26:** ఎక్కడున్నా..ఆ సమయానికి అందరూ కలుస్తారు. ఎన్ని పనులున్నా..వాటికన్నా ప్రధానమైనది ‘అందరూ ఒక చోట కలవడం’..దానికే ప్రాధాన్యత ఇస్తారు. ఇదే కదా బంధం అంటే. అనుబంధం అంటే. క్రొత్తపల్లి, గాడేపల్లి ఇంటిపేర్ల మధ్య ఏదో తెలియని అనుబంధం పెనవేసుకుందనడానికి ఏటా ఈ రెండింటి పేర్లకు చెందిన వంశస్థులు ఎక్కడో ఒక చోట కలవడమే. ప్రతీ ఒక్కరి ముఖంలో ఆకాశమంత సంబరం, ఆనందం కనిపిస్తుంది. ఏరా అబ్బాయ్ అంటూ పలకరింపు, బాబాయ్, మావయ్యా బాగున్నావా అనే కుశల ప్రశ్నలు.. యోగ క్షేమాలు అడిగే తీరు మనసును పులకరింపజేస్తుంది. ఏదో..మిమ్మల్నందర్నీ చూడాలని ఓపిక లేకపోయినా వచ్చేశా అని ఓ పెద్దాయన మాటలు గుండెలను ప్రేమతో తడిపేస్తాయి. ఇలా అక్కడ ఒకరికొకరు ఆప్యాయంగా, వావి వరుసలతో పలకరింపులు మనసుకు పన్నీరు జల్లినట్టు అనిపిస్తుంది. అదే క్రొత్తపల్లి, గాడేపల్లి వంశస్థుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రత్యేకత.

ఈ సంవత్సరం జిల్లా ప్రధాన కేంద్రమైన కాకినాడ రూరల్ రమణయ్యపేట, బాపనమ్మ కాలనీ ఐశ్వర్య పెరల్ అపార్ట్మెంట్ లో బంధువుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ మొత్తం కార్యక్రమాన్ని క్రొత్తపల్లి నరసింహమ్మూర్తి, గాడేపల్లి సోమసుందరం తమ భుజస్కంధాలపై పెట్టుకుని దిగ్విజయంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా అందరూ ఆటాపాటలతో కాలక్షేపం చేశారు. అంతే కాదు..ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం వారి సంస్కారాన్ని సంస్కృతిని చెప్పకనే తేటతెల్లం చేస్తుంది. ఉదయం 8.30 గంటలకు బంధువులంతా తమతమ కుటుంబ సభ్యులతో సహా సమ్మేళనం నిర్వహించే ప్రాంతానికి చేరుకున్నారు. తొలుత విఘ్నాధిపతికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అటు తర్వాత విష్ణు సహస్రనామ పారాయణం, లలితా సహస్రనామ పారాయణం తో ఆధ్యాత్మిక పరిమళాలను వెదజల్లారు. తదనంతరం ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని కుశల ప్రశ్నలతో పలకరించుకున్న తీరు చూడముచ్చటేసింది. శాస్త్ర సాంకేతిక విప్లవం నేపథ్యంలో ఆప్యాయతలు, అనురాగాలు, అనుబంధాలు, బంధుత్వాలు కనుమరుగవుతున్నాయి. చరవాణిలే సర్వమూ అయి..భార్యా భర్తల మధ్య మాటలు కూడా కరువైన నేటి రోజుల్లో..ఇటువంటి ఆత్మీయ బంధుమిత్రుల సమ్మేళనం ఎంతైనా అవసరం అనిపిస్తుంది. వచ్చిన తమ బంధువులలో పెద్దలను సముచిత రీతిన సత్కరించుకుని తమ సంస్కారాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ రథసారథులు క్రొత్తపల్లి నరసింహం మూర్తి, గాడేపల్లి సోమసుందరం మాట్లాడుతూ.. తాము ఏ స్థాయిలో ఉన్నా తమ మూలాలు, బంధువులను మర్చిపోకూడదనే ఉద్దేశంతో ప్రతీ సంవత్సరం ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మన కుటుంబ పెద్దలు, బంధువుల్లో పెద్దలను సత్కరించి, వారు జీవితంలో అనుభవించిన ఆటుపోట్లను, వాటిని ఎదుర్కొని ఎలా ముందుకు సాగాలనే విషయాలను తెలుసుకోవడం, అలాగే గత రోజులకు..ప్రస్తుత రోజులలో వచ్చిన మార్పులు..ఇలా అనేక విషయాలు తెలుసుకోవటానికి ఇదొక చక్కని వేదిక అన్నారు. తరాలు మారినా బంధుత్వాల తీగ అలానే ఉండాలి.. మన తరువాత తరానికి ఈ బంధుత్వ సంపదను పదిలంగా అప్పగించాలనే సంకల్పంతో ‘ఆత్మీయ కలయిక’ కొనసాగిస్తున్నామని చెప్పారు. ఈ కలయిక సంవత్సరంలో ఒక్కసారి మాత్రమే కాదని, పండుగలు, శుభ కార్యాలు వచ్చినప్పుడు కూడా సాధ్యమైనంత ఎక్కువ మంది కలుస్తూనే ఉంటామని చెప్పారు. అందరి కలయికతో ఒక పండుగ వాతావరణం నెలకొంటుందని, తమ పెద్దలను చూస్తే ఎంతో సంతోషంగా ఉంటుందని క్రొత్తపల్లి నరసింహం మూర్తి, గాడేపల్లి సోమసుందరం ‘మనసులో మాట’ ప్రతినిధికి చెప్పారు. ఇటువంటి ఆత్మీయ కలయికతో బంధాలు మరింత దృఢంగా పెనవేసుకుంటాయనడంలో సందేహం లేదు.







### కాట్రావులపల్లి హైస్కూల్లో

## 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

### ముసిరెడ్డి ఆంజనేయులు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా పంపిణీ కార్యక్రమం




**జగ్గంపేట(మనసులోమాట) డిసెంబరు 26..** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి బచ్చు ఫౌండేషన్ ఏలేటి పెద్ద వీరన్న మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కీర్తిశేషులు ముసిరెడ్డి ఆంజనేయులు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ నిర్వాహకులు ముసిరెడ్డి ఆదినారాయణ, ముసిరెడ్డి నాగేశ్వరరావు, ముసిరెడ్డి శ్రీనివాస్ 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు చదువుకునే విధంగా క్షుణ్ణంగా పొందుపరిచిన స్టడీ మెటీరియల్ శుక్రవారం హైస్కూల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ముసిరెడ్డి నాగేశ్వరరావు మాట్లాడుతూ కాట్రావులపల్లి హైస్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల్లో మీకు అన్ని విధాల మీ మేధస్సు పెంచే విధంగా ఈ స్టడీ మెటీరియల్ రూపొందించామని దీనిని చదువుకుని రేపు రాబోయే పరీక్షల్లో ఫస్ట్ క్లాస్ మార్కులతో 100% ఉత్తీర్ణతతో మన గ్రామానికి ఈ హై స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలని హై స్కూల్ నుండి ఎంతోమంది దేశం నలుమూలల ఉద్యోగాలు నిర్వహిస్తున్నారని క్రీడా రంగంలో లో కూడా అనేక మెడల్స్ తీసుకొచ్చారని నాగేశ్వరరావు అన్నారు. సుంకర సీతారామ య్య, కంటే రామారావు, సుంకర రవి, బిక్కిన బాబి, రాయుడు శివ, రాయపాటి బాబురావు, పెద్దాడ వెంకన్న, కాకరపల్లి కామేశ్వరరావు, చంద్రమౌళి చిట్టి గారు, షేక్ మొగలావళి, దమర్ సింగ్ మధు, పోలినాటి ఎజ్రా శాస్త్రి, కానేటి ప్రసాద్, లంక సత్తిబాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### సబ్బెళ్ళ సురేష్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ధాత్రి

# సేవలు అభినందనీయం

### పదవ తరగతి ఉచిత స్టడీ మెటీరియల్ బుక్స్ పంపిణీ - డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి




**అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 26:** సేవా కార్యక్రమాలను ప్రోత్సహించాలన్న డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి గత మూడు సంవత్సరాల్లో రూ.8 లక్షలకు రూపాయలు విలువగల సేవా కార్యక్రమాలు : సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి తనయుడు, స్వర్గీయ సబ్బెళ్ళ సురేష్ రెడ్డి నాలుగవ వర్ధంతి కార్యక్రమాన్ని ఈరోజు ఉదయం రామవరం గ్రామంలో ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి చిత్రపటానికి అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, విశాఖపట్నం గౌతమి సంస్థల అధినేత, వ్యాపారవేత్త సత్తి రామకృష్ణారెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సబ్బెళ్ళ సురేష్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ధాత్రి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎంపిక చేసిన పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు,పంపిణీ చేస్తున్న ఉచిత స్టడీ మెటీరియల్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, సురేష్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, సన్నిహితులు ధాత్రి ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం ఎంతో మంది పేద విద్యార్థులకు వరంగా మారుతుందని తెలిపారు. ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సబ్బెళ్ళ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, తన కుమారుడు మృతి చెందిన సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన అప్పటి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, అప్పటి పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్, అప్పటి జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా, ఇచ్చిన సూచనల మేరకు ధాత్రి చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గడిచిన మూడు సంవత్సరాల కాలంలో సుమారు రూ.8 లక్షలకు పైగా వ్యయంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని, రెండు రక్తదాన శిబిరాలు కూడా నిర్వహించినట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ముఖ్యంగా మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు, అలాగే తన మిత్రులు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పొలమూరు గ్రామ ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి, ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు పులగం శివారెడ్డి, కార్యదర్శి చింతా ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ మల్లిడి శివకుమార్ రెడ్డి, ట్రెజరర్ నల్లమిల్లి శివ సాయినాథ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎన్. సత్య జగదీష్, కర్రి సతీష్ రెడ్డి, నల్లమిల్లి శివ సందీప్ రెడ్డి, గుడిమెట్ల శివశంకర్ రెడ్డి, కర్రి తేజ పవన్ మణికంఠ రెడ్డి, తమలంపూడి దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.




### విద్యాభివృద్ధికి సమాజంలో

## ఉపాధ్యాయుల పాత్రకీలకం

### - మంత్రి కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 26:** విద్యా అభివృద్ధికి సమాజంలో ఉపాధ్యాయులు పాత్ర కీలకమని రాష్ట్ర పర్యాటక, టూరిజం శాఖ మంత్రి కందులు దుర్గేష్ అన్నారు. శుక్రవారం ఆయన రాజమండ్రి ధర్మం చర కమ్యూనిటీ హాల్ వద్ద యూటీఎఫ్ డైరీని, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ షరీఫ్, ఉపాధ్యక్షులు జై రూపస్ రావు, ఎం విజయ గౌరీ, రాష్ట్ర కౌన్సిలర్ పీ జయకర్ నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ డైరీని ఆవిష్కరించిన తర్వాత యూటీఎఫ్ సంఘ ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ తూర్పు గోదావరి జిల్లా జిల్లా కార్యదర్శులు ఈ శ్రీమణి, సీహెచ్ దయానిధి కే రమేష్ బాబు, చిలుకూరి శ్రీనివాసరావు, ఎం శ్రీనివాసరావు, కేవీఎస్ ప్రకాష్, ఎం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగ టెన్నికాయిట్ పోటీలలో బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థినిలు హవా




**అనపర్తి మనసులో మాట డిసెంబరు 26:** ఇటీవల రాజమండ్రిలో జరిగిన సంసత్ కేల్ మహోత్సవ జిల్లా లెవెల్ ఆటల పోటీలలో, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల అనపర్తి విద్యార్థినులు యోగ మరియు టెన్నికాయిట్ పోటీలలో పాల్గొని పథకాలు సాధించినట్టుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కే కళ్యాణి తెలియజేశారు. యోగాలో ఏబోవ్ 15 దీనిలో జి. అశ్విని ప్రథమ స్థానం సాధించింది. బీలోవ్ 15లో వ హేమ, వసంత ద్వితీయ స్థానం సాధించింద అదేవిధంగా టెన్నికాయిట్లో బీలోవ్ 15 లో జి. అనురాధ ద్వితీయ స్థానం ఏబోవ్ 15 లో జి. అశ్విని తృతీయ స్థానం సాధించారు, వీరికి ఈరోజు రాజమండ్రి ఆనం కళా కేంద్రంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవం లో ఎంపీ పురందేశ్వరి సమక్షంలో బహుమతి ప్రధానోత్సవం చేశారు. వీరిని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎస్ఎం సి చైర్మన్ వారు ఫిజికల్ ఎడ్యుకేషన్ ఏ. రాజేశ్వరి అభినందించారు.

### కాకినాడ జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శిగా

## చదరం చంటిబాబు

### - ఎమ్మెల్యే నెహ్రూ,నవీన్ లను మర్యాదపూర్వ కలయిక



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 26..** తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన చదరం చంటిబాబు శుక్రవారం జగ్గంపేట మండలం ఇర్రిపాకలో జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూను, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించిన మా ప్రియతమ నేతలు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ కు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని నవీన్ సహకారంతో జిల్లాలో టిడిపిని మరింత పటిష్టపరిచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయకేతనం ఎగరవేయడానికి అహర్నిశలు పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడిఎంపీపీ తోట రవి, సొసైటీ చైర్మన్ లు కుర్ల చిన్నబాబు, తోట గాంధీ, తూము కుమార్,భూపాలపట్నం ప్రసాద్,గుడాల రాంబాబు, కాళ్ళ వెంకటేష్, బోదిరెడ్ల సుబ్బారావు విద్యా కమిటీ చైర్మన్ ఆళ్ళ బాబులు, గండే కాశీ, గొల్లపల్లి సూరిబాబు, దాడి గోవింద్ , మళ్ళ రమేష్, యడ్ల కృష్ణ , ఆళ్ళ దుర్గాబాబు తదితరులు పాల్గొన్నారు.

### జగ్గంపేట సర్కిల్ ఆధ్వర్యంలో హెల్మెట్ ధారణ పై

## బైక్ ర్యాలీ తో అవగాహన

### ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి - సీఐ వై.అర్.కే



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 26..** ద్విచక్ర వాహనదారులు రహదారులపై ప్రయాణాలు చేసే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని జగ్గంపేట సీఐ వై.అర్కేతెలియజేసారు. కాకినాడ జిల్లా మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా జగ్గంపేటలో జగ్గంపేట సీఐ వై అర్ కే ఆధ్వర్యంలో జగ్గంపేట ఎస్.ఐ రఘునందన్ రావు,కిర్లంపూడి ఎస్.ఐ జి .సతీష్, గండేపల్లి ఎస్.ఐ యు.వి శివ నాగబాబు మరియు సిబ్బంది రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా హెల్మెట్ దారణ గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐ వై అర్ కే మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రయాణాలు చేసే సమయంలో హెల్మెట్ ధరించడం వల్ల అనుకోకుండా జరిగే ప్రమాదాలనుంచి ప్రాణాలను కాపాడుకోగలుగుతారని, బైక్ పై ప్రయాణించే ఇద్దరు కూడా హెల్మెట్ ధరించాలని, ఈ విషయం పై ప్రజలలో అవగాహన పెంచేందుకు ఈరోజు జగ్గంపేట సర్కిల్ పరిధిలోని ఎస్.ఐ లు మరియు సిబ్బందితో బైక్ ర్యాలీ తో హెల్మెట్ ధారణ పై అవగాహన కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా అయన తెలియజేసారు.

# మత విద్వేషాలు లేని సమ సమాజం కోసం కృషి చేద్దాం

- మతాలు మనిషికి చూపిన మార్గాలు
- దహించు అగ్ని మినిస్ట్రీస్ లో క్రిస్మస్ సంబరాలు ముఖ్య అతిథులుగా ఎంపీ పురందరేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
- నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ( జెనీవా ) ఇండియాకు వైస్ ప్రెసిడెంట్ గా బిషప్ డాక్టర్ థామస్ నియామకం
- మతకలహాలు, విద్వేషాలు కలగకుండా ప్రజల మధ్య శాంతి సమాధానం కలగాలని ప్రత్యేక ప్రార్థనలు
- రూ.15 లక్షల విలువ గల దుస్తులు పేదలకు పంపిణీ





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 25:** మత విద్వేషాలు లేని సమ సమాజం కోసం అందరూ కృషి చేయాలని రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందరేశ్వరి అన్నారు. దహించు అగ్ని మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పాల్గొన్నారు. దహించు అగ్ని మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు బిషప్ డాక్టర్ థామస్ క్రిస్మస్ సువార్త సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుపాటి పురందరేశ్వరి మాట్లాడుతూ తాను మిషనరీ స్కూల్లోనే చదువుకున్నానని అన్నారు. చిన్నతనంలో తన తండ్రి ఎన్టీ రామారావు కుల మతాలకు అతీతంగా మనమందరం మానవత్వం కలిగిన మనుషులు వలే జీవించాలని బోధించారని తెలిపారు. అందరినీ ప్రేమతో చూడటం, ఏ మతంలో ఉన్నా ఆధ్యాత్మిక చింతనతో జీవించాలని సూచించారు. మతాలు మనుషులకు మార్గాలని.. సన్మార్గంలో జీవించటం ద్వారానే దైవ చింతనతో జీవించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ప్రతి ఏడాది తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ ను క్వారీ సెంటర్లో నిర్వహిస్తామని, ఈ వేడుకలకు 5 వేల మంది హాజరవుతారని తెలిపారు. ఈ ఏడాది ప్రధాన సువార్త సందేశం ఎవరి ద్వారా ఇప్పించాలనే ఆలోచనలో ఉన్న సమయంలో బిషప్ డాక్టర్ థామస్ మెసేజ్ అందించేందుకు ఎంపిక చేశామని అన్నారు. ఆధ్యాత్మిక చింతన, భక్తి భావం దేవుడు ఇచ్చిన వరమని, అది బిషప్ డాక్టర్ థామస్ కు సొంతమని అన్నారు. యేసు క్రీస్తు బోధనలు అనుసరణీయమని, ఆయన చూపిన మార్గం ప్రేమ, దయ, జాలి ఎదుటి వారికి సహకారం అందించడం ద్వారా అందరూ నడవాలని పిలుపునిచ్చారు. దహించు అగ్ని వ్యవస్థాపకుడు బిషప్ డాక్టర్ థామస్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మంచి వ్యక్తిత్వం కలవారిని అన్నారు. ఆయన తనకు దేవుడిచ్చిన సహోదరుడన్నారు. ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ దేవుడి చూపిన మార్గంలో ఆయన పయనిస్తున్నారని అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దహించు అగ్ని వ్యవస్థాపకుడు బిషప్ డాక్టర్ థామస్ కు జెనీవా దేశం ఇచ్చిన నేషనల్ హ్యూమం రైట్స్ కమిషన్..ఇండియా దేశానికి వైస్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ ఇచ్చిన నియమక పత్రాన్ని రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందరేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చేతుల మీదుగా అందుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా రూ.15 లక్షల విలువ గల దుస్తులను 400 మంది పేద ప్రజలకు పంపిణీ చేశారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ క్రిస్మస్ వేడుకలలో షీబా థామస్, కేథరిన్ జాయ్ సీ, కరిష్మా ఫ్రైజీ, థొనియల్, రవి , సంఘ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.



## పేదల పక్షాన పోరాడిన నాయకుడు వంగవీటి మోహన్ రంగా

### వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన జిల్లా వైసిపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

**కొత్తపేట (మనసులో మాట) డిసెంబర్ 26..** వంగవీటి మోహన్ రంగా వర్ధంతి సందర్భంగా గోపాలపురం సెంటర్లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. ఈ సందర్భంగా మోహన్ రంగా సేవలను స్మరించుకుంటూ, ఆయన త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు.వంగవీటి మోహన్ రంగా పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడని, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటాలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని తెలిపారు. అనంతరం గోపాలపురం సెంటర్లో గల డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు , ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి కి వాడపల్లి ఆలయంలో ఏర్పాట్లు



**కొత్తపేట (మనసులో మాట) డిసెంబర్ 26..** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయం వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రదర్ రావు తెలిపారు. అలాగే ధనుర్మాసం 11 రోజు స్వామివారి అభిషేకానికి గౌతమినది జలాలను ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాలతో తీసుకొచ్చారు. ఆలయ అన్నదాన ట్రస్ట్ కు శ్రీకాకుళం జిల్లా శాంతినగర్ చెందిన తాడూరి నరేంద్ర కుమార్ ఉషారాణి దంపతులు రూ, 25 వేలు116 విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు దాతలకు ప్రత్యేక దర్శనం చేయించి స్వామివారి చిత్రపటం అందజేశారు.

## మత సామరస్యాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలి

- ఏసు క్రీస్తు కూడా సామాజిక విప్లవ కారుడే
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు
- పలు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మధు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 25:** ప్రపంచ దేశాలలో అన్ని పండగలు జరుపుకునే రోజు డిసెంబరు 25 క్రిస్మస్ వేడుక అని, నేటి పరిస్థితులలో ప్రతి ఒక్కరూ మత సామరస్యానికి కట్టుబడి ఉండాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు పిలుపునిచ్చారు. నగరంలో నిర్వహించిన పలు క్రిస్మస్ వేడుకల్లో మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సమస్యల పై ఆనాడు చక్రవర్తులపై ఏసు క్రీస్తు పోరాటం చేశారని, ప్రజలకు శాంతి సందేశం ఇచ్చారని అన్నారు. నేటి పరిస్థితులలో పాలకులు ప్రజలలో అశాంతిని రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. దేవుడిలో ఇరుగు పొరుగు వుండరని, ఎవరి నమ్మకం వారిదని అన్నారు. భారత దేశం లౌకిక రాజ్యంగా వుందని ఈ భిన్న మతాలు, భిన్న భాషలు, భిన్న సంస్కృతులు కలిగిన దేశమని అన్నారు. ప్రజాస్వామ్యం, లౌకిక రాజ్యం కోసం సంఘటితంగా సీపీఐతో కలిసి నడవాలని మధు కోరారు.

## పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మోహన రంగ



**ఐ.పోలవరం, (మనసులో మాట) డిసెంబర్ 26.** సమాజంలో పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బెజవాడ బొబ్బిలి గా పేరు ప్రఖ్యాతలు పొందిన దివంగత వంగవీటి మోహన్రంగా ను యువత ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ టీడీపీ నాయకుడు కాపు ప్రముఖుడు సలాది శేషారావు పిలుపునిచ్చారు. రంగా వర్ధంతి సందర్భంగా కేసన్న కురు గ్రామంలో రంగా సెంటర్లో ఆయన శిలా విగ్రహానికి శేషారావు తో పాటు పలువురు ప్రముఖులు, కాపు యువత పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శాసనసభ్యుడిగా దివంగత వంగవీటి మోహన రంగ విజయవాడలో ఎంతోమంది నిరుపేదలకు అనేక ప్రజా సేవా కార్యక్రమాలు చేపట్టి పునరంకితమయ్యారని శేషారావు కొనియాడారు. తెలుగు యువత నాయకుడు చిక్కం రాంబాబు మాట్లాడుతూ రంగా ఆశయాలను కాపు యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేద ప్రజల కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసిన మహా వ్యక్తి వంగవీటి మోహన్రంగా ని ఆయన ప్రశంసించారు. రంగా జీవితం పేద ప్రజలకు అంకితం చేశారని జనసేన నాయకుడు పెమ్మిరెడ్డి రామకోటి పేర్కొన్నారు. రంగా వర్ధంతిని జయంతిని కాపు యువత ప్రతి ఏడాది చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాపు తెలగ బలిజి నాయకులు కోళ్ల వెంకటేశ్వరరావు, చిక్కం శ్రీనివాసరావు, పేమ్మి రెడ్డి మల్లేశ్వరరావు, పెమ్మిరెడ్డి రామకోటేశ్వరరావు, శ్రీనివాసరావు, సలాదిలక్ష్మణరావు, కాపు యువత పాల్గొన్నారు.

## పద్మశాలి ఉద్యోగుల నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 26:** పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తూర్పు గోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగుల నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక దానవాయిపేట గానుగ వీధిలోని సంగీత సౌధ అపార్ట్మెంట్ లో నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షుడు నీలం వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ పద్మశాలీయ ఉద్యోగుల సంఘం రాష్ట్రంలోనూ, జిల్లాల్లోనూ పేద విద్యార్థులకు విద్య, వైద్య విషయాల్లో ఆర్థిక తోడ్పాటును అందిస్తోందన్నారు. ముఖ్య అతిథి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసా రమణమూర్తి మాట్లాడుతూ ఉద్యోగులు సమైక్యభావంతో సంఘం బలపడుతుందన్నారు. సమావేశంలో నగర పద్మశాలి ప్రముఖులు ఆమంచి ఆంజనేయ గురుస్వామి నాట్యాచార్య సప్పా దుర్గాప్రసాద్, పద్మశాలి సంక్షేమ సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షుడు పీ మోహన్ గాంధీ, కొప్పుల శ్రీనివాస్, ఎన్ వీ రమణమూర్తి తదితరులు ప్రసంగించారు. పంచాయతీ రాజ్ లో పదోన్నతి పొందిన లొల్ల విఠల్ బాబు, రాష్ట్ర అవార్డు పొందిన ఉపాధ్యాయని మోటూరి మంగారాణి, పద్మశాలి స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియమితులైన మత్స్యేటి శివ సత్య ప్రసాద్, తంగేళ్ళ బాబి లకు అభినందన సత్కారం జరిగింది. సమావేశంలో నగర పద్మశాలీ ప్రముఖులు బత్తుల నరసింహమూర్తి, జొన్నాదుల రమేష్ బాబు, వానపల్లి రామకృష్ణ, జిల్లా నలుమూలల నుండి ఉద్యోగులు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత జిల్లా కార్యదర్శి ఎన్ గోపీకృష్ణ అతిథులను వేదికపైకి ఆహ్వానించగా కోశాధికారి ఎస్ శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు.

## కాట్రావులపల్లి భారత్ పెట్రోల్ బంక్ లో కల్తీ పెట్రోల్

### - వాహనాలు చెడిపోయాయని బంక్ ఎదుట ఆందోళన





**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 26..** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో గల భారత్ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ కల్తీ జరిగిందని వాహనదారులు ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా వారిని అడుగగా బంక్ లో పెట్రోల్ కొట్టించడం జరిగిందని,పెట్రోల్ కొట్టించి బయలుదేరిన కాసేపటికే వాహనాలు ఆగిపోయాయని అన్నారు.అనంతరం బంక్ యజమాని కి ఫోన్ చేసిన అయన ఎంతసేపటికి రాకపోవడంతో ఆగ్రహంతో బంక్ లో పనిచేస్తున్న గుమస్తాతో వాదనకు దిగారు. అనంతరం విషయం తెలుసుకొని అక్కడికి విచ్చేసిన సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ మాట్లాడుతూ ఈ విషయం పై పై అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందని బంక్ లో పెట్రోల్ బైక్ లలో పెట్రోల్ ను శాంపిల్ తీసి ఉంచామని వాటిని టెస్టింగ్ కి పంపించడం జరుగుతుందని,ఈ విషయంపై తన పై అధికారులకు తెలియజేయడం జరిగిందని పెట్రోల్ సేల్స్ ఆఫీసర్ కూడా ఇక్కడకు రావడం జరుగుతుందని, అలాగే డి.ఎస్.ఏం,ఏ ఎస్ ఏం బంక్ ను సందర్శించి వాహనదారులకు న్యాయం జరిగేలా చూస్తారని ఈ సందర్భంగా అయన తెలియజేసారు.



## ఎన్జీఓస్ నగర ప్రధాన కార్యదర్శి రాచర్ల రాజేష్ ను సత్కరించిన ఎస్సీ ఎస్టీ సంఘాలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 26:** ఇటీవల నిర్వహించిన ఏపీఎన్జీజీఓస్ నగర కమిటీ ఎన్నికలలో ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన రాచర్ల రాజేష్ ను స్థానిక దేవి చౌక్ లోని రత్నం ఆర్గనైజేషన్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సంఘాలు ఘనంగా సత్కరించాయి. ఈ సందర్భంగా నూతన ప్రధాన కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఎన్జీవో సంఘ నగర కమిటీకి ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం చాలా ఆనందదాయకమని, రాబోయే కాలంలో ఉద్యోగుల సమస్యలపై శక్తివంచన లేకుండా పనిచేసి ప్రతి ఉద్యోగి శ్రేయస్సుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, దారా ఏసురత్నం, ఉసురుమర్తి రామారావు, కోరుకొండ మురళీ కృష్ణ, ముప్పిడి రాజు, పాడి రామారావు, డాక్టర్ దూలపల్లి సుబ్బారావు, తాతపూడి వెంకటేష్, మల్లారపు సత్యానందం, అయినవిల్లి శ్యాంబాబు, కొత్తపల్లి ప్రసాద్, లంక వెంకటేశ్వరరావు, రాచర్ల రమేష్, చిత్రా రాజకుమార్, బీ బుజ్జిబాబు, రాచర్ల అప్పారావు, కుంచే దానవాయిబాబు, రాజేష్, బోయినపల్లి కరుణాకర్, జాలా ఉదయ్, మహ్మద్ గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి రంగా వర్ధంతి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 26:** కాపునాడు ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్షుడు గుదే రఘు నరేష్ ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా నగరంలోని పలు వార్డుల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక 50వ వార్డు సమీపంలో మానసిక దివ్యాంగుల కేంద్రంలో కాళ్ల చక్రరావు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. అయిదవ వార్డు కంబాల చెరువు జంక్షన్ వద్ద రొక్కం నాగు ఆధ్వర్యంలో కార్మికులకు ఉదయం అల్పాహారం అందజేశారు. 43వ వార్డులో కార్మిక విభాగం అధ్యక్షుడు సియాద్రి నాగభూషణం ఆధ్వర్యంలో భారీ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వందలాది మందికి ఆరోగ్య పరీక్షలు చేయించి మందులు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో దానవాయిపేటలోని విరించి హాస్పిటల్స్ వైద్యులు సేవలందించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుదే రఘు నరేష్, ముమ్మిడి వీరబాబు, దేశినీడి రాంబాబు, దేవకివాడ చక్రపాణి, నలం శెట్టి వీరబాబు, పిల్లా దుర్గాప్రసాద్, కాళ్ల చక్ర రావు, రొక్కం నాగు, గోపిశెట్టి విజయలక్ష్మి గోపిశెట్టి విజయలక్ష్మి, పసలపూడి లక్ష్మీనారాయణ, సియాద్రి నాగభూషణం, ఒరింకల సతీష్, పడాల వీర్రాజు, తలారి శ్రీనివాస్, ఆ సూరి సుధాకర్, 43వ వార్డు ఇంచార్జ్ కంటిపూడి శ్రీనివాస్, వాసంశెట్టి సతీష్, చల్లా వెంకటేష్, రొక్కం అప్పారావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కంప్యూటర్, ప్రింటరు, కుర్చీలు అందజేత

### -చాంబర్ ట్రస్టు వితరణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 26:** స్థానిక గౌతమీ ఘాట్ రాజమహేంద్రవరం వర్తకుల స్వచ్ఛంద సేవా సంస్థ చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వారి అభ్యర్థన మేరకు విద్యార్థుల సులభ విద్యాభ్యాసం నిమిత్తం రూ.62 వేలు విలువ చేసే కంప్యూటర్, ప్రింటరు, 10 కుర్చీలను అందజేసింది. ట్రస్టు ఉపాధ్యక్షులు యియ్యపు మురళీధర్, మద్దుల మురళీకృష్ణ,గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా, సహాయ కార్యదర్శి దేవత సుధాకర్, డైరెక్టర్లు లక్కోజు వీరభద్రరావు (లక్కోజీ), మండవిల్లి వెంకటరాజు (రాజా) సభ్యుడు శిఘాకొల్లి సీతారామాంజనేయు లు తదితరుల చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ వీఎల్ నరసింహరావు, ఏ శివకుమార్, బీ రామకృష్ణ, ఎస్ శివప్రసాద్ కు అందజేశారు.

## రంగా ఆశయ సాధనకు కృషి చేయాలి

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట (మనసులో మాట )డిసెంబర్ 26..** పేదల పెన్నిధిగా, అన్ని వర్గాలకు నేనున్నానని అండగా నిల్చిన నేత , సంచలన నాయకుడు వంగవీటి మోహన రంగా అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా వాడపాలెంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగా పేరు చెబితేనే వైబ్రేషన్స్ వస్తాయన్నారు. నాడు రంగా ప్రజలకు చేసిన సేవలకుగాను గతించి సుమారు నాలుగు దశాబ్దాలు గడిచినా ఈనాటికి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉన్నారని కొనియాడారు. విజయవాడ పరిసర ప్రాంతాల నుంచి రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగే క్రమంలో దుష్టశక్తుల చేతుల్లో అశువులు బాశారని అవేదన వ్యక్తం చేశారు. జీవించి ఉంటే రాజకీయాల్లో ఉన్నతస్థానానికి ఎదిగేవారని, రాష్ట్రానికి సేవలు అందించేవారని పేర్కొన్నారు. ఆయనకు ఆత్మశాంతి లభించాలన్నారు. , ఆయన కుమారుడు రాధాలతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రజలందరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

**కాజులూరు (మనసులో మాట) డిసెంబర్ 26..** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరాలంటే ఖచ్చితమైన సమాచారం అత్యంత అవసరమని ఈ లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబ సర్వేకు ప్రజల సంపూర్ణ సహకారం ఎంతో అవసరమని కాజులూరు ఎంపీడీవో జె.రాంబాబు తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాంబాబు ఒక ప్రకటనలో తెలుపుతూ కుటుంబ సర్వే ద్వారా గ్రామంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆర్థిక, సామాజిక, విద్యా, ఆరోగ్య వివరాలు సేకరించబడతాయనీ ఈ సమాచారం ఆధారంగా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం వివిధ పథకాలను రూపొందించి అమలు చేస్తుందనీ అర్హులైన వారు ఎవరూ పథకాల నుంచి తప్పిపోకుండా చూడాలంటే ప్రజలు నిజమైన వివరాలను అందించాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో రాంబాబు స్పష్టం చేశారు. కొంతమంది ప్రజలు అనుమానాలు లేదా అపోహల కారణంగా సర్వేకు పూర్తిగా గ్రామీణ ప్రాంతంలో సహకరించకపోవడం జరుగు అవకాశం ఉందని ఆయన అన్నారు. అయితే సర్వేలో సేకరించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, అది కేవలం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుకే ఉపయోగపడుతుందని తెలిపారు. కావున ప్రజలు ఎలాంటి సందేహాలు లేకుండా సర్వే సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. కాజులూరు మండల అభివృద్ధికి ఈ కుటుంబ సర్వే ఎంతో కీలకమని ఎంపీడీవో పేర్కొన్నారు. రహదారులు, తాగునీరు, వైద్యం, విద్య, ఉపాధి వంటి అంశాల్లో సరైన ప్రణాళికలు రూపొందించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజల సహకారం ఉంటేనే గ్రామం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని చెప్పారు. కుటుంబ సర్వే అనేది ప్రభుత్వ కార్యక్రమమే కాకుండా ప్రజల భవిష్యత్తుకు బాట వేసే ప్రక్రియ అని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు .ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించి సర్వేకు సహకరించాల్సిన అవసరం ఉందని, అప్పుడే కాజులూరు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీవో రాంబాబు పిలుపునిచ్చారు. ప్రజలు బలమిత్ర యాప్ ద్వారా సమస్యలను తెలుసుకోవచ్చని దీనిపై ప్రతి గ్రామంలో అవగాహన కల్పించినట్లు తెలిపారు ప్రతి సమస్యను వాట్సాప్ లోకి వెళ్లి 9552300009 ఫీడ్ చేసుకున్నట్లయితే దాని ద్వారా మెసేజ్ వస్తుందని ఆ మెసేజ్ లో మీకు కావాల్సిన ఆప్షన్ ఎంచుకుని పంపినట్లయితే మీ సమస్య పరిష్కారం కాగలదని ఆయన తెలిపారు.

## వెదజల్లు విధానంలో నాట్లు పూర్తి చేయాలి

### వ్యవసాయ అధికారి వి. అశోక్



**కాజులూరు (మనసుల్లో మాట) డిసెంబర్ 26..** వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబించినప్పుడే రైతులకు మంచి దిగుబడి, లాభదాయక ఆదాయం సాధ్యమవుతుందనీ అందులో భాగంగా వెదజల్లు విధానం రైతులకు ఎంతో ఉపయోగకరమైన సాగు పద్ధతిగా నిలుస్తోందని ఈ విధానంలో నాట్లను నిర్ణీత కాలంలో, త్వరితగతిన పూర్తి చేయాలని వ్యవసాయ అధికారి వి. అశోక్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని గొల్లపాలెం ఆర్యవటం గ్రామాల్లో పర్యటించి రైతులకు పలు సూచనలు చేశారు .ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వ్యవసాయ అధికారి వి అశోక్ మాట్లాడుతూ వెదజల్లు విధానంలో నీటిని అవసరమైన మేరకు మాత్రమే మొక్కల వేర్లకు అందించడం వల్ల నీటి వృథా తగ్గి, తక్కువ నీటితోనే అధిక దిగుబడి సాధ్యమవుతుందనీ అలాగే ఎరువులను కూడా నీటితో కలిపి నేరుగా మొక్కలకు అందించవచ్చనీ. దీంతో పంట ఎదుగుదల మెరుగుపడి, ఖర్చులు తగ్గుతాయని ఆయన తెలిపారు. అయితే ఈ విధానంలో నాట్లు ఆలస్యం అయితే పంట కాలం పొడవునా సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. నాట్లు సరైన సమయంలో పూర్తయితే మొక్కలు సమానంగా ఎదుగుతాయనీ తెగుళ్ళ, రోగాల ప్రభావం తగ్గుతుందని ముఖ్యంగా వాతావరణ మార్పులను దృష్టిలో పెట్టుకుని పంటల నాట్లు ఆలస్యం కాకుండా చేయడం చాలా అవసరమని వి. అశోక్ అన్నారు. వెదజల్లు విధానంలో సాగు చేసే పంటలకు సమయపాలన అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, సాంకేతిక సహాయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సమస్యలు ఎదురైతే వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. మొత్తానికి, వెదజల్లు విధానంలో నాట్లను త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా నీటి సంరక్షణతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చు. ఇది రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని వ్యవసాయ అధికారి వి. అశోక్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ తోనే మతసామరస్యం సాధ్యం

## రాముడితో రాజకీయం చేస్తున్న ప్రధాని మోదీ

- దేశంలో క్రీస్టియన్లకు, ముస్లింలకు రక్షణ కరువు
- జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 26:..** కాంగ్రెస్ పార్టీ తోనే మత సామరస్యం, లౌకికత్వం సాధ్యం పడుతుందని కాంగ్రెస్ పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం రాజమహేద్రవరం నగరంలోని మున్సిపల్ కాలనీలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ జాల నటరాజ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు కేక్ కట్ చేసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాస్టర్ సంధ్యారాణి హాజరై సువార్త సందేశాన్ని అందించారు. ఏ కులాన్ని ఏ మతాన్ని విమర్శించవద్దని ఆమె హితవు పలికారు. ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వర్ధంతి సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టీకే విశ్వేశ్వ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంలో దేశంలో క్రిస్టియన్లకు, ముస్లింలకు రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశాన్ని హిందూ దేశంగా మార్చేందుకు ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని మతాలను, అన్ని కులాలను సమానంగా చూస్తుందని అన్నారు. రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేసేందుకు అందరూ కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా నియమించబడ్డ అమర్జహ బేగం ను ఘనంగా సన్మానించారు. అలాగే క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న 9 మంది పాస్టర్లకు శాలువా కప్పి మెమెంటో ఇచ్చి సన్మానం చేశారు. ఈ సందర్భంగా పేద మహిళలకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలేపల్లి మురళి, మేడపాటి భద్రం దొర, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ వడయార్, సుగుణ రావు, రామచంద్రారావు, చింతాడ వెంకటేశ్వరరావు, ఐ. సత్యనారాయణ, పీ సత్యనారాయణ రాజు, శ్రీనివాస్ వడియార్, సాకా పుల్లా రావు, లీలావతి, ఎస్.కె. జయలలిత, జీ ఏసు, కేవీ ఆనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యోజకవర్గంలో 32 ఉన్నత పాఠశాలలో 1836 విద్యార్థిని, విద్యార్థులకు 100 రోజులు పౌష్టికాహారం



**ఏలూరు/ఆగిరిపల్లి, డిసెంబరు 26(మనసులో మాట)..** ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం తన తండ్రి మాజీ పార్లమెంటు సభ్యులు సర్గీయ కొలుసు పెద రెడ్డయ్య ఛారిటబుల్ ట్రస్టు ద్వారా చేస్తున్న ఈ సేవా కార్యక్రమానికి "నారా లోకేష్ విద్యాఅమృతం" పేరిట రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టి, సంబంధిత ఉన్నత పాఠశాలలకు విద్యాఅమృతం సరుకుల వాహనాలను జెండా ఊపి ఆయా మండలాలకు పంపించారు. విభిన్న ప్రతిభావంతులు క్రీడల్లో గెలుపొందిన నాలుగు మందికి ప్రశంశా పత్రాలు, మెడల్స్ ను అందించి వారిని అభినందించారు. దాతలు సమకూర్చిన క్రీడా పరికరాలను విద్యార్థులకు అందించారు. పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ, దేశంలో మన ఆంధ్రప్రదేశ్ కు గుర్తింపును తీసుకొచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. పీ4 కార్యక్రమాన్ని దేశంలో అన్ని రాష్ట్రాలు మన ఆంధ్రప్రదేశ్ ను ఆసక్తిగా గమనిస్తున్నారని అన్నారు. మా తండ్రి నిరుపేద కుటుంబం లో పుట్టారని, ఆర్టీసీలో ప్రయాణం చేస్తే డబ్బులు అవుతాయని క్వారీ లారీలను ఆపి ప్రయాణించేవారని, మా తల్లి,నన్ను అలాగే ప్రయాణం చేసేలా చేసేవారని అన్నారు. ఆయన చేసిన సేవలు, పడ్డ కష్టానికి రుణం తీర్చుకోవాలని ఆయన పేరిట చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి, నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు, సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. కేవలం రెండు నెలలు ముందు నియోజక వర్గానికి వచ్చినను, ప్రజలు మంచి మెజారిటీతో గెలుపు నిచ్చారని ప్రజలకు ఎన్నిసేవలు చేసినా తక్కువ అవుతాయని అన్నారు. నూజివీడు నియోజక వర్గంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుచున్న విద్యార్థులు కోసం నా తండ్రి సర్గీయ కొలుసు పెద రెడ్డయ్య ఛారిటల్ ట్రస్టు చేస్తున్న కార్యక్రమాలకు "నారా లోకేష్ విద్యామృతం" పేరిట వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, చదువులో ఏకాగ్రత పెంపొందించడం, మంచి ఫలితాలు రావాలనే ఉద్దేశంతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. నూజివీడు నియోజకవర్గ పరిధిలోని నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి మండలాలు మరియు నూజివీడు పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం 4 గంటలకు అల్పాహారం ఈ రోజునుండి అందించ నున్నామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని నా తండ్రి కొలుసు పెద రెడ్డయ్య చారిటబుల్ ట్రస్ట్" ద్వారా అమలు చేయడం జరుగు తోందని, గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన అనుభవంతో ఈ రోజు కార్యక్రమాన్ని ప్రారంభించుట నాకు ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని కలిగించిందని అన్నారు. నూజివీడు నియోజక వర్గంలో 32 ఉన్నత పాఠశాలలు, మొత్తం విద్యార్థులు సంఖ్య 1,836 మంది ఉన్నారని అన్నారు. పబ్లిక్ పరీక్షలు అయ్యేవరకు 100 రోజులు ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మధ్యాహ్నం పౌష్టిక అల్పాహారం అందించ బడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి వారానికి సుమారు రూ 1.5 లక్షలు చొప్పున 100 రోజులకు రూ 20 లక్షలు అవుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పోషకాహార లోపం లేకుండా చదువుపై పూర్తి దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించాలనే సంకల్పంతో చేపట్టిన ఈ "లోకేష్ గారి విద్యామృతం"పేరిట నూజివీడు నియోజకవర్గంలో విద్యారంగానికి ఒక మైలురాయిగా నిలవనుందని అన్నారు.

# పోరాట స్ఫూర్తితో ఉద్యమాన్ని బలోపేతం చేస్తాం

### - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు



**రాజమహేద్రవరం (మనసులో మాట), డిసెంబరు 26:**సీపీఐ ఉద్యమ పార్టీ అని, ఈ పార్టీ ఉద్యమాలు, పోరాటాల వల్లే నేడు అనేక చట్టాలు అమలులోకి వచ్చాయని ఆ పార్టీ రాష్ట్ర వర్గ సభ్యుడు తాటిపాక మధు అన్నారు. సీపీఐ శత జయంత్యుత్సవాలలో భాగంగా స్థానిక సీపీఐ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాటిపాక మధు మాట్లాడుతూ తెలంగాణా పోరాటం, బ్యాంకుల జాతీయకరణ, భూహక్కుల చట్టం, గిరిజనుల చట్టం, సమాచార చట్టం లాంటి అనేక చట్టాలు సీపీఐ ఉద్యమాల వల్లే వచ్చాయన్నారు. పార్లమెంటు భవనాన్ని తొలి సారిగా ప్రారంభించి దేశంలోనే అత్యధిక ఓట్లు సాధించిన రావి నారాయణ రెడ్డి ఈ పార్టీని ప్రారంభించారని, సీపీఐ ఘన చరిత్ర అలాంటి గొప్ప వ్యక్తులతో ముడిపడి ఉందన్నారు. నేటికీ నాటికీ కూడా ప్రజా సమస్యల మీద, కార్మికుల హక్కుల మీద తాము ఉద్యమిస్తూనే ఉన్నామని, ఈ వందేళ్ళ పండుగ పోరాట స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ వంద సంవత్సరాల పండుగ సందర్భంగా దేశ వ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటున్నామన్నారు. ఈ శత వార్షికోత్సవాలలో భాగంగా జనవరి 18న ఖమ్మంలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో తూర్పు గోదావరి జిల్లా నుంచి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు హాజరు కానున్నారన్నారు.
సీపీఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశంలోని ప్రతి ప్రాంతంలోను జెండా వందనం చేయడం జరుగుతుందని, దీనిని స్ఫూర్తిగా తీసుకుని పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాంబాబు మాట్లాడుతూ ఉద్యమాల పార్టీ సీపీఐ అని, ఈ పార్టీని అందరూ కలిపి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వంద సంవత్సరాల కాలంలో ఎందరో పార్టీ కార్యకర్తలు ఈ ఉద్యమంలో పాల్గొని విశేషమైన సేవలందించారని, తాము కూడా వారి బాటలో నడిచి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. విద్య, వైద్యం, ఉపాధి మీద తాము అనేక పోరాటాలు చేస్తున్నామని, భవిష్యత్తులో పార్టీని మరింత అభివృద్ధిలో దిశలో నడిపించడానికి కంకణ బద్దులై ఉన్నామని అన్నారు. సీపీఐ నగర కార్యదర్శి వీ కొండలరావు మాట్లాడుతూ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి సప్పు రమణ, పీ లావణ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్, పీ త్రిమూర్తులు, రెడ్డి రమణ, పార్టీ సీనియర్ నాయకులు నల్లా రామారావు, టీ నాగేశ్వరావు, జట్ల సంఘం నాయకులు దేముడు బాబు, అప్పలనాయుడు, రెడ్డి వెంకట్రావు, శెట్టి నాగమణి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. అలాగే స్థానిక కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో కూడా శత జయంత్యుత్సవాల సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు.

# నేడు విద్యుత్ సరఫరా కి అంతరాయం

**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 26:** శనివారం ఉదయం 8 గంటలు నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో ఆర్.డి. ఎస్.ఎస్ పనులు నిమిత్తం 11 కేవీ ముమ్మిడివరం ఫీడర్ ను రెండు ఫీడర్లు చెయ్యటానికి కొత్త పోల్స్,లైన్ వేయటానికి విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాంబాబు తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు ముమ్మిడివరం, కొత్తలంక, కర్రివానిరేవు, గాడిలంక, అన్నంపల్లి, చింతపల్లి లంక, చిన్న కొత్తలంక, గేదెలంక, కోమానపల్లి, వరగల్లంక వడ్డిగూడెం, గోదాసీవారిపాలెం కావున విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గ్రహించి డిపార్ట్మెంట్ కి సహకరించవలసినదిగా కోరారు



# సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

### - ఎమ్మెల్యే ఆనందరావు

**అమలాపురం (మనసులోమాట) డిశంబరు 26 :** అమలాపురం పట్టణంలో ఎమ్మెల్యే ఆనందరావు క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ లో 268 వినతులను వివిధ సమస్యల పై అర్జీలు బాధితులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర మార్గం చూపుతానని అలాగే ప్రజాదర్బార్లో పెట్టుకున్న ప్రతి అర్జీపై పరిష్కార మార్గాలు చూపడానికి ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు .ఈ ప్రజా దర్బార్ కు విశేష స్పందన వస్తుందని అయితే గతంలో వచ్చిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజవర్గంలో ఉన్న మూడు మండలాల్లో బాధితులు పెట్టుకున్న అర్జీలను ఆయా శాఖల వారీగా అధికారులతో చర్చించి పరిష్కార మార్గాలు చూపడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రజా దర్బార్ లో ఎక్కువగా గత ప్రభుత్వంలో పేదవారికి ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం చూపడం వలన ప్రతి మండలం నుండి అధిక సంఖ్యలో ఇండ్ల స్థలాలు నిర్మాణం కోసం బాధితులు అర్జీలు పెట్టుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు . సమస్యల పరిష్కరించెందుకు సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, %ణజమీా% చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, కడలి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి విజయలక్ష్మి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి, పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, కర్రి రామస్వామి, దేశంశెట్టి లక్ష్మీనారాయణ, పచ్చిమాల ఏడుకొండలు,దేవరపల్లి వీరేష్ కుమార్, మాకిరెడ్డి పూర్ణిమ, నల్లా చిట్టి, మంద గెద్దయ్య, చింతా శంకరమూర్తి, కుంచె వెంకన్నబాబు, వాసురాజు, నంద్యాల దొరబాబు, చీకట్ల ఏసు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న తుమ్మల పల్లి



**గండేపల్లి (మనసులో మాట) డిసెంబర్ 26..** గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామం లో కాలనీ లో గల చర్చ్ లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో సంఘం వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా రమేష్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.సంఘం ఆహ్వానన్ని మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాస్టర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ యేసు జన్మించిన ఈ శుభదినం రోజున.. మీ కుటుంబంలో అందరికీ ఆరోగ్యం, ఆనందం కలగాలని కోరుకుంటూ, క్రీస్తు వల్ల మీకు దీర్ఘాయువు కలగాలని, మీరు మరింత సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూన్నామ్మని అందరికి క్రిష్మస్ శుభాకాంక్షలు తెలిచేశారు.ఈ కార్యక్రమం లో పల్లా ప్రసాద్ ,దారబల్ల సద్గురుమూర్తి, యడల శివ,అక్కరబోయిన రాజు,దూది శ్రీనివాస్,దరబల్ల మురళీకృష్ణ,కొరిమి సురేష్,మల్లిరెడ్డి బుల్లి కృష్ణ, కొత్తల దుర్గారావు, తనగాల శ్రీను వెన్న దుర్గా ప్రసాద్,కోలా వీరబాబు అక్కిరబోయిన కృష్ణ, గవర సుధాకర్,మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు,అడబాల వీరబాబు, నేదూరి సతీష్,అడబాల గణేష్,యడల వీరబాబు యడల వినయ్, తోట మణికంఠ నాయుడు,రామకుర్తి శ్రీరాంమూర్తి అక్కరాబోయిన బాలు,అక్కరాబోయిన గంగాధర్,జక్కి గణేష్ జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాల్ ల్యాబ్స్ ఉపయోగించడంలో జిల్లా రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం



**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 26:** పీఎంశ్రీ పాఠశాలల్లో పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్(పాల్) ల్యాబ్స్‌ను విద్యార్థులు ఉపయోగించడంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం పొందిందని సమగ్ర శిక్షా ఏఎంఓ, పాల్ ల్యాబ్స్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పి.రాంబాబు సూచించారు. మండలంలోని అనాతవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాల్ ల్యాబ్‌ను ఇన్‌చార్జ్ హెచ్.ఎం ఎం.శ్రీనివాసరావుతో కలసి ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాల్ ల్యాబ్స్ జిల్లా నోడల్ అధికారి రాంబాబు మాట్లాడుతూ జిల్లాలోని తొమ్మిది పీఎంశ్రీ పాఠశాలల్లో నూతనంగా పాల్ ల్యాబ్స్ ఏర్పాటు చేశామన్నారు. పాల్ ల్యాబ్స్ ఉపయోగించడంలో 96.22 శాతంతో రాష్ట్ర స్థాయిలో కోనసీమ జిల్లా రెండవ స్థానంలో ఉందన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్ విభాగంలో ముమ్మిడివరం సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పాల్ ల్యాబ్ 111.67 శాతం ఉపయోగించడం ద్వారా రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానంలో ఉందన్నారు. గతంలో మంజూరైన పాల్ ల్యాబ్స్‌లో కాలపరిమితి ముగిసి పాడైపోయిన ట్యాబ్స్ స్థానంలో కొత్త ట్యాబ్స్ ఏర్పాటుకు రాష్ట్ర ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. చేసిన తర్వాత వాటి వినియోగ శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తామన్నారు. పాల్ ల్యాబ్‌లో వినియోగిస్తున్న రికార్డులను పరిశీలించి, పాల్ ల్యాబ్ నోడల్ టీచర్ కె.తాతాజీ, ఇంగ్లీషు, తెలుగు ఉపాధ్యాయులు డి.వెంకటశేషారత్నం, జె.నాగవరలక్ష్మిలకు సూచనలు చేశారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక




# విద్యుత్ అంతరాయం

## లోవోల్టే జ్ సమస్యలకు అయినవిల్లి నిర్మిస్తున్న 400 విద్యుత్ సబ్స్టేషన్ జిల్లాకే తలమానిక - కలెక్టర్

**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 26:** విద్యుత్ అంతరాయాలను లోవోల్టేజ్ సమస్యలను అధిగమించేందుకు కోనసీమ జిల్లాకే తలమానికంగా అయినవిల్లి నందు నిర్మి స్తున్న 400 %ఎజ% విద్యుత్ సబ్స్టేషన్ ఒక కొలమానకమని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. అయినవిల్లి లో నిర్మిస్తున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు సంబంధించి గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రత్యేక చొరవతో 22 కిలోమీటర్ల మేర విద్యు త్ టవర్ల ఏర్పాటు సమయంలో పనుల నిర్వహణకు గాను ఆయా ప్రాంత రైతు లు రబి సీజన్లో పంట నష్టపోయినందుకుగాను ఎకరాకు రూ. 60,613 లు పంట నష్టపరిహారంగా ఏపీ ట్రాన్స్కో నుండి, అందిస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడిం చారు. శు క్రవారం స్థానిక కలెక్టరేట్ నందు ఏపీ ట్రా న్స్కో రెవెన్యూ వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించి విద్యుత్తు టవర్ల ఏర్పాటు అంశంపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ జిల్లా నూతనంగా ఏర్పడిన తరువాత విద్యు త్ అవసరాలను లో వోల్టేజీ సమస్యలను దృష్టిలో ఉంచుకొని శాశ్వతంగా నిరం తరాయంగా పుష్కలంగా విద్యుత్ సరఫరా జరిగే దిశగా అయినవిల్లి నందు ప్రతిష్టా త్మకంగా సబ్స్టే షన్ ను నిర్మించడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి రావులపాలెం, కొత్తపేట, అంబాజీపేట అయినవిల్లి మండలాల పరిధిలో 64 విద్యుత్ టవర్లను ప్రతిపాదించారని వీటికి సంబంధించి 14 టవర్ల ఫౌండేషన్ పూర్తయిందని 4 టవర్లకు ఎరెక్షన్ పూర్తయిందన్నా రు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026 మే నాటికి ఈ యొక్క టవర్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. మెగా ఇంజనీరింగ్ విభాగం వారు అదనంగా గ్యాంగ్ మాన్ లను నియ మించుకొని 2026 మే నెల నాటికి టవర్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ టవర్లు వెంబడి వ్యవసాయ సాగు క్షేత్రాలలో రబి పంట సాగు చేయ కుండా సుమారు 563 ఎకరాలలో రబీ సాగు ను నిలుపుదల చేసినట్లు తెలిపారు. వీరికి పంట నష్టానికి గాను ఎకరాకు రూ. 60,613 లు చొప్పున వేరసి రూ 3.41 కోట్లను గతంలో ఎన్నడూ లేని విధంగా ఏపీ ట్రాన్స్కో కేటాయించడం జరిగిందన్నారు. ఈ నిధులను సంక్రాంతి లోపు సంబంధిత రైతులకు విడుదల చేయడం జరుగుతుందన్నారు. స్థానిక పార్లమెం ట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ రైతులు ప్రజాప్రతినిధులు జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఈ టవర్లు ఏర్పాటు నిర్దేశిత సమ యానికి పూర్తి చేస్తూ రానున్న వేసవి నుండే నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూ చించారు. రైతులు కూడా తమ పొలాలలో సాగునీరు పారకుండా తగు జాగ్రత్తలు పాటించి టవర్ల ఏర్పాటుకు పూర్తిగా సహకరించాలని ప్రజాప్రతినిధులు కూడా తమవంతు సహకారం ఈ టవర్ల ఏర్పాటులో తప్పని సరిగా అందిస్తారన్నారు. జిల్లాలో విద్యుత్ కొరత లేకుండా ఈ యొక్క ప్రాజెక్టు ను త్వరగా ప్రభుత్వ నిర్దే శిత సమయానికి పూర్తి చేయాలని కోరారు. ప్రభల ఉత్సవాలకు ఈ టవర్లు వల్ల ఎటువంటి ఆటంకం కలగకుండా ట్రాన్స్కో అధికా రులు కొంతమేర ఎత్తును పెంచాలని ఆదేశించారు. అదేవిధంగా ఉత్సవాల సమయంలో విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలుపుదల చేసి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకునేందుకు ట్రాన్స్కో తగిన సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి శ్రీకర్, ఏపీ ట్రాన్స్కో పర్యవేక్షకు ఇంజనీర్ మనోహర్, ఈఈ లు పుల్లారావు, వెంకట్రావు, డి ఈ చంద్రశేఖర్ ఎ ఇ అనిల్ తాహసిల్దార్లు రాంబాబు చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ చీఫ్ సెక్రటరీ



**రామచంద్రపురం (మనసులో మాట) డిసెంబర్ 26..** మాజీ చీఫ్ సెక్రటరీ ఐ వి ఆర్. కృష్ణారావు కుటుంబ సభ్యులు తో ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి వారిని శు క్రవారం దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారికి అభిషేకము, మాణిక్యంబా అమ్మవారిని కుంకుమ పూజ నిర్వహించారు.వారికి ఆలయ సహాయ కమిషనర్ కార్య నిర్వహణ అధికారిని అల్లు వెంకట దుర్గా భవాని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి ఉన్నారు.

# అంతరాష్ట్ర గంజాయి అక్రమ రవాణాకు చెక్ పెట్టాలి - కలెక్టర్



**అమలాపురం( మనసులో మాట) డిసెంబరు 26:** అంతర్రాష్ట్ర గంజాయి అక్రమ రవాణా నెట్వర్క్లను గుర్తించి, రవాణా విక్రయాలను, అన్ని దశల్లో నిరోధించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కమిటీ సభ్యులకు సూచించారు. నేషనల్ కమిటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ డ్రగ్స్. అబ్యూ జ్, (నార్కొట్ ) జిల్లాస్థాయి సమావేశం కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా పై ఖచ్చితమైన రహస్య సమాచారం ఆధారంగా హైవేలు, ఫ్రూట్ మార్కెట్లు, చెక్పోస్టులు, పార్సిల్ కోరియర్ ఆఫీసులు, ప్రత్యేక డ్రైవ్లు, అకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు.

మాదక ద్రవ్యాల వాడకం యువత భవిష్యత్తును నాశనం చేసే తీవ్రమైన సామాజిక సమస్యగా మారుతుందన్నారు.

విద్యార్థినీవిద్యార్థులు మరియు యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాల న్నారు. మాదక ద్రవ్యాల నివారణ, అవగాహన పెంపు యువతను సరైన మార్గంలో నడిపించడం. కుటుంబం, విద్యా సంస్థలు, సమాజం ప్రభుత్వ సంస్థలు సమన్వయం తో పనిచేసినప్పుడే డ్రగ్ ఫ్రీ సమాజం సాధ్యం అవుతుందన్నారు. ఆరోగ్యకరమైన జీవన%శీ% అనే సంకల్పంతో ప్రతి యువకుడు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. డ్రగ్ ఫ్రీ జిల్లా హెల్తీ జిల్లాను సాధించాలని

పాఠశాలలు, కళాశాలలు, గ్రామ సభలు, పట్టణ అవగాహన సమావేశాలలో నిరోధకచట్టం కింద శిక్షలు, గంజాయి వినియోగం వల్ల ఆరోగ్య, సామాజిక, కుటుంబ సమస్యలను వివరించే అవగాహన కార్యక్రమాలు బలోపేతం చేయాలన్నారు. విద్యార్థినీవిద్యార్థులు , యువతలో మాదక ద్రవ్యాల వాడకాన్ని నిరోధించేందుకు అవ గాహన ఎంతో ముఖ్యమన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై తరగ తులు, వర్క్షాప్లు నిర్వహిం చాలన్నారు.జీవిత నైపుణ్యాలు

తల్లిదండ్రుల పాత్ర పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడటం వారి ప్రవర్తన లో మార్పులు గమనించడం కుటుంబంలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని తీసుకురావాలన్నారు.కౌన్సెలింగ్ సేవలు అందు బాటులో ఉంచు తూ యాంటీ-డ్రగ్ క్లబ్లు, క్యాంపెయిన్లు నిర్వ హించా లన్నారుక్రీడలు, కళలు, సృజనాత్మక కార్యకలాపాలను మరిం తగా ప్రోత్సహించి ఆరోగ్య కర సమాజ స్థాపన దిశగా ముందుకు సాగాలన్నారు. ఆరోగ్యకరమైన మానసిక స్థితి కల్పించి జీవనశైలిలో క్రమమైన వ్యాయామం, యోగా, ధ్యానం అలవర చాలన్నారు లక్ష సాధన కెరీర్ గైడెన్స్ , విద్యాసంస్థల మద్దతు, సమాజం మరి యు ప్రభుత్వ చర్యలు కలిసి పనిచేస్తేనే యువతను మాదక ద్రవ్యాల నుండి దూరంగాఉంచ గలమన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడు తూ గత సమావేశపు యూనిట్స్ పై తీసుకున్న చర్యలను కమిటీ సభ్యులకు వివరించారు. జిల్లాలో పాఠశాలలు కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటుగా గ్రామాలు శివారు పాన్ , కిల్లి దుకాణాల లో విస్తృత తనిఖీలు నిర్వహి స్తూ అక్రమాలకు పాల్పడితే చట్టపరిధిలో క్రమశిక్షణ చర్యలు చేపట్టడం జరుగు తుందని ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. ఆర్ టి జి ఎస్ ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా నిరోధ క చర్యలను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. డి అడిక్షన్ కేంద్రాల ద్వారా మత్తు బారిన పడిన యువతకు చికిత్సలు నిర్వహించి సన్మార్గంలో నడిపించాలని సూచించారు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశా లలో ఈ అంశం గురించి ప్రస్తావించి మాదకద్రవ్యాల భారి నుండి యువతను కాపాడాలన్నారు. ఈగల్ కార్యక్రమాలు ఆర్డీవోలు డిఎస్పీలు సమన్వయంతో నిర్వహిస్తూ గంజాయి మా దకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. అధి కారుల సమన్వయంతో యాదృచ్ఛికంగా తనిఖీలు నిర్వహిస్తూ మాదక ,ద్రవ్యాల రవాణా విక్రయం వినియో గంపై ఉక్కు పాదం మోపాల న్నారు. తద్వారా యువత భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేయాలన్నారు .ఈ కార్యక్ర మంలో ఆర్డీవోలు కే మాధవి పి శ్రీకర్, డి అఖిల ,డి ఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు ద్వారా టి సి హెచ్ ఎస్ కార్తీక్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రసాద్ జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని పి జ్యోతిలక్ష్మి దేవి తదితరులు పాల్గొ న్నారు.

## ప్రజల ఆరోగ్య సంరక్షణలో

# పీఎంపీల పాత్ర ప్రశంసనీయం

### -ఘనంగా పీఎంపీ అసోసియేషన్ అరవై మూడవ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలో ఆ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 26:** ప్రజల ఆరోగ్య సంరక్షణలో ప్రాథమిక వైద్య సేవలందిస్తున్న పీఎంపీలు వైద్య సేవలతో పాటు ఈ ఏడాది అంతా అవయవ దానం గురించి అవగాహన కల్పించాలని పీఎంపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు అన్నారు. శు క్రవారం కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) తూర్పు గోదావరి జిల్లా ఆధ్వర్యంలో పీఎంపీ అరవై మూడవ వ్యవస్థాపక దినోత్సవాన్ని స్థానిక ఎఫ్ కేఫ్ వేడుక ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు బళ్ళా శ్రీనివాసరావు అధ్యక్షతన పండుగ వాతావరణంలో నిర్వహించారు. అతిథులను జిల్లా కార్యదర్శి పీ దేవానందం స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీఎంపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య సంరక్షణకు పీఎంపీలు అందిస్తున్న కృషిని అభినందించారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను పల్లెల్లో ప్రజలకు అందేలా అవగాహన కల్పించాలని, ఈ ఏడాది అంతా అవయవ దానం పై అవగాహన కల్పించడమే మన లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా తొలుత రాజేంద్రనగర్ లోని జిల్లా సంఘ కార్యాలయం వద్ద సంఘ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఆర్కే భరద్వాజ విగ్రహానికి జాతీయ కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు, జాతీయ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు, జిల్లా నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎఫ్ కేఫ్ వేడుక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సదస్సులో డెల్టా హాస్పిటల్స్ వైద్య నిపుణుడు డాక్టర్ నితిన్ రిమ్మలపూడి అధునాతన శస్త్ర చికిత్స విధానాలపై, కోతలేని, నొప్పి లేని రోబోటిక్ శస్త్ర చికిత్సలపై, జీన్ స్మార్ట్ ప్రక్రియ ద్వారా భవిష్యత్తులో ఎవరికైనా ఏఏ వ్యాధులు రావచ్చో తెలపడం జరుగుతుందన్నారు. దీని ద్వారా ముందుగా వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చని అన్నారు. క్యాన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ సుమంత్ మాట్లాడుతూ నేడు చాలా మంది ఇబ్బంది పడుతున్న క్యాన్సర్ వ్యాధిని తొలి దశలో గుర్తిస్తే చికిత్స సులభమని, క్యాన్సర్ కు అధునాతన పద్ధతులు వచ్చాయని తెలిపారు. రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ విశ్రాంత ఆరోగ్య అధికారి డాక్టర్ ఎంవీఆర్ మూర్తి మాట్లాడుతూ గత అరవై మూడు సంవత్సరాలుగా ప్రాథమిక వైద్య సేవలందిస్తున్న పీఎంపీలు వ్యవస్థాపక దినోత్సవాన్ని పండుగలా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఎవరైతే నీతి నిజాయితీతో సేవలందిస్తున్నారో వాళ్ళు ఎప్పుడూ ప్రజల హృదయాలలో ఉంటారని నిరూపిస్తుంది పీఎంపీ లేనని అన్నారు. జాతీయ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ పీఎంపీలు ధర్మబద్ధంగా సేవలందిస్తే ప్రజలే మంచి వైద్యులు గా గుర్తిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుమళ్ళ రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు రహమాన్ ఖాన్, గౌరవ అధ్యక్షుడు బుడ్డిగ అప్పారావు, సహాయ కార్యదర్శి ఏ ధనుంజయరావు, మట్టా వీరబాబు, సిల్వస్టర్, బీవీవీ సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రాజమండ్రి కార్యదర్శి మట్టా రమేష్, హాస్పిటల్ మేనేజర్ క్రాంతి కుమార్ లతో పాటు అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికార్లు, అధిక సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు. ఈ సదస్సులో హాజరైన వైద్య నిపుణులను సభ్యులు ఘనంగా సత్కారించారు. జిల్లా కోశాధికారి పీ చిన్ని వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం



**రామచంద్రపురం(మనసులో మాట) డిశంబరు26..** భారత కమ్యూనిస్టు పార్టీ 101 వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చెలికాని రామారావు స్మారక భవనం లో సిపిఐ పతాకాన్ని సీనియర్ నాయకులు డాక్టర్ చెలికాని స్టాలిన్ ఎగురవేశారు. అనంతరం డాక్టర్ స్టాలిన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వి. గోపాలరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి. రాము మాట్లాడుతూ రష్యాలో జరిగిన అక్టోబర్ 17 మహా విప్లవం వెలుగులో ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో శ్రమజీవులు పక్షాన మార్క్సిజం సిద్ధాంతం ఆధారంగా కమ్యూనిస్టు పార్టీలు ఏర్పడ్డాయన్నారు. డిసెంబర్ 26 1925 వ తేదీనా ఉత్తరప్రదేశ్లో కాన్పూర్ నగరంలో ఎస్.కె. ఘూటే అధ్యక్షతన భారత్ కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) ఏర్పడిందన్నారు. ప్రారంభం నుండే వలసపాలకులైన బ్రిటీష్ ప్రభుత్వం అనేక కుట్ర కేసులతో నిర్బంధాన్ని ఎదుర్కొంటూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని డిమాండ్ చేసింది సీపీఐ పార్టీ అని వివరించారు. తర్వాత కాలంలో సమాజంలో ఉన్న పేదరికము, సాంఘిక దురాచారాల (అంటరానితనం, లింగ వివక్షత, కుల వివక్షత, వెట్టు చాకిరి) వ్యతిరేకంగా పోరాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు జరిగాయన్నారు. స్వాతంత్రం అనంతరం జరిగిన ఎన్నికల్లో పార్లమెంట్లో ప్రధాన ప్రతిపక్షంగా ఉంటూ కార్మికుల హక్కుల కోసం అనేక చట్టాలు, పేద వ్యవసాయ కార్మికుల కోసం భూసంస్కరణ చట్టం, బ్యాంకులు జాతికరణ, రాజాభరణాల రద్దు, ప్రజలందరికీ విద్యుత్తు నీటిపారుదల ప్రాజెక్టులు, పేదలకు ఇల్లు లాంటి అనేక కార్యక్రమాలు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి చేసి సాధించినట్లు వివరించారు. నష్టపోతున్న కార్మికులు, రైతులు, అసంఘటిత కార్మికులు చేసే పోరాటాలకి అండగా నిలుస్తూ అటు పార్లమెంట్ లోను ఇటు బయట ఐక్య ఉద్యమాల ద్వారా సమస్యలు పరిష్కారాన్ని ప్రయత్నం చేస్తుందన్నారు. భవిష్యత్తులో పార్టీని బలాపేతం చేయడానికి బలమైన ప్రజా సంఘాల ఏర్పాటు చెయ్యాలి అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే మోసపూరిత విధానాల అవగాహన చేసుకుని ప్రజలతో కలిసి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సిపిఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో తెలంగాణలోని ఖమ్మం పట్టణంలో వచ్చేనెల 18న జరిగే శత వార్షికోత్సవం బహిరంగ సభలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి కళాకారులు పార్టీ ఉద్యమాల మీద పాటలు పాడి కార్యక్రమాన్ని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమం పాల్గొన్నవారు ప్రజానాట్య మండల నాయకులు జి రాము, ఎం, ప్రేమనందం, ఎస్. శారదా దేవి, బీసీ సంఘాల నాయకులు బి రామకృష్ణ, యు రాంబాబు, పార్టీ కార్యకర్తలు వి కృష్ణమూర్తి, కృష్ణ, జి రాజు, ఏ మాచరావు, ఎం గోపి, బి సత్యనారాయణ, నాగమణి, సరోజ ,సుధా మరియు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా రంగా వర్ధంతి

**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 26:** ముమ్మిడివరం మండలం లో పలు చోట్ల వంగవీటి రంగా వర్ధంతి ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దివంగత కాపు నేత మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి సందర్భంగా స్థానిక లంక తల్లమ్మ అమ్మవారి గుడి వద్ద రంగా చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.వంగవీటి విగ్రహానికి ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ బద్రి రమా పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కర్రా దుర్గాప్రసాద్, పోలిశెట్టి బాబులు, పాయసం చిన్ని, చిక్కాల పనసయ్య, పోలిశెట్టి కృష్ణ, గణేషుల శ్రీను, మాదాల పెద్ద, గొలకోటి సురేష్, దివి తేజ, బాణాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

### జగ్గంపేట కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

## వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి వేడుకలు



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 26..** స్థానిక గోకవరం రోడ్డులోని కాపు సామాజిక భవనంలో జగ్గంపేట కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపు యువనేత జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీను మణిబాబు ముఖ్యఅతిథిగా హాజరై వంగవీటి వంగవీటి రంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం.లికాపు సంక్షేమ సంఘం ద్వారా పేదలకు అండగాఉంటాంఅనిఅభిమానుల గుండెల్లో రంగా చిరస్థాయిగా నిలిచిపోతారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళుతూ పేదలకు ఎప్పుడు అండగా ఉంటామన్నారు.పేదల కోసం రంగా తుదిశ్వాస వరకు పోరాడారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ యువత అధ్యక్షుడు దేవరపల్లి మూర్తి , మండల యువత అధ్యక్షుడు రాయి సాయి , కాపు సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు దవులూరి ఈశ్వరరావు , ఉపాధ్యక్షుడు మారి శెట్టి రాధా, ప్రధాన కార్యదర్శి తోలేటిసూర్యనారాయణ,బండారు నాని , మొగలి రామలింగేశ్వరరావు , ఇళ్ళ బుద్దాజీ , తోట అనిల్ , మణికంఠ , బండారు సతీష్ , నూకరాజు తదితర కాపు నాయకులు పాల్గొన్నారు.

# పేద వికలాంగులకు ఆర్థిక సాయం




**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 26:** ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి గ్రామానికి చెందిన మందపల్లి వెంకట రామమూర్తికి అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్, ఫౌండర్ కుంచే రమణారావు రూ. 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. రామమూర్తి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ మానసికంగా కృంగిపోవడంతో విషయం తెలుసుకున్న రమణారావు సోమవారం రామమూర్తి ఇంటికి వెళ్లి రూ.15 వేల రూపాయలు చెక్కును అందజేశారు. ఎవరు ఆపదలో ఉన్నా నేనున్నానంటూ రమణమూర్తి చేస్తున్న ఆర్థిక సహాయం పట్ల నియోజకవర్గంలోని చాలామంది రమణారావు పై ప్రశంసపు జల్లు కురిపిస్తున్నారు. రమణారావు వెంట స్థానిక సర్పంచ్ పెయ్యిల రాజకుమార్ ,నక్కా సంపత్ కుమార్ పందిరి సుబ్బరాజు గుడ్ షీడ్ ఫౌండేషన్ సభ్యులు లక్ష్మీప్రసాద్ నేరేడుమిల్లి శ్రీను పరమట రాజేష్ విప్పర్తి రమేష్ ఎస్ చిరంజీవిలతో పాటు పలువురు ఉన్నారు.

# తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

### - ఎమ్మెల్యే జ్యోతుల



**పెద్దాపురం (మనసులో మాట) డిసెంబర్ 2..** క్షేత్రస్థాయి నుండి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నేతలు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోరారు. పెద్దాపురం ఎమ్మెల్యే తనయుడు నిమ్మకాయల రంగనాగు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపిక కావటం పట్ల నెహ్రూ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నిమ్మకాయల రంగనాగ్ పెద్దాపురం నియోజకవర్గానికి చెందిన పార్టీ నేతలతో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను పేదల ప్రజలకు అందిస్తూ, సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సత్య ప్రభ కోరారు. బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ నేతలు అడబాల కుమార్ స్వామి, కంటే జగదీష్ మోహన్, నిమ్మకాయల కిరణ్, బలుసు వాసు, గోల్టి సత్యనారాయణ పడాల వీరబాబు, అందుగుల జార్జ్ చక్రవర్తి, అరుణ్ వంశీ తదితరులు పాల్గొన్నారు



### పెట్రోల్ కల్తీ జరిగిందని తెలిస్తే

# తక్షణమే ఆ బంక్ ను మూసివేయాలి

### బి.ఎస్.పి కాకినాడ జిల్లా అడ్వైజర్ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు

**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 26..** జగ్గంపేట నియోజకవర్గం కాట్రావులపల్లి లో ఒక బంకులో వాహనదారులు ఉదయం పెట్రోల్ కొట్టించుకోవడం జరిగింది అయితే సగం దూరం వెళ్లేటప్పటికీ ఆగిపోవడంతో మరల వేరొక బండి తీసుకుని మరల పోయించుకుంటే అది కూడా ఆగిపోవడం జరిగింది ఇలా కల్తీ పెట్రోల్ తో పెట్రోల్ బంక్ యాజమాన్యాలు కోట్లాది రూపాయలు అడ్డంగా సంపాదిస్తూ సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉంది ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి బంకులోను కూడా కస్టమర్లకు సదుపాయాలు లేకుండా డెన్సిటీ అనేది పబ్లిక్ గా చూపించకుండా అలాగే మంచినీరు త్రాగడానికి గాని బాత్రూం గాని గ్యాస్ సిలిండర్లు గాని ఇసుక బకెట్లు గాని ఏ ఒక్క బంకుల్లోనూ కూడా కనిపించకపోవడం శోచనీయంగా ఉంది ఏదైనా సమస్య వచ్చినప్పుడే ఈ అధికారులు వచ్చి ఇవన్నీ చూస్తున్నారే తప్ప వారికి వారు ప్రతిభకు ఆరు నెలకొకసారి చెక్ చేసి అక్కడ వాహనదారులకు ఉండవలసిన సౌకర్యాలు ఉన్నాయా లేదా అని ఎం ఎస్ ఓ లు గాని డి.ఎస్. ఓ లు గాని చూడటం లేదు. వారి ఆదేశాలు లేక ఎం ఎస్ ఓ వీటి పరివేక్షణ లేకపోయింది కాబట్టి ఎప్పటికప్పుడు ఇటువంటి చెకింగ్ చేస్తూ ఉంటే ప్రతి బంకు ఓనర్లు ఉండాల్సిన నియమ నిబంధనలను పాటిస్తూ ఉంటారు ఇకనైనా ఏ బంకుల్లో అయితే ఈ సౌకర్యాలు కల్పించడం లేదో ఇలా కల్తీ జరుగుతుందో వాటిని కూడా తక్షణమే మూసివేయాలని లేనిపక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రతి బంకుపై చర్యలు చేపట్టేలా పోరాటం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## రిటైర్డ్ హెచ్ఎం ఆనాల మృతికి పలువురు సంతాపం



**యానాం (మనసులో మాట), డిసెంబరు 26:** ప్రముఖ గణిత ఉపాధ్యాయుడు ఆనాల వీరభద్రరావు(80) మృతి చెందారు. యానాం పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో గణిత ఉపాధ్యాయుడిగా విశేష సేవలు అందించిన వీరభద్రరావు ఆకస్మిక మృతి పట్ల ఉపాధ్యాయ సం ఘాలు సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రామానుజన్ గణిత అకాడమీ జిల్లా కో ఆర్డినేటర్ గా విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు నిర్వహణ, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధిగా సైన్స్ పట్ల ఆసక్తి కలిగే విధంగా పలు సదస్సులు నిర్వహించారు. ఆయన మృతికి విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ్ ప్రవీణ్, యానాం పబ్లిక్ స్కూల్ డైరెక్టర్లు చింతా వెంకట రామయ్య, పొనుగుమట్ల విష్ణుమూర్తి, గుడాల బాలాజీ, టీచర్లు సంతాపం తెలిపారు.

## రంగా ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలి



**పల్నాడు, డిసెంబర్ 26, (మనసులో మాట):** రంగా ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ అన్నారు. అచ్చంపేట మండలం కేంద్రంలో వంగవీటి మోహన రంగా వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కాపు నాయకులతో కలిసి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వంగవీటి రంగా చేసిన కృషి ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలన్నారు. రంగా ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఏలూరు మాజీ ఎమ్మెల్యే బడేటికి ఘన నివాళి



**ఏలూరు, డిసెంబర్ 26 (మనసులో మాట)..** ఏలూరు నగరంతో బడేటి కుటుంబానికి ఉన్న అనుబంధం అందరికీ తెలిసిందేనని, అటువంటి కుటుంబానికి చెందిన మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బడేటి కోట రామారావు (బుజ్జి ) నిస్వార్ధ ప్రజా సేవ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి ఆరవ వర్ధంతిని పురస్కరించుకుని ఏలూరులో ఘనంగా వేడుకలు నిర్వహించి ఆయనకు ఘన నివాళులర్పించారు. పలుచోట్ల అన్నదానాలు, దుస్తుల పంపిణీ, అల్పాహారాలు అందజేశారు.

ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన బడేటి బుజ్జి వర్ధంతి కార్యక్రమంలో ఎ ఏం సి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బడేటి వెంకటరామయ్య తదితరులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పలువురికి తోపుడు బండ్లను, కుట్టు మిషన్లను, ట్రై సైకిళ్లను అందించారు. జోహార్ బుజ్జన్న గ్రూపు ఆధ్వర్యంలో 25 మంది క్యాన్సర్ పేషంట్లకు 4వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. పార్టీకి సేవలందించి మృతి చెందిన బుట్టి వెంకట్రావు, ఆర్నేపల్లి అప్పారావు కుటుంబాలకు ఎమ్మెల్యే 50 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించారు. అలాగే దివంగత బడేటి బుజ్జి స్ఫూర్తితో ఎమ్మెల్యే బడేటి చంటి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు తన వంతుగా లక్ష రూపాయలు విరాళాన్ని టి. నర్సాపురం మండల టిడిపి అధ్యక్షులు నాయుడు రామకృష్ణారావు గౌడ్, లక్ష రూపాయల విరాళాన్ని ఇరదల ముద్దుకృష్ణ, లక్ష రూపాయల విరాళాన్ని %=చీ=% నాగేశ్వరరావు,20 వేల రూపాయల విరాళాన్ని నంగులూరి సత్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు బడేటి చంటి మాట్లాడుతూ పదవులు శాశ్వతం కాదని, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఎలా నిలవాలో బడేటి బుజ్జి ప్రజా సేవను చూసి నేర్చుకోవాలన్నారు. ప్రజా ఉపయోగ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టి ప్రజల మనసులు గెలిచిన వ్యక్తి వారి హృదయాల్లో నిజమైన నాయకుడిగా నిలిచిపోతాడని చెప్పారు. బడేటి బుజ్జి తదనంతరం తాను కూడా ప్రజలకు సేవలు అందించాలన్న ఏకైక లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని ఆదిశగానే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు దాతలు తమ వంతు సహకారాన్ని అందిస్తూ ఎంతోమందికి ఆర్థిక చేయూతనందించేందుకు ఆపన్నహస్తం అందిస్తున్నారని ఈ సందర్భంగా వారిని అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన పి ఫోర్ విధానంలో భాగంగానే ఏలూరు నియోజకవర్గంలో వినూత్న రీతిలో సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్తున్నట్లు బడేటి చంటి తెలిపారు. ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ఏలూరులో బడేటి కుటుంబం అంటే ఒక బ్రాండ్ అని, దాన్ని సార్ధకత చేస్తూ బడేటి బుజ్జి ఎమ్మెల్యేగా తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్ ని సృష్టించుకున్నారని కొనియాడారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి చేతికి ఎముక లేని రీతిలో సహాయం అందించి పేదల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి కూడా తన అన్న అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సేవలో తనదైన శైలిలో దూసుకుపోతూ తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్ ని సృష్టించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, పార్టీ కార్యాలయ కార్యదర్శి ఉప్పాల జగదీష్ బాబు, ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, జిల్లా మీడియా కోఆర్డినేటర్ చల్లా వెంకట సత్య వరప్రసాదరావు, అధికార ప్రతినిధి పూజారి నిరంజన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జంపా సూర్యనారాయణ, నాయకులు ఈతకోట శ్రీనివాసరావు, ఇసుకపల్లి తాతారావు, బెల్లపుకొండ కిషోర్,ఆర్నేపల్లి తిరుపతి, మంచం మై బాబు, వందనాల శ్రీనివాస్, బొద్దాని శ్రీనివాస్, ఆరేపల్లి మధు, పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఐ కి వంద వసంతాలు పూర్తి

### - పార్టీ జెండాను ఆవిష్కరించిన నాయకులు



**ఎటపాక, (మనసులో మాట), డిసెంబరు 26:**అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలోని లక్ష్మీపురం ప్రధాన కూడలిలో సీపీఐ వంద వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం పార్టీ సీనియర్ నాయకుడు వల్లభనేని సత్యనారాయణ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సీపీఐ ఆవిర్భవించిందని దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కార్మిక సమస్యల పరిష్కారంలో సీపీఐ అనేక పోరాటాలు చేసిందని తెలిపారు. కందుకూరి సుదీర్ మాట్లాడుతూ నైజాంకు వ్యతిరేకంగా వెట్టిచాకిరి దోపిడీ నుంచి విముక్తి కోసం ఉద్యమాలు చేశారని అన్నారు. అలాగే సీపీఐ పార్టీ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు ముందుండి పోరాటం చేస్తదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నాగరాజు, ఎంపీటీసీ కంటే రాజు, కో ఆప్షన్ సభ్యులు ఎస్కే మోబిన్, వరద బ్రహ్మం, సవలం శ్రీకాంత్, కుర్సం ముత్తు వాసం వెంకట్రావు, నాగేష్, రామకృష్ణ, రంజిత్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ న్ని మర్యాదపూర్వకంగా కలిసిన ముంతాజ్



**పల్నాడు, డిసెంబర్ 26,( మనసులో మాట)..** పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ ని జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు,గా నూతనంగా ఎన్నికైన షేక్ ముంతాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తనకి అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కష్టపడ్డ ప్రతి ఒక్క నాయకులకు అవకాశం కల్పించి మంచి మంచి పదవులు అందిస్తూ కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గంలో జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి పదవులను మన నాయకులకు అందించామన్నారు. మీకు ఇచ్చిన పదవితో బాధ్యతాయుతంగా కష్టపడి పని చేసి పార్టీకి మరింత పేరు తీసుకురావాలని ముంతాజ్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య, సొసైటీ చైర్మన్ ఏటుకూరు రత్నకుమార్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్న సాంబిరెడ్డి, మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ రామగోపాల్ రావు, మాజీ ఎంపీపీ గల్ల బాబురావు,డీసీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మైనారిటీ నాయకులు మస్తాన్ షరీఫ్,దిలీప్, మలాట్ రఫీ ముస్లిం మైనార్టీ పెద్దలు టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

# జెపిఎల్ సీజన్ 6 విజేతగా చీమ లెవెన్ టీం

### జీనుమణిబాబు చేతులమీదుగా పదివేలు ప్రైజ్ మనీ, బహుమతులు ప్రధానం



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 26..** స్థానిక గుర్రంపాలెం రోడ్ లోని బాలాజీ రైస్ మిల్ ఎదురుగా ఉన్న గ్రౌండ్లో జగ్గంపేట ప్రీమియర్ లీగ్ (జె పి ఎల్) సీజన్ సిక్స్ క్రికెట్ పోటీలు వైభవంగా ముగిశాయి. ఈ పోటీలలో విజేతగా చీమ ఎలివేన్స్,రన్నర్ గా ఏజీకే చాలెంజర్స్, మూడో స్థానంలో కోటి కింగ్స్ నిలిచాయి. బెస్ట్ బ్యాట్స్ మన్: జి చిన్న బెస్ట్ బౌలర్: సంజయ్ రాజా బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షుడు జీనుమణి బాబు హాజరై విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.లిజె పి ఎల్ సీజన్ 6 విజేత చీమ 11'ఎస్ టీంకు బహుమతి ప్రధానం చేసి పదివేల రూపాయలు జీను మణి బాబు స్పాన్సర్ చేశారు.లిజె పి ఎల్ సీజన్ 6 రెండవ ఏ జీకే ఛాలెంజర్స్ టీంకు 8000 రూపాయలు దేవరపల్లి మూర్తి స్పాన్సర్ చేశారులిజె పి ఎల్ సీజన్ 6 మూడవ స్థానంలో నిలిచిన కోటి కింగ్స్ టీంకు బహుమతి ప్రధానం చేసి 7 రూపాయలు పాలచర్ల నాగేంద్ర చౌదరి స్పాన్సర్ చేశారు. విన్నర్స్ కప్పు ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ కేఎస్ రాజు అందించగా, రన్నర్స్ కప్పు ముక్క సింగరయ్య అందించారు. క్రీడాకారులకు భోజన వసతి గట్టి సాయిరాం గట్టి అయ్యప్ప సమకూర్చారు. టోర్నమెంట్ అంతటికీ బాల్స్ పీల మణికంఠ, ఫ్రూట్స్ లావేటి నాయుడు సమకూర్చారు. అనంతరం జీను మణిబాబు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు, క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడకుండా క్రీడలలో రాణించాలని దీని ద్వారా శరీర దృఢత్వం స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు రావడం జరుగుతుందని మీకు క్రికెట్ స్టేడియం కూడా జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ద్వారా నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయి సాయి, పిలా మహేష్, బండారు నాని, హరి గోపాల్, తోట అనిల్, లావేటి నాయుడు, పి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.





# తాళ్లరేవులో ఎమ్మెల్సీ రాజశేఖరం పాదయాత్ర

### - అడుగడుగునా నేతల ఘన స్వాగతం

**తాళ్లరేవు (మనసులో మాట), డిసెంబరు 26:** ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం శుక్రవారం పాదయాత్రగా వచ్చి మట్లపాలెం మహాలక్ష్మమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఐ.పోలవరం మండలంలో పాదయాత్ర ప్రారంభించి తాళ్లరేవు మండలం సుంకరపాలెం జంక్షన్ కు చేరుకున్న రాజశేఖరంకు మండల సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షుడు, సుంకరపాలెం సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు, స్థానిక నాయకులు, వర్తకసంఘం ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అలాగే పి.మల్లవరం జంక్షన్ లో పార్టీ మండల అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ నుంచి తాళ్లరేవు మండల నాయకులు పాదయాత్రగా వెళ్లి మట్లపాలెం మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎన్నికలలో తాను గెలుపొందడంతో పాటు కూటమి ప్రభుత్వం పదికాలాలపాటు పరిపాలన సాగించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల వెంకటేశ్వరరావు, వాడ్రేవు వీరబాబు, పి. రామలక్ష్మి, మోపూరి వెంకటేశ్వరరావు, నడింపల్లి వినోద్, గుంటముక్కల సూరిబాబు. చేదూరి అరవింద్. అడబాల శివ, రేలంగి బాబి, కొత్తూరు కాశీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బండారు ను కలిసిన తెదేపా జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు



**కొత్తపేట (మనసులో మాట ) డిసెంబర్ 26..** అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గంధం పల్లంరాజు శుక్రవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావును రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు దుశ్శాలువా కప్పి సత్కరించారు. అనంతరం జిల్లాలో నెలకొని ఉన్న రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

# కాట్రేనికోన స్టేషన్లో తనిఖీలు చేసిన ఎస్పీ రాహుల్ మీనా



**కోనసీమ (మనసులోమాట) డిసెంబరు 26..** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా శుక్రవారం కాట్రేనికోన పోలీస్ స్టేషన్‌ను తనిఖీచేసారు.వార్షిక తనిఖీలలో భాగంగా స్టేషన్కు వచ్చిన ఎస్పీ కి పోలీస్ సిబ్బంది గౌరవ వందనం చేశారు. అనంతరం స్టేషన్ పరిధిలోని సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు కాట్రేనికోన పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులలో, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించారు. దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయడం కొసం తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. నేరాల నియంత్రణ, కేసుల నమోదు, దర్యాప్తులలో టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించడంపై సిబ్బందికి దిశానిర్దేశంచేశారు. ప్రజల్లో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. దీని ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా నివారించాలన్నారు. కోర్టు మానిటరింగ్ విభాగాలు చేస్తున్న కృషిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. కేసులలో శిక్షలు పడిన రేటు పెరగడం వ్యవస్థ యొక్క పటిష్టతకు నిదర్శనమని తెలిపారు. ఈ ప్రక్రియను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అమలాపురం డి.ఎస్.పి టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ , కాట్రేనికోన ఎస్సై అవినాష్ , పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓం శక్తి మందిరం నిర్మాణ పనులను పరిశీలించిన తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 26..** జగ్గంపేట నియోజకవర్గం జగంపేటలో తోట వారి వీధిలో ఓం శక్తి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్నటువంటి ఓం శక్తి మందిరం నిర్మాణ పనులను జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరిశీలించారు.ఓం శక్తి మందిరం సంఘం వారు మొత్తం తమ సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్నట్టు రమేష్ కు తెలియజేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అవకాశం ఉంటే తప్పకుండా ప్రభుత్వం తరఫున సాయం అందించేలా తను కృషి చేస్తానని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు,వంటేటి బుజ్జమ్మ, పెడిరెడ్డి పుత్రయ్య భార్య, దారాపాటి మాత, తోట అబ్బు, తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



### కంబాల ఆదేశాలతో
## వంగవీటి కి ఘన నివాళులు
### బీజేపీ నాయకులు వరసాల బత్తుల దాసరి పెద్దాడ

**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 26 :** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గోకవరం గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, జన హృదయ నేత వంగవీటి మోహన రంగా 37 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పెద్దాడ వెంకన్న దొర, ఉంగరాల మణిరత్నం, దోసపాటి సుబ్బారావు, నాగ రమేష్, తాటికొండ సురేష్, మంగరాతి పద్దరాజు, దేశాల నరేష్, దోసపాటి చిన్న సుబ్బారావు, రాజిదొర, అంబటి నాగు, ఆదం మణికంఠ, కొరమటి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఉంగరాల



**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 26 :** కాకినాడ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గోకవరం మండలం రంపయర్రంపాలెం గ్రామానికి చెందిన ఉంగరాల గణేష్ (గణపతి) నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం నుండి ఉత్తరువులు అధికారికంగా వెలువడ్డాయి. గణేష్ కి ఈ అవకాశం దకడం పై గోకవరం మండలానికి చోటు లభించిందని మండల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జగంపేట నియోజవర్గ ఐటీడీపీ ఛాంపియన్ గా గణేష్ సమర్థవంతంగా పనిచేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కుటుంబానికి అత్యంత విధేయుడుగా ఉంటూ టిడిపి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడమే కాకుండా జ్యోతుల నవీన్ పాదయాత్రలో నవీన్ తో పాటు అడుగులో అడుగులు వేస్తూ వెన్నంటే ఉన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసిపికి వ్యతిరేకంగా పార్టీ పిలుపుమేరకు అనేక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. గణేష్ పార్టీకి అందించిన నిరంతర సేవలను, విధేయతను జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ గుర్తించి గణేష్ కి జిల్లాలో స్థానం కల్పించారు. గోకవరం మండలం తో పాటు జగ్గంపేట నియోజకవర్గం టిడిపి నాయకుడు గణేష్ నియామక పై హర్షం వ్యక్తం చేశారు. పార్టీ ఆర్గనైజేషన్ బలోపేతంగా ముందుకు సాగడానికి గణేష్ సేవలు ఎంతో ఉపయోగపడతాయన్నారు . పార్లమెంటరీ స్థాయిలో పార్టీ నాయకులను సమన్వయ పరుస్తూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు మరింత బలంగా తీసుకువెళ్లడానికి గణేష్ సేవలు ఉపయోగపడతాయని టిడిపి నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో తనకు అవకాశం కల్పించడం పై ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూకు , కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు నవీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాస్థాయిలో అవకాశం దక్కడం గోకవరం మండలానికి దక్కిన గౌరవంగా భావిస్తానని గణేష్ తెలిపారు

### జగన్మాత అమ్మ వారి
## దివ్య మంగళ దర్శనం



**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 26 :** ఏజెన్సీ మొఖద్వారం, మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక దేవి చౌక్ ఆలయంలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారు దివ్య మంగళ దర్శనం కోసం శుక్రవారం అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా, రైతుల పాలిట కల్పవల్లిగా పూజలందుకుంటున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దివ్య మంగళ దర్శనం కోసం భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారని ఆలయ అర్చకులు వల్లూరి జగన్నాథ శర్మ, శ్రీను శర్మ తెలిపారు

# మత్తుకు దూరం.. ప్రగతికి మార్గం

- ఎఫ్ కే పాలెం గ్రామంలో మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం
- డ్రగ్స్ వద్దు బ్రో నినాదంతో యువతలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు




**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 26:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ బిందు మాధవ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ పాటిల్ దేవరాజ్ మనీష్ ఉత్తర్వుల ప్రకారం శుక్రవారం పిఠాపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫక్రుద్దీన్ పాలెం వద్ద డ్రగ్స్ వినియోగం వలన కలిగే దుష్పరిణామా లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, గంజాయి ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు, ముఖ్యంగా యువతకు వివరించారు. మత్తు పదార్థాలకు బానిసలైతే జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని, శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు సామాజిక గౌరవం కూడా దెబ్బతింటుందని హెచ్చరించారు. గంజాయి సాగు, రవాణా లేదా వినియోగానికి పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా లేదా మత్తు పదార్థాలు విక్రయించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం రూరల్ ఎస్సై జానీ బాషా, సిబ్బంది, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 26..** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి, నిత్యం ప్రజల సమస్యల స్వీకరణ కొనసాగించడమే కాకుండా, ప్రజల విజ్ఞప్తులు, ఫిర్యాదులు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి వారం గ్రీవెన్స్ డే'గా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నమోదు చేసి, దాని పరిష్కారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్వర్ణాంధ్ర టీం సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం(మనసులో మాట) డిసెంబర్ 26..** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి, నిత్యం ప్రజల సమస్యల స్వీకరణ కొనసాగించడమే కాకుండా, ప్రజల విజ్ఞప్తులు, ఫిర్యాదులు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం రామచంద్రపురంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి వారం గ్రీవెన్స్ డే'గా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నమోదు చేసి, దాని పరిష్కారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటు కమిటీ కార్యదర్శి సిర్రా సురేష్, అధికార ప్రతినిధి వనుం వీరబ్రహ్మం, కూటమి పార్టీ శ్రేణులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో కష్టించి పనిచేసే వారికి తగిన గుర్తింపు

### అమలాపురం పార్లమెంటరీ కమిటీకు ఎన్నికైన వారికి మంత్రి సుభాష్ అభినందనలు



**రామచంద్రపురం(మనసులో మాట)..** తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ తగిన ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజవర్గం నుంచి అమలాపురం పార్లమెంటరీ కమిటీలో సిర్రా సురేష్,వెంకటేశ్వరరావు గంగరాజు పార్లమెంట్ కార్యదర్శులుగా, వనుం వీర బ్రహ్మం పార్లమెంట్ అధికార ప్రతినిధిగా నియమింప బడ్డారు. టీడీపీ పార్టీలో పదవులు రావడానికి కృషి చేసిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంను శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. రామచంద్రపురం నియోజవర్గం నుండి సామాజిక సమీకరణలతో పార్టీ పదవులకు కృషి చేసిన మంత్రికు సిర్రా సురేష్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఇచ్చిన గౌరవంతో పార్టీ అభివృద్ధికి,పార్టీ కార్యకలాపాలను, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ మరింత బలోపేతం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, రామచంద్రపురం పట్టణ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దిగుమర్తి వీరబాబు, ఎమ్మార్పీఎస్ రామచంద్రపురం రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మందపల్లి వంశీ, ఏఎంసీ డైరెక్టర్ కండవల్లి శ్రీనివాసరావు, రామచంద్రపురం నియోజవర్గ కూటమి నాయకులు, ఎమ్మార్పీఎస్ రామచంద్రపురం రూరల్ అధ్యక్షులు ఇందాసి వెంకటస్వామి, కే గంగవరం మండల అధ్యక్షులు పెందుర్తి కుమార్, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశ స్వతంత్ర ఉద్యమంలో సిపిఐ పాత్ర అనిర్వచనీయం



**తణుకు డిశంబరు 26( మనసులో మాట)** దేశ స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో సీపీఐ నిర్వహించిన పాత్ర అనిర్వచనీయమని సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, సీపీఐ తణుకు ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారి అన్నారు.సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తణుకు సీపీఐ కార్యాలయం వద్ద జరిగిన సభలో నాగరాజు, పుష్పకుమారి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సముపార్జన అనంతరం అణచివేత,అసమానతలు లేని సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా వందేళ్ళుగా సీపీఐ అలుపెరగని పోరాటాలు నిర్వహించిందన్నారు. దున్నేవానికే భూమి నినాదంతో సీపీఐ సాగించిన పోరాట ఫలితంగా పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంచడం జరిగిందన్నారు.పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పోరాడుతుందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుసరిస్తున్న మతతత్వ, కార్పోరేట్ అనుకూల పాలనకు వ్యతిరేకంగా ఉద్యమిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, మతసామరస్యం, లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణకు సీపీఐ ఉద్యమిస్తుందన్నారు.

తొలుత సీపీఐ పతాకాన్ని సీపీఐ సీనియర్ నాయకుడు పులవర్తి సత్యనారాయణ ఆవిష్కరించారు. పార్టీ నాయకులు పి. దత్తాత్రేయ ప్రసాద్, బొద్దాని మురళీ, నక్కా బాలయ్య, పెదపోలు ఇశ్రాయేలు, పుట్టా అమ్మిరాజు, బొద్దాని కృష్ణ కిషోర్,కొంబత్తుల రవికుమార్, కొఠాల ఆశీర్వాదం,మందుల ముత్తయ్య, శారా, రాజశేఖర్ పతి, డివిఎన్ హనుమంతరావు, పెదపోలు అబ్రాహాము, పెన్మెత్స సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### ప్రత్యేక ప్రార్థనలు చేసిన క్రైస్తవ సోదరులు

**తాళ్లరేవు (మనసులోమాట) డిసెంబరు 26..** క్రైస్తవుల పవిత్ర పండుగ క్రిస్మస్ను గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని పలు ప్రధాన చర్చిలలో ఈ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. బుధవారం రాత్రి నుంచి చర్చిలన్నీ భక్తులతో కళకళలాడాయి. అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రధానంగా తాళ్లరేవులోని బాప్టిస్టు చర్చిలో జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, తాళ్లరేవు జడ్పీటీసీ సభ్యుడు పాస్టర్ దొమ్మేటి సామ్యూల్ సాగర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేసారు. అలాగే కోరంగి, సీతారామపురం, నీలపల్లి, ఇంజరం, గోవలంక, పి.మల్లవరం, పటవల, చొల్లంగి, చొల్లంగిపేట తదితర చర్చిలతోపాటు వివిధ గ్రామాలలోని పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్మస్ విందును ఆరగించారు. క్రైస్తవ సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు, మహిళలతో చర్చిలన్నీ కళకళలాడాయి. ఈ సందర్భంగా ప్రముఖులను సామ్యూల్సాగర్ దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉంగరాల వెంకటేశ్వరరావు, బిళ్లకుర్తి శ్రీనివాసరెడ్డి, నందికోళ్ల శ్రీమన్నారాయణ, పిల్లి మణికంఠ, బైరవమూర్తి, రాజు, శ్రీను. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వాడకంపై పోలీసులు అవగాహన



**గండేపల్లి. (మనసులో మాట )డిసెంబర్ 26** తరచూ ప్రమాదాలకు గురి అవుతున్న టూ వీలర్స్ దారులు హెల్మెట్లు వాడాలని ఈ హెల్మెట్ల వల్ల కొంత ప్రమాదం తప్పుతుందని గండేపల్లి ఎస్సై శివ నాగబాబు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన గండేపల్లి నుండి జాతీయ రహదారి వెంబడి హెల్మెట్లు ధరించి మోటార్ సైకిల్ ను సీఐ వైఆర్కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శివ నాగబాబు మాట్లాడుతూ ముఖ్యంగా యువత మోటార్ సైకిల్ పై అతివేగంగా ప్రయాణాలు చేసి ప్రాణాలు కోల్పోతున్నారని ఈ హెల్మెట్లు ధరించడం వల్ల కొంతవరకు ప్రాణహాని తప్పుతుందని తప్పనిసరిగా టు వీలర్ వాడేవారు హెల్మెట్ లో ధరించాలని తెలిపారు. మూడు మండలాల ఎస్సైలు రఘునందన రావు, సతీష్, శివ నాగబాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిఠాపురం లో భారీ హిందూ సమ్మేళనం



**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 26:** హిందూ ఐక్యతే దేశ సమైక్యత" అనే నినాదంతో, గత శతాబ్ద కాలంగా కొనసాగుతున్న సామాజిక పరివర్తన యజ్ఞంలో భాగంగా పిఠాపురంలో భారీ స్థాయిలో 'హిందూ సమ్మేళనం' నిర్వహించనున్నారు. స్థానిక హైవే పక్కన ఉన్న గోపాల్ బాబా ఆశ్రమంలో డిసెంబర్ 28 (ఆదివారం) ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను ధీటుగా ఎదుర్కోవడానికి, సంపూర్ణ హిందూ సమాజాన్ని సంఘటితం చేయడమే ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక సంఘమానికి వివిధ మతాలకు చెందిన మఠాధిపతులు, పూజ్య స్వామీజీలు పెద్ద సంఖ్యలో విచ్చేసి మార్గనిర్దేశం చేయనున్నారు. ఈ సందర్భంగా హిందూ సమ్మేళన నిర్వహణ సమితి కార్యదర్శి పెమ్మరాజు సత్య రామచంద్రరావు మాట్లాడుతూ.. హిందూ సమాజంలో చైతన్యం, ఐక్యత పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ఈ మహా యజ్ఞంలో పిఠాపురం పరిసర ప్రాంత ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా దొమ్మేటి వెంకట సుధాకర్ జన్మదిన వేడుకలు



**తణుకు డిసెంబర్ 26 (మనసులో మాట)..** తణుకు నియోజకవర్గ మాజీ మున్సిపల్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తణుకు నియోజకవర్గ శాసనసభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వంగవీటి మోహన రంగా సేవలు స్ఫూర్తిదాయకం

## - రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్

**కాజులూరు, (మనసులో మాట) డిసెంబర్ 26..** పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహన రంగా అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం వంగవీటి మోహన్ రంగ 37వ వర్ధంతి సందర్భంగా కాజులూరు మండలం జగన్నాథగిరిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, పేదల హక్కుల కోసం రంగా చేసిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల కోసం పనిచేయడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. వంగవీటి మోహన రంగా ఒక వ్యక్తి కాదని ఒక ఉద్యమమని, అన్యాయానికి ఎదురొడ్డి నిలబడి, పేదల పక్షాన నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసి వైస్ చైర్మన్ దడాల నాగార్జున, ఆర్యభట్టం సహకార సంఘం అధ్యక్షుడు కోట తాతబ్బాయి, వల్లు అర్జునరావు, వనుం వీరబ్రహ్మం, సిరిపురం డిసి పేపకాయల బాబ్జి, రెడ్డి శేషారావు, యా ళ్ల సత్తిబాబు, యాళ్ళ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల సంక్షేమానికి కృషి



**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 26 :** సేవా, సంక్షేమ లక్ష్యాలతో పిఠాపురం యాదవ సేవ సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పిఠాపురం పట్టణంలోని స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన సమావేశంలో సంఘ నిర్వహణ కోసం కమిటీని ఎన్నుకున్నట్లు వెల్లడించారు.

ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడిగా ఈగల కొండబాబు, అధ్యక్షుడిగా గింజాల రామకృష్ణను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కౌన్సిలర్ మఠం లోవరాజు , ప్రధాన కార్యదర్శిగా కుండల నాగ సురేష్ కుమార్, కోశాధికారిగా కొల్లుబోయిన దుర్గా ప్రసాద్‌ను నియమించారు. సహాయ కార్యదర్శులుగా కొల్లు అప్పలరాజు, గింజాల నాని, మొల్లి శివ శంకర్ ప్రసాద్‌లను ఎంపిక చేశారు.

గౌరవ సలహాదారుడిగా ఈగల త్రిమూర్తులను నియమించగా, యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులుగా మఠం సతీష్, కొయ్యన ఫణీంద్రలను ఎన్నుకున్నారు. అలాగే పలువురు కమిటీ సభ్యులు సంఘ బాధ్యతలు స్వీకరించారు.

ఈ సమావేశంలో సంఘ లక్ష్యాలు, రాబోయే కార్యాచరణపై చర్చించామని, రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు, పేదల సంక్షేమం, విద్యా సహాయం, సామాజిక ఐక్యతను పెంపొందించే కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు, పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# గోకవరం హై స్కూల్లో వీర బాల దివస్

## గోకవరం మండల బిజెపి అధ్యక్షులు ఇనకోటి





**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 26 :** కాకినాడ జిల్లా బిక్కిని విశ్వేశ్వర రావు ఆదేశాల మేరకు వీర బాల దివస్ కార్యక్రమం జిల్లా ఇన్చార్జ్ కుండ్ల సాయిరాం సూచనలతో మండల కేంద్రమైన గోకవరంలోని దాసరి చిన్నధర్మరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 500 మంది విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో గోకవరం మండల బిజెపి అధ్యక్షుడు ఇనకోటి బాపన్న దొర ఆధ్వర్యంలో విశ్వనాథపల్లి శ్రీనివాసరాజు ప్రధాన వక్తగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట మంగరాజు, వెంకట రెడ్డి, హై స్కూల్ కమిటీ చైర్మన్ బీరం రత్నాజీ, కమిటీ మెంబర్ చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, బిజెపి నాయకులు కటకం బూరేశ్వర రావు, కర్రిబండి నరసింహారావు, శివబాల, ప్రసాద్, హరిబాబు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# సాంస్కృతిక రాజధానిలో కళాకారులే లేరా?!

- రాజమహేంద్రవరం కళాకారులకు గుర్తింపేది? - ప్రోత్సాహమేది?
- రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే కళాకారులతో పాటు స్థానికులకు కూడా అవకాశం ఇస్తే తప్పేంటి?
- 'ఏ ఇయర్ ఎండింగ్ సెలబ్రేషన్స్' పై నగర వాసుల అసంతృప్తి
- అధికారులు, నిర్వాహకులు.. ఆలోచించాలి..




**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 26:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజమహేంద్రవరం నగరానికి ఒక ప్రత్యేకత ఉంది. చారిత్రక నగరంగా. సాహిత్య నగరంగా. అంతకు మించి 'సాంస్కృతిక రాజధాని'గా. కళలకు, కళామతల్లి ముద్దు బిడ్డలకు పుట్టినిల్లుగా రాజమహేంద్రవరం ఎంతో ప్రసిద్ధి గాంచింది. అటువంటిది.. రాష్ట్ర ప్రభుత్వం ఏ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినా.. బయట ప్రాంతాల నుంచి కళాకారులను తీసుకు వస్తారే కానీ..స్థానికంగా ఉన్న కళాకారులను ఎందుకు ప్రోత్సహించరో ఎప్పటికీ అర్థం కాని ప్రశ్న. రాజమహేంద్రవరం నగరానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖ కళాకారులను తీసుకు వచ్చి, ప్రదర్శనలు ఇప్పించడం తప్పులేదు. దానినెవరూ తప్పుబట్టడం లేదు. ప్రముఖ కళాకారులను నగర వాసులు చూసే భాగ్యం కల్పించడం సంతోషమే. కాకపోతే.. నగరంలో ఉన్న కళాకారులను కూడా అదే విధంగా ప్రోత్సహించాల్సిన బాధ్యత అధికారులు, పాలకులపై ఎంతైనా ఉంది. నగరంలోనే కాదు..తూర్పు గోదావరి జిల్లాలో మధుర గాయకులు ఘంటసాల, ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం, పీ సుశీల, ఎస్పీ శైలజలు ఎందరో ఉన్నారు. అలాగే నటనలో ఆరితేరిన రంగస్థల కళాకారులూ ఉన్నారు. ఇంద్రజాల కళలో పీసీ సర్కార్ ను తలపించే స్టిక్ మనోహర్, చింతా శ్యామ్, సాంప్రదాయ నాట్య రంగంలో ఉద్దండులైన నాట్యాచార్యులు చాలా మందే ఉన్నారు.

అటువంటి కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలతో నగరానికి మరింత శోభ, గుర్తింపు తీసుకువచ్చేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**సంగీత-నృత్య సంబరాలు - 2025**

సంవత్సరాంత సాంస్కృతిక వేడుకలు ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి (విజయవాడ), ఆంధ్రప్రదేశ్ సచివాలయ సాంస్కృతిక సంస్థ (అమరావతి) ఆధ్వర్యంలో, విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల, (రాజమహేంద్రవరం), "రాకా" సాంస్కృతిక సంస్థ, (రాజమహేంద్రవరం) సంయుక్త నిర్వహణలో "ఏ ఇయర్ ఎండింగ్ సెలబ్రేషన్" %-% సంగీత, నృత్య సంబరాలు %-% 2025" కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పసుమర్తి శ్రీనివాస శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీవెంకటేశ్వర ఆనం కళాకేంద్రం లో నేడు (శనివారం) సాయంత్రం 5 గంటల నుండి కూచిపూడి నృత్యం, జానపద నృత్యాలు, అలాగే "నాటి నుండి నేటి వరకు సినీ సంగీతం" అనే శీర్షికతో ప్రత్యేక సంగీత కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం (బొమ్మూరు) డాక్టర్ డీ మునిరత్నం నాయుడు,

ప్రత్యేక అతిథిగా రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా, రాజమహేంద్రవరం "రాకా" సాంస్కృతిక సంస్థ ప్రధాన కార్యదర్శి జీవీ రమణ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సాంస్కృతిక సంబరాలకు నగర ప్రజలు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

**పాల్గొనే కళాకారులు..**

సినీ సంగీత విభావరిలో గాయకులు స్వర్ణరాజ్ (హైదరాబాదు), నాగ మునయ్య (అనంతపురం), డీపీ (విజయవాడ), పీ శివలీల (విజయవాడ), సాయి శ్రీచరణ్ (హైదరాబాదు), సాయి వల్లి శివాని (హైదరాబాదు). కూచిపూడి నృత్యం కే స్వప్న (రాజమహేంద్రవరం). కార్యక్రమానికి వ్యాఖ్యాతగా విష్ణుప్రియ వ్యవహరిస్తారని నిర్వాహకులు తెలిపారు. నగరానికి చెందిన నృత్య కళాకారిణి కే స్వప్నను ఎంపిక చేయడం సంతోషం. అదే మాదిరిగా ఎంతో మంది గాయనీ గాయకులు రాజమహేంద్రవరంలో ఉన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో అయితే మట్టిలో మాణిక్యాలు చాలామందే ఉన్నారు. వారిని ప్రోత్సహిస్తే రాజమహేంద్రవరం ఘనకీర్తి, కళాకారుల ప్రతిభకు తగిన గౌరవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి సత్కరించినట్టు ఉండేదని నగర వాసుల అభిప్రాయం. ఇకపైనైనా స్థానిక కళాకారులకు తగిన గుర్తింపు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట పెన్నిధి



**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 26:** పిఠాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. మల్లాం, ఎల్.ఎన్.పురం, కోలంక, ఎఫ్.కె. పాలెం, నవఖండ్రవాడ గ్రామాల్లో పర్యటించిన ఆయన, అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు కార్యకర్తలకు, బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వారి ఇళ్ల వద్దకే వెళ్లి అందజేశారు. ఈ పర్యటనలో భాగంగా వర్మ మాజీ ఎంపీపీ సభ్యులు మలిరెడ్డి వెంకటరమణ ను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సుమారు 8 లక్షల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఎఫ్.కె.పాలెం గ్రామానికి చెందిన ఎద్దు సత్యం, నల్లా శివ, నూకతట్ల అశోక్ లకి,కోలంక గ్రామానికి చెందిన ఈర్ల నవిత, మిరియాల ఏసుబాబు, మొగిలి నాగసత్యనారాయణ లకి నవఖండ్రవాడ కి చెందిన మేడపాటి సత్యవతి ఎల్.ఎన్.పురం గ్రామ నివాసి చదరం గీతలకి స్వయంగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ.. "ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక సంజీవనిలా అండగా నిలుస్తోందన్నారు. నిరుపేదల ప్రాణ రక్షణ కోసం ఈ నిధి ఎంతో దోహదపడుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో నెరవేరుస్తుంది" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తామరాడ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్



**కిర్లంపూడి (మనసులోమాట) డిసెంబరు 25 ...** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో క్రైస్ట్ ప్రేయర్ హౌస్ నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో సంఘం ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా పాల్గొన్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా రమేష్ కు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.అనంతరం సంఘం ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన రమేష్ కు సంఘం సభ్యులు పాస్టర్ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ యేసు జన్మించిన ఈ శుభదినం రోజున మీ కుటుంబంలో అందరికీ ఆరోగ్యం,ఆనందం కలగాలని కోరుకుంటూ, క్రీస్తు వల్ల మీకు దీర్ఘాయువు కలగాలని, మీరు మరింత సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నామని అందరికి క్రిష్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట అయ్యన్న, ఎంపీటీసీ గోకేడ రాజా, గోకేడ ప్రసాద్, ఆరిస సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి

## - సీనియర్ జనసేన నాయకుడు అన్యం శ్రీరామచంద్రమూర్తి



**కాజులూరు (మనసులో మాట) డిసెంబర్ 26..** సమాజంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన నాయకులలో వంగవీటి పేరు చిరస్థాయిగా నిలిచిపోయిందని సీనియర్ జనసేన నాయకుడు అన్యం శ్రీరామచంద్ర మూర్తి పేర్కొన్నారు. శుక్రవారం వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన కాజులూరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ వంగవీటి తన రాజకీయ జీవితం మొత్తం పేదల సమస్యల పరిష్కారానికే అంకితం చేశారని ఆయన అన్నారు. అన్యాయం, దోపిడీకి గురవుతున్న వర్గాలకు అండగా నిలబడి ధైర్యంగా ప్రశ్నించిన నాయకుడు వంగవీటని కొనియాడారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ప్రజల మధ్యే ఉండి వారి కష్టసుఖాలను పంచుకున్న నాయకుడు వంగవీటి అని అన్యం శ్రీరామచంద్రమూర్తి చెప్పారు. అధికారమో పదవుల కోసమో కాకుండా ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాలు చేసిన వ్యక్తి ఆయనని పేర్కొన్నారు. అందుకే వంగవీటి ప్రజల హృదయాల్లో ఆశాజ్యోతిగా నిలిచారని అన్నారు.

నేటి రాజకీయాల్లో కూడా వంగవీటి ఆశయాలు, ఆలోచనలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో సమానత్వం, న్యాయం, అభివృద్ధి సాధించాలంటే ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. యువత వంగవీటి జీవితం నుంచి ప్రేరణ పొందాలని సూచించారు. వంగవీటి బడుగు బలహీన వర్గాలకు వెలుగునిచ్చిన నాయకుడిగా ఎప్పటికీ గుర్తుండిపోతారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని సీనియర్ జనసేన నాయకుడు అన్యం శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సహకార సంఘం అధ్యక్షుడు యాళ్ల వెంకటరమణ , నీటి సంఘం అధ్యక్షుడు యాళ్ల సత్యనారాయణ , వేణుగోపాలస్వామి ఆలయ అధ్యక్షుడు పుల్లేపు వెంకటరత్నం, యాళ్ల రవి ,విద్య కమిటీ చైర్మన్ పెంటపాటి పెద్దరాజు ,చోడిశెట్టి శ్రీనివాస్ , పడాల పాండురంగ, బందారు సత్తిబాబు, రంగా అభిమానులు పాల్గొన్నారు.



# ప్రతి గ్రామానికి త్రాగునీటి సదుపాయం

**తణుకు డిసెంబర్ 26( మనసులో మాట )..** తణుకు నియోజకవర్గంలోని ఇరగవరం మండలం కత్తవపాడు గ్రామంలో అమరజీవి జలధార - జల్ జీవన్ మిషన్ వాటర్ ట్యాంక్ భూమి పూజ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ శాసనసభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు .జలమే జీవం అంటూ ప్రతీ ఒక్క గ్రామానికి తాగునీటి సదుపాయం కల్పించాలి అనే గొప్ప ఉద్దేశంతో ఈ మిషన్ ప్రారంభమవగా, మనం సైతం ఈ కార్యక్రమంలో పాల్గొని మన తాగునీటి కష్టాలను దూరం చేసుకుందాం. ప్రజల ఆరోగ్యానికి, శ్రేయస్సుకు మన ప్రభుత్వం ఇచ్చే ప్రాముఖ్యత ఇటువంటి కార్యక్రమాల ద్వారా తెలుస్తుంది అని ఎమ్మెల్యే ఆరమిల్లి రాధాకృష్ణ అన్నారు.

## గండేపల్లి ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో

# నవీన్ కు ఘన సత్కారం



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబర్ 26..** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన శుభ సందర్భంగా గండేపల్లి ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన జ్యోతుల నవీన్ కు మరోసారి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన శుభ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆర్యవైశ్యులను గుర్తించి ఎప్పటికప్పుడు మాకు మంచి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వర్రావు (కొండబాబు) మండవిల్లి వెంకన్న బాబు, జల్లూరి ప్రదీప్, వాకచర్ల నాగేశ్వరరావు, మాతంశెట్టి రాము, కటకం రాంబాబు, ఎక్కి శెట్టి అప్పారావు, సత్యవరపు సత్యనారాయణ, మామిడిపాక వెంకటరత్నం, సత్య వరపు ప్రసాద్, వాకచర్ల గోపి,కటకం వెంకటరమణ పాల్గొన్నారు.

# రౌతులపూడి లో అగ్ని ప్రమాదం



**రౌతులపూడి, (మనసులో మాట)డిసెంబర్ :** మండలంలోని రౌతులపూడి గ్రామంలో సినిమా హాల్ సెంటర్ దగ్గర చెప్పులు షాపు అగ్ని ప్రమాదానికి గురిందని స్థానికులు చెబుతున్నారు వారు తెలిపిన వివరాల ప్రకారం మోర్తా ఆనందరావు కుటుంబం కొన్ని సంవత్సరంలుగా చెప్పులు కుట్టుకుంటూ జీవం సాగిస్తున్నారు. ఇటీవల ఆనందరావు మృతి చెందడంతో ఆ వృత్తిని భార్య కొనసాగిస్తూ పిల్లల్ని సాకుతుంది. ఈరోజు మధ్యాహ్న సమయంలో దగ్గర లో ఉన్న కాలి స్థలంలో చెత్త ను అగ్గి పెట్టగా దాని నుండి నిప్పు రవ్వలు ఇంటి మీద పడి ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు చెబుతున్నారు. ఈ అగ్ని ప్రమాదంలో బాధితులు సర్వం కోల్పోయారని స్థానికులు చెబుతున్నారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఇట్టంశెట్టి అశోక్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వీళ్ళకి ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూస్తానని బాధితులకు మాటిచ్చారు.

# నూతన సంవత్సర వేడుకల్లో' మద్యం వద్దు బ్రో

- మేలుకో యువత మద్యంతో ఇల్లు, ఒళ్ళు గుల్ల చేసుకోక!
- జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మద్యం వల్ల కలిగే దుష్పరిమాణాలపై సైకిల్ ర్యాలీ




**పిఠాపురం మనసులో మాట డిసెంబరు 26:** మద్యం మత్తులో యువత జీవితాలు చిత్తుకాకుండా చూడాలని కోరుతూ మద్యపానం వ్యతిరేక ప్రచార కమిటీ, జన విజ్ఞాన వేదిక , ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం పట్టణంలో స్థానిక ఉప్పాడ సెంటర్ లో ర్యాలీ కార్యక్రమాన్ని జనవిజ్ఞాన వేదిక నాయకులు కొమనాపల్లి అప్పారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మద్యం వద్దు ఆరోగ్యం ముద్దు , బెల్టు షాపులు ,మద్యం (సారాయి) నిర్మూలించా లని నినాదాలు చేశారు. అనంతరం ఈ ప్రచార జాత పిఠాపురం టౌన్ కోటగుమ్మం సెంటర్, మున్సిపల్ సెంటర్ మీదుగా నర్సింగపురం, జాములపల్లి, గోకివాడ , జగపతిరాజపురం, పి. తిమ్మాపురం, పి. రాయవరం, రాపర్తి, భోగాపురం, పత్తిపాడు మీదగా గొల్లప్రోలు మండలం గొల్లప్రోలు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ముగించడం జరిగింది .ఈ జాతాను ఉద్దేశించి మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్. సూర్యనారాయణ జెవివి జిల్లా నాయకులు యు. సత్యనారాయణ వి. ఎస్. రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో బెల్ట్ షాపులు మద్యం( సారా) ఏరులై పారుతుందని యువకులు మత్తుకు బానిసై విద్యకు దూరమై చెడు మార్గంలో పడు న్నారని అన్నారు .మహిళలు తమ భర్తలను కోల్పోయి కుటుంబాలు అనేకం ఉన్నాయని అన్నారు. వారి పరిస్థితి అత్యంత దయనీయ పరిస్థితులు ఉన్నాయని అన్నారు.మండలంలో ఈ సైకిల్ ప్రసార జాత ముఖ్య ఉద్దేశమని గ్రామాల్లో ప్రజలను సమీకరించి ఆరోగ్యంపై చైతన్యం కలిగించడం అట్లాగే నూతన సంవత్సరం మద్యంతో స్వాగతించవద్దు అనే నినాదంతో ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు ,ఈ జాత కు గ్రామాల మహిళలు స్వాగతం పలుకుతూ దారి పొడవునా స్త్రీలు బాధితులు తమ బాధలను మద్యం, సారా వల్ల పడతున్న ఇబ్బందులను కన్నీటి పర్యంతమై మహిళలు వ్యక్త పరిచారని అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కే సింహాచలం, కరణం విశ్వనాథం, జి . ఎస్. భాస్కరాచార్యులు వి. సూర్యనారాయణ, సిహెచ్ సతీష్ అల్లం పాపరావు,పిల్లి శ్రీను, కే రాజు, మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ నాయకులు నేమిశెట్టి గంగబాబు వి. తలుపులయ్య ,వి. డేవిడ్ ,ఎల్ . ఫిలిప్, వి. ఏసమ్మ, వి. యేసు బాబు, తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శనివారం 27 డిసెంబర్ 2025


# ధర్మం కోసం ప్రాణత్యాగం చేసిన వీర్ బాలలు నేటి తరానికి ఆదర్శం

**- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు**



**ధర్మవరం డిసెంబర్ 26 (మనసులో మాట)..** చరిత్రలోనే అత్యంత సాహసోపేతమైన ఆత్మత్యాగానికి ప్రతీకగా నిలిచిన 'వీర్ బాల్ దివస్' కార్యక్రమాన్ని పట్టణంలోని మున్సిపల్ ఎస్సీఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ గురు గోవింద్ సింగ్ జీ సాహిబ్జాదాలైన బాబా జోరావర్ సింగ్, బాబా ఫతేహ్ సింగ్ లు అత్యంత చిన్న వయసులోనే మొఘల్ పాలకులు చేసిన అమానుష ఒత్తిళ్లను ధిక్కరించి, మతాంతరం చేయకుండా ధర్మం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడిన వారి ధైర్యం ప్రపంచ చరిత్రలోనే అరుదైనదని తెలిపారు. ప్రాణాలను కాపాడుకోవడం కంటే ధర్మాన్ని కాపాడుకోవడమే గొప్పదని వారు తమ ఆచరణతో చూపించారని అన్నారు. అత్యంత కఠిన పరిస్థితుల్లోనూ భయానికి తావు ఇవ్వకుండా సత్యం, న్యాయం, ధర్మం వైపు నిలబడి వీర్ బాలలు చూపిన సాహసం భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటుతుందని తెలిపారు. వారి త్యాగం కేవలం ఒక చారిత్రక ఘట్టం మాత్రమే కాకుండా, ప్రతి భారతీయుడి హృదయంలో దేశభక్తి, ధైర్యం, త్యాగ భావనను నాటే శాశ్వత ఆదర్శమని వారు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆదినారాయణ, విజయ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేష్, ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, తాడిమర్రి మండల అధ్యక్షులు దేవర రాము, చంద్రమౌళి, మైనార్టీ నాయకులు నబి రసూల్, బోయ నరసింహులు, వడ్డే శీనా, జింకా ప్రవీణ్, నాగభూషణ, శారదమ్మ, బీరే విజయలక్ష్మి, సాకే రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయానికి వచ్చే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలి

**- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్**

**- ఆకస్మికంగా పోతుకుంట గ్రామ సచివాలయం తనిఖీ**

ధర్మవరం, డిసెంబరు 26 (మనసులో మాట) సచివాలయానికి వచ్చే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ సచివాలయ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ధర్మవరం మండల పరిధిలోని పోతుకుంట గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, ఉద్యోగుల మూవ్మెంట్ రిజిస్టర్, వివిధ సంక్షేమ పథకాల ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అర్హుల, అనర్హుల జాబితా, ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదిక తదితర రికార్డులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ...సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు. ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, సచివాలయానికి వచ్చే సర్వీసులను జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, తహసిల్దార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 31నే గ్రామాలలో పెన్షన్ పంపిణీ

**- ఎంపీడీవో సాయి మనోహర్**

**ధర్మవరం డిసెంబర్ 26 (మనసులో మాట)** మండల పరిధిలోని 14 పంచాయితీలలో పెన్షన్దారులకు డిసెంబర్ 31వ తేదీనే పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 14 గ్రామపంచాయతీలలో 6,726 మంది పెన్షన్ దారులకు రూ. 2కోట్ల 97 లక్షల 69 వేల రూపాయలను పెన్షన్ దారులకు పంపిణీ చేస్తామని తెలిపారు. ఇప్పటికే సచివాలయ ఉద్యోగులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పెన్షన్ తీసుకునేవారు ఎవరూ కూడా అధికారులకు, సిబ్బంది కి లంచం ఇవ్వరాదని తెలిపారు. అలా ఎవరైనా అడిగినచో మాకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఒకే రోజున పెన్షన్లు ఇంటి వద్దకే పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. కావున పెన్షన్ దారులు తమ ఇంటి వద్దనే ఉండి పెన్షన్ ఇచ్చు సిబ్బందికి సహకరించాలని తెలిపారు.

## ఘనంగా జరిగిన వీరబాల దివాస్

**- ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి**



**ధర్మవరం డిసెంబర్ 26 (మనసులో మాట)..** పట్టణంలోని స్థానిక కె హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు , విద్యార్థుల నడుమ వీర బాల దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ గురు గోవింద్ సింగ్ కుమారులు "సాహిబ్ జాదీలు" అయిన బాబా జోరావర్ సింగ్ మరియు బాబా ఫతే సింగ్ జ్ఞాపకార్థం వీర్ బాల దివస్ నిర్వహించడం జరుగుతోంది అని తెలిపారు. వీరిద్దరి అసాధారణ మైన ధైర్యం, అత్యున్నత మైన త్యాగం విద్యార్థి లోకానికి తెలియచేసి అవగాహన కల్పించే ఉద్దేశం తోపాటు భారతదేశ చరిత్ర లోని యువ వీరుల అజేయమైన త్యాగాలనీ, పరాక్రమాన్ని,గౌరవించడం, స్మరించడం లక్ష్యంగా భారత్ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రజల భాగ స్వామ్యం తో న్యూడిల్లీ లోని భారత మండపంలో ప్రతిష్టాత్మక తలపెడుతుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ఎస్. షమీఉల్లా, ఎ కిరణ్ కుమార్,యం భువనేశ్వరి యం. పుష్పావతి , యం సరస్వతి, జి .మీనా, బి. అనంద్ తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలి

**- ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్**



**ధర్మవరం, డిసెంబరు 26 (మనసులో మాట)..** జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24-7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా. శుక్రవారం ధర్మవరం పట్టణం మార్కెట్ యార్డ్ లో ఉన్న ఈవీఎం గోదామును రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాము లోపల భద్రపరిచిన ఆయా ఈవీఎం యంత్రాల బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, తాసిల్దార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలి..

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక్కం మధుసూదన్ రెడ్డి**



**ధర్మవరం డిసెంబర్ 26 (మనసులో మాట)..** ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకుంటే జీవితం సుఖమంతం అవుతుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలోని అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులను కూడా స్వీకరించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధి కోసం ఒక లక్ష రూపాయలను విరాళంగా గురుస్వామి విజయ కుమారికి అందజేశారు. అనంతరం స్వాములకు భక్తిశ్రద్ధలతో వారు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప మాలధారణ భక్తాదులు పాల్గొన్నారు.

## కమ్మగుట్టపల్లిలోని శ్రీ లక్ష్మి నరసింహ ఆలయానికి కి కంచి పీఠాధిపతిని ఆహ్వానించిన పలమనేరు శాసన సభ్యులు,మాజీ మంత్రి మర్యులు అమర్నాథ్ రెడ్డి



**పలమనేరు డిసెంబర్ 26( మనసులో మాట):** చిత్తూరు జిల్లాపూతలపట్టు మండలం, కమ్మగుట్టపల్లె గ్రామంలో చోళ రాజులచే నిర్మిచబడి. మహ్మదీయునవాబులు ధ్వంసం చేసినట్లు ఆనవాళ్లు కలిగిన లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం పచ్చని ప్రకృతి, ఎత్తైన గుట్ట, పెద్ద చెరువు నుంచి పారే నీటి ప్రవాహం నడుమ సుందరమైన ప్రదేశంలో వెలసింది ఆలయానికి సమీపంలో గుట్టపై ఉన్న ఇనుప స్థంభం పై ఆలయ శాసనాలు గుర్తించారు అనుభందంగా పెద్ద బండరాతిపై చెక్కిన ఆంజనేయస్వామి విగ్రహం తో కూడిన దేవాలయం కలదు 30 ఏళ్ల క్రితం వరకు పాడుబడిన రీతిలో ఉన్న ఈ ఆలయాన్ని 1995లో గ్రామస్థులు అందరూ కలసి ఆలయ జీర్ణోద్ధరణ చేసి పూర్తిగా రాతి కట్టడంతోనే పునర్మించారు ఆ సమయంలో తవ్వకాలలోబండ రాళ్లను తొలగిస్తుండగా లక్ష్మీ సమేత నరసింహ స్వామి విగ్రహం. ద్వార పాలకులుఇతర విగ్రహాలు లభించాయి 2013లో హైదరాబాద్ కు చెందిన హనుమంతరావు అనే బ్రాహ్మణుడికి కలలో ఈ ఆలయం కనపడింది అని వెతుక్కుంటూ గ్రామానికి వచ్చి హనుమంత రావు అనే వ్యక్తి గ్రామంలోనే ఉంటూ పూజా కార్యక్రమాలు ఆలయ అభివృద్ధి పనులు చేపట్టారు. గ్రామస్తుల సహకారంతో దాతల సహకారంతో సుమారు కోటి రూపాయలు ఖర్చు చేసి చేసి అద్భుతంగా ఆలయాన్ని తీర్చి దిద్దారు ఇటీవల గ్రామస్తులచే ఆలయ కమిటీ ఏర్పాటు చేసి గ్రామస్తులచే నిత్య పూజలు, ప్రతి శనివారం ప్రత్యేక అభిషేకాల నిర్వహణ చేస్తున్నారు ఆలయంలో తిరుమల తరహా వైకుంఠ ద్వారం ఏర్పాటు చేశారు వైకుంఠ దర్శనం వేలాది మంది భక్తులు దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. చిత్తూరు జిల్లా లో ఉన్న ఏకైక లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఇదే కావడం విశేషం ఆలయం యొక్క నిర్మాణం విశిష్టతలు తెలిపిన పిమ్మట స్వయంగా తాను వచ్చి దర్శనం చేసుకుంటానని తెలిపిన కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతీ ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి, అలయ కమోటీ చైర్మన్ జయబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టీ ఎన్ టీ యు సి కార్యదర్శి యువరాజ్ నాయుడు,కమ్మగుట్టపల్లి కి చెందిన గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి ఉజ్వల్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**- ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణి చేసిన ఎమ్మెల్యే**



**పలమనేరు డిసెంబర్ 26( మనసులో మాట):** ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకం ద్వారా పేదలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్ లను పంపిణీ చేస్తున్న అవకాశాన్ని లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు తహసిల్దార్ కార్యాలయంలో పీ.ఎం.యూవై ద్వారా పలమనేరు పట్టణ, మండల పరిధిలోని 117 మంది లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా ఉచిత గ్యాస్ సిలిండర్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణతో పాటు మహిళలకు కష్టం కలగకూడదనే ఉద్దేశంతో చంద్రబాబు దీపం పథకాన్ని తీసుకొచ్చారన్నారు. కూటమీ ప్రభుత్వం ఏర్పడ్డాక దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇక ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకం ద్వారా అందించే గ్యాస్ కనెక్షన్ ను ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులతోపాటు తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు అర్హులని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు ఇన్వనాథన్, మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణారెడ్డి, బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ,తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం గౌడు, నాగరాజు రెడ్డి, వెంకట ముని రెడ్డి, పెద్దబ్బ, జగదీష్ నాయుడు, వెంకటరత్నం, సెల్వరాజ్, రామచంద్ర నాయుడు, గిరి,నదీం, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో ఉద్యోగాల కల్పన



**పలమనేరు డిసెంబర్ 26( మనసులో మాట) :** పట్టణ సమీపంలోని శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉదయం యువతీ యువకులకు మెగా జాబ్ మేళా ను కరస్పాండెంట్ ఇంటి మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో ప్రముఖ 20 కంపెనీలు ప్రతినిధులు హాజరైనారు. ఇందులో యువతీ యువకులు 220 మంది ఉద్యోగాలకు హాజరు కాగా ఇందులో 77 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఇంకను 30 మందిని ఎంపిక చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ విద్యా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటరమణ మాట్లాడుతూ... పలమనేరు పట్టణంలో ఉన్న శ్రీ విద్యా డిగ్రీ కళాశాల యాజమాన్యం ఎంతో ప్రతిష్టాత్మకంగా తమ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగం కల్పించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని వారు తెలిపారు. చెన్నై బెంగళూరు హైదరాబాద్ వంటి పెద్ద నగరాలకు వెళ్లకుండా తమ కళాశాల ప్రాంగణంలోనే కంపెనీ ప్రతినిధులను ఇక్కడికే పిలిపించి జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే తమ కళాశాలలో ఎంతోమంది చదువుకొని ఉద్యోగాలు సంపాదించారని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా శ్రీ విద్యా డిగ్రీ కళాశాల యాజమాన్యం వివిధ కంపెనీ ప్రతినిధులతో సంప్రదించి ఉద్యోగాలు పొందుటకు తమ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు ఒక దృఢ సంకల్పంతో ఉద్యోగాలు తీసి వల్ల ఇవ్వవలెనే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హర్ష, కిరణ్, శివ, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## దంపెట్ల గ్రామంలో వాల్మీకి విగ్రహ స్థల వివాదం

# స్నేహపూర్వక పరిష్కారం

**బత్తలపల్లి, డిసెంబర్ 26 (మనసులో మాట)..** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం దంపెట్ల గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటు విషయంలో నెలకొన్న స్థల వివాదం గ్రామ పెద్దల చొరవతో పాటు అధికారుల సమన్వయంతో స్నేహపూర్వకంగా పరిష్కారమైంది. పెద్దమ్మ గుడి ఆవరణ భాగంలో ఉన్న స్థలాన్ని విగ్రహ నిర్మాణానికి అందుబాటులో ఉంచుతూ గ్రామంలో ఐక్యతకు నాంది పలికారు.

వివాదం సమాచారాన్ని తెలుసుకున్న బత్తలపల్లి ఎమ్మార్వో శ్రీమతి స్వర్ణలత గారు స్వయంగా దంపెట్ల గ్రామానికి చేరుకుని గ్రామ పెద్దలు, ప్రముఖులు, స్థానికులతో సమావేశమై పరిస్థితిని సమీక్షించారు. అనంతరం పెద్దమ్మ గుడి ఆవరణంలో 8 అడుగుల వెడల్పు, 10 అడుగుల పొడవు కలిగిన స్థలాన్ని విగ్రహ స్థాపన కోసం అధికారికంగా నిర్ణయించారు.

ప్రతిపాదిత స్థలంపై గ్రామంలోని అన్ని వర్గాల పెద్దలు ఏకగ్రీవంగా అంగీకారం తెలిపారు. అధికారుల మధ్యవర్తిత్వంతో పాటు గ్రామ పెద్దల సహకారం వలన గ్రామంలో ఉద్రిక్తతకు కారణమైన వివాదం చల్లబడింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో స్వర్ణలత గ్రామీయుల ఐక్యతను అభినందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా ఇలాంటి సహకారం కొనసాగించాలని సూచించారు. స్థల వివాదం పరిష్కారంతో గ్రామంలో సామరస్య, స్నేహపూర్వక వాతావరణం నెలకొనగా, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# ముక్కోటి ఏకాదశి పండుగను విజయవంతం చేయండి..

**అడహాక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర్ ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు.**



**ధర్మవరం డిసెంబర్ 26 (మనసులో మాట)..** పట్టణంలోని బ్రాహ్మణి వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ఈనెల 30వ తేదీ ముక్కోటి ఏకాదశి వేడుకలను నిర్వహిస్తున్నట్లు, ఆలయ అడ్హక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర్ ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ద్వారా వేదమంత్రాల నడుమ అంగరంగ వైభవంగా పూజలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తాదులకు ఎటువంటి ఔషోకర్యము కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని వారు తెలిపారు. తదుపరి జనవరి 14వ తేదీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి శ్రీ గోదాదేవి వారల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ధర్మారం ఎమ్మెల్యే ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పార్లమెంట్ సభ్యులు పార్థసారధి, ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవం శాశ్వత దాతల జండా సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 31వ తేదీన వేకువ జామున రెండు గంటలకు ఉత్తర ద్వారా ప్రవేశము, మధ్యాహ్నం రెండున్నర గంటలకు దక్షిణ ద్వారా ప్రవేశం ఉంటుందని తెలిపారు. ఈనెల 31వ తేదీ శ్రీవారి గరుడోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముక్కోటి ఏకాదశి వేడుకలకు ఒక లక్ష రూపాయల నుండి 5వేల రూపాయల వరకు ఇచ్చిన దాతలకు ప్రత్యేక పూజలు కూడా నిర్వహించబడునని తెలిపారు. కావున ఈ వేడుకలకు అధిక సంఖ్యలో భక్తార్థులు పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సిఐటియు18 వ అఖిల భారత మహాసభలు

# జయప్రదం చేయండి



**ధర్మవరం డిసెంబర్ 26 (మనసులో మాట)..** సిఐటియు 18 వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు తెలిపారు. అనంతరం సిఐటియు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జీపు జాతా ద్వారా స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ప్రచారం చేశారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ డి.దిల్షాద్. జిల్లా సిఐటియు కార్యదర్శి సాంబశివ, మాట్లాడుతూ సిఐటియు అఖిల భారత మహాసభలు డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరిగే మహాసభలను జయప్రదం చేయాలన్నారు. సిఐటియు ఆలిండియా మహాసభలు ఆంధ్ర రాష్ట్రంలో మొదటిసారిగా జరుగుతున్నాయని, ఈ మహాసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ,ప్రజావ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని, ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోని కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, దేశంలోని కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, తీర్మానాలు చేయబోతున్నామన్నారు. జనవరి 4వ తేదీన విశాఖపట్నం మున్సిపల్ గ్రౌండ్ లో లక్షలాది మంది కార్మికులతో ర్యాలీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ ఆఫీస్ బేరర్స్ అయూబ్ ఖాన్. సాంబశివ, బాబ్ జాన్, పెదపల్లి బాబా, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్.వెంకటేష్. రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న. సిఐటియు నాయకులు ఎల్. ఆదినారాయణ. ట్రాన్స్పోర్ట్ రంగం పట్టణ నాయకులు. ఎస్. రఫీ. గోపాల్. పుల్లప్ప. షేక్ రఫీ. స్థానిక మున్సిపల్ సంఘం నాయకులు, మేకల బాబు. ముకుంద. ఓబులేసు. పుల్లన్న. పెద్దక్క. చెన్నకేశవులు. ప్రసాద్. తదితర కార్మికులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్‌కు నివాళి



**హైదరాబాద్, డిసెంబర్ 26:** మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మొదటి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ఘనంగా నివాళి అర్పించారు. మన్మోహన్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జూబ్లీ హిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి సీఎం తదితరులు నివాళులు అర్పించారు. ఈ క్రయక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డిలు ఉన్నారు.




## జీహెచ్ఎంసీ పునర్విభజన
# ప్రక్రియ పూర్తి

### డీలిమిటేషన్‌కు తుది నోటిఫికేషన్ విడుదల

**జీహెచ్ఎంసీ డీలిమిటేషన్‌కు సంబంధించి ప్రభుత్వం తుది నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నూతన సంస్కరణల ప్రకారం భాగ్యనగరంలో ప్రస్తుతం ఉన్న 150 డివిజన్ల సంఖ్యను ఏకంగా 300కు పెంచుతూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది.**

**హైదరాబాద్, డిసెంబర్ 26:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పాలనా యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత కీలకమైన పునర్విభజన ప్రక్రియను పూర్తి చేసింది. పెరుగుతున్న నగర జనాభాకు అనుగుణంగా పౌర సేవలను వేగవంతం చేసే ఉద్దేశంతో జిహెచ్ఎంసి డీలిమిటేషన్‌కు సంబంధించి ప్రభుత్వం తుది నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నూతన సంస్కరణల ప్రకారం భాగ్యనగరంలో ప్రస్తుతం ఉన్న 150 డివిజన్ల సంఖ్యను ఏకంగా 300కు పెంచుతూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. కేవలం డివిజన్ల సంఖ్యనే కాకుండా, పాలనా సౌలభ్యం కోసం ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 12కు , 30 సర్కిళ్లను 60కి పెంచుతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ మార్పుల వల్ల ఉప్పల్, కుత్బుల్లాపూర్, మల్కాజగిరి, శంషాబాద్, గోల్కొండ , రాజేంద్రనగర్ ప్రాంతాలు కొత్త జోన్లుగా ఏర్పడ్డాయి. ఈ ప్రక్రియలో భాగంగా వార్డు స్థాయి కార్యాలయాల్లో కొత్త సర్కిల్ కార్యాలయాలు, ప్రస్తుత సర్కిల్ కార్యాలయాల్లో జోనల్ కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. ఈ పునర్విభజన పక్రియ అత్యంత పారదర్శకంగా సాగిందని, ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత ప్రజల నుండి సుమారు 6,000కు పైగా అభ్యంతరాలు రాగా, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే ఈ తుది నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. నూతనంగా ఏర్పాటైన 12 జోన్లకు పాలనా సారథులుగా ప్రభుత్వం సమర్థులైన అధికారులను కమిషనర్లుగా నియమించింది. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా హేమంత్ సహదేవరావు, కూకట్‌పల్లికి అపూర్వ చౌహాన్, కుత్బుల్లాపూర్‌కు సందీప్ సుల్తానియా బాధ్యతలు స్వీకరించనున్నారు. అదేవిధంగా చార్మినార్ జోన్‌కు ఎస్. శ్రీనివాస్ రెడ్డి, మల్కాజగిరికి సంచిత్ గంగ్వార్, ఎల్బీ నగర్‌కు హేమంత్ కేశవ్ పాటిల్ నియమితులయ్యారు. ఉప్పల్ జోనల్ కమిషనర్‌గా రాధిక గుప్త, సికింద్రాబాద్‌కు రవికిరణ్, గోల్కొండ జోన్‌కు ముకుంద రెడ్డిను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విప్లవాత్మక మార్పుల ద్వారా నగర పాలన నేరుగా ప్రజల ముంగిటకే వెళ్తుందని, మౌలిక సదుపాయాల కల్పన ,ల పరిష్కారంలో గతంలో ఎన్నడూ లేని విధంగా వేగం పుంజుకుంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మళ్లీ ఉద్యమం

## ప్రభుత్వంపై కేసీఆర్ సమరశంఖం

- నిధులు, నీళ్లు, నియామకాలపై మరోమారు జంగ్
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ బహిరంగ సభలు
- పాలమూరు-రంగారెడ్డికి అన్యాయంపై నిలదీసే యత్నం
- మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల ముఖ్య నేతలతో సమీక్ష



**గజ్వేల్, డిసెంబర్ 26:** పాలమూరు– రంగారె డ్డి ఎత్తిపోతల పథకం విషయంలో తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై బీ ఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు సమరశంఖం పూరించారు. గత అసెంబ్లీ ఎన్నిక ల్లో గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ ఆశించిన ఫలితాలను సాధించలేకపోయిన నేపథ్యంలో, మళ్లీ 'నీళ్ల–నిధులు–నియామకాలు' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ కృతనిశ్చయంతో ఉన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా నుంచే సమరం పూరించాలని చూస్తున్నట్లుగా తెలుస్తోంది. శుక్రవారం ఎర్రవల్లిలోని తన నివాసంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల ముఖ్య నేతలతో ఆయన సుదీర్ఘంగా సమావేశమై పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ఖరారు చేశారు. ప్రధానంగా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ నీటి కేటాయింపు లకు అంగీకరించడం ద్వారా దక్షిణ తెలం గాణ రైతాంగానికి తీరని అన్యాయం చేస్తోందని కేసీఆర్ మండిపడ్డారు. ఈ అన్యాయాన్ని ఎండగట్టడమే కాకుండా, క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపరచడానికి భారీ బహిరంగ సభలను నిర్వహిం చాలని నిర్ణయించారు. పరిగిలో ఒక సభను, నల్గొండ జిల్లాలోని దేవర కొండ లేదా కొండమల్లేపల్లిలో రెండో సభను, మహబూ బ్‌నగర్ జిల్లాలో అత్యంత భారీ స్థాయిలో మూడో సభను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.





# మహా జాతర నిర్మాణ పనులు
# ఒక మైలురాయి

## కనీవినీ ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మ మహా జాతర



- శాశ్వతంగా 200 ఏళ్లు నిలిచేలా గద్దెల పునర్నిర్మాణం
- మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి..
- ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట..
- ప్రతి నిర్మాణంలో సంస్కృతికి ప్రతిబింబించేలా చర్యలు..
- పూజారుల సంఘం ఆమోదంతోనే ముందుకెళ్తున్నాం..
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

**ములుగు, డిసెంబర్ 26:** ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయనీ ,నిర్మాణ పనులు 200 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉం డేలా చేపడుతున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. 4 వేల టన్నుల గ్రానైట్‌పై ఆదివాసీ చరిత్ర సం స్కృతి తెలియజేసే 7,000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మ నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు. శుక్రవారం ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ పునర్ నిర్మాణం పనులు పరిశీలించేందుకు హైదరాబాదు నుంచి మీడియా ప్రతినిధుల బృందం వచ్చింది. సమ్మక్క సారలమ్మ చరిత్ర ,పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను మీడియా బృందానికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతరను ఈసారి కొత్త రూపుతో.. వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి ఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఎన్నడూ లేనివిధంగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఇందులో ప్రధానంగా వనదేవతల గద్దెల విస్తరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందనీ ఈ పనులకే రూ.101 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పూజారుల సంఘం అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఒకే లైన్లో వన దేవతలు ఉ ఒడడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వం లో ఆదివాసులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నారని తెలిపారు. సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పకృతి సిద్ధాంతాన్ని ఆచరించామని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఒకే వరుస క్రమంలో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని మంత్రి తెలిపారు. చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నామని భక్తులందరూ విజయవంతనికి కృషి చేయాలని సహకరించాలని కోరారు. ఆదివాసిల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ ప్రతి నిర్మాణం చేపడుతున్నామని సంస్కృతి ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆదివాసి పూజార్ల సంఘం ప్రతినిధుల ఆమోదంతోనే పునర్నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. చరిత్రలో సుమారు 250 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడకుండా పనులు చేపట్టేలా ప్రతినిత్యం సమీక్షిస్తున్నామని నిత్యం మంత్రుల బృందం పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేస్తూ పనులు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయని త్వరలో పూర్తికానున్నాయని. తెలిపారు గతంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మేడారం సందర్శించారని తెలిపారు. ఆ సమయంలో ప్రజలు ఆదివాసీలు ఆలయాన్ని విస్తరించాలని కోరగా అధికారంలోకి రాగానే తప్పకుండా ఆలయాన్ని పునర్నిర్మిస్తామని మాట ఇచ్చి నేడు నిలుపుకుంటున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి 251 కోట్లు మంజూరు చేశారని మేడారం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని పనులను వేగవంతం చేస్తున్నారని నిత్యం నిర్మాణం పనులను సమీక్ష చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్ హాయంలో తాత్కాలిక పనుల పేరిట నిధులను ఖర్చు ఇప్పుడు అలా కాకుండా ప్రభుత్వం పక్కా పకడ్బందీ వ్యూహంతో శాశ్వతంగా నిర్మాణ పనులు చేపడుతున్నదని చెప్పారు. చరిత్రలోనే కనివీని ఎరుగని రీతిలో ఈ దఫా సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నామని భక్తులంతా సహకరించాలని పేర్కొన్నారు. గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నామని. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుందన్నారు. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలుంటాయి అని వివరించారు గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం ఉంటుంధని తెలిపారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.శిలలపై ఆదివాసుల సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలుగా, బొమ్మలుగా వివరించారు. ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు చెక్కించామని పేర్కొన్నారు. దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల బొమ్మలుంటాయని పేర్కొన్నారు. డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 250 మంది శిల్పులు పనిచేశారనీ, స్థపతులు ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ మోతీలాల్ పర్యవేక్షిస్తున్నారనీ చెప్పారు సమ్మక్క–సారలమ్మ ఆర్కియాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్కు చెందిన 15 మంది విద్యార్థులు ఈ చిత్రాల రూపకల్పనలో సాయం అందించారని పేర్కొన్నారు.గద్దెల ప్రాంగణానికి సమీపంలో ఇదివరకు ఉన్న చెట్లను దాదాపు తొలగించకుండానే అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వనదేవతల పూజల్లో విశిష్టత కలిగిన బండారి, మర్రి, వెదురు, బూరుగ, వేప, ఇప్ప, కస్తు వంటి 12 రకాల చెట్లు, 140 రకాల ఆయుర్వేద మొక్కలు నాటనున్నామని పేర్కొన్నారు. మేడారం ఆలయంలో పునర్నిర్మాణ పనులు వేగవంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తున్నది. పనులను పరిశీలిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నది. పనుల్లో పూర్తి నాణ్యత పాటించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఏది అవసరం పడిన వెంటనే తెప్పిస్తున్నారు. అధికారుల పురమయిస్తూ పనులు వేగవంతానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ప్రతి రోజు పనుల వేగవంతం పై అడిగి తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం పనులు తుది దశలో ఉన్నాయి. త్వరలో అన్ని పనులు పూర్తీ అవుతాయి.మంత్రుల బృందాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అధికారులకు ఆదేశాలిస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారు. ఈసారి సమ్మక్క సారలమ్మ జాతరను బ్రహ్మాండంగా విజయవంతం చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. మంత్రుల బృందం ప్రతిరోజు పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఈ ఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, స్థపతి శివనాజిరెడ్డి, మైపథి అరుణ్ కుమార్, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 42శాతం రిజర్వేషన్లతో
# ఎన్నికలు నిర్వహించండి

- ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై సీఎంకు ఆర్. కృష్ణయ్య లేఖ



**హైదరాబాద్, డిసెంబర్ 26:** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన వివరాలను బీసీ భవన్‌లో ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేసిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఇటీవల జరిగిన సర్పంచి ఎన్నికల్లో ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందన్నారు. రాబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు చేసిన తర్వాత నిర్వహించాలని కోరారు. అలా చేయకుండా ఎన్నికలకు వెళితే జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున పెద్దఎత్తున బీసీ ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డిసి ప్రకారం స్థానిక సంస్థలలోని బీసీ రిజర్వేషన్ పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. బీసీలకు ఇచ్చిన హామీని సీఎం అమలు చేసి మాట నిలుపుకోవాలని, లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ఎప్పటికైనా సొంతింటికి వెళ్లాల్సిందే

**ఢిల్లీ నాయకత్వం పిలుపుకోసం ఎదురు చూస్తున్నా**

**గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్**



**హైదరాబాద్, డిసెంబర్ 26:** ఎమ్మెల్యే రాజాసింగ్ మళ్లీ వార్తల్లోకి వచ్చారు. ఎప్పికైనా సొంతింటికి వెళ్లక తప్పదని చెప్పారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి, ఒక అన్నయ్య గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోతే.. ఏదో ఒక రోజు అతను ఇంటికి తిరిగి రావాల్సి ఉంటుందన్నారు. అలాగే తాను కూడా ఈ రోజు కాకపోయినా రేపైనా తన ఇంటికి తిరిగి వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. అయితే ఆ శుభ సమయం ఎప్పుడు వస్తుందో చెప్పలేనంటూ దాటవేశారు. తాను బీజేపీకినిజమైన సైనికుడిని అని తెలిపారు. ఢిల్లీ లేదా రాష్ట్ర నాయకులు తనను పిలిచిన రోజున తిరిగి పార్టీలోకి వస్తానని తేల్చి చెప్పారు. ఇంతకు ముందు కూడా తాను ఇదే అభ్యర్థన చేశానని.. ఇప్పుడు కూడా అదే అభ్యర్థన చేస్తున్నానని చెప్పారు. అసెంబ్లీలో స్వేచ్ఛ కల్పించాలని, ప్రతి ఎమ్మెల్యే, ప్రతి ఎంపీకి వారి నియోజకవర్గంలో స్వేచ్ఛ ఇవ్వాలని.. అప్పుడే బీజేపీ భవిష్యత్తులో అధికారంలోకి రాగలదని రాజాసింగ్ అన్నారు. ఈరోజు కాకపోయినా రేపైనా తనకు ఢిల్లీ పెద్దల నుండి లేదా రాష్ట్ర పెద్దల నుంచి పిలుపు వస్తుందని ఖచ్చితంగా తెలుసని చెప్పారు. వారి నుంచి ఫోన్ వస్తే.. తాను ఒకటే ఒక రిక్వెస్ట్ చేస్తానని అన్నారు. తమకు పార్టీ పెద్ద నాయకులు నుంచి స్వేచ్ఛ ఇవ్వండి అని కోరతానని చెప్పారు. అలా స్వేచ్ఛ ఇచ్చిన తర్వాత.. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలతో తాము ఏ విధంగా యుద్ధం చేస్తామో అంతా చూస్తారని రాజాసింగ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ కొంతకాలం క్రితం బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన ఏ పార్టీలో చేరకుండా ఒంటరిగానే ఉన్నారు. అయితే ఇటీవల ఆయన తిరిగి మళ్లీ బీజేపీలో చేరతారంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఈ విషయమై ఆయన..పార్టీ అగ్రనేతలతో చేసిన చర్చలు సఫలమైనట్లు కూడా తెలుస్తోంది. నెల రోజుల్లో ఆయన కాషాయ కండువా కప్పుకోవచ్చనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజాసింగ్ వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి.

# బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యింది

**గజ్వేల్ నియోజకవర్గంలోనే సర్పంచ్‌లు గెలవలేదు**

**కెఇఆర్‌కు అందుకే గుబులు పట్టుకుంది**

**మంత్రి వివేక్ వెంకటస్వామి ఎద్దేవా**



**మెదక్, డిసెంబర్ 26:** బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యిందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. అందుకే కేసీఆర్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మెదక్ జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి.. గజ్వేల్ లో తొంబైకి పైగా స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిచారని అన్నారు. దీంతో కేసీఆర్ గుండెల్లో గుబులు మొదలైందని ఎద్దేవా చేశారు. ఓటమిని భరించలేక తోలు తీస్తా అని కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలకు దిగుతున్నారని అన్నారు. కేసీఆర్ తనను గెలిపించిన గజ్వేల్ ప్రజల సమస్యలు పట్టించుకోలేదు కానీ తోలు తీస్తాడంట. గతానికంటే ఎక్కువగా దుబ్బాక లో 56 స్థానాల్లో కాంగ్రెస్ గెలిచిందని అన్నారు. సిద్దిపేటలో సర్పంచ్ క్యాండిడేట్ దొరకడమే కష్టంగా ఉండేది.. కానీ ఇప్పుడు ప్రతి స్థానంలో అభ్యర్థిని పెట్టాం కొన్ని గెలిచాం అన్నారు. కార్యకర్తల కష్టం వల్లే ఇన్ని స్థానాలు గెలుపొందాం అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పథకాలపై ప్రజలలో మంచి స్పందన ఉందన్నారు. పార్టీ శ్రేణులు ప్రజల్లో ఉండి వారి కష్టాలు, సమస్యలు తెలుసుకోండి. అప్పుడే నాయకుడికి ప్రజలకు మధ్య బాండింగ్ ఏర్పడుతుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు ఎక్కువ నిధులు , ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వమని ముఖ్యమంత్రి కోరానని అన్నారు. జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ కు బలం లేదు అన్నారు.. ఇరవై వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందాం. గెలిచిన సర్పంచులందరినీ ముఖ్యమంత్రితో కలిపిస్తా.. మీ శ్రమ గొప్పది.. కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ సర్పంచ్ ఎన్నికల్లో చూపించారని వారిని అభినందించారు.

# మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు

- మా అయ్య పేరు బరాబర్ చెప్పకుంటా
- రేవంత్ రెడ్డి చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు
- దమ్ముంటే ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ నేర్చుకో
- ఢిల్లీకి సంచులు మోసి పదవి కాపాడుకోవడం కాదు
- ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాలి
- బిఆర్ఎస్‌లో ఉంటే ఆరికెపూడి ఎక్కడికి పోయినట్లు
- సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్



**హైదరాబాద్, డిసెంబర్ 26:** కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్‌కు సీఎం రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చస్తాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు దోసల అనిల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు అని కేటీఆర్ అన్నారు. మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటానని స్పష్టం చేశారు. నీ లెక్క సంచులు మోసుకుంటే నీ పిల్లలు చెప్పుకోరు అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో ఎమ్మెల్యేగా గెలవకుండా చేసే బాధ్యత మాది అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి భాషను చూస్తే పిల్లలు నేర్చుకునే పరిస్థితి ఉందని అన్నారు. నేను గుంటూరులో చదువుకుంటే నీకేం బాధరా అని ప్రశ్నించారు. నేను హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాష నేర్చుకున్నా.... నువ్వు కూడా నేర్చుకో అని అన్నారు. నేను గుంటూరులో ఇంటర్ చదువుకున్నా.. నీ అల్లుడు ఆంధ్రోడే కదా అని ప్రశ్నించారు. ఇక చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు అని ఎద్దేవా చేశారు. పాలమూరు ? రంగారెడ్డి డీపీఆర్‌ను వెనక్కి పంపితే ఏం చేస్తున్నావని కేసీఆర్ అడిగారని తెలిపారు. 10 శాతం పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని అడిగారని పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని అడిగారు.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే రేవంత్ రెడ్డికి కోపమొస్తుందని అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలకు ముందు కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని సోనియాగాంధీ మీద రేవంత్ రెడ్డి ఒట్టువేశాడని తెలిపారు. మహిళలకు రూ.2500 ఇస్తానని ప్రియాంక గాంధీ మీద ఒట్టు వేశాడని గుర్తుచేశారు. ఇవన్నీ ఎగవేసి.. ఇప్పుడు కోటి మంది మహిళలకు కోటీశ్వర్లను చేస్తానంటున్నాడని మండిపడ్డారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలంటే బ్జడెట్ సరిపోతుందా అని ప్రశ్నించారు. బ్యాగులు మోసి జైలుకెళ్లి.. పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి అయ్యాడని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సెటైర్లు వేశారు. ఢిల్లీకి సంచులు మోసి పదవులు కాపాడుకుంటున్నాడని ఆరోపించారు. మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఎక్కడపోయాయని అడిగితే నీ గుడ్లు పీకి గోటీలు ఆడుకుంటా అంటున్నాడని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వమంటే నీ లాగుల తొండలు ఇడుస్తా అంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను తిట్టాలనుకుంటే మూడు భాషల్లో పొల్లుపొల్లు తిడతానని స్పష్టం చేశారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి ఇష్టారీతిన మొరుగుతున్నాడని అన్నారు. అమ్మ గీతమ్మ రేవంత్ రెడ్డిని కట్టేయ్.. లేదంటే ఎవరినన్న కరిచేలా ఉన్నాడని విమర్శించారు. కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి రాకుండా చేస్తానని రేవంత్ రెడ్డి శపథం చేస్తున్నాడని తెలిపారు. జనవరి 1 నుంచి మహిళలకు రూ.2500 ఇస్తానని శపథం చేయాలని రేవంత్ రెడ్డికి సూచించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌లోనే ఉంటే.. అనిల్ రెడ్డి పార్టీలో చేరినప్పుడు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దమ్ముంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని అరికెపూడి గాంధీకి సవాలు విసిరారు. ఎమ్మెల్యే పేరులో గాంధీ మాత్రమే ఉందని.. కానీ చేసేది భూకబ్జాలు అని విమర్శించారు. అల్విన్ కాలనీలో సమావేశం పెడతామంటే ఫంక్షన్ హాలు యజమాని బెదిరించాడని తెలిపారు. హైదరాబాద్ చరిత్రలో ఎవరితో సంబంధం లేకుండా బీఆర్ఎస్‌కు జీహెచ్ఎంసీ కార్పొరేషన్‌ను అప్పజెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. హైదరాబాద్‌లోని 23 ఎమ్మెల్యేలను గెలిపించారని అన్నారు. హైదరాబాద్ వాసులందరికీ ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పి బీఆర్ఎస్‌కు పట్టం కట్టారని తెలిపారు. 40శాతం సర్పంచ్‌లను బీఆర్ఎస్‌కు ఇచ్చారని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సరైన నాయకులకు అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. స్థానిక నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంతో కొట్లాడి పనులు చేయిస్తామని స్పష్టం చేశారు. కార్పొరేటర్లు గెలిస్తే కార్పొరేషన్ నిధులతో అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. హైదరాబాద్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేస్తారంటా అని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌ను ఎన్ని ముక్కలు చేసినా ఓట్లు వేసేది ప్రజలే అని అన్నారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకు భూకబ్జాలు చేస్తున్నాడని కేటీఆర్ అన్నారు. మంత్రి కొడుకుపై కేసు పెట్టిన అబీబుల్లాఖాన్‌ను బదిలీ చేశారని తెలిపారు. గన్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కూతురే స్వయంగా చెప్పిందని గుర్తుచేశారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం

- లోపభూయిష్టమైన జీవో 252ను తక్షణమే ఉపసంహరించాల్సిందే
- మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ
- రేపు రాష్ట్ర వ్యాప్త నిరసనలకు టీయూడబ్ల్యూజే పిలుపు




**హైదరాబాద్ :** జర్నలిస్టుల అక్రెడిటేషన్ పాలసీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జీవో నం. 252ను వ్యతిరేకిస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( టీయూడబ్ల్యూజే, టీజేఎఫ్) శనివారం రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపుని చ్చింది. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ మాట్లాడుతూ కొత్త జీవో ద్వారా డెస్క్ జర్నలిస్టుల అక్రెడిటేషన్లను రద్దు చేయడం, కార్డుల సంఖ్యలో భారీగా కోత విధించడం జర్నలిస్టుల హక్కులను కాలరాయడమేనని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు గత ప్రభుత్వం జీవో 239 ద్వారా కల్పించిన ప్రయోజనాలను ఈ ప్రభుత్వం రద్దు చేయడం అన్యాయమని, డెస్క్ జర్నలిస్టులను రెండవ శ్రేణి పౌరులుగా చూడటం సరికాదని ఆయన విమర్శించారు. వార్తను సేకరించే ఫీల్డ్ జర్నలిస్టులది ఎంత కీలక పాత్రో, ఆ వార్తను తీర్చిదిద్దే డెస్క్ జర్నలిస్టులది కూడా అంతే కీలక పాత్ర అని అల్లం నారాయణ గుర్తు చేశారు. గతంలో 33 శాతం మహిళా జర్నలిస్టులకు ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు, కల్చరల్, స్పోర్ట్స్, కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు కూడా అక్రెడిటేషన్లు ఇచ్చామని, నేడు వాటన్నింటికీ గండి కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం మీడియా కార్డుల పేరుతో జర్నలిస్టుల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే సహించేది లేదని, అక్రెడిటేషన్ల కుదింపు జర్నలిస్టు వృత్తికే తీరని నష్టమని హెచ్చరించారు. లోపభూయిష్టమైన జీవో 252ను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ పెద్ద పత్రికలు, శాటిలైట్ ఛానళ్ల కార్డులలో సగానికి సగం కోత విధించారని, ఫ్రీలాన్స్ జర్నలిస్టుల అర్హతను 10 నుండి 15 ఏళ్లకు పెంచడం దుర్మార్గమని పేర్కొన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టుల ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో శనివారం రాష్ట్రంలోని 33 జిల్లాల కలెక్టరేట్ల ముందు చేపట్టే నిరసన కార్యక్రమాల్లో జర్నలిస్టులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ నేతలు రమేశ్ హజారి, యోగానంద్, రమణ కుమార్, అవ్వారి భాస్కర్, నవీన్ కుమార్ మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొత్త జీఓతో జర్నలిస్టులకు ఎలాంటి నష్టం జరగదు

**నూతన జీఓపై పనిగట్టుకొని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు**

**తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి**



**హైదరాబాద్ :** ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన అక్రెడిటేషన్ మార్గదర్శకాలు వృత్తిపరమైన జర్నలిస్టులను నష్టపర్చవని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. సంక్షేమ చర్యలు ఎలాంటి వివక్షత లేకుండా అందరికీ వర్తించడంతో పాటు ఇంకా మెరుగైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి, మంత్రి పొంగులేటి యోచిస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వపు అక్రెడిటేషన్ ఉత్తర్వులు ఉర్దూ జర్నలిస్టుల పట్ల అనుసరించిన వివక్షతను, చిన్న పత్రికల పట్ల చూపిన చిన్న చూపును తెలంగాణ హైకోర్టు కొట్టి వేసిన అంశాలను ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే వాటిని కొత్త జీఓలో మార్పు చేసిన విషయాన్ని వెల్లడించారు. నూతన జీఓపై కొందరు ఉద్దేశ్యపూర్వకంగా అవాస్తవాలను వెల్లడిస్తూ, వక్రీకరిస్తూ సంక్షేమ చర్యలు విలేకరులకు మాత్రమే వర్తిస్తాయని చెబుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేసారు. ఇందులో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. వృత్తిపరమైన జర్నలిస్టులందరికీ ఇవి వర్తిస్తాయని ఆయన స్పష్టం చేసారు. ఈ విషయాలపై అవసరమైతే వివరణ కొరవచ్చని ఆయన సూచించారు. ఇందుకు విరుద్ధంగాఓ రాజకీయ ఎత్తుగడతో కొన్ని శక్తులు ఆందోళన చేయాలని తలపెట్టడం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు.

# కోకాపేట గౌడ భవనం నిర్మించాలి

**మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**హైదరాబాద్, డిసెంబర్ 26:** కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గౌడ కులస్తుల కోసం కోకాపేటలో 5 కోట్ల రూపాయలతో కేటాయించిన 5 ఎకరాల స్థలంలో ప్రభుత్వం వెంటనే గౌడ భవనాన్ని నిర్ణించాలని మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా)ఆధ్వర్యంలో గోపా స్వర్ణోత్సవాలను కాచిగూడ మున్నూరుకాపు సంఘం మ్యాడం అంజయ్య హాల్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, పీసీసీ అధ్యక్షుడు మహేకుమార్‌గౌడ్, శాషనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, జస్టిస్ ఈశ్వరయ్య హాజరయ్యారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు అర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో వైన్ షాపులలో 10 శాతం రిజర్వేషన్లు కేటాయించామన్నారు. కులవృత్తి ఆత్మగౌరవం పెంపొందించడం కోసం ట్యాంక్ బండ్‌పై నీరా కేఫ్‌ను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం వీటిని పట్టించుకోక పోవడంతో మరుగున పడుతున్నాయని ఆరోపించారు.

# అంతరాలు లేని సమాజ స్థాపనే లక్ష్యం

- గజ్వేల్ లో ఘనంగా సిపిఐ శత జయంతి ఉత్సవాలు
- జనవరి 18న ఖమ్మం బహిరంగ సభను జయప్రదం చేయాలి
- పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపు



**గజ్వేల్, డిసెంబర్ 26 (మనసులో మాట):**

దేశంలో అంతరాలు లేని సమసమాజ స్థాపనే లక్ష్యంగా, పేదల పక్షాన సిపిఐ నిరంతరం పోరాడుతుందని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ స్పష్టం చేశారు. శుక్రవారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో సిపిఐ 101వ ఆవిర్భావ దినోత్సవాన్ని (శత జయంతి ఉత్సవాలు) పురస్కరించుకుని పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. అనంతరం ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద సిపిఐ అరుణ పతాకాన్ని మంద పవన్ ఆవిష్కరించి మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిన సిపిఐ పార్టీ, నాటి నుంచి నేటి వరకు అనేక చారిత్రక ఉద్యమాలకు వేదికైందని మంద పవన్ గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి అనేకమంది కమ్యూనిస్టులు వీరమరణం పొందారని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడి, 3 వేల గ్రామాలను విముక్తి చేయడమే కాకుండా, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సిపిఐకే దక్కుతుందన్నారు. అలాగే మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలోనూ సిపిఐ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.

### ఎర్రజెండా లేని పోరాటం లేదు

చట్టసభల్లో కార్మిక, కర్షక, విద్యార్థి లోకానికి మేలు చేసే అనేక చట్టాలను తీసుకురావడంలో సిపిఐ పాత్ర కీలకమని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలు, మహిళలు, యువత హక్కుల కోసం ఎర్రజెండా నిరంతరం అండగా ఉంటుందన్నారు. కమ్యూనిస్టు పార్టీలు అంతం అవుతాయని కొందరు చేస్తున్న ప్రచారాన్ని ఆయన తిప్పికొడుతూ, ప్రకృతి ఉన్నంత కాలం ఎర్రజెండా రెపరెపలాడుతుందని ఉద్ఘాటించారు.

### ఖమ్మం సభకు తరలిరావాలి

పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, వచ్చే ఏడాది జనవరి 18న ఖమ్మంలో నిర్వహించనున్న శత జయంతి ముగింపు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానందరెడ్డి, జేరిపోతుల జనార్ధన్, గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి శివలింగు కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం, మండల సహాయ కార్యదర్శి కొండకింది పోచయ్య, బొడ్ల సాయిలు, మొట్ట శ్రీను, చింత శ్రీను, అలాగే ముట్రాజ్ పల్లి, ప్రజ్ఞాపూర్ హమాలీ సంఘం నాయకులు, కంకుల, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, మిట్టపల్లి సుధాకర్, రామగళ్ల నరేశ్, నర్సింహ రెడ్డి, కానుగుల రామనకర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గల్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడికి అభినందనలు

వంటేరు ప్రతాప్ రెడ్డిని కలిసిన నూతన అధ్యక్షుడు

కనకరాజుశాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ ఇంచార్జ్



**గజ్వేల్, డిసెంబర్ 26 (మనసులో మాట):**

వర్గల్ మండల సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గౌరారం గ్రామ సర్పంచ్ కనకరాజుకు గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కొంపల్లిలోని వంటేరు నివాసంలో కనకరాజు, ఇతర నాయకులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన కనకరాజును, నూతన పాలకవర్గాన్ని అభినందించారు. వారిని శాలువాలతో సత్కరించారు. సర్పంచులు ఐకమత్యంతో ఉండి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల వైస్ ఎంపీపీల ఫోరం మాజీ అధ్యక్షుడు కడపల బాల్రెడ్డి, మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కొండల్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు అశోక్, రజిత, బాలమని, కరుణాకర్ గౌడ్, యాదగిరి, శేఖర్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, చంద్రంగౌడ్, పర్వతాలు, జైపాల్ రెడ్డి, రాజు గౌడ్, భాస్కర్ గౌడ్, వీరేశం, రామచంద్రం, రామకృష్ణ, కనకయ్య, వెంకట్ గౌడ్, మనోహర్ గౌడ్, నవీన్ రెడ్డి, నవీన్ గౌడ్, రామ్ రెడ్డి, యశ్వంత్, సాయి, గణేష్, రవీందర్ రెడ్డి, చందు రెడ్డి, నందు రెడ్డి, వంశీ, బున్ని అజయ్, హుస్సేన్, ప్రశాంత్ గౌడ్, బాలు, బాలకృష్ణారెడ్డి, చైతు గౌడ్, పల్లకిష్టయ్య, లక్ష్మణ్, శ్రీను, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.



# పేదల పక్షపాతి.. పోరాట యోధుడు 'కేవల్ కిషన్'

ఘనంగా 65వ వర్ధంతి.. విగ్రహానికి నివాళులు

ఆయన ఆశయాలు నేటికీ ఆదర్శం: సర్పంచ్ గణేష్

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 26 (మనసులో మాట):**

మెదక్ ప్రాంతంలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి, పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ధీశాలి కేవల్ కిషన్ అని టీ.మందాపూర్ సర్పంచ్ గణేష్ కొనియాడారు. గురువారం తుర్కల మందాపూర్ గ్రామంలో కేవల్ కిషన్ 65వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఉన్నత చదువులు చదివినా, ప్రభుత్వ ఉద్యోగాన్ని కాదనుకొని పేదల హక్కుల కోసం కేవల్ కిషన్ పోరాడారని గుర్తు చేశారు. ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారనే కక్షతో 1960లో భూస్వాములు ఆయన్ను రోడ్డు ప్రమాదంలో హత్య చేయించారని, ఆయన భౌతికంగా దూరమైనా ఆశయాలు మాత్రం ప్రజల్లో బ్రతికే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మెదక్ జిల్లా కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు 'సీఎంఆర్ఎఫ్' ఆపన్నహస్తం

బాధితుడి వైద్యానికి రూ. 2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు

కుటుంబ సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ఆపత్కాలంలో పేదలకు సర్కారు భరోసా

**పటాన్చెరు, డిసెంబర్ 26:** ఆపత్కాలంలో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవనిలా నిలుస్తోందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఓ బాధితుడికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 2.50 లక్షల విలువైన ఎల్ఓసీ ని శుక్రవారం పటాన్చెరులోని తన కార్యాలయంలో ఆయన అందజేశారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆంధ్రా కాలనీకి చెందిన శివానంద గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సాయం కోరుతూ ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం స్పందించి రూ. 2,50,000 లక్షల ఎల్ఓసీని మంజూరు చేసింది. ఈ పత్రాన్ని ఎమ్మెల్యే జీఎంఆర్ బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేసి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, నాయకులు వెంకటేష్, శ్రీనివాస్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టజీవుల రెక్కలు విరిచే 'వీబీజీ రాంజీ' బిల్లును రద్దు చేయాలి

గ్రామీణ ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

గాంధీ పేరు తొలగించడం విచారకరం

నూతన బిల్లుపై ఉద్యమిస్తాం: దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి



**గజ్వేల్, డిసెంబర్ 26 (మనసులో మాట):**

గ్రామీణ పేదల ఉపాధిని దెబ్బతీసి, వారి పొట్టగొట్టే విధంగా ఉన్న 'విబిజి రాంజీ బిల్లు'ను తక్షణమే రద్దు చేయాలని దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గజ్వేల్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో యూపీఏ ప్రభుత్వం పేదలకు ఉపాధి కల్పించాలనే సదుద్దేశంతో ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని, దీనివల్ల దేశంలోని కోట్లాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని గుర్తు చేశారు. కానీ, ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్ లో కనీస చర్చ లేకుండా, స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయకుండా విబిజి రాంజీ బిల్లును ప్రవేశపెట్టి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. గతంలో ఉపాధి హామీ నిధుల్లో 90 శాతం కేంద్రం భరించేదని, ఈ కొత్త బిల్లు ద్వారా కేంద్రం వాటాను 60 శాతానికి కుదించి, రాష్ట్రాలపై 40 శాతం భారాన్ని మోపడం అన్యాయమన్నారు. జీఎస్టీ రూపంలో పన్నులు వసూలు చేస్తున్న కేంద్రం, నిధులు ఇవ్వడంలో మాత్రం మొండిచేయి చూపుతోందని ఆరోపించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాత్మా గాంధీ పేరును ఈ పథకం నుంచి తొలగించడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో పని దినాలను 200 రోజులకు పెంచాలని, రోజువారీ వేతనం రూ. 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. నూతన బిల్లుకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచి, పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పొన్నాల కుమార్, మాల మహానాడు యువజన నాయకులు నిరుడి స్వామి, బీసీ సంఘం గజ్వేల్ నాయకులు బాకీ స్వామి పాల్గొన్నారు.

# సందిరి బాలయ్య వర్ధంతి సభకు తరలిరావాలి

జనవరి 4న వేములవాడలో కార్యక్రమం

సిద్దిపేట జిల్లా గంగపుత్రులకు 'మన ఆలోచన సాధన సమితి' పిలుపు



**సిద్దిపేట, డిసెంబర్ 26(మనసులో మాట):**

వచ్చే నెల (జనవరి) 4వ తేదీన వేములవాడలోని గంగపుత్ర సంఘం భవనంలో జరగబోయే గంగపుత్ర జాతిపిత సందిరి బాలయ్య వర్ధంతి సభను జయప్రదం చేయాలని 'మన ఆలోచన సాధన సమితి' నాయకులు పిలుపునిచ్చారు. గురువారం సిద్దిపేటలో జరిగిన కార్యక్రమంలో సమితి అధికార ప్రతినిధి మంగిళపల్లి శంకర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుడిసె ప్రభురాజ్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతిపిత సందిరి బాలయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వేములవాడలో నిర్వహించే ఈ వర్ధంతి సభకు సిద్దిపేట జిల్లా నలుమూలల నుంచి గంగపుత్రులు, వడ్డెర కులస్తులు అధిక సంఖ్యలో హాజరై, సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీకాంత్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు రాజయ్య, ప్రముఖ న్యాయవాది తత్తరి స్వామి, గంగపుత్ర సంఘం సభ్యులు రాజు, శ్రీనివాస్, వడ్డెర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సురేందర్ కు మంత్రి అడ్లూరి పరామర్శ

మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచన



**గొల్లపల్లి, డిసెంబర్ 26 (మనసులో మాట):**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర సురేందర్ రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఆయన హైదరాబాద్ వెళ్తున్న సమయంలో మార్గమధ్యలో ప్రమాదవశాత్తు ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో సురేందర్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు కూడా గాయాలయ్యాయి. ప్రస్తుతం వీరు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని 'వన్ హాస్పిటల్'లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న సురేందర్ ను పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అనంతరం వైద్యులతో మాట్లాడి సురేందర్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయనకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, సర్పంచ్ తిరుపతి తదితరులు ఉన్నారు.

# మాజీ జడ్పీటీసీ బాదినేని రాజేందర్ కు పరామర్శ

తండ్రి రాజమల్లు మృతి పట్ల సంతాపం

కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి



**గొల్లపల్లి, డిసెంబర్ 26 (మనసులో మాట):**

జగిత్యాల జిల్లా బుగ్గరం మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు బాదినేని రాజేందర్ తండ్రి బాదినేని రాజమల్లు బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. రాజమల్లు మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. బాదినేని రాజేందర్ ను, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిగిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**పరిగి, డిసెంబర్ 26:** పరిగి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పరిగి మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీలో రూ. 9 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరిగి పట్టణ అభివృద్ధికి ఇప్పటికే శ్రీకారం చుట్టామని తెలిపారు. పట్టణంలో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం కోసం సుమారు రూ. 50 కోట్ల నిధులు మంజూరయ్యాయని, ప్రస్తుతం ఈ పనులు టెండర్ దశలో ఉన్నాయని వివరించారు. త్వరలోనే ఈ పనులను కూడా ప్రారంభించి పట్టణ రూపురేఖలు మారుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ, ఏఎంసీ చైర్మన్ పరశురాం రామ్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## గొర్రెలు, మేకలకు ఉచిత
# నట్టల నివారణ మందులు

**చిల్వకోడూరులో ప్రారంభించిన సర్పంచ్ దాసరి తిరుపతి**

**పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచన**



**గొల్లపల్లిడిసెంబర్ 26(మనసులో మాట):**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామంలో గురువారం గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ దాసరి తిరుపతి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. జీవాలకు మందులు వేయించడం ద్వారా వాటిని వ్యాధుల బారి నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారి గంగాధర్, ఉపసర్పంచ్ దీటి మహేష్ కుమార్, యాదవ సంఘం అధ్యక్షుడు నక్క కొమురయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగొల్ల రాజయ్య, నాయకులు ముద్దం శ్రీనివాస్, ముద్దం సాయి కుమార్, వెటర్నరీ సిబ్బంది, గొర్రెల కాపరులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల హక్కుల కోసం
# నిరంతరం పోరాడుతా

**చిన్నశంకరంపేట మండల ఫోరం అధ్యక్షుడిగా కంజర్ల చంద్రశేఖర్**

**పార్టీలకు అతీతంగా ఏకగ్రీవ ఎన్నిక.. సహకరించిన వారికి కృతజ్ఞతలు**



**చిన్న శంకరంపేట, డిసెంబర్ 26 (మనసులో మాట):**

సర్పంచుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తానని చిన్నశంకరంపేట మండల సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షుడు కంజర్ల చంద్రశేఖర్ స్పష్టం చేశారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి, పార్టీలకు అతీతంగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న తోటి సర్పంచులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచులకు ఏ సమస్య వచ్చినా తాను వెన్నంటి ఉంటానని భరోసా ఇచ్చారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులను సాధించేందుకు, సమస్యల పరిష్కారానికి సర్పంచులంతా ఐక్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

## 'కిసాన్ గ్రామీణ మేళా'కు
# తరలిన రాయికల్ రైతులు

**ఆధునిక సాగు, యంత్రాలపై అవగాహన**

**శివాజీ రైతు గోనెకాపు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో హాజరు**

**నిర్వాహకుడు పొలసాని సుగుణకర్ రావుకు సన్మానం**



**రాయికల్, డిసెంబర్ 26 (మనసులో మాట):**

జాతీయ కిసాన్ జాగరణ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన 'కిసాన్ గ్రామీణ మేళా'కు రాయికల్ పట్టణ రైతులు ఉత్సాహంగా తరలివెళ్లారు. పట్టణంలోని శివాజీ రైతు గోనెకాపు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సుమారు 20 మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మేళాలో వ్యవసాయ అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, కొత్త సాంకేతిక పరిజ్ఞానం, రైతు ఆదాయం పెంపు, పల్లె ప్రగతి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, ఇతర వస్తువులను తక్కువ ధరలకే రైతులకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా మేళా నిర్వాహకులు, జాతీయ కిసాన్ సంఘ్ జాతీయ నాయకులు పొలసాని సుగుణకర్ రావును రాయికల్ రైతులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ మాజీ డైరెక్టర్ పడిగెల రవీందర్ రెడ్డి, పాతూరి రమాపతి రెడ్డి, మోటకాడి మోహన్ రెడ్డి, కుర్మ మల్లారెడ్డి, కుంబాల శ్రీనివాస్ రెడ్డి, కడపటి రాజేందర్ రెడ్డి, పాతూరి జలపతి రెడ్డి, జిల్లాల గంగారెడ్డి, జిల్లాల సుధాకర్ రెడ్డి, జిల్లాల సతీష్ రెడ్డి, పడిగెల కిషోర్ రెడ్డి, లక్కాడి శ్రీనివాస్ రెడ్డి, పటేల్ గంగారెడ్డి, కడపటి మోహన్ రెడ్డి, తురగ నవీన్ రెడ్డి, కుర్మ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే ఆదిలాబాద్
# ఎయిర్‌పోర్ట్ పనులు

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**ఆదిలాబాద్, డిసెంబర్ 26:** ఆదిలాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, పెండింగ్‌లో ఉన్న విమానాశ్రయ నిర్మాణ పనులను త్వరలోనే పట్టాలెక్కిస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన ఎంపీ జి. నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి స్థానిక ఎయిర్‌పోర్ట్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విమానాశ్రయం ఆదిలాబాద్ ప్రజల చిరకాల స్వప్నమని, దీనికి కేంద్రం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రధాని మోదీ ఆకాంక్ష మేరకు ఈ ప్రాజెక్టును వేగవంతం చేస్తున్నామన్నారు. భూసేకరణ, మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, నిర్మాణానికి ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు.

# అధికారుల సమన్వయంతోనే అభివృద్ధి



- పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించాలి
- జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఆదేశం
- సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 26 (మనసులో మాట):**

శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఆదేశించారు. శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఆయన అన్ని సర్కిళ్ల ఉప కమిషనర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ.. జోనల్ పరిధిలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో కూలంకషంగా చర్చించారు. అధికారులు సమిష్టిగా కృషి చేసి శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు.

# సోయా రైతులను ఆదుకోవాలి

**కేంద్ర మంత్రికి జూపల్లి వినతి**

**నాఫెడ్ ద్వారా తక్షణమే కొనుగోళ్లు చేపట్టాలి**

**కిషన్ రెడ్డికి రైతుల కష్టాలు వివరించిన మంత్రి జూపల్లి**

**నేరడిగొండ మార్కెట్ యార్డులో రైతుల సమస్యల పరిశీలన**



**నేరడిగొండ, డిసెంబర్ 26 (మనసులో మాట):**

అకాల వర్షాలతో నష్టపోయిన సోయాబీన్ రైతులను ఆదుకోవాలని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నాఫెడ్ ద్వారా తక్షణమే కొనుగోళ్లు జరిపించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. శుక్రవారం ఆదిలాబాద్ పర్యటనలో ఉన్న కిషన్ రెడ్డిని పెన్ గంగా గెస్ట్ హౌస్‌లో మంత్రి జూపల్లి కలిసి రైతుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. అకాల వర్షాల వల్ల సోయాబీన్ పంట నాణ్యత దెబ్బతిందని, రంగు మారిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మార్కెట్ యార్డుల్లో రైతులు పంటను అమ్ముకునేందుకు రోజుల తరబడి నిరీక్షిస్తున్నారని, కొనుగోళ్లు లేక గ్రామాల్లో ఇళ్లలోనే నిల్వలు పేరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం చొరవ తీసుకుంటేనే రైతులకు మద్దతు ధర దక్కుతుందని పేర్కొన్నారు. అంతకుముందు మంత్రి జూపల్లి నేరడిగొండ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వేచి ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని హామీ ఇచ్చారు. సోయా కొనుగోళ్ల ప్రతిష్టంభనను తొలగించాలని ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాశారని, కేంద్రం సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు.



## రిమ్స్ లో 'క్రిటికల్ కేర్'
# సేవలు షురూ

**రూ. 23.75 కోట్లతో 50 పడకల సెంటర్ ప్రారంభం**

**పేదలకు మెరుగైన వైద్యమే లక్ష్యం: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రి జూపల్లి**

**త్వరలోనే ఆదిలాబాద్‌లో కేంద్రీయ విద్యాలయం**

**ఎయిర్‌పోర్ట్‌కు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుంది: మంత్రి జూపల్లి**




**ఆదిలాబాద్, డిసెంబర్ 26 (మనసులో మాట):**

పేద ప్రజలకు అత్యున్నతమైన వైద్య సేవలు అందించే దిశగా ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో మరో కీలక ముందడుగు పడింది. రూ. 23.75 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 50 పడకల 'క్రిటికల్ కేర్ సెంటర్'ను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. వీటితో పాటు ప్రసూతి గది, మైనర్ ఓటీ, 13 పడకల ఐసోలేషన్ వార్డులను కూడా వారు ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాయని తెలిపారు. వైద్య విద్యకు, గ్రామీణ ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం రూ. 1.50 లక్షల కోట్లు వెచ్చిస్తోందని, త్వరలోనే ఆదిలాబాద్‌లో కేంద్రీయ విద్యాలయం ప్రారంభిస్తామని ప్రకటించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామని, సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 800 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. కొత్తగా 6,956 మంది నర్సులు, 4,330 మంది డాక్టర్లను నియమించినట్లు వెల్లడించారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తనవంతు సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. ఎంపీ జి. నగేష్ మాట్లాడుతూ.. రిమ్స్‌లో క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటు వైద్య రంగంలో మైలురాయి అని, ఎయిర్‌పోర్ట్ వస్తే జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అభివృద్ధి పనులు ఇప్పుడు కార్యరూపం దాలుస్తున్నాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, వెడ్మా బొజ్జు, ఎమ్మెల్సీలు విఠల్, కొమురయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నర్సయ్య, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్.. నీ అర్థరహిత విమర్శలను జనం క్షమించరు

- వ్యంగ్య విమర్శలకు హద్దు, అదుపు ఉండాలి
- ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్.. నైతికంగా ఎప్పుడో ఓడారు
- త్వరలోనే గజ్వేల్ సర్పంచులను సీఎం రేవంత్ వద్దకు తీసుకెళ్తాం
- గజ్వేల్ సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రులు వివేక్, పొన్నం



**గజ్వేల్, డిసెంబర్ 26 (మనసులో మాట):**

మాజీ సీఎం కేసీఆర్ చేస్తున్న వ్యంగ్య విమర్శలను ప్రజలు క్షమించరని, ఆయన చేస్తున్న అర్థరహిత విమర్శలకు హద్దు, అదుపు ఉండాలని రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో డీసీసీ అధ్యక్షులు తూంకుంట అంక్షారెడ్డి ఆధ్వర్యంలో నూతన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రులు కేసీఆర్ తీరుపై మండిపడ్డారు. మంత్రులు మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని దరిద్రపు భాషను కేసీఆర్ ప్రవేశపెట్టారని, ఇంకా తన పద్ధతి మార్చుకోవడం లేదని ఎద్దేవా చేశారు. గజ్వేల్ గడ్డపై కాంగ్రెస్ కార్యకర్తల కృషితోనే కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు పరిమితమయ్యారని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు లక్షకు పైగా ఓట్లు సాధించారని, ఇది కేసీఆర్ నైతిక ఓటమికి నిదర్శనమని స్పష్టం చేశారు. కార్యకర్తల కష్టంతోనే నియోజకవర్గంలో 92 సర్పంచ్ స్థానాలను గెలుచుకున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న ప్రజా రంజక పాలన రాష్ట్రంలో చక్కటి ఫలితాలను ఇస్తోందని మంత్రులు పేర్కొన్నారు. గజ్వేల్, సిద్దిపేట ప్రాంతాల అభివృద్ధి, నిధుల మంజూరు విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రులు తెలిపారు. అదనపు ఇళ్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారని వెల్లడించారు. త్వరలోనే గజ్వేల్ సర్పంచులను సీఎంతో కలిపిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తూంకుంట నర్సారెడ్డిని గెలిపించి, ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో కూర్చోబెట్టాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి అధ్యక్షత వహించగా, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూంరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, సర్పంచుల ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి, వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, కిష్టా గౌడ్, సుఖేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 12 జోన్లకు కమిషనర్లుగా బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, డిసెంబర్ 26 (మనసులో మాట):**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిపాలనా విస్తరణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన మార్పులు కార్యరూపం దాల్చాయి. జోన్ల పెంపుపై ప్రభుత్వం తుది నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో, నూతనంగా నియమితులైన 12 మంది జోనల్ కమిషనర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆర్వీ కర్ణన్ సమక్షంలో వీరంతా తమ పదవీ బాధ్యతలు చేపట్టారు. పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ప్రభుత్వం జీహెచ్ఎంసీని ప్రస్తుతం ఉన్న 6 జోన్ల నుంచి 12 జోన్లకు, 30 సర్కిళ్లను 60కి, వార్డుల సంఖ్యను 300కు పెంచుతూ గురువారం తుది నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కొత్త జోన్లకు అధికారులను కేటాయిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన వారిలో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌గా అనురాగ్ జయంతి, గోల్కొండ జోనల్ కమిషనర్‌గా జి. ముకుందరెడ్డి, కూకట్‌పల్లికి అపూర్వ్ చౌహాన్, శంషాబాద్‌కు కె.చంద్రకళ ఉన్నారు. అలాగే ఉప్పల్ జోనల్ కమిషనర్‌గా రాధికా గుప్తా, సికింద్రాబాద్‌కు రవి కిరణ్, ఖైరతాబాద్‌కు ప్రియాంక అల, మల్కాజ్‌గిరికి సంచిత్ గంగ్వార్, శేరిలింగంపల్లికి బోర్కడే హేమంత్ సహదేవ్ రావు, కుత్బుల్లాపూర్‌కు సందీప్ కుమార్ ఝా, ఎల్బీ నగర్‌కు హేమంత్ కేశవ్ పాటిల్, చార్మినార్ జోనల్ కమిషనర్‌గా ఎస్. శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రత్యేకంగా అభినందించారు. కాగా, ప్రస్తుతం ఉన్న సర్కిల్ కార్యాలయాల్లోనే కొత్త జోన్ కార్యాలయాలను ఏర్పాటు చేయగా, గోల్కొండ జోనల్ కమిషనర్ కార్యాలయాన్ని మాత్రం అబిడ్స్‌లో ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.



# కేసీఆర్ తెలంగాణ తేకపోతే.. రేవంత్ సీఎం అయ్యేవాడా?

- గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం
- కన్నెపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి తురం మాన్కు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు జువ్వాజీ అనిల్ గౌడ్

**కోహెడ, డిసెంబర్ 26(మనసులో మాట):**

నాడు చావు నోట్లో తలపెట్టి, గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడి కేసీఆర్ తెలంగాణను సాధించకపోతే.. నేడు రేవంత్ రెడ్డి సీఎం సీట్లో కూర్చునేవారా అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితేల సతీష్ కుమార్ ప్రశ్నించారు. కేవలం ఒక్క ప్రెస్ మీట్ పెడితేనే ఉలిక్కిపడ్డ కాంగ్రెస్ నేతలు, కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి వస్తే అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని హెచ్చరించారు. శుక్రవారం కోహెడ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను ఘనంగా సత్కరించారు. సతీష్ కుమార్ మాట్లాడుతూ.. సీఎం హోదాలో ఉండి రేవంత్ రెడ్డి వాడుతున్న భాష అత్యంత నీచంగా ఉందన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను లక్ష్యంగా చేసుకుని ఇష్టానుసారం మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. "నక్కకు పులి రంగు వేస్తే, వర్షం పడగానే ఆ రంగు వెలిసిపోయి నక్క తన సహజ స్వభావాన్ని బయటపెట్టుకుంటుంది. రంగు వేసినంత మాత్రాన అది పులి కాలేదు" అని ఎద్దేవా చేశారు. సీఎం పదవిలో ఉన్న వ్యక్తి హుందాగా వ్యవహరించాలని, లేబర్ భాష మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. కేసీఆర్ కు శాపనార్థాలు పెట్టడం చేతకానితనానికి నిదర్శనమని, తమకు సంస్కారం అడ్డువస్తోంది తప్ప, రేవంత్ భాషలో తాము కూడా జవాబు ఇవ్వగలమని హెచ్చరించారు. డిసెంబర్ చివరి వారంలో ఇవ్వాల్సిన యాసంగి రైతుబంధును కాంగ్రెస్ ప్రభుత్వం 'శాటిలైట్ మ్యాపింగ్' సాకుతో ఎగ్గొట్టే కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుబంధు వేస్తారన్న విషయం ప్రజలకు అర్థమైపోయిందన్నారు. అభివృద్ధి పథంలో ఉన్న తెలంగాణను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే నాశనం చేసిందని విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజన ఇప్పట్లో జరగదని, తాను హుస్నాబాద్ ను వదిలి వెళ్ళిపోతానంటూ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని సతీష్ కుమార్ కొట్టిపారేశారు. తాను ఇదే గడ్డ మీద ఉంటానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని స్పష్టం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ దెబ్బకు కాంగ్రెస్ కు భయం పట్టుకుందని, అందుకే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సాహసించడం లేదన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కోహెడ మండల ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# సదాశివపేటలో వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

## భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం.. ఆధ్యాత్మిక శోభ

- పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి
- నిర్వాహకులు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి





**సంగారెడ్డి, డిసెంబర్ 26 (మనసులో మాట):**

సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం 'అయ్యప్ప స్వామి మహా పడిపూజ' మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు భక్తులు పోటెత్తడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కేశవ్ గురు స్వామి పర్యవేక్షణలో గణపతి పూజ, స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముత్తంగి నర్సింగ్ రావు భజన మండలి ఆలపించిన అయ్యప్ప స్వామి భక్తి గీతాలు, భజనలతో ఆలయ ప్రాంగణం మార్మోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శరణుఘోషతో భక్తులు పరవశించిపోయారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అయ్యప్ప స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు శ్రీధర్ రెడ్డిని వారు అభినందించారు. అనంతరం భక్తులకు భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు చింత సాయినాథ్, మాజీ జడ్పీ చైర్మన్ జైపాల్ రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్లు అపర్ణ శివరాజ్ పాటిల్, పట్నం విజయలక్ష్మి సుభాష్, గురు స్వాములు గోనె శంకర్, సుధాకర్, నాయుడు, చింత గోపాల్, చెన్నయ్య, మాజీ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, అయ్యప్ప స్వాములు, పాల్గొన్నారు.

# రైతుబంధు కోసం రైతన్నల ఎదురుచూపు



**జుక్కల్, డిసెంబర్ 26 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం లోని రైతన్నలు రైతుబంధు డబ్బులు ఎప్పుడు అకౌంట్ లో పడుతుందో అని ఎదురుచూస్తున్నారు. యాసంగి సీజన్ అయిపోయిన ఎప్పుడు పడవలసిన రైతుబంధు జాడలేదని గత ప్రభుత్వ హయాంలో సీజన్ సీజన్ కు తప్పక రైతుబంధు వేసేవారని రైతులు చర్చించుకుంటున్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సమయానికి రైతుబంధు రావడంలేదని ఈసారి ఎప్పుడు వేస్తారో తెలియదని, వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నామని రైతులు వాపోయారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల కంటే ముందు రైతు బంధు వేస్తామని పుకార్లు షికార్లు చేయగా ఎన్నికలు మూడు శాఖ కూడా ఇంకా పడకపోవడంతో రైతుబంధు వస్తుందో రాదని ఆందోళనలో రైతన్నలు రైతన్న పాటలు రైతుబంధు చెమ చేయాలని వేడుకున్నారు.

# జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం.. వ్యక్తి మృతి

- శివంపేట శివారులో ఘటన.. గుర్తుతెలియని వాహనం ఢీ
- నిజాంసాగర్ మండలం జక్కపల్లి వాసి దుర్మరణం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**సంగారెడ్డి, డిసెంబర్ 26 (మనసులో మాట):**

సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం శివంపేట గ్రామ శివారులోని జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. నిజాంసాగర్ మండలం జక్కపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై ఇస్నాపూర్ నుంచి తన స్వగ్రామానికి వెళ్తున్నారు. శివంపేట శివారులోకి రాగానే జాతీయ రహదారిపై వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న వ్యక్తి తీవ్ర గాయాలపాలై ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, నేషనల్ హైవే అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమై, ఆపకుండా వెళ్లిపోయిన వాహనాన్ని గుర్తించేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సంగారెడ్డి వేదికగా 'ఆదివాసీ కాంగ్రెస్' శిక్షణ తరగతులు

- జనవరి 3, 4, 5 తేదీల్లో నిర్వహణ
- ఉమ్మడి మెదక్ జిల్లా గిరిజనులు తరలిరావాలి
- హక్కులు, నాయకత్వంపై ప్రత్యేక శిక్షణ
- రాష్ట్ర కన్వీనర్ లింగం నాయక్
- హాజరుకానున్న ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్



**సంగారెడ్డి, డిసెంబర్ 26 (మనసులో మాట):**

రాహుల్ గాంధీ సూచనల మేరకు ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి ఆదివాసీ కాంగ్రెస్ శిక్షణ తరగతులను సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఆదివాసీ సంఘం రాష్ట్ర కన్వీనర్ లింగం నాయక్ తెలిపారు. జనవరి 3, 4, 5 తేదీల్లో పోతిరెడ్డిపల్లిలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో ఈ శిక్షణ శిబిరం కొనసాగుతుందని వెల్లడించారు. ఈ మేరకు సంగారెడ్డి ఐబీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, ప్రభుత్వ పథకాలు, రాజ్యాంగపరమైన హక్కులపై వారికి పూర్తి అవగాహన కల్పించడమే ఈ శిక్షణ తరగతుల ప్రధాన ఉద్దేశమని లింగం నాయక్ తెలిపారు. ఇందుకోసం మేధావులైన ప్రొఫెసర్లతో ప్రత్యేక క్లాసులు నిర్వహించనున్నట్లు చెప్పారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో.. ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాంచందర్ నాయక్, ప్రోగ్రాం ఇంచార్జి మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ శిక్షణ తరగతులకు ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌తో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతారని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని గిరిజనులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు (గెలిచిన/ఓడిన వారు) ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కో-ఆర్డినేటర్ కొట్యా నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచందర్ నాయక్, మోతిలాల్ నాయక్, నాయకులు రాణాప్రతాప్, కేమ్యా సారాం ఎల్లయ్య, నాగేందర్ చౌహాన్, గణేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, ధర్మ రాథోడ్, శ్రీను రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంగారెడ్డికి రోజుకు 8.5 ఎంఎల్‌డీ నీరు ఇవ్వాల్సిందే

- అధికారులకు కలెక్టర్ ప్రావీణ్య స్పష్టమైన ఆదేశాలు
- మున్సిపాలిటీలో నీటి ఎద్దడిపై సమీక్ష
- కీలక సూచనలు చేసిన జగ్గారెడ్డి, కూన సంతోష్



**సంగారెడ్డి, డిసెంబర్ 26 (మనసులో మాట):**

సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రతిరోజూ కనీసం 8.5 ఎంఎల్‌డీ మిషన్ భగీరథ నీటిని విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మున్సిపల్, మిషన్ భగీరథ, ప్రజారోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జగ్గారెడ్డి, నిర్మల, కూన సంతోష్ పాల్గొని పట్టణంలోని నీటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో కూన సంతోష్ మాట్లాడుతూ.. గత కొన్ని నెలలుగా పట్టణానికి మిషన్ భగీరథ నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని ఫిర్యాదు చేశారు. ఒప్పందం ప్రకారం రోజుకు 9 ఎంఎల్‌డీ నీరు ఇవ్వాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం 7 ఎంఎల్‌డీ మాత్రమే సరఫరా చేస్తున్నారని, దీనివల్ల న్యూ టౌన్ ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఏర్పడిందని వివరించారు. దీనిపై స్పందించిన అధికారులు.. సింగూర్ ప్రాజెక్టులోని 9 పంపుల్లో 7 మాత్రమే పని చేస్తున్నాయని, ఎనిమిదో పంపు త్వరలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అయితే ఎలాంటి సాకులు చెప్పకుండా వెంటనే 8.5 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. రాజంపేట పంప్ హౌస్ నుంచి వెలుగు ఆఫీస్ పంప్ హౌస్ వరకు గతంలో ఉన్న ఇంటర్ కనెక్టివిటీ లైన్‌ను పునరుద్ధరించాలని సూచించారు. దీనివల్ల భవిష్యత్తులో నీటి సమస్య ఉండదని తెలిపారు. ఇందుకు సుమారు రూ. 40 లక్షలు ఖర్చువుతుందని అధికారులు తెలపగా, వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

**ఖానాపూర్ లో గులాబీ గూటికి సింగపూర్ నేతలు**

**కండువా కప్పి ఆహ్వానించిన భూక్యా జాన్సన్ నాయక్**

**ఇప్పుడు ఎన్నికలొచ్చినా బీఆర్ఎస్ గెలుపు ఖాయం**



**ఆదిలాబాద్, డిసెంబర్ 26 (మనసులో మాట):**

ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి వలసల జోరు పెరిగింది. గురువారం మండలంలోని సింగపూర్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ లో చేరారు. ఖానాపూర్ నియోజకవర్గ ఇన్-ఛార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ తుఫాన్ వేగంతో తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్లలో కేసీఆర్ అందించిన సంక్షేమ పాలన ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిందన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రజలకు చేసిందేమీ లేదని, అవి కేవలం మాటలకే పరిమితమయ్యాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ గులాబీ జెండానే శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్ లో చేరిన వారిలో ఆకుల పెద్ద రాజన్న, కొట్టే మోహన్, మాజీ సర్పంచ్ అడిదెల లింగన్న, బిల్ల శంకర్, కుందరపు శ్రీను, కర్ణాల గంగన్న, కుందరపు శేఖర్, లింగాల నవీన్, కొట్టే నాగేష్, సిద్ధి నవీన్, బిల్ల మనోహర్, ఆకుల వెంకటేష్, గౌండ్ల శ్రీను, కట్ట నాగన్న, కట్ట అశోక్, లావుద్య మహేందర్, నూనావత్ వినీష్, బనావత్ పరశురామ్, భూక్యా మంగ్య, జెకా మహేందర్, జైనీ రాజేందర్, సుక్క రాజన్న, నూనావత్ భీముడు, కుందరపు లింగన్న, తోట సత్తన్న, ఎస్.కే. అమీర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేతకాని కులస్తుల ఐక్యతతోనే హక్కుల సాధన

**గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలి**

**జన్నారంలో ఘనంగా 'నేతకాని సమ్మేళన సభ'**

**ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత**



**ఆదిలాబాద్, డిసెంబర్ 26 (మనసులో మాట):**

నేతకాని కులస్తులంతా ఐక్యంగా ఉన్నప్పుడే రాజ్యాంగబద్ధమైన హక్కులను సాధించుకోవడం సాధ్యమవుతుందని నేతకాని మహర్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత పిలుపునిచ్చారు. జన్నారం మండల కేంద్రంలోని భరత్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఎస్.పి.ఎన్ హోటల్‌లో నిర్వహించిన 'నేతకాని సమ్మేళన సభ'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సాయిని ప్రసాద్ నేత మాట్లాడుతూ.. జన్నారం మండలంలోని 29 గ్రామ పంచాయతీల పరిధిలో దాదాపు పదివేలకు పైగా నేతకాని కులస్తులు ఉన్నారని గుర్తు చేశారు. ఇంతటి భారీ సంఖ్యలో ఉన్న మనం సంఘటితంగా ఉంటేనే విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించగలమని స్పష్టం చేశారు. నేతకాని కులం నుంచి గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు తమ గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు గ్రామాల్లో ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి, వారి రాజకీయ అభ్యున్నతికి నేతకాని మహర్ విద్యార్థి సంఘం ఎల్లవేళలా వెన్నంటి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి కుల బాంధవులు, విద్యార్థులు, సంఘం నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్టీపీపీలో స్థానికులకే ఉద్యోగాలివ్వాలి

**నిరుద్యోగులకు ఉపాధి, గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలి**

**యాజమాన్యాన్ని కోరిన పెగడపల్లి సర్పంచ్ రామగిరి రాము**

**సానుకూలంగా స్పందించిన ఈడీ చెన్నకేశవుల చిరంజీవి**

**జైపూర్, డిసెంబర్ 26(మనసులో మాట):**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో స్థానిక యువతకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని పెగడపల్లి సర్పంచ్ రామగిరి రాము డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన ఎస్టీపీపీ ఈడీ చెన్నకేశవుల చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాము మాట్లాడుతూ.. ప్లాంట్ నిర్మాణం వల్ల ప్రభావితమైన పెగడపల్లి గ్రామంలో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. స్థానిక నిరుద్యోగ యువతకు ప్లాంట్ లో తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. దీనిపై ప్లాంట్ ఈడీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. స్థానికులకు ప్రాధాన్యతనిచ్చే విధానాలను పటిష్టంగా అమలు చేసేలా సర్పంచ్ గా కృషి చేస్తానని రాము పేర్కొన్నారు. పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్లాంటులో స్థానికులకు అవసరమైన 'నైపుణ్య శిక్షణ' కార్యక్రమాలు నిర్వహించి, వారి ఉపాధి అవకాశాలు మెరుగుపడేందుకు పాటుపడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాజ గౌడ్, మల్ల గౌడ్, అంజిరెడ్డి, ప్రభాకర్, మల్లారెడ్డి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరు సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా సంతోష్ రెడ్డి

**బీఆర్ఎస్ సర్పంచుల ఏకగ్రీవ ఎన్నిక**

**హరీష్ రావు సహకారంతో అభివృద్ధి చేస్తా: రేకులపల్లి సంతోష్ రెడ్డి**





**నంగునూరు, డిసెంబర్ 26 (మనసులో మాట):**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షుడిగా వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ రేకులపల్లి సంతోష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు దిశానిర్దేశంతో మండలంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులందరూ ఏకగ్రీవంగా సంతోష్ రెడ్డిని తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. వెంకటాపూర్ సర్పంచ్ గా ప్రజల ఆశీర్వాదం పొందిన తనకు, ఇప్పుడు మండల సర్పంచుల ఫోరం అధ్యక్ష బాధ్యత అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకం ఉంచిన తోటి సర్పంచులకు, తన గెలుపునకు కారణమైన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో పార్టీ ద్వారా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. వెంకటాపూర్ గ్రామ ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులను కలుపుకొని అభివృద్ధి పథంలో ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకం ఉంచి ఈ గౌరవం దక్కేలా చూసిన ఎమ్మెల్యే హరీష్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన ఆశీస్సులు, మార్గదర్శకత్వంతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవ చేస్తానని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తానని సంతోష్ రెడ్డి స్పష్టం చేశారు.

# గణేష్ గడ్డ ఆలయ అభివృద్ధికి కృషి



- ప్రారంభానికి సిద్ధంగా రాజగోపురాలు
- సాలహారం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**సంగారెడ్డి, డిసెంబర్ 26 (మనసులో మాట):**

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయాన్ని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి చేస్తున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన గణేష్ గడ్డ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయానికి నాలుగు వైపులా నిర్మిస్తున్న రాజగోపురం పనులు పూర్తయ్యాయని, అవి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అయితే సాలహారం పనులు మందకొడిగా సాగుతుండటంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న దృష్ట్యా పనుల్లో వేగం పెంచాలన్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా పటాన్‌చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ రూ. 1,50,000 విరాళాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు పాండు, ఆలయ కార్యనిర్వహణ అధికారి (జూ) లావణ్య, సీనియర్ నాయకులు రాజు, ఉపేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధే ప్రథమ లక్ష్యం

**సర్పంచ్ కూన భాస్కర్**

**ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీ సమస్యకు తక్షణ పరిష్కారం**

**జేసీబీతో మురుగు కాలువలు క్లీన్**

**నూతన సర్పంచ్ పనితీరుపై హర్షం**

**జైపూర్, డిసెంబర్ 26 (మనసులో మాట):**

గ్రామ అభివృద్ధే తన మొదటి ప్రాధాన్యత అని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని జైపూర్ సర్పంచ్ కూన భాస్కర్ అన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీ సమస్యపై ఆయన తక్షణమే స్పందించారు. ఇందిరమ్మ కాలనీలోని డ్రైనేజీలో చెత్తాచెదారం పేరుకుపోయి మురుగునీరు నిల్వ ఉండటంతో ప్రజలు, స్థానికులు ఇబ్బంది పడుతున్న విషయం సర్పంచ్ దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించిన ఆయన, జేసీబీ సాయంతో పారిశుధ్య పనులు చేపట్టారు. ఇందిరమ్మ కాలనీ నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఉన్న డ్రైనేజీని పూర్తిగా శుభ్రం చేయించారు. నీటి పారుదల వ్యవస్థను సక్రమంగా ఉంచడమే తమ లక్ష్యమని తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించినందుకు స్థానికులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కు సహకరించిన కాంగ్రెస్ నాయకులు అంబల్ల సంపత్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్, నాయకులు మనుబోతుల సమ్మయ్య, బీస్వాలా రవి, పళ్ళ రాజు, అంబల్ల రవి, అరిగేలా శ్రీనివాస్, మంతెన లక్ష్మణ్, ఇరిగిరాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ ను శాలువాతో సత్కరించారు.

# పీఆర్సీ జాప్యం చేస్తే ఉద్యమమే

**జూలై 1, 2023 నుంచి అమలు చేయాల్సిందే**

**పెండింగ్ బిల్లులు, డీఏలు వెంటనే మంజూరు చేయాలి**

**టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి హెచ్చరిక**

**బోధన సమయాన్ని హరిస్తున్న శిక్షణలు: రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్**




**సిద్దిపేట, డిసెంబర్ 26 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఆర్సి (పే రివిజన్ కమిటీ) అమలులో ప్రభుత్వం జాప్యం చేస్తే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం సిద్దిపేటలోని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయం (కేకే భవన్)లో జిల్లా అధ్యక్షుడు షేక్ వలీ అహ్మద్ అధ్యక్షతన జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వం మారి రెండేళ్లు గడుస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల పిఆర్సి ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. పిఆర్సి నివేదికను వెంటనే విడుదల చేసి, జూలై 1, 2023 నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని, పెండింగ్ డీఏలను మంజూరు చేయాలని కోరారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సోమశేఖర్ మాట్లాడుతూ.. పాఠశాల విద్యాశాఖలో ఉన్నతి, ఎఫ్ఎల్ఎస్, లక్ష్య, ఎఫ్ఆర్ఎస్ వంటి శిక్షణలు, ఇతర కార్యక్రమాల పేరుతో విద్యాబోధన సమయం వృధా అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని సమీక్షించి బోధనకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూను సవరించాలని, నిలిపివేసిన 'అల్పాహార పథకాన్ని' పునరుద్ధరించాలని కోరారు. సమావేశంలో కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, గురుకులాల సమస్యలపై మొత్తం 11 తీర్మానాలను ఆమోదించారు. ఈనెల 28, 29 తేదీల్లో జనగామలో జరిగే రాష్ట్ర విద్యా సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి, పూర్వాధ్యక్షులు సి.చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి, రాష్ట్ర కమిటీ సభ్యులు జి.వెంకట కిరణ్, ఎం.ప్రభావతి, జిల్లా కోశాధికారి ఎం.కృష్ణ, ఇతర నాయకులు చేర్యాల రామచంద్రం, సిహెచ్.హేమలత, వి.కృష్ణ, కోడిపల్లి ప్రశాంత్ కుమార్, జి.ప్రవీణ్ కుమార్, టి.శివలింగం, ఎం.రవీందర్, జి.రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవ్ సూర్యవంశీకి 'బాల పురస్కార్ అవార్డు'

క్రికెట్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి అరుదైన ఘనత దక్కింది. అతడు ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ అవార్డు దక్కించుకున్నాడు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా వైభవ్ ఈ పురస్కారం తీసుకున్నాడు. చిన్న వయసులోనే క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చినందుకు గానూ వైభవ్ ఈ పురస్కారానికి ఎంపికయ్యాడు. ఈ ఏడాది ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. దీంతో ఐపీఎల్ లో అతి పిన్న వయసులో (14 ఏళ్ల 23 రోజులు) అరంగేట్రం చేసిన క్రికెటర్‌గా ఘనత సాధించాడు. అలాగే ఈ టోర్నీలో తాను ఆడిన మూడో మ్యాచ్‌లోనే సూపర్ సెంచరీ సాధించాడు. గుజరాత్ టైటాన్స్ జట్టుపై 35 బంతుల్లోనే సెంచరీ అందుకొని ఐపీఎల్ హిస్టరీలో అతి తక్కువ బంతుల్లో ఈ ఘనత సాధించిన భారత తొలి బ్యాటర్‌గానూ రికార్డ్ కొట్టాడు. ఈ తర్వాత తన ఫామ్ కొనసాగిస్తూ వైభవ్ ఆసియా కప్ రైజింగ్ స్టార్స్, అండర్ -19 ఆసియా కప్, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీల్లోనూ సెంచరీలు నమోదు చేశాడు. రీసెంట్‌గా విజయ్ హజారే ట్రోఫీలో అరుణాచల్ ప్రదేశ్ జట్టుపై తుఫాన్ ఇన్నింగ్స్ తో చెలరేగాడు. 84 బంతుల్లో 190 పరుగులు ఔరా అనిపించాడు. ఇందులో 16 ఫోర్లు, 15 సిక్స్‌లు ఉండడం విశేషం. అలా ఏప్రిల్ నుంచి ఈ ఏడాది వైభవ్ ఆడిన ప్రతీ టోర్నీలో తన మార్క్ చూపించాడు.

# బాక్సింగ్ డే టెస్టులో బౌలర్ల ఆధిపత్యం



మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా ఆస్ట్రేలియా- ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న బాక్సింగ్ డే టెస్టులో తొలి రోజు పూర్తిగా బౌలర్లే ఆధిపత్యం ప్రదర్శించారు. యాషెస్‌లో భాగంగా జరుగుతున్న ఈ నాలుగో టెస్టులో మొదటి రోజే 20 వికెట్లు నేలకూలాయి. దీంతో మొదటి రోజే రెండు జట్ల తొలి ఇన్నింగ్స్ ముగిసింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియాను 152 పరుగులకు ఇంగ్లాండ్ ఆలౌట్ చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్‌ను ఆసీస్ 110 పరుగులకే కుప్పకూల్చింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్‌ను ఇంగ్లాండ్ పేసర్లు జోష్ టంగ్, గస్ అట్కిసన్ అదుతేంగా కట్టడి చేశారు. ఫామ్‌మీదున్న ఆసీస్ బ్యాటర్లకు కళ్లెం వేశారు. ఏడో ఓవర్ తొలి బంతికే ఆసీస్ పతనం ప్రారంభమైంది. అట్కిసన్ వేసిన అదుతే బంతికి ట్రావిస్ హెడ్ (12) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత ఆసీస్ వరుసగా వికెట్లు కోల్పోయింది. నేసర్ (35) జట్టులో టాప్ స్కోరర్. ఇంగ్లాండ్ బౌలర్లలో టంగ్ 5 వికెట్లతో అదరగొట్టగా, అట్కిసన్ 2, బ్రెండన్ కార్స్, బెన్ స్టోక్స్ చెరో 1 వికెట్ పడగొట్టారు. ఆసీస్‌ను తక్కువ స్కోర్‌కే ఆలౌట్ చేసిన ఆనందం ఇంగ్లాండ్‌కు ఎంతోసేపు నిలవలేదు. ఎందుకంటే ఇంగ్లాండ్ ఇంకా దారుణమైన పరిస్థితిని ఎదుర్కొంది. పేస్‌కు సహకరిస్తున్న పిచ్‌పై కంగారూ బౌలర్లు మరింత రెచ్చిపోయారు. ఫలితంగా 8 పరుగులకే ఇంగ్లాండ్ 3 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. టాప్ 3 బ్యాటర్లు జాక్ క్రేలీ (5), బెన్ డకెట్ (2), జకాబ్ బెతెల్ (0) ఘోరంగా విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్ల విధ్వంసానికి ఎనిమిది మంది సింగిల్ డిజిట్ స్కోర్‌కే పరిమితమయ్యారు. హ్యారీ బ్రూక్ 41 పరుగులతో జట్టులో టాప్ స్కోరర్ గా నిలిచాడు. నెసర్ 4 వికెట్లతో రాణించగా, బొలాండ్ 3, మిచెల్ స్టార్క్ 2, కామెరూన్ గ్రీన్ 1 వికెట్ దక్కించుకున్నారు. అలా ఈ టెస్టులో తొలి రోజే మొత్తం 20 వికెట్లు పడ్డాయి. ఈ 20 వికెట్లను దక్కించుకుంది కూడా ఫాస్ట్ బౌలర్లే కావడం ఇక్కడ మరో విశేషం. అయితే యాషెస్ సిరీస్‌లో ఇలా మొదటి రోజే ఇరుజట్లు ఆలౌట్ అవ్వడం 124 ఏళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా ఇలా 1902 జనవరిలో మొదటి రోజు 25 వికెట్లు నేలకూలాయి. అది కూడా ఇదే మైదానంలో కావడం విశేషం. ఇక ఓవరాల్‌గా మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఒకే రోజు 20 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు పడటం ఇది నాలుగోసారి. ఇక తొలి రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 4-0తో ఉంది. క్రీజులో ట్రావిస్ హెడ్ (0), స్కాట్ బొలాండ్ (4) ఉన్నారు. అయితే పిచ్ బౌలర్లకు ఎక్కువగా సహకరించడంతో రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనింగ్ జోడీ మార్చి, మరో కీలక వికెట్ పడకుండా ఆసీస్ జాగ్రత్త పడింది. ఈ మార్పులో భాగంగానే టెయిలెండర్ బొలాండ్‌ను, హెడ్‌తో ఓపెనింగ్ కు పంపింది. ఇన్నింగ్స్‌ను బొలాండే ప్రారంభించడం విశేషం. గస్ అట్కిసన్ వేసిన తొలి ఓవర్లో ఆరు బంతులు ఎదుర్కోవడమే కాకుండా ఓ ఫోర్ బాదాడు.

# 2025 వన్డేల్లో హైయ్యెస్ట్ రన్ స్కోరర్స్‌గా రోహిత్, విరాట్

2025 సంవత్సరం ముగింపునకు వచ్చేసింది. ఈ ఏడాదిలో ఇంకో ఆరు రోజులే మిగిలి ఉన్నాయి. అయితే క్రికెట్ పరంగా ఈ సంవత్సరం స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అభిమానులకు నిరాశ మిగిల్చింది. అనూహ్యంగా ఈ ఇద్దరు స్టార్లు టెస్టుల్లోంచి తప్పుకోవడమే అందుక్కారణం. అయితే టెస్టుల నుంచి రిటైరైన తర్వాత రో-కో వన్డేల్లో కొనసాగుతూ అత్యుత్తమంగా ఆడుతున్నారు. గత రెండు నెలల్లో జరిగిన ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా సిరీస్‌ల్లోనూ విరాట్, రోహిత్ రాణించారు. ఆసీస్ సిరీస్‌లో రోహిత్, సౌతాఫ్రికా సిరీస్‌లో విరాట్ కోహ్లీ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'లుగా ఎంపికైయ్యారు. అయితే ఈ ఏడాది ఈ ఇద్దరూ తక్కువ వన్డేలే ఆడినా, అదుతేంగా రాణించారు. 2025లో ఏకంగా ప్రపంచంలోనే వన్డేల్లో అత్యధిక పరుగులు బాదిన టాప్ -10 లిస్ట్‌లో చోటు దక్కించుకున్నారు. ఈ లిస్ట్‌లో భారత్ నుంచి ప్లేస్ దక్కించుకున్న ఆటగాళ్లు ఈ ఇద్దరే కావడం విశేషం. అయితే ఈ క్యాలెండర్ ఇయర్‌లో ప్రపంచంలోని ఏ బ్యాటర్ కూడా 1000 పరుగుల మార్క్ అందుకోకపోవడం గమనార్హం. ఈ లిస్ట్‌లో ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. అతడు 15 ఇన్నింగ్స్‌ల్లో 57.71 యావరేజ్‌తో 808 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, నాలుగు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2025 ఏడాదిలో విరాట్ కోహ్లీ వన్డేల్లో అత్యుత్తమంగా ఆడాడు. దీంతో టీమ్‌ఇండియాలో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా నిలిచాడు. 2025లో విరాట్ మొత్తం 13 ఇన్నింగ్స్ ల్లో 651 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు, 4 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. రీసెంట్‌గా సౌతాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో విరాట్ 303 పరుగులు బాది ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచాడు. ఇక ఈ ఏడాది అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్ల లిస్ట్‌లో 8వ స్థానంలో ఉన్నాడు. ఏడాది ఆరంభంలో ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో ఆకట్టుకున్న రోహిత్ ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీలో కాస్త ఇబ్బంది పడ్డాడు. అయితే ఆ టోర్నీ ఫైనల్‌లో హాఫ్ సెంచరీతో మళ్లీ టచ్‌లోకి వచ్చాడు.



ఇక ఈ అక్టోబర్‌లో జరిగిన ఆస్ట్రేలియా సిరీస్‌లో సెంచరీ, హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. ఆ తర్వాత సౌతాఫ్రికా సిరీస్‌లోనూ రెండు అర్ధ శతకాలతో రాణించాడు. ఓవరాల్‌గా ఈ ఏడాది రోహిత్ 14 ఇన్నింగ్స్‌ల్లో 650 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 4 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వరల్డ్‌వైడ్‌గా ఈ లిస్ట్‌లో హిట్‌మ్యాన్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇప్పటికే టెస్టు, టీ20 లకు రిటైర్మెంట్ ఇచ్చేసిన రో-కో ప్రస్తుతం వన్డేల్లోనే ఆడుతున్నారు. అయితే వన్డే ఫార్మాట్ మాత్రం అదుతేంగా రాణిస్తున్నారు. ఈ ఏడాది భారత్ నుంచి అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్లలో ఈ ఇద్దరే టాప్‌లో ఉన్నారు. ఇక మళ్లీ రో-కో జోడీ 2026 జనవరిలో స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌లో బరిలోకి దిగనుంది.

2025లో ప్రపంచవ్యాప్తంగా వన్డేల్లో అత్యధిక పరుగుల చేసిన టాప్ 10 బ్యాటర్లు

జో రూట్ (ఇంగ్లాండ్)- 808 పరుగులు-
డారిల్ మిచెల్ (న్యూజిలాండ్)- 764 పరుగులు
జార్జ్ మున్సీ (స్కాట్లాండ్)- 735 పరుగులు
మ్యాథ్యూ బ్రిట్జ్కే (సౌతాఫ్రికా)- 706 పరుగులు
షాయ్ హోప్ (వెస్టిండీస్)- 670 పరుగులు
సల్మాన్ అఘా (పాకిస్థాన్)- 667 పరుగులు
మిలింద్ కుమార్ (యూఎస్ఏ)- 652 పరుగులు
విరాట్ కోహ్లీ (భారత్)- 651 పరుగులు
రోహిత్ శర్మ (భారత్)- 650 పరుగులు
రచిన్ రవీంద్ర (న్యూజిలాండ్) - 604 పరుగులు

# అంగ్‌క్రిష్ రఘువంశీకి తీవ్ర గాయం..



విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా ఉత్తరఖాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఓపెనర్ అంగ్‌క్రిష్ రఘువంశీ తీవ్రంగా గాయపడ్డాడు. శుక్రవారం జైపూర్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా క్యాచ్ కోసం ప్రయత్నించి కిందపడ్డాడు. దాంతో అతని మెడ భాగంలో తీవ్ర గాయమైంది. ఈ నొప్పితో విలవిలలాడిన రఘువంశీని స్ట్రెచర్‌పై ఆసుపత్రికి తరలించారు. గాయం తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. అతని ఆరోగ్య పరిస్థితిపై అప్‌డేట్ రావాల్సి ఉంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిరీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 331 పరుగులు చేసింది. ఓపెనర్లు రఘువంశీ(11), రోహిత్ శర్మ(0) తీవ్రంగా నిరాశపర్చినప్పటికీ.. ముషీర్ ఖాన్(55), సరాఫ్రాజ్ ఖాన్(55), హార్దిక్ తోమర్(93) హాఫ్ సెంచరీలతో రాణించారు. షమ్స్ ములానీ(48) త్రుటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. ఉత్తరఖాండ్ బౌలర్లలో దేవంద్ర సింగ్ బోరా మూడు వికెట్లు తీయగా.. నాగర్‌కోటి, మయాంక్ మిశ్రా, సుచిత్, యువరాజ్ చౌదరి తలో వికెట్ తీసారు. అనంతరం ఉత్తరఖాండ్ నిరీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 280 పరుగులే చేసి ఓటమిపాలైంది. యువరాజ్ చౌదరి(96) సెంచరీ చేజార్చుకోగా.. జగదీష సుచిత్(51) హాఫ్ సెంచరీతో రాణించాడు. ముంబై బౌలర్లలో శార్దూల్ ఠాకూర్, తుశ్రమ్ తార్మలే, ముషీర్ ఖాన్ రెండేసి వికెట్లు తీసారు.

# ఈ ఏడాది వీడ్కోలు పలికిన క్రీడా దిగ్గజాలు!

టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో పాటు అనేక మంది క్రీడా దిగ్గజాలు ఈ ఏడాది ఆటకు వీడ్కోలు పలికారు. సుదీర్ఘ కాలం తమ ఆటతో అభిమానులను అలరించిన దిగ్గజ ఆటగాళ్లు చివరి ఆట ఆడి అల్విదా ప్రకటించారు. టీమిండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అనూహ్యంగా టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో అభిమానులు షాక్‌కు గురయ్యారు. సరిగ్గా ఇంగ్లండ్ పర్యటనకు ముందే వారం రోజుల వ్యవధిలోనే ఈ ఇద్దరు దిగ్గజాలు సుదీర్ఘ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పారు. రోహిత్ శర్మ రిటైర్మెంట్ తీసుకున్నా.. తనకు ఎంతో ఇష్టమైన టెస్ట్ ఫార్మాట్‌లో కోహ్లీ కొనసాగుతాడని అంతా అనుకున్నారు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ రోహిత్ శర్మను అనుసరిస్తూనే కోహ్లీ రెడ్ బాల్ క్రికెట్‌కు అల్విదా ప్రకటించాడు. ఈ ఇద్దరి ఆకస్మిక నిరయం వెనుక హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఉన్నాడని ప్రచారం జరిగింది. ఏది ఏమైనా ఈ ఇద్దరి దిగ్గజాల వీడ్కోలును అభిమాను లు ఇప్పటికీ జీరించుకోలేకపోతున్నారు. టీ20 ప్రపంచకప్ 2024



విజయానంతరం పొట్టి ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పిన కోహ్లీ, రోహిత్‌లు కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అమెరికా డబ్ల్యూడబ్ల్యూఈ రెజ్లర్ జాన్‌సెనా కూడా ఈ ఏడాదే రిటైర్ అయ్యాడు. డిసెంబర్ 13, 2025న జరిగిన సాటర్డే నైట్స్ మెయిన్ ఈవెంట్‌లో గుంతర్ చేతిలో ఓటమి అనంతరం జాన్‌సెనా రిటైర్మెంట్ ప్రకటించాడు. సుమారు 24 నిమిషాల పాటు సాగిన ఈ హోరాహోరీ పోరులో, గుంతర్ వేసిన 'స్లీపర్ హోల్డ్'కు తట్టుకోలేక సెనా ట్యాప్ ఔట్ అయ్యారు. 2004 తర్వాత జాన్ సెనా ఒక మ్యాచ్‌లో సబ్మిషన్ ద్వారా ఓడిపోవడం ఇదే తొలిసారి. స్పెయిన్ టెన్నిస్ స్టార్ రాఫెల్ నాదల్ రిటైర్మెంట్ ప్రకటించాడు. 2024 డేవిస్ కప్‌లోనే అతను చివరి మ్యాచ్ ఆడినప్పటికీ.. ఈ ఏడాది అతను వీడ్కోలు గేమ్స్‌లో పాల్గొన్నాడు. కెరీర్‌లో 22 గ్రాండ్ స్లామ్ టైటిళు గెలిచిన రాఫెల్ నాధల్.. ఇందులో 14 ఫ్రెంచ్ ఓపెన్ టైటిళ్లు సాధించాడు. ఆటకు తన శరీరం సహకరించదని అల్విదా ప్రకటించాడు. అతని నిరయం తో టెన్నిస్ అభిమానులు శోక సంద్రంలో మునిగిపో యారు. భారత మహిళా హాకీ ప్లేయర్ వందన కటారియా కూడా ఈ ఏడాదే వీడ్కోలు పలికింది. కెరీర్‌లో 330 మ్యాచ్‌లు ఆడి 158 గోల్స్ సాధించింది. టోక్యో ఒలింపిక్స్‌లో హ్యాట్రిక్ గోల్స్ సాధించడం ఆమె కెరీర్‌కే హైలైట్. ఈ ఘనత సాధించిన తొలి భారత హాకీ ప్లేయర్‌గా ఆమె చరిత్ర సృష్టించింది. వయస్సు కేవలం అంకె మాత్రమే అని నిరూపిస్తూ రోహన్ బోపన్న సుదీర్ఘ కాలం తన కెరీర్ కొనసాగించాడు. ఈ ఏడాది నవంబర్ 1న ఆటకు వీడ్కోలు పలికాడు. 2024లో పురుషుల డబుల్స్‌లో నెంబర్ వన్ ర్యాంక్ సాధించి ఈ ఘనతను అందుకున్న అతిపెద్ద వయస్కుడిగా నిలిచాడు. భారత్‌లో టెన్నిస్‌ను అభివ ృద్ధి చేయడంపై అతను ఫోకస్ పెట్టాడు. ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ గ్లేన్ మ్యాక్స్‌వెల్ వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 అనంతరం అతను ఈ విషయాన్ని వెల్లడించాడు. అఫ్గానిస్థాన్ అతను సాధించిన డబుల్ సెంచరీ మ్యాక్స్‌వెల్ కెరీర్‌కే హైలైట్‌గా నిలిచింది. మ్యాక్సీ ఇక టీ20 ఫార్మాట్‌లో మాత్రమే ఆడనున్నాడు. సౌతాఫ్రికా విధ్వంసకర బ్యాటర్ హెన్రీచ్ క్లాసెన్ 34 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. మూడు ఫార్మాట్లకు గుడ్‌బై చెప్పిన క్లాసెన్.. ఫ్రాంచైజీ లీగ్ మాత్రమే ఆడుతానని స్పష్టం చేశాడు. కుటుంబం కోసం ఈ నిరయం తీసుకున్నట్లు వెల్లడించాడు. డెన్మార్క్ ఫుట్‌బాలర్ సైమన్ కీరన్ ఈ ఏడాది జనవరి 13న రిటైర్మెంట్ ప్రకటించాడు. యూరో కప్‌లో అతని ప్రదర్శన చరిత్రలో నిలిచిపోయింది. రియల్ మాడ్రిడ్ విజయాల్లో కీలక పాత్ర పోషించిన బ్రెజిలియన్ లెఫ్ట్ బ్యాక్ మార్సెలో ఫిబ్రవరి 6న రిటైర్ అయ్యాడు. అతను 5 ఛాంపియన్స్ లీగ్ ట్రోఫీలను గెలుచుకున్నాడు. వరల్డ్ ఫుట్‌బాల్‌లో అత్యుత్తమ డిఫెండర్లలో ఒకడు.



# 'ధురంధర్' కలెక్షన్ల దూకుడు

## వెయ్యికోట్ల క్లబ్‌లో చేరిన మూవీ

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. తాజాగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరి భారతీయ సినిమా రికార్డులను తిరగరాసింది. విడుదలైన కేవలం 21 రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1006.7 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఇప్పటివరకు ఇండియాలో రూ. 789.18 కోట్ల గ్రాస్ (రూ. 633.5 కోట్ల నెట్) వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం ఓవర్సీస్ మార్కెట్‌లో రూ. 217.5 కోట్ల మార్కును దాటి దూసుకుపోతోంది. దీంతో అత్యధిక వసూళ్లు సాధించిన మొదటి 10 భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్' 9వ స్థానంలో నిలిచింది. అలాగే రణబీర్ కపూర్ 'యానిమల్' రికార్డులను ఈ చిత్రం అధిగమించింది.'ఉరి' వంటి సెన్సేషనల్ హిట్ ఇచ్చిన ఆదిత్య ధర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. రణ్‌వీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, మాధవన్ వంటి దిగ్గజ నటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటించారు. 1999 కాందహార్ విమానం హైజాక్, 2001 పార్లమెంట్ దాడి వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. మరోవైపు ఈ సినిమా సీక్వెల్ వచ్చే ఏడాది మార్చి 19న ఈద్ కానుకగా విడుదల కాబోతుంది. మొదటి భాగం కేవలం హిందీలోనే సంచలనం సృష్టించగా, రెండో భాగాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేయనున్నారు.

# క్రేజీ టాక్‌తో సాగుతున్న కొత్త సినిమాలు

## క్రిస్మస్‌కు విడుదలైన చిన్ని సినిమాల దూకుడు





క్రిస్మస్ పండుగ సందర్భంగా టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద చిన్న చిత్రాల సందడి నెలకొంది. విభిన్న కథాంశాలతో వచ్చిన ఈ సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో విజయవంత అయ్యాయి. అయితే ఈ చిత్రాల తొలిరోజు వసూళ్ల వివరాలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఇందులో శ్రీకాంత్ తనయుడు రోషన్ నటించిన ఛాంపియన్ కలెక్షన్లలో అగ్ర స్థానంలో ఉండగా.. ఆది శంబాల, ఈషా, దండోరా చిత్రాలు తర్వాతి స్థానంలో నిలిచాయి. శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా, ప్రదీప్ అద్వైతం దర్శకత్వంలో వచ్చిన పీరియాడిక్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'ఛాంపియన్'. ఫుట్‌బాల్ క్రీడ నేపథ్యంలో సాగే ఈ చిత్రం పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. రోషన్ నటనకు మంచి మార్కులు పడటంతో, తొలిరోజే ప్రపంచవ్యాప్తంగా రూ. 4.5 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి రోషన్ కెరీర్‌లోనే బెస్ట్ ఓపెనింగ్స్‌గా నిలిచింది. ꠹ూలా కాలంగా హిట్ కోసం ఎదురుచూస్తున్న ఆది సాయికుమార్ 'శంబాల'తో సాలిడ్ కంబ్యాక్ ఇచ్చారు. యుగంధర్ ముని దర్శకత్వంలో వచ్చిన ఈ సూపర్ నాచురల్ థ్రిల్లర్ ప్రేక్షకులను థ్రిల్ చేస్తోంది. సైన్స్ మరియు దైవత్వం మధ్య సాగే ఈ చిత్రం మొదటి రోజు రూ. 3.3 కోట్ల వసూళ్లు రాబట్టి బాక్సాఫీస్ వద్ద నిలకడగా కొనసాగుతోంది. హెబ్బా పటేల్, అరుణ్ ఆదిత్ ప్రధాన పాత్రల్లో నటించిన హారర్ థ్రిల్లర్ 'ఈషా'. బన్నీ వాస్, వంశీ నందిపాటి సమ-ర్పణలో వచ్చిన ఈ సినిమా ముఖ్యంగా క్లైమాక్స్ ట్విస్ట్‌లతో ఆడియన్స్‌ను భయపెట్టిస్తోంది. క్రేజీ ప్రమోషన్స్ కారణంగా ఈ చిత్రం తొలిరోజు రూ. 2.18 కోట్ల వసూళ్లను తన ఖాతాలో వేసుకుంది.నటుడు శివాజీ ప్రధాన పాత్రలో, గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం 'దండోరా'. విడుదలకు ముందు వివాదాలు చుట్టుముట్టినా, విడుదలయ్యాక సినిమాలోని కంటెంట్ బాగుండటంతో పాజిటివ్ టాక్ వస్తోంది. ఈ చిత్రం మొదటి రోజు సుమారు రూ. 1.50 కోట్లు వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. ఇక క్రిస్మస్ సెలవులకు తోడు న్యూ ఇయర్ హాలిడేస్ కూడా దగ్గర పడుతుండటంతో, ఈ చిత్రాల వసూళ్లు రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది.







# మినీ ఫ్రాక్‌లో ఉప్పెన గాళ్ కవ్వింత

ఎరుపు రంగు గిఫ్ట్ ప్యాక్ లతో అందమైన అమ్మాయి.. శాంటా క్యాప్.. స్ట్రాప్ లెస్ వైట్ మినీ డ్రెస్ లో హొయలుపోతూ కనిపిస్తోంది. ఆ అందమైన మోములో కవ్వింత, బాడీ లాంగ్వేజ్ లో తుళ్లింత కుర్రకారును విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. క్రిస్మస్ పార్టీని చాలా ప్రత్యేకంగా ప్లాన్ చేసినట్టే కనిపిస్తోంది ఈ బ్యూటీ. అలా అందంగా ఉల్లాసంగా బోల్డ్ గా ఫోజులిచ్చిన ఈ అందాల సోయగం ఎవరో ప్రత్యేకించి పరిచయం అవసరం లేదు. ఉప్పెన గాళ్ కృతి శెట్టి. వైట్ హాఫ్ షోల్డర్ మినీ ఫ్రాక్ లో గుబులు పుట్టిస్తున్న ఈ బ్యూటీ క్రిస్మస్ ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. కృతి చూడటానికి ఎంత సింపుల్ గా కనిపిస్తోందో, అంతకుమించి కవ్విస్తోంది. అందం ఆత్మవిశ్వాసం ఈ బ్యూటీలో మెండు అని నిరూపిస్తోంది. కెరీర్ మ్యాటర్‌కి వస్తే, ఉప్పెన తర్వాత ఈ బ్యూటీ ఆశించిన బ్లాక్ బస్టర్లు లేక చతికిలబడింది. అయినా నటిగా అవకాశాలకు కొదవేమీ లేదు. ప్రస్తుతం LIK చిత్రంలో ప్రదీప్ రంగనాథన్ సరసన నటిస్తోంది. ఈ చిత్రం వచ్చే ఏడాది విడుదల కానుంది. కార్తీ సరసన నటించిన 'వా వాతియార్' విడుదల వాయిదా పడిన తర్వాత కృతి కొంత నీరసపడింది. నిర్మాతలు అప్పులు - ఆర్థిక కారణాల వల్ల ఈ సినిమాని డిసెంబర్‌లో విడుదల చేయలేకపోవడం నిరాశపరిచింది. మరోవైపు కృతి శెట్టి బ్రాండ్స్‌లో ను దూసుకుపోతోంది. ఇటీవల పాపులర్ డ్యూరోఫ్లెక్స్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా సంతకం చేసింది. సోషల్ మీడియాల్లోను వాణిజ్య ప్రకటనలతో ఈ బ్యూటీ ఆర్జిస్తోంది. ఆన్‌లైన్ ద్వేషం, నిరంతర విమర్శలు తన మానసిక ఆరోగ్యంపై చూపే ప్రభావం గురించి కృతి శెట్టి ఇటీవల మాట్లాడింది. ట్రోలింగ్, చెడు మాటలు తనను ఎంతగా వేధించాయో కూడా వెల్లడించింది. ఉబికి వచ్చే కన్నీళ్లను ఆపుకోలేక, నిరంతరం ప్రజల జడ్జిమెంట్లు వినలేక చాలా ఆవేదనకు గురయ్యానని కృతి వెల్లడించింది. నా అదుపులో ఉండని విషయాలపైనా తిట్లు తిన్నాను. అది నన్ను చాలా వేధించిందని కృతి తెలిపింది. "కొన్నిసార్లు చాలా తిరస్కరణను ఎదుర్కొంటాము. నేను సాధారణంగా చాలా ఆశావాదిని అయినా .. ఒక్కోసారి నన్ను నేను కోల్పోయినట్టు అనిపిస్తుంది.. అది నిరాశను కలిగిస్తుంది" అని చెప్పింది. ఇలాంటి సమయాల్లో తన కుటుంబం, సన్నిహితుల మద్దతు, ముఖ్యంగా తన తల్లి మద్దతు తనకు సహాయపడిందని కృతి చెప్పింది.



# అదరహో అనిపిస్తున్న అనన్య అందాలు..

అనన్య పాండే.. బాలీవుడ్ బ్యూటీగా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న ఈమె తాజాగా నటించిన చిత్రం 'తు మేరీ మైన్ తేరా మైన్ తేరా తు మేరీ'. కార్తీక్ ఆర్యన్ హీరోగా వచ్చిన ఈ సినిమా క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. క్రిస్మస్ సందర్భంగా విడుదలైన ఈ సినిమా మొదటి రోజే 8.46 కోట్ల కలెక్షన్స్ వసూలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సమీర్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఇప్పుడు ప్రేక్షకులను అలరిస్తోంది అని చెప్పవచ్చు. ఇకపోతే ఈ సినిమా నిన్న థియేటర్లలోకి రావడంతో సినిమాపై మరింత బజ్ క్రియేట్ చేయడానికి సినిమా షూటింగ్ సమయంలో తీసుకున్న కొన్ని ఫోటోలను అలాగే ఆ సినిమా షూటింగ్ సంబంధించిన మధుర క్షణాలను అభిమానులతో పంచుకుంది అనన్య పాండే. అంతేకాదు బికినీ అందాలు ఆరబోస్తూ షేర్ చేసిన ఈ ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. గ్లామర్ డోస్ పెంచేసి బికినీ అందాలతో రచ్చ రేపింది అనన్య పాండే. పైగా ఈ సినిమా షూటింగ్ సమయాన్ని ఎప్పటికీ మర్చిపోలేను అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ప్రస్తుతం అనన్య పాండే షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861